RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 18 Issue No. 12 (2) Monthly December (2) 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



డా॥. కట్టమంచి రామలింగారెడ్డి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 18 - Issue. 12 - December (2) 2021 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

డా॥. కట్టమంచి రామలింగారెడ్డి

డా॥. కట్టమంచి రామలింగారెడ్డి ప్రతిభావంతుడైన సాహితీవేత్త, మహాపండితుడు, విద్యావేత్త, వక్త, రచయిత, హేతువాది, రాజనీతిజ్ఞుడు, ఆదర్శవాది. రామలింగారెడ్డి చిత్తూరు జిల్లా కట్టమంచి గ్రామంలో 1880 సంవత్సరంలో డిసెంబర్ 10వ తేదీన సుబ్రహ్మణ్యారెడ్డి, నారాయణమ్మ దంపతులకు మూడో సంతానంగా జన్మించారు. స్వగ్రామంలోనే విద్యాభ్యాసం కొనసాగించారు. ప్రతీ పరీక్షలలోనూ ఉన్నతశ్రేణి సాధించేవాడు. చిన్న వయసులోనే భారత, రామాయణ భాగవతాలను వంటబట్టించుకున్నారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో ఉన్నత విద్యను పూర్తిచేశాడు. 1899 సంవత్సరంలో నవ్య కావ్య రచనల పోటీల్లో పాల్గొని తాను స్వయంగా రాసిన 'ముసలమ్మ మరణం' అనే లఘు కావ్యానికి ప్రథమ బహుమతి లభించింది. అప్పటికి ఆయన వయస 19 సంవత్సరాలు మాత్రమే. ఉన్నత విద్య కోసం కట్టమంచి ఇంగ్లాండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్ళాడు. అక్కడ విద్యార్థిగా చదువుకుంటూనే ఉన్నత ప్రతిభా పురస్కారాలందుకున్నాడు. ఇంగ్లాండు ప్రభుత్వం కట్టమంచి తెలివి తేటలకు గుర్తింపుగా 'రైట్' బహుమతితోపాటు 'విద్వాంసుడు' పురస్కారంతో సన్మానించింది. ఒక భారతీయ పౌరుడికి ఈ అరుదైన గౌరవం దొరకడం విశేషం. 1905 సంవత్సరంలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో యూనియన్ లిబరల్ క్లబ్ కార్యదర్శిగా ఎన్నికై ఎన్నో ఉపన్యాసాలతో ఆంగ్లేయుల మన్ననలు పొందారు.

బరోడా సంస్థానాధీశుడు శాయజీరావు గైక్వాడ్ కట్టమంచి ప్రతిభను గుర్తించి ఆచార్యుడిగా, ఉపాధ్యక్షుడిగా నియమించారు. కట్టమంచి ఉద్యోగ ప్రస్థానం దీనితోనే మొదలైంది. విద్యా వ్యవస్థను మరింత అధ్యయనం చేయడానికి అమెరికా, ఫిలిప్పీన్స్, జపాన్ దేశాలు పర్యటించారు. విదేశీ పర్యటన అనంతరం మైసూరు మహారాజా కళాశాలలో ఆచార్యునిగా, ప్రాచార్యులుగా, విశ్వవిద్యాలయ రూపకర్తగా, విద్యాశాఖాధికారిగా పలు ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారు. పదవిలో ఉన్నంతకాలం కట్టమంచి హరిజనుల పాఠశాల ప్రవేశాల కోసం విశేషంగా కృషి చేశాడు. విద్యాశాఖాధికారిగా ఉంటూనే ప్రతి ఊరికి ఒక పాఠశాల అనే ఉద్యమం ప్రారంభించాడు. 1921 సంవత్సరంలో రాజకీయరంగ ప్రవేశం చేసి 1922 సంవత్సరంలో ఉప ఎన్నికలలో గెలిచి శాసనసభలో ప్రవేశించాడు. జస్టిస్ పార్టీలో కీలకపాత్ర పోషించి తర్వాత యునైటెడ్ నేషనలిస్ట్ పార్టీలో చేరి డిప్యూటీ లీడర్‌గా వ్యవహరించారు. 1936 సంవత్సరంలో కాంగ్రెస్ తరపున మద్రాస్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. 1936 సంవత్సరంలో కొంతకాలంపాటు చిత్తూరు జిల్లా బోర్డు చైర్మన్‌గా పనిచేశారు.

ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలని శాసనసభలో ఎన్నో ప్రసంగాలు చేశారు. వారి కృషి ఫలితంగానే 1926 సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపించారు. మొదటి వ్యవస్థాపక ఉపకులపతి (వైస్ ఛాన్స్‌లర్)గా కట్టమంచి నియమితులైయ్యారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిది. విద్యావేత్తగా ఎన్నో ఆదర్శాలను ప్రతిఫలింపజేస్తూ, మరొకవైపు సాహిత్యానికి వీరు చేసిన సేవ శ్లాఘనీయమైనది.

కట్టమంచి రచనలలో ముసలమ్మ మరణం, భారత అర్థశాస్త్రం, కవిత్వతత్త్వ విచారం, ఆంధ్ర సర్వకళాశాల విద్యా ప్రవృత్తి లఘుపీఠిక సముచ్చయం, వ్యాసమంజరి, పంచమి, ముత్యాల సరములు, దేవీ భాగవతము, ప్రహసనములు, ప్రతాపరుద్రీయము, ఆధునిక సాహిత్య విమర్శరీతులు. వీరు తెలుగుతోపాటు ఆంగ్లంలో కూడా రచనలు చేశారు. 'Drama in the East and West, Democracy in Contemparary India, Speeches on University Reform, Congress in office, Education, Industry & Commerce' ఆంగ్ల సాహిత్యంలో విప్లవముతెచ్చి 'విమర్శకా గ్రేసర చక్రవర్తి' అని బిరుదు సొంతం చేసుకున్నారు. సంభాషణలో దెబ్బకు దెబ్బ తీయగల నేర్పు, వాదనా చాతుర్యం, హాస్యప్రియత్వం, ఛలోక్తులు, చమత్కార సంభాషణా నైపుణ్యం వంటి లక్షణాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఆజన్మాంతం బ్రహ్మచారిగా జీవించాడు. అనారోగ్య కారణంగా 1951 ఫిబ్రవరి 24వ తేదీన పరమ పదించారు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Contents (విషయ సూచిక)

1. రాయలసీమ కథలు - త్రాగునీటి సమస్యలు	- పి. విజయకుమార్	5
2. మారిషస్ దేశంలోని తెలుగువారి పెళ్ళిపాటల్లో అనుబంధాలు	- డా॥. రాజ్యంతీ దాలయ్య	12
3. ఎరుకల భాష - బహువచన రూపాలు	- డా॥. వి.ఎమ్.సుబ్రహ్మణ్య శర్మ	17
4. తెలుగు దిన పత్రికలలో ప్రత్యేక సాహిత్య శీర్షికలు (కాలమ్)	- జి. మహేందర్	20
5. వైజ్ఞానిక కాల్పనిక రచనల్లో సృజనాత్మకత	- గజ్జల ప్రమీల	26
6. అందమైన కుటుంబం - వేమన స్వప్నం	- డా॥. కె. పుల్లారెడ్డి	30
7. సినిమా పాటల్లో దాశరథి ప్రయోగాలు	- కల్లోజి సుశీల్‌కుమార్	34
8. నవలల్లో కుల వృత్తుల జీవన చిత్రణ	- డా॥. కొప్ప సుభాష్ చంద్రబోస్	39
9. జానపదం సామాన్యుడి ప్రతిభకు సజీవ సాక్ష్యం	- యం. కురుమయ్య యాదవ్	43
10. చిత్తూరు జిల్లా జానపదుల నమ్మకాల్లో దిష్టి ప్రాముఖ్యత	- కె. మహేష్	47
11. సి.యస్.రావు నవలల్లో ఆదర్శ పురుష పాత్రలు	- మొర్రి పిచ్చయ్య	51
12. నేర్చుకోవడంలో పేదరికం : ఒక సామాజిక భాషాశాస్త్ర పరిశీలన	- మెండెం బాపూజీ & - దీపక్ త్రయంబక్ మోరే	59
13. దగ్గం కథలు - విశ్లేషణ	- పుష్పలత	63
14. శ్రీ ఏ.వి. రెడ్డి శాస్త్రి 'ఒక మహా స్వప్నం ముగిసాక' కథలోని...	- శివయ్య రాజులపాటి	66
15. తెలంగాణ వాగ్గేయకారులు - సాహిత్యం	- సంగి సంజీవ్ కుమార్	71
16. దాశరథి సినిమా పాటలలో 'శ్రీకృష్ణుడు'	- తిరునగరి శరత్ చంద్ర	77
17. జానపద సాహిత్యం - స్త్రీ శ్రమజీవన సౌందర్యం	- బి. శ్రీదేవి	81
18. భర్తృహరి సుభాషితాలు - కార్యసాధన	- డా॥. గరికపాటి హరిబాబు	83
19. నిజామాబాదు జిల్లా కవుల సాహిత్య కృషి	- మేకల రామస్వామి	86
20. నర్తన రీతులు	- డా॥. యు. హిమబిందు	95
21. హోసూరు కథలు - జానపద కళారూపాలు	- ఎన్. పుష్ప & - ఆచార్య మూలె విజయలక్ష్మి	98
22. జంపన నవలా సాహిత్యం - సామాజిక ప్రయోజనం	- దాములూరి స్వాతి	100
23. ప్రకాశం జిల్లా మహిళా సాహితీమూర్తుల్లో పెండ్యాల గాయత్రి స్థానం	- దారమ్ శ్రీధర్ బాబు & - డా॥. కె. బలరామ్	103
24. అమెరికా తెలుగు కథానికలు - భారతీయ సంస్కృతి పట్ల అభిమానం	- యన్. మహేశ్వరి & - ఆచార్య మూలె విజయలక్ష్మి	106
25. Philosophical teachings of the Bhagavad Gita in daily life	- Ashok Manda	110
26. The need for Guidance and Counselling	- Dr. G. Sailamma	114
27. Devotional Aspects reflected in Ambaranad¢¿astava	- Asadevi .G	118
28. Relevance Theory as an Approach	- Dr. Venkannalthagani	122
29. History and Architecture of Chandragiri fort	- Dr. Meesala Ramakrishna, - Dr. Doneti Sivaji & - Dr. Seelam Srinivasa Rao	129
30. Analysis of Sports Discourse : A Case study	- G. Narender Reddy & - Prof. Mohammad Ansari	136
31. Level of Professional Commitment, Occupational...	- Lavina Saluja & - Dr. Vimal Kishor	142

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రాయలసీమ కథలు – త్రాగునీటి సమస్యలు

– డా॥ పి. విజయకుమార్, తెలుగుశాఖాధ్యక్షులు, ఎస్.ఎమ్.ఎల్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎమ్మిగనూరు.

నూటపది వసంతాలకు పైగా వయస్సు గల ఆధునిక సాహిత్య ప్రక్రియ కథ. సామాజిక జీవితాన్ని కళాత్మకంగా చిత్రిస్తూ పాఠకుడి హృదయానికి సన్నిహితమైన వర్తమాన సాహితీ ప్రక్రియ తెలుగు కథానిక. వాస్తవికత పునాదిగా, గాఢత, క్లుప్తత, సౌందర్యాలే ప్రధానలక్షణాలుగా జీవద్భాషలో పాఠకునితో సంభాషిస్తున్న ఉదాత్త సాహిత్య ప్రక్రియ మన కథానిక. యవ్వన తేజంతో పురుడు పోసుకున్న తెలుగు కథానిక ఎందరో విశిష్ట కథకుల చేతుల్లో సహ సుందరమైన రూపురేఖలు దిద్దుకుంది అన్నారు వల్లూరు శివప్రసాద్. ఈ నూట పదివసంతాలలో కథా రచయితలు తమ కలాలతో కలల్ని పంచారు. కన్నీళ్లను చిత్రించారు. కొందరు కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేశారు. ఆశయాలను అందించారు. జాతి భవితవ్యం కోసం పరితపించారు.

సాహిత్యం సమాజంలోని అన్ని మూలాల్ని స్పృశిస్తేనే అది సమగ్రమవుతుంది. అన్ని ప్రాంతాల్లోని జీవన దృశ్యాల్ని పట్టుకోగలిగితేనే పరిపుష్టమవుతుంది. సామాన్య జనానికి చేరువవుతూనే ఫలవంతమవుతుంది. వాళ్ళ దుఃఖాల్ని, వాళ్ళ బాధల్ని బతికేందుకు వాళ్లు చేసే పోరాటాల్ని వాళ్ల మాటల్లో చెప్పగలిగితేనే నిజాయితీగా నిలబడుతుంది అంటారు సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి.

మంచి కథకు ఉండవలసిన లక్షణాలు నాలుగు అని అవి క్లుప్తత, అనుభూతి ఐక్యత, సంఘర్షణ, నిర్మాణ సౌష్ఠవం అని వల్లంపాటి వెంకటసుబ్బయ్య తన 'కథాశిల్పం'లో పేర్కొన్నారు. కథలోని సంఘర్షణ రచయిత దృక్పథానికి సంకేతం. మరొక రకంగా చెప్పాలంటే ఎలాంటి సంఘర్షణ లేని కథను రాసిన రచయితకు ఒక నిర్దిష్ట జీవిత దృక్పథం లేదని చెప్పవచ్చు. సంఘర్షణ అనేక రకాలుగా ఉండవచ్చు. ఇద్దరు వ్యక్తుల మధ్య ఒకే వ్యక్తిలోని రెండు అంశాల మధ్య, రెండు భావాల మధ్య, రెండు సిద్ధాంతాల మధ్య, రెండు జీవిత దృక్పథాల మధ్య, రెండు వర్గాల మధ్య ఇలా ఎన్నిటి మధ్య అయినా ఉండవచ్చు. అంతేకాకుండా ఈ సంఘర్షణ భౌతికంగా కానీ, మానసికంగా కానీ ఉండవచ్చు. సంఘర్షణ గురించి ఆలోచించి ప్రస్తావించేటప్పుడు దాని పరిష్కారాన్ని కూడా ఆలోచించాలి. పరిష్కారం కథలో నుంచే సహజంగా రూపొందాలి. పరిష్కారాన్ని బలవంతంగా కథ మీద రుద్దటం శిల్పపరంగా బాధ్యతారాహిత్యం మాత్రమే అంటారు వల్లంపాటి వెంకటసుబ్బయ్య. అలాగనే అన్నీ కథలకు పరిష్కారం చూపించటం సాధ్యం కాదు. ఉదాహరణకు వర్షాలు పడటం, పంటలు పండటం మొదలైనవి.

రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో పోల్చి చూసినట్లైతే రాయలసీమకు ఒక ప్రత్యేకమైన ఆర్థిక, సాంఘిక, చారిత్రక, సాంస్కృతిక జీవనం ఉంది. భారతదేశంలోనే అతితక్కువ వర్షపాతం గల జిల్లాలలో రెండవది అనంతపురం జిల్లా. మిగతా కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల్లో కూడా అంతంత మాత్రమే. 'నీళ్ళే నాగరికత' అన్న విషయం చరిత్ర నిరూపించిన సత్యం అంటారు సింగమనేని నారాయణ. తాగే నీళ్ళ కోసం మైళ్ళకు మైళ్ళు కడవలు నెత్తిమీద పెట్టుకుని, నడుచుకుంటూ వెళ్ళే పరిస్థితులు ఎన్నో హృదయవిదారకంగా కనిపిస్తూనే ఉన్నాయి. వానజాడ కోసం ఎదురుచూడటం, వానకోసం కప్పలకు పెళ్ళిళ్లు చేయడం, గాడిదల్ని వూరేగించడం, నగ్నంగా చెరువు కట్టల మీద పరిగెత్తడాలు ఇక్కడ ఇంకా వున్నాయంటే 'యింకా యింత ఆటవికదశలో వున్నారా' అనే ఆశ్చర్యం తలెత్తవచ్చు. గుక్కెడు నీళ్ళ కోసం దేహీ అని ఇల్లిల్లూ తిరిగి యాచన చేయటం. నీళ్ళకోసం పరితపించు పరిస్థితులు, నీళ్ళకోసం తగాదాలు, వున్నాయంటే

నమ్మలేని వాళ్ళూ ఉన్నారు. వర్షాలు లేక, పంటకు నీళ్ళు లేక ఎండబెట్టుకున్న వాళ్ళ ''కన్నీటి చారికలు ఎందరికో కనిపించకపోవచ్చు. వ్యధార్థ జీవిత యదార్థ గాధలు ఎన్నో ఎన్నెన్నో తారసపడతాయి.

'తాగునీటి' సమస్య రాయలసీమలో ప్రధాన సమస్య ఒకటి. వర్షాలు లేక, పంటలు పండక దుర్భర జీవితం అనుభవిస్తున్న సీమలో 'గుక్కెడునీళ్ళ' కోసం అలమటించే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్. దాదాహయత్ 'గుక్కెడు నీళ్ళు' కథ. పఠితలను కన్నీళ్ళు పెట్టించింది. ఈ కథలో ప్రధానపాత్రలు ముసలమ్మ తన మనమరాలు పోలి.

''ఒసే పోలే !
ఓ పోలమ్మా !
ఓ పోలిముండా !
యాడ సచ్చినావే ! నీల్లుత్యావేమే''

అంటూ ముసలమ్మ 'పోలి'ని కీచుగా అరుస్తుంది అన్న వాక్యాలతో ఈ కథ ప్రారంభమవుతుంది. 'పోలీ' ''మా యవ్వ ముండకేం పన్లేదు యెప్పుడు జూచినా నీల్లు... నీల్లంటూ పేణం దీస్తాది'' అని తన యవ్వను గూర్చి కుక్కపిల్లని ముద్దెట్టుకుంటూ దాని చెవిలో గొణిగింది పోలి. ''దొంగముండా! నీల్లు తెమ్మంటే యాడేడో తిరిగి సస్తవేందే'' అంటూ ముసలమ్మ కర్రపుల్లతో 'పోలిని మెత్తగా ఒకటి తగిలించబోయింది'. పోలి ఆమె చేతిలోంచి కర్రపుల్ల లాక్కుని దూరంగా విసిరికొట్టి నిర్లక్ష్యంగా తలఎగరేసి మోకాళ్ళు కావిలించుక్కూర్చుంది. చివరకు చేసేదిలేక గుక్కెడు నీళ్ళు కోసం ముసలమ్మ ఇక బెదిరించే ధోరణి వదిలేసి బతిమాలుకునే ధోరణిలో పడి ''పదిపైసలిస్తా గాని రాయే'' అంటుంది. అయితే యీ! ఠక్కున చెయ్యి చాచింది పోలి. నీళ్ళకున్న ఆవశ్యకత ఎంతో, పదిపైసలుపై ఎంత మమకారం ఉందో ముసలమ్మ, పోలి పాత్రల సంభాషణలో స్పష్టంగా కనిపిస్తుంది.

ముసలమ్మ పదిపైసలకు బదులు గొణుక్కుంటూ వెళ్లి తుప్పుపట్టి రంధ్రాలు పడడానికి సిద్ధంగా ఉన్న ఓ రేకు పట్టెని తెరిచి దానిలో ఓ చిన్న డబ్బీ తీసి అయిదు పైసలు మనవరాలి చేతిలో పెట్టింది. అంటే ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది పదిపైసలా, అయిదు పైసలా అని కాదు. ఇంతటి దుర్భరమైన దారిద్ర్య పరిస్థితులు నెలకొని వున్నాయో మనకు అవగతమవుతుంది. అయితే అయిష్టంగా పోలి అయిదుపైసలు తీసుకుని కడవెత్తుకు బయటికి నడిచి తిన్నగా వెళ్ళి మళ్ళీ మర్రిచెట్టు కింద కడవ ఒళ్ళో పెట్టుకు కూలబడింది. రాళ్ళల్లో, తుప్పల్లో అడ్డం పడి రెండుమైళ్ళు నడచివెళ్ళి సుంకాలమ్మ కోనేటి నుంచి నీళ్ళు తెచ్చుకోవాలంటే రోగిష్టి ముసలమ్మకు సాధ్యపడేపని కాదు. అలాగని పోలైనా తేగలుగుతుందా అంటే అదీ లేదు! పోలీ పదేళ్ళ పిల్ల. అంతదూరం నడిచివెళ్ళి మళ్ళీ అంతదూరం నీళ్ళు మోసుకురావాలంటే ఆమె ప్రాణాలు కడగడతాయి. పోలి కడవ నిండుగా నీళ్లు మోయలేదు. అందుకని సగానికే తెస్తుంది. ఆ పిల్ల లేతనడుము మీద కడవ అరనీళ్ళతో అల్లాడి పోతుంటుంది. పదిసార్లు కింద పెట్టి మళ్ళీ ఎత్తుకు రావాలి. అందుకే పోలి నీళ్ళు తేవడానికి మొండికేస్తుంది. పదిపైసలో అయిదుపైసలో ఇస్తే పోలి నీళ్ళు తెస్తుంది. లేనప్పుడు మాత్రం ముసలమ్మకు ప్రాణసంకటమే. ఇది రోజూ రివాజుగా జరిగేదే.

పోలి అయిదుపైసలతో మీసాలప్పయ్య చిల్లరకొట్లో ఓ బిస్కెటు కొనుక్కొని, దాన్ని కొరుక్కుంటూ సుంకాలమ్మ కోనేరుకేసి బయలుదేరింది. ఆ కోనేరుకి ఓ కథ ప్రచారంలో ఉంది. ''ఆ ఊరి గ్రామదేవత సుంకాలమ్మ. సుంకాలమ్మ సుందరేశయ్యని పెళ్ళాడింది. సుందరేశయ్య వేరే ఆమెతో చనువుగా ఉంటూ సుంకాలమ్మని నిర్లక్ష్యం చేశాడు. సుంకాలమ్మ మరిది గానుగలయ్య. సుంకాలమ్మ మీద కన్నేసి ఒకరోజు కబళించబోయాడు. ఆకోనేట్లో పడి సుంకాలమ్మ చనిపోతుంది. సుంకాలమ్మ ఎందుకు చని పోయిందో ఊర్లో ఎవ్వరికీ తెలీదు. తర్వాత సుంకాలమ్మ

గ్రామపెద్ద కలలోకి వచ్చి తానెందుకు చనిపోవలసిందో కారణం చెప్పి గానుగలయ్యను ఊళ్ళోంచి తరిమెయ్యక పోతే తాను రాళ్ళమిట్టనంతా వల్లకాడు చేస్తానందట. తర్వాత గానుగలయ్య నిజం ఒప్పుకోవడం, ఊళ్లోంచి అతన్ని తరిమెయ్యడం. ఆ తర్వాత ఆ కోనేటికి సుంకాలమ్మ కోనేరు అని పేరు వచ్చింది. తర్వాత సుంకాలమ్మ పాతివ్రత్య మహిమతో ఆ ఊరి గ్రామదేవతగా వెలిసింది.

ముసలమ్మ పోలికి ఈ కథ చెబుతూనే ఉండేది. పోలికి, సుంకాలమ్మ కోనేరుని చూస్తే జడుసుకోవడం అలవాటయ్యింది. అందుకే ఏనాడు ఒంటరిగా కోనేట్లో దిగదు. కడవనింపుకొని వస్తున్న తరుణంలో కుక్కపిల్ల కాళ్ళకడ్డంపడడంతో పోలి కాలు మూర్చబోయి తూలి దభాలున కిందపడిపోయింది. దానితో కడవకాస్తా పగిలి పోయింది. నీళ్ళన్నీ నేలపాలయిపోయాయి. పోలి ఆ కడవకేసి జాలిగా చూస్తూ ఏం చేయాలో తెలియక ఇంటికి వెళ్ళబుద్ధికాక కుక్కపిల్లని చంకనేసుకొని బిచ్చమెత్తుకొనే బయలుదేరింది. ఊళ్ళోవచ్చిన 'పోలికి' పట్టణంవైపు వెళ్తున్న వీరేశు కనిపించాడు.

గుక్కెడు నీళ్ళ కోసం
బొక్కేపూ లేరా సిద్ధా !
చిక్కెవా మాయాలోకం ?
దక్కేనా నీరూ సిద్ధా ? ...

అంటూ వీరేశు తంబూరా మీటుకుంటూపోతున్నాడు. అంటే ఆనాటి పరిస్థితులు ఎంత దుర్భరంగా ఉన్నాయో ఆ పాట ద్వారా అవగతమవుతూనే ఉన్నాయి. పోలికి వీరేశన్నా, అతని పాటలన్నా ఇష్టం కాబట్టి అతని వెంటబడి కొంత దూరం నడిచి టౌన్‌కెళ్తున్నావా తాతా" అనడిగితే "యిజీదసెమికి సంతర్పణ సేయిస్తుండ్రు పోతుండా" అంటాడు వీరేశు. పాత్రోచితభాషకు కూడా ఈ కథ పట్టంకట్టింది. ఇద్దరూ కలిసి పెద్ద గుర్రప్ప గారి ఎద్దుల బండెక్కి మధ్యాహ్నానికల్లా టౌను చేరుకున్నారు. పోలికి సంతర్పణ నచ్చలేదు. అలా అని ఇంటికి పోబుద్ధికాక వీరేశు పాడే బ్రహ్మంగారి తత్వాలు విని రాత్రి తొమ్మిదిన్నర కల్లా భోజనం ముగించి తిరుగుదోవ పడతారు. పోలీ, వీరేశం టౌను దాటి రాత్రిపూట రోడ్డెమ్మట నడుస్తుంటే పోలికి భయం వేస్తుంది. రోడ్డుకి రెండువైపులా ఉన్న చెట్లు వెన్నెల వెలుగులో దయ్యాల్లా జుట్టు విరబోసుకున్నట్టున్నాయి. అప్పటికి పోలి కడవ పగలగొట్టిన సంకటంలోంచి బయటపడింది. ఎప్పుడెప్పుడు వెళ్ళి ముసలమ్మ చేతిలో వాలిపోదామా అనుకొంటుంది. ఆ క్షణం పోలికెందుకు ముసలమ్మ ఆ క్షణంలో దేవతలా అనిపించింది. ముసలమ్మ గుర్తుకు రాగానే పోలికి మనసంతా హాయిగా అయిపోయి అనుకోకుండానే కిసుక్కున నవ్వేసింది. రేపటికాణ్ణించి కడవ పగలగొట్టనేకొట్టను" తనలో తాను ఒట్టు పెట్టుకుంది. ఎద్దులబండిలో రాళ్ళమిట్ట కొచ్చేసరికి రాత్రి ఎంతయిందో తెలియని పరిస్థితి. గుడిసె దగ్గర కొచ్చేసరికి పోలికి కాళ్ళాడలేదు. గుండె వేగంగా కొట్టుకుంటుంది. అవ్వ నీళ్ళు అడిగింది. తనకోసం ఎదురు చూసి ఉంటుంది. వెనుదిరిగి పారిపోదామనుకుని కూడా గుమ్మంలోకి అడుగుపెట్టింది పోలి. గుడిసెలో ఎటువంటి చడీచప్పుడు లేదు. దీపం కూడా లేదు. పోలికి గుండె జలదరించింది. పిండారబోసినట్టున్న వెన్నెల వెలుగు వెలుతురులో లోనపడుకొని ఉన్న ముసలమ్మని పోలి గుర్తించింది. పోలి ముసలమ్మను ఒక చేత్తో కదిలించింది. కదలలేదు. "అవ్వా! ఏందట్టా పడుకున్నావ్, లే అవ్వా" అంది. ముసలమ్మ కదల్లేదు. పోలికి చాలా భయం వేసింది. అవ్వా! అవ్వా! అంటూ పిలుస్తూనే ఉంది. ఎక్కడో లోతుల్లోంచి వచ్చినట్టు అవ్వ గుండె లోతుల్లోంచి మూలుగు వినిపించీ వినిపించనట్టు వినిపించింది. ముందుకు వంగి పోలి వినే ప్రయత్నం చేసింది. ముసలమ్మ పోలిని గుర్తుపట్టినట్లుంది. ఏదో గొణిగింది. "ఏందవ్వా ఎందుకట్టుండవ్! ముసలమ్మ మళ్ళీ గొణిగింది. చెవులు రిక్కించి విన్న పోలి "నీల్లు... నీళ్లు" అంటోంది ముసలమ్మ. "నీల్లా అవ్వా! త్యాలేదవ్వా! మరేం, కడవ పగిలిపోయింది" ఏడుపు గొంతుకతో అంది

పోలి. ముసలమ్మ మూలుగుతూనే ఉంది. ముసలమ్మ డొక్కలు ఎగిసిపడుతున్నాయి. మళ్ళీ దాహం' అంది. కొంచెంకొంచెంగా అర్థం చేసుకున్న పోలి 'తెస్తాను ఉండూ' అంటూ రివ్వున బయటికి పరుగెత్తి దగ్గర గుడిసెలో నిద్రపోతున్న రామక్కని తిట్టిలేపుతుంది పోలి. రామక్క ఉలిక్కిపడి లేస్తుంది. అక్కా, మాయవ్వకి నీల్లు కావాలంట! కొంచెంద నీల్లియ్యక్కా అంది. "రాళ్ళమిట్టలో నీటి ఎద్దడి సామాన్యమైనదేం కాదు. నీల్లా! యాడుండయ్యనీ? లేవు" అని అవతలికి తిరిగి పడుక్కుంది రామక్క. పోలి కదల్లేదు. బతిమిలాడింది. కాని రామక్క జవాబివ్వలేదు. పక్కనే ఉన్న లచ్చుమ్మ గుడిసె దగ్గర కెళ్తుంది. లచ్చు "మాయవ్వకి కొంచెం నీళ్ళు కావాలంటవ్వా" అంది. లచ్చుమ్మ పోలికేసి శూన్యంలోకి చూస్తున్నట్లుగా చూసి "లేవు" అంటుంది. "తాగడానికి గుక్కెడు నీల్లకి కరువొస్తే అందరికియ్యాలంట" అని లచ్చుమ్మ గొణుక్కోవడం పోలికి వినిపించింది. పోలి చేసేదేమీలేక ముసలమ్మ దగ్గరకెళ్ళి "నీల్లు లేవంటవ్వా! ఎవరూ యాడంల్యా" అంది.

ముసలమ్మ జవాబివ్వలేదు. పోలి మోకాళ్ళ మీద కూర్చుని ముసలమ్మని కదిలించింది. కాని ముసలమ్మ స్పర్శలో ఇది వరకు తోచిన కనీస చలనం అయినా కనియించలేదు. పోలి అమాయకత్వం గల చిన్నపిల్ల. "అవ్వా నీల్లు లేవంటవ్వా! పెందలకాణ్ణే తెస్తాలే" అంటుంది పోలి. ముసలమ్మకు నీళ్ళ అవసరం తీరి పోయింది. ఆమె ఏమీ అనలేదు. ఏందవ్వా! అట్టుండవ్! మాట్లాడవేందవ్వా? అడిగింది పోలి. ఇంకా గట్టిగా ముసలమ్మని కదిలిస్తూ, ముసలమ్మ శరీరం నిర్జీవంగా కదిలింది. 'పోలి'లో విపరీతమైన భయం పుట్టుకొచ్చింది. "నీకు నీల్లు కావాలంటే కోనేటికాడి కాళ్ళె తెత్తాలే అవ్వా" అని పోలి అంది ముసలమ్మ మాట్లాడుతుందేమోనని చూస్తూ. కాని మాట్లాడలేదు. పోలి ఓ సత్తుచెంబు తీసుకుని కోనేటికేసి పరుగుతీసింది. సుంకాలమ్మ కోనేరు తనను ఆహ్వానిస్తున్నట్లుగా కనబడింది. పోలి భయంతో చెంబు ముంచకుండానే నీళ్ళను పరీక్షగా చూసింది. పోలికి అలసటతోబాటు అదో విధమైన స్తబ్ధత కూడా ఆవరించింది. అప్పుడు తెలిసింది పోలికి తనకు దాహమేస్తుందని, దాహం కూడా నాలుక పిడచకట్టుకుపోయే దాహం. పోలికి ముసలమ్మ గుర్తుకొచ్చింది? "నీల్లు... నీల్లు" అని ఇంకా అంటున్నట్టుగానే ఉంది ముసలమ్మ. అయినా పోలి కదల్లేదు. పోలి ఆఖరిమెట్టు మీద నిలబడి చెంబుని నీట్లోకి ముంచింది. ఆ చల్లటి నీళ్ళు జళ్ళు జల్లుమనడంతో పాటు ఎవరో తన చేయి పట్టుకున్నట్టుగా కూడా అనిపించింది పోలికి. నీళ్ళలోంచి సుంకాలమ్మ నాలుక బయటపెట్టి వికృతంగా కనిపించింది. అంతే పోలి కెవ్వున కేక పెట్టింది. ఆ తర్వాత తూలి కుక్కపిల్లతో సహా నీళ్ళలోకి పడిపోయింది. పోలికి ఈతరాదు. రెండు మునకలు వేసింది. కుక్కపిల్ల గట్టుకేసి ఈదుతోంది. ప్రాణభయంతో పోలి ఈత కోసం కుక్కపిల్లని ఒడిసి పట్టుకుని మూడవ సారి మునక వేసింది. అంతే! ఆ తర్వాత ఆ కోనేట్లో రెండు శవాలు తేలాయి. సుంకాలమ్మ తర్వాత రెండు శవాలు ఒకటి పోలిది, మరొకటి కుక్కపిల్లది. సీమలో గుక్కెడు నీళ్ళు దొరకక ప్రాణాలు పోయిన ఉదంతాలను చదివితే గుండె తరుక్కుపోతుంది. ఇలాంటి పరిస్థితులు ఈనాటికీ తారసపడుతుంటే ఎంతటి బాధాకరమో, ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహకు అందని వెతలు దర్శనమిస్తున్నాయి.

"తెల్లారింది! అయిదుగంటలకే కీ ఇచ్చి పెట్టిన గడియారం అలారం మోగుతోంది. ఏదో పీడకలలోంచి మేలుకున్నట్టు నా భార్య గబుక్కున లేచికూర్చుంది అన్న భర్త పల్కులతో 'నీళ్ళు' కథ ప్రారంభించారు స్వామి. తన భర్త హీరేహాల్ మండలంలో టైపిస్టుగా ఉద్యోగం చేస్తుంటాడు. రాయదుర్గం నుంచి హీరేహాల్‌కు వెళ్ళాల్సిన బస్సు ఎనిమిదిన్నరకే. కాబట్టి 8 గంటలకే తన భర్తకు టిఫిన్, భోజనం కారియర్ సిద్ధంగా ఉండాలి కాబట్టే ఆమెకి అంత గాభరా! పక్కింటి వెంకటేశులు "అక్కా అక్కా! నీళ్ళు! నీళ్ళు! నీళ్ళు వస్తాండాయి" అని బయట నుంచి

హడావుడిగా, ఏదో కేకలు విన్పిస్తున్నాయి. అదేదో పండుగ సంరంభం మాదిరి. అయితే ధన్‌వర్ష సూపర్ బంపర్ లాటరీ తగిలిన వార్త విన్నట్టు పరిగెత్తుకుంటూ వెళ్ళి తలుపు తీస్తుంది. అప్పటికే బయట బిందెలు చప్పుడు వినిపిస్తుంది. లెండి లెండి నీళ్ళు వస్తున్నాయంట అంటూ లోపలికి పరిగెత్తి రెండు క్షణాల్లో మూడు బిందెలు తీసుకొని "పిల్లోల్లు లేస్తారేమో, కొంచెం చూస్తా ఉండండి అని గబగబ వెళ్ళిపోయింది. వీళ్ళకి, పక్కింటి వాళ్ళకి, కామన్‌గా ఒకే సెప్టిక్ లెట్రిన్ వుంది. లెట్రిన్‌లో బాన వుంటుంది. గానీ అందులో నీళ్ళుండవు చాలాసార్లు. ఆమె పోస్తుందిలే అని ఈమె, ఈమె పోస్తుందిలే అని ఆమె అనుకుంటారు? ఇద్దరూ ఇద్దరే! రెండు బిందెలు పాపం! ఏ ఇల్లాలు మాత్రం నీటి కరువులో ఉదారం ఎక్కడుంటుంది. లేచి బాత్‌రూమ్‌కి పోయి తొట్టిలోకి తొంగిచూస్తే ఒక్క నీటిచుక్క లేదు. ఖాళీగా దర్శనమిస్తుంది. కాని వంటింట్లోకి పోయి బిందెలోంచి నీళ్ళు వంచుకుంటుంటే అప్పుడప్పుడే వచ్చిన అతని భార్య ఏదో ఘోర ప్రమాదం జరిగినట్లు అరుస్తుంది. అవి తాగేనీళ్ళు. ఉప్పునీళ్ళు పక్క ప్లాస్టిక్ బకెట్‌లో ఉన్నాయి వంచుకోమంటుంది.

మహిళ తన కుటుంబం పట్ల బాధ్యత భర్తకు గౌరవం తగ్గకుండా చూసుకోవడం, పిల్లల ఆలనా పాలనా, తాగే నీళ్ళకోసం పడేపాట్లు ఈ కథలో చాలా స్పష్టంగా చెప్ప బడటం జరిగింది. పొద్దంతా కుళాయి దగ్గర పడే పాట్లు అక్కడ నీళ్ళూ, ఇక్కడ ఇంటి పనులు చూసుకోవడం అంటే అది సామాన్యంగా మన కుటుంబాలలో ఎదురవుతున్న పరిస్థితులే ఈ కథలో ప్రతిబింబించ బడతాయి. ఎదురవుతున్న పరిస్థితులే ఈ కథలో ప్రతిబింబించ బడతాయి. రాయదుర్గంలో ఇంట్లో ట్యాప్ వేయించుకున్న వాళ్ళకు కూడా తిప్పలే! నీళ్ళు ఒక రోజు వస్తే ఒకరోజు రావు. ట్యాప్‌వున్న ఇంటికి మారదాంపోనీ అంటే "ఒకటి కాదు, రెండుకాదు, నాలుగు వందల రూపాయిలు బాడుగ! ఇంక మనం కడుపుకేం తింటాం! బట్టేం కడతాం? పైగా ట్యాపుల్లో కూడా సరిగా నీళ్లురావు కదా ఈ ఊర్లో అంటుంది.

రాయదుర్గానికి పదిమైళ్ళ దూరంలో ఒక ఏరు. ఆ ఏట్లో ఒక బోరు వేసి అక్కడి నుంచీ పైప్‌లైన్స్ ద్వారా రాయదుర్గం మునిసిపాలిటీకి నీళ్లు. పైపులోని నీళ్ళను ఊరివైపు తొయ్యడానికి రోడ్డు పక్క నాలుగు మైళ్ళలో రెండు మిషన్లు. కరెంటు పోయినప్పుడు గాని కరెంటుకోత వున్నప్పుడు గానీ, కొళాయిల్లో నీళ్లు రావు. ఆ రోజు ఎలక్షన్ డ్యూటీ ముగించుకుని, ఎలక్షన్ డ్యూటీ మీదే వచ్చి రోడ్లో తారసపడిన అనంతపురం ఫ్రెండును వెంటబెట్టుకుని రాత్రి తొమ్మిదింటికి ఇల్లు చేరుకునేటప్పటికి ఇంట్లో చుక్కనీళ్లు లేవు! పక్కింటి ఆయమ్మను అడిగి రెండు చెంబులలో మంచినీళ్ళు తెచ్చిపెట్టి అన్నం వడ్డించింది. నీళ్ళ సమస్య వలన తన కూతురు చిన్నిని సరిగా చూసు కోలేపోతున్నానని అమ్మగారింటికి పంపిన పరిస్థితులు ఆ కుటుంబానివి? నీళ్ళ ఆవశ్యకత ఎంతో, ఎంటో మనకి తెలుసు. నిజమే! నీళ్లే నాగరికత అన్నాడు ఒక పెద్దాయన.

ఆ మరుసటిరోజుకూడా నీళ్ళు రాలేదు.

"కోటలోకి పోయి ఒక బిందె చేదుకురాపాండి మంచినీళ్ళు" అంది.

నేనా? బిందెలు పట్టుకుని పోవల్లా" అంటూ ఆశ్చర్యపోయాను.

ఎట్ల అంత దూరం నేను పోలేను కదా మరి అంది.

"ఇంత బతుకూ బతికి ఈనాడు బిందెలు పట్టుకుని పోవల్లా నేను వీధిలో? అట్లాంటివన్నీ నాకు చెప్పొద్దు" అన్నాడు ఖండితంగా.

"మరి వంట చేసేది ఎట్లు నీళ్ళు లేకపోతే?"

నీళ్ళు లేకుండా వంట చెయ్యడమెట్లో ఏ శాస్త్రజ్ఞు డైనా కనిపెడితే బావుండు!

"ఈ రోజు హోటల్ నుంచీ తెప్పించుకుందాము భోజనం" అన్నాను.

"మరి తాగేదానికి నీళ్ళూ...?

"ఒక చెంబు నీళ్ళు ఎవర్ని అయినా అడిగి తీసుకో! నువ్వు బాబుగాడు తాగండి. నేను హోటల్‌లో తాగొస్తాను.

ఇది సంసారమా?'' అంటూ అరిచింది సహనం కోల్పోయి అతను ఇంట్లో నుండి బిందె ముట్టుకోకూడదు'' అని భీష్మించుకుని బయటకు వెళ్లి రాత్రి ఎనిమిది గంటలకు తిరిగివస్తాడు.

వంట చేశావా అని అడగటానికి నోరు రాలేదు. గిన్నెల కారియర్ తీసుకురా, భోజనం తెస్తాను'' అన్నాను గొంతు పెగల్చుకుని అన్నం చేసినాను. ఆ చెంబులో నీళ్ళున్నాయి, కాళ్లు కడుక్కుని వచ్చి కూర్చోండి'' అంటూ బాబుగాడ్ని కేకేసింది. ''అన్నం తిందువు రారా'' అని

''అయితే కాళ్ళు కూడా కడుక్కోవచ్చు అన్నమాట!''

''ఎక్కడ సంపాదించినావు నీళ్లు'' అని అడిగేదానికి ధైర్యం చాల్లేదు చాపలు పరిచి మూడు ప్లేట్లలో అన్నం వడ్డించింది.

ప్లేట్ల పక్కన రెండు చెంబుల్లో నీళ్ళు పెట్టింది.

ఇదిగో! ఈ పెద్దచెంబులో నీళ్ళు తాగేదానికి. ఈ చిన్న చెంబులో నీళ్ళు చేతులు కడిగేదానికి'' అంటూ ఒక హెచ్చరిక చేసింది. అన్నం ముద్ద నోట్లో పెట్టుకోబోతుంటే నాలో అపరాధభావం. పాపం! ఎన్ని అగచాట్లు పడిందో ఈ కొన్ని నీళ్ళు సంపాదించడానికి అని. పిల్లగాడు ప్లేటులో చేతులు కడుక్కుంటుంటే పల్లెంలో నీళ్ళు ఒలకబోతుంటే చూసి అన్ని నీళ్లు ఒలకబోయొద్దురా'' అంటూ అరిచింది. ఆ పిల్లాడు భయపడిపోయి నిశ్శబ్దంగా చెంబు కింద పెడ్డాడు. అప్పుడు గమనించింది. ఆ చెంబుని అతి పెద్ద చెంబు? అది మంచినీళ్ళ చెంబు!!

''అయ్యో! ఎడంచేత్తో ధనధనా ఉతికింది వాని చెంపల్నీ, వీపునీ, తలనీ ఎక్కడ పడితే అక్కడ.

''అమ్మా... అమ్మా... లేదమ్మా! ఇంక ఒలక బోయనమ్మా'' వాడి పెడబొబ్బలు. నోరంతా వెళ్ళబెట్టి ఏడుస్తుంటే ముఖంలోని చెంపలు కళ్ళపైకి సాగాయి. వాని కళ్ళల్లో కూడా నీళ్ళు తిరిగినాయి. ఆమె పిచ్చెత్తినట్లు దబదబా కొడతానే వుంది. భర్త అడ్డుకుంటానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు. కొంచెంసేపటికి వాణ్ణి కొట్టడం ఆపి ఏడుస్తూ కూర్చుంది. తలెత్తి భర్త కళ్ళల్లోకి చూసి అతని కన్నీళ్ళు చూసి బావురుమంది. అప్పటికే వాళ్ళ బాబు తండ్రి వెనక చేరి గోడవైపు నక్కి కొగిలించుకున్నాడు. రాత్రి పదింటికి పడుకుందామని వాళ్ళు పక్కలు వేసుకుంటుంటే నీళ్ళు నీళ్ళు అంటూ వీధిలో కేకలు విని రెండు బిందెలు తీసుకుని బయలుదేరింది. అతని భార్య రెండు బిందెలు తీసుకుని బయల్దేరుతుంది. భర్త కూడా రెండు ప్లాస్టిక్ బిందెలు తీసుకుని బయల్దేరుతాడు. భార్య తన భర్త ముఖంలోకి చూసింది. ''నేనూ వస్తాన్లే పద అంటాడు. ఆమె కళ్ళల్లో జాలి! వారంరోజుల నుంచి నీళ్ళు తీసుకు రమ్మని పట్టి పీకి సతాయించి తీరా తన భర్త బిందెలు పట్టుకుని బయల్దేరేప్పటికి ఆమెలో గిల్టీ కాన్షస్‌నెస్; భర్తతో నీళ్ళు మోయించ బోతున్నానుకదా అని. అయితే నిద్ర పోతున్న బాబుగాన్ని ఒకసారి ముద్దు పెట్టుకుని పక్కింట్లో పడుకోబెట్టి వచ్చి భర్త కూడా నీళ్ళ కోసం బయలు దేరుతాడు. కొళాయి దగ్గర గుంపులు గుంపులుగా జనం కోలాహలంగా ఉంది. ఇద్దరు ముగ్గురు ఆడవాళ్ళు నోట్లో నీళ్ళు పోసుకొని మంచినీళ్లే మంచినీళ్ళే అంటారు. కొన్నిసార్లు ఉప్పునీళ్ళు కూడా వస్తుంటాయట. ఇతని భార్య మిగతావాళ్ళని జోరుగా వస్తున్నాయా నీళ్ళు అని వాకబు చేస్తే ''చిన్న పిల్లోల్లు ఒంటికి పోసినట్లు వస్తాన్నాయి'' అని చెప్తుంది ఒక ఆయమ్మ. ఇలాంటి పరిస్థితులలో కొందరు అక్కడ గుమిగూడి రాయలసీమ మీద జోకులు వేసుకుంటుంటారు. ''కొన్నేండ్లకు అనంతపురం ఎడారి అయిపోతుందంట'' ''అప్పుడు మా ఇంటికి నువ్వూ; మీ ఇంటికి నేనూ రావల్లంటే ఒంటె మీద తప్ప రాలేము'' నవ్వుతున్నారు. ''ఒకవైపు తుఫానొచ్చి ఊర్లకి ఊర్లే మునిగిపోతుంటే ఇక్కడ మన అనంతపురం మీద జల్లులు కూడా పడవు''. జలప్రళయమొచ్చి ప్రపంచమంతా మునిగిపోయినా మనకేం భయం వుండదు. ఇంత తేమ కూడా కాకుండా పొడిపొడిగా తేలతానే వుంటుంది మన రాయలసీమ. మళ్ళీ అందరిదృష్టి బిందెలపైకే మళ్ళింది.

ఒకరి బిందెలో ఒక కుక్క అటుగా వచ్చి చటుక్కున మూతిపెట్టి నిండు బిందెలోని నీళ్ళని చప్పరించింది. అయితే ఆ బిందెలోని నీళ్ళని కిందికి ఒలకబోస్తాంటే - అయ్యో! అయ్యో! కిందికి యాల ఒలక బోస్తానమ్మా? నా బిందెలోకి అయినా పొయ్యి. ఇంట్లో ముఖాలు కడుక్కునే దానికి వుంటాయి" అని పోయించుకుంటుంది. ఒక నడివయసు పనిమనిషి. అంతలో భార్యాభర్తల నీళ్ళు పట్టుకునేవంతు వస్తుంది. అంతలో కరెంటు పోతుంది. నోటికాడ కూడు తీసేసినట్టుంది నా భార్య ముఖం" అన్నట్టుగా భావిస్తాడు భర్త. ఇలాంటి పరిస్థితులున్నాయి. వీధి కొళాయిల దగ్గర కొట్లాట. కడవ నీళ్ళకోసం ఇద్దరాడవాళ్ళ మధ్య తలెత్తిన కొట్లాట మగవాళ్ళ మధ్య యుద్ధంగా మారింది. గాల్లో చెప్పులు లేచినాయి. గాల్లో కట్టెలు ఆడినాయి, బుర్రలు పగిలినాయి; నెత్తుర్లు కారినాయి - ఒక్క కడవ నీళ్ళ కోసం! పోలీసులు వచ్చి పదండ్లే స్టేషన్‌కి! మీకు నాగరికత అంటే ఏమో తెలీదురా! మిమ్మల్ని ఊర్లోకి రానియ్యకూడదు. బైట ఉంచల్ల అంటూ పోలీసులు మగవాళ్ళు ఇద్దరినీ ఈడ్చుకుంటూ పోతారు. ఆ ఇద్దరు ఆడవాళ్ళు ఇంకా ఒకర్నొకరు తిట్టుకుంటూనే ఏడుస్తా పోతున్నారు వాళ్ళ వెనకల.

"ఎవరు ఎన్ని నీళ్ళు వాడతారో తెలిస్తే వాళ్ళ నాగరికత ఏపాటిదో చెప్పెయ్యొచ్చు" అనేది ఒక సూక్తి! తాగేదానికి ఒక కడవ నీళ్లు నోచుకోలేని వారికి ఏ నాగరికత ఉంటుంది? అన్న వాక్యాలతో ఈ కథ ముగుస్తుంది. ఇలాంటి పరిస్థితులు నేపథ్యాలను రాయలసీమ కథకులు కథలుగా మలిచారు.

ఉపయుక్తగ్రంథసూచి :

1. కథాశిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య
2. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మారిషస్ దేశంలోని తెలుగువారి పెళ్ళిపాటల్లో అనుబంధాలు

– డా॥ రొజ్వంతీ దొలయ్య, మహాత్మా గాంధీ సంస్థ, మారిషస్.

మారిషస్ బహుభాషలకూ బహుమతాలకూ నిలయం. ఇక్కడి ప్రవాసాంధ్రులు తమ భాషాసంస్కృతులను పరిరక్షించటానికి అన్నీ విధాలా పాటుబడుతున్నారు. తమ భాషతోపాటు తమ ఆచారవ్యవహారాలను కూడా భద్రపరచటానికి కృషి చేస్తున్నారు. ఇక్కడి తెలుగువారి జీవితంలో పెళ్ళిపాటలు అంతర్భాగమయ్యాయి. ఈ వ్యాసంలో ఇక్కడి తెలుగువారి పెళ్ళిపాటల్లోని అనుబంధాలను, నేటి జీవితంలో వాటి ప్రత్యేకతలను, ప్రాముఖ్యాన్ని పరిశీలించటం జరుగుతుంది.

ముఖ్యాంశాలు :

ప్రవాసులు, బహుభాషీయత, పెళ్ళి పాటలు, సంస్కృతీకరణం రొడ్రీగ్స్, ఆగలెగా, సెంట్ బ్రాండొఉ వంటి తోటి ద్వీపాలతో కూడి "ఇంద్రధనుస్సు ద్వీపం"గా పేరుపొందిన మారిషస్ బహు భాషలకు, బహు మతాలకు నిలయమైంది. "Mauritius is a multiethnic and multilingual country%" అని Rajah-Carrim (2007) తెలియజేశారు. 1834వ నించి 1870వ మధ్యకాలంలో భారతదేశంలోని ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలవల్ల చాలా మంది తెలుగువాళ్లు తమ మాతృభూమిని వదిలి కూలీలుగా ఇక్కడ వచ్చారని చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తుంది. ఈ ద్వీపంలో అడుగుపెట్టినప్పుడు వారు తమతోపాటు రామాయణ మహాభారతాలు చేపట్టి వచ్చారు. ఇంతేకాకుండా వారు తమ భాషా సంస్కృతులను, ఆచార వ్యవహారాలను భద్రపరచటానికి అన్ని విధాలా ప్రయత్నించేవారు. ఆ కాలంలో వారు ఎన్నో కష్టాలు అనుభవించినా, చిన్న చిన్న గుడిసెలలో ఉండి, తమ గ్రామదేవతలనూ ఇలవేల్పులనూ ఆరాధిస్తూ, తమ మతాన్ని అవలంబించేవారు. అయితే ఈ వలసదారులకు వ్యాకరణం తెలియకపోయినా, వారు తమ పిల్లలకు పాటల, నాటకాల ద్వారా తెలుగు నేర్పించేవారు. రామదాసు కీర్తనలు, భజనలు, నాటకాలు, శ్లోకాలు, నృసింహ శతకం మొదలైనవాటి ద్వారా తెలుగు భాషపట్ల వాళ్లకున్న మమకారాన్ని ప్రదర్శించటం మాత్రమే కాకుండా వాటిని భావితరాలకు కూడా అందించారు (భాస్కర్, 2015). తమ మాతృదేశానికి దూరమై, చెరకు పొలాల్లో పని చేస్తున్న ఈ వలసదారులకు ఉగాది, రామభజనలు, సింహాద్రి అప్పన్న పూజలు, అమ్మోరు పండుగ వంటి పండుగపబ్బాలు ఎంతో ఉల్లాసాన్ని కలిగించేవి. దైనందిన శ్రమను మరచిపోయి వారు ఈ ఉత్సవాల్లో ఉల్లాసంగా పాల్గొనేవారు. వారి జీవితంలో కీలక స్థానం వహించిన కార్యక్రమాల్లో పెళ్ళిళ్ళు కూడా చెప్పుకోదగ్గవి. వివాహం అనేది ఒక సాంస్కృతిక సార్వజనీన కార్యం. అందువల్లనే పెళ్లి అంటే ఎవరికైనా ఆనందోత్సాహమే. కర్మప్రధానాలైన వివాహకార్యాలు, పండుగలు, వ్రతాలు, నోములు మొదలైనవి నేడు వేడుకలైపోయాయి (సుందరం, 2015).

ప్రపంచీకరణవల్ల ప్రపంచమంతా ఒక చిన్న గ్రామంలా తయారయింది. కాని ప్రాబల్య సంస్కృతీకరణం (acculturation)వల్ల మానవుడు కొంత వరకు తన మూలాలను, సంప్రదాయాలను కోల్పోతున్నాడు. ఇంతేకాకుండా మారిషస్ వంటి బహు సంస్కృతుల దేశంలో మా పూర్వీకుల ఆచార వ్యవహారాలను భద్రపరిచే అవసరం ఎంతగానో ఉంది. ఇంతకు ముందు చెప్పినట్టు, మారిషస్ బహు భాషలకు, బహు మతాలకు, బహు సంస్కృతులకు నిలయం. కాబట్టి ఇక్కడ ఉన్న భాషలూ సంస్కృతులూ ఒక దాన్ని ఒకటి ప్రభావితం చేయటం సహజమే.

సాధారణంగా పెళ్ళిళ్ళో పెళ్ళిపాటలు చాలా ముఖ్యమైనవి. వివాహ కార్యక్రమాలైన రాట వేయటం, నలుగు

పెట్టటం, తలంబ్రాలు పోయటం మొదలైన ప్రతి ఒక ఘట్టానికి సంబంధించిన పాటలున్నాయి. ప్రస్తుత పరిశోధన పత్రంలో మారిషస్ దేశంలోని తెలుగు పెళ్ళిపాటల్లో అనుబంధాల గురించి చర్చించటం జరుగుతుంది. పెళ్ళి పాటలు స్త్రీల పాటలుగా పరిగణింపబడతాయి. మామూలుగా స్త్రీలు లేని ఉత్సవాలే ఊహించలేం. పెళ్లిపాటల ప్రచారంలో స్త్రీల పాత్ర కీలకమైనదనాలి. మారిషస్ దేశంలో తెలుగు సాహిత్యంలో ఈ పెళ్ళిపాటలు గుర్తింపదగినవి. 1983లో మొట్టమొదటి సారిగా మహాత్మా గంధీ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాషా సంస్కృతీ అభిమానియైన శ్రీ సోమన సోమయ్యగారు దేశమంతటా తిరిగి, స్త్రీలు పాడే పెళ్ళిపాటలను సేకరించారు. దేశమంతా తిరిగినా, ఎక్కడైనా కూడా పూర్తి పాటలు సేకరించలేకపోయారు. ఇక్కడ కొన్ని పంక్తులు, అక్కడ కొన్ని పంక్తులు - అలా సేకరించాక ఆ పాటలకు లిఖిత రూపమిచ్చారు. అప్పుడు వాటిని తొలి సారిగా ఆ సంవత్సరంలోనే - అంటే 1983లోనే - ''మాంగళ్యం'' అనే పేరున పది పెళ్ళిపాటల కాసెట్టు తయారు చేయటం జరిగింది. ఆ తర్వాత 2007వలో ఇంకొక సారి శ్రీ సోమన సోమయ్యగారు సొంతంగా కొన్ని పాటలు రచించి ''కళ్యాణ మంజుల వాణి'' పేరిట పెళ్ళిపాటల కొత్త సీడీ ఒక దాన్ని తయారు చేశారు. ఈ విధంగా మారిషస్ దేశంలో మొత్తం పదిహారు పెళ్ళిపాటలున్నాయని గుర్తించవలసిన అంశం.

కొట్నాల పాటలు, నలుగు పాటలు, వధూవరుల పాటలు, తలుపు దగ్గర పాటలు, అప్పగింతల పాటలు, కట్నాల పాటలు మొదలైనవి పెళ్లిలో జరిగే వేడుకలన్నిటిని వర్ణించే పాటలెన్నో ఉన్నాయి (నాగయ్య, 2009). పెళ్ళిళ్ళో బంధువుల ప్రాత చాలా కీలకమైనది. మారిషస్?లోని తెలుగు పెళ్ళిపాటలను పరిశీలిస్తే తల్లిదండ్రులు, అత్తమామలు, అక్కసెల్లెళ్ళూ వంటి బాంధవ్యాలు ఎంత ముఖ్యమైనవో గుర్తించవచ్చు.

వివాహపు తేదీ నిశ్చయమైన తర్వాత సాధారణంగా బుధవారంనాడు ''రాట''ను స్థాపించటంతో పెళ్ళి మొదలవుతుంది (సాకప్పడు, 2013). సాధారణంగా ముత్తైదువలు మామిడి, చెరకు (రావి కొమ్మకు బదులు), నేరేడు అనే మూడు రకాల కొమ్మలను పసుపు త్రాడుతో కట్టి ''రాటను'' తయారు చేస్తారు. ఈ ఆచారంలో ముత్తైదువుల, పెళ్ళికూతురి స్నేహితురాళ్ల పాత్రలను చిత్రించే పాటలు రాట, కొట్నాల పాటలు. వీటిలో చెలికత్తెల మధ్య ఉన్న అనురాగం స్పష్టమవుతుంది.

తెలుగువారిలో పసుపు దంచటంతో పెళ్ళి పనులు కొనసాగుతాయి. పసుపు మంగళప్రదం, సౌభాగ్య చిహ్నం కావటంవల్ల ఈ ఆచారానికి ప్రాధాన్యత కలిగింది. అందువల్లనే పెళ్ళిళ్లో ముత్తైదువుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. ఈ ప్రాముఖ్యం నలుగు పాటల్లో కనిపిస్తుంది.

''సువ్వి సువ్వి సువ్విలాలి నా సువ్వలీలాలి
నా సువరే దంచాలే సుదతి యేడుగురు''

అనే పల్లవితో పాట మొదలవుతుంది.

గిన్నెలోని పాలు పోసి రోలు కొట్టి దంచుకొని
సువ్విలాలి పాడండమ్మా సూవిలాలి
సఖియలందరు గూడి కొని సూవిలాలి
సువ్వి సువ్వి సువ్విలాలి నా సువ్వలీలాలి...''

వధూవరులకు పసుపు వేడుకలు నిర్వహించటాన్ని కూడా వివాహంలో అతి ముఖ్యమైన ఆచారంగా భావిస్తాం. సాధారణంగా ఇక్కడ శుక్రవారంనాడు (శుక్రవారం లక్ష్మీ దేవిని పూజిస్తే మంగళప్రదమని నమ్మకం - కాని కొందరు దీన్ని శనివారంనాడు కూడా జరుపుకొంటారు) పసుపులో పెళ్లికొడుకు పక్షంనించి ఏడుగురు ముత్తైదువలు పసుపు కుంకుమలూ పళ్లూ మిఠాయిలూ కానుకలనూ తీసుకుని పెళ్ళికూతురి ఇంటికి వెళ్తారు. అక్కడ పెళ్ళికూతురిని పీటమీద కూర్చోబెట్టి, ఒళ్లంతా పసుపు రాస్తూ ఈ పాట పాడతారు. పెళ్ళికూతురికి రుద్దే పసుపు పెళ్ళికొడుకు ఇంటినించి వస్తుంది కాబట్టి ముత్తైదువలు పాడే పాట ఇలా ఉంది.

"మీ మావాఉ! ఓ మీ మావాఉ! మీ మావాఉ
దశరథుడు పంపిన నలుగు
నలగాలీ సీతమ్మ తగులరావమ్మా?
మీ అత్తా! మీ అత్తా! మీ అత్తా కంసెల్యా పంపిన
నలుగు
నలగాలీ సీతమ్మ తగులరావమ్మా..."

ఈ పాటను పరిశీలిస్తే ''మామ'' అనే పదం ''మావాఉ''గా మారిపోయిందని గమనించవచ్చు. మారిషస్ దేశస్థులకు మాతృభాషయైన క్రియోల్ భాషా ప్రభావంవల్లగానో, ఇక్కడ ఎక్కువ వ్యవహారంలో ఉన్న ఫ్రెంచి భాషా ప్రభావం వల్లగానో, కొన్ని పదాల ఉచ్చారణలో ఇటువంటి మార్పులు గుర్తించవచ్చు. ఉదాహరణకు : మామ - 'మావాఉ'గా, రసం - 'రాసొఉ'గా, అప్పళం - 'అప్లాఉ'గా మారిపోయాయి.

ఇక్కడి తెలుగువారి ఆరాధ్య దైవం శ్రీరాముడు. అందుకే ఈ పెళ్ళిపాటల్లోని నాయికానాయకులు సీతారాములే. వధూవరులను ఆదర్శదంపతులైన సీతా రాములతో పోల్చటం జరుగుతుంది. అందుకే ఈ పాట చరణాల్లో కూడా ''కంసెల్యా, కైకమ్మా, సుమిత్ర'' అని సీతాదేవి ముగ్గురు అత్తలను పేర్కొనటం జరుగుతుంది. ఈ పాటల్లోని భాష చాలా యాసగా ఉందని గమనించ వచ్చు. ''కౌశల్య''ను ''కంసెల్యా'' అనేవారు. పాతకాలంలో ఇక్కడ చాలా మంది స్త్రీలకు ''కాంసెల్'' అనే పేరు పెట్టేవారు కూడా.

ఇలా ఒక సారి పెళ్ళికూతురికి ఒళ్ళంతా పసుపు రుద్దిన తర్వాత ముత్తైదువలు ఆమెను ఇంటిలోపలికి తీసుకెళ్ళి పెళ్ళికొడుకు కుటుంబం పంపిన పట్టుచీర, నగలూ పూలూ మొదలైనవాటితో ఆమెను బాగా అలంకరిస్తారు. మళ్ళీ బంధువుల సమక్షంలో ఆమెను పీటమీద కుర్చోబెట్టి, పసుపు రాస్తూ ఈ పాట పాడతారు. ఈ పాట తెలుగు వివాహాల్లోని మేనమామ పాత్రను వర్ణిస్తుంది.

"మేనమావాఉ పంపిన నలుగు
మేనమావాఉ పంపినారు విల్వైన పట్టు కోక
సెంగు విడిసి కట్టండమ్మా కుసువులందరూ
మేనమామ పంపిన నలుగు
మేనమావ పంపినారు విల్వైన పట్టు రేక
విడిసి విడిసి కట్టండమ్మా కుసువులందరూ
మేనమావాఉ..."

వ్యక్తి జీవితంలో అతని బంధుత్వ సంబంధాలు మాత్రమే కాక, దేవుడి పాత్ర కూడా అమూల్యమైనది. వ్యక్తికీ దేవుడికీ మధ్య ఉన్న అనుబంధాన్ని వర్ణించటం చాలా కష్టం. పెళ్ళిళ్ళో వధూవరులను సీతారాములతో పోల్చటం మన సంప్రదాయం. ఈ అనుబంధాన్ని వర్ణించే పాట ఇది:

"ధరణి భారము నిప దశరథేశ్వరునకు కరుణతో
కంసెల్య గర్భానికి వచ్చి
పరమ యోగీంద్రులకు బాధలు మాన్పినట్లు,
పరమాత్మ సిరి రామచంద్రులకును
ఇలని విశ్వామిత్రు వేగమునవచ్చి, యమరంగ
తాటకీ సమరం కూర్చి
ఖ్యాతిగ హరవిల్లు చేతబట్టి ద్రుంచి సీతని పెళ్ళాడి
సిరి రాములకును"

"స్త్రీ సంతానాన్ని కన్న తల్లిదండ్రులకు హృదయ విదారకమైన సన్నివేశం అప్పగింతలు" (విజయలక్ష్మీబీ పు. 112). కూతురిని కని, పెంచి, ఆమెను వేరొకరి చేతు లందించేటప్పుడు, ఆ తల్లిదండ్రులకు కలిగే దుఃఖం ఇంతంతనరానిది. పెళ్ళికూతురిని అత్తమామల ఇంటికి పంపేటప్పుడు, పెద్దలు అమెకు ఇచ్చే సలహాలు, ఆశీస్సులు తర్వాతి అప్పగింతల పాటలో కనిపిస్తాయి.

"రావే రావే ముద్దుల బాల, యుండు నీ పతి తోడు
(కుమారి)
పతి మీద దయ యుంచు" ....."తల్లి తండ్రికి
దండము బెట్టిన నీకు చాలా దీవెనలు

సుగంధ పుష్పాల హారము మెడలో, ఉండు నీ పతి తోడు..."

తర్వాతి పాటలో శ్రీకృష్ణుడికీ, తన చెల్లెలియైన సుభద్రకీ మధ్య జరిగే ప్రశ్నోత్తరాలు చూపరులకు ఎంతో వినోదాన్ని కల్గిస్తాయి.

"ఎవరమ్మా మీరు మా ఇంట్లో ఉండేది వారు ఎవర మెరుగ తెల్పవమ్మా విన్నపములు వినుమమ్మా"

దానికి జవాబుగా సుభ్రద : "భువన జన పాలే గురిన సంపన్ను నేను, సుభద్ర మీ చెల్లెలన్నా"

పెళ్ళయ్యాక వధూవరులు ఇంటికి రాగా, వరుడి చెల్లెలు తెలుపును అడ్డగిస్తే (ఉత్తర భారతదేశంలో వివాహాల్లో కనిపించే 'ద్వార్ రోకాయి'కు పోలిక), అతను తలుపు తీయమని ఆమెను అన్ని విధాలా ఒప్పించటానికి ప్రయత్నిస్తాడు.

"సదరంచు చీరె నీకు, బావకి పట్టు సెల్వ, తలుపు తీయవే ఇక చెలియా
సదరంచు చీరె వలదు, బావకి సెల్వ వద్దు, నీ ఆడబొట్టి అరణమీయన్నా"

ఈ అనుబంధాన్ని వర్ణించే మరొక పాట :

"ముత్యాల వాన కురిసే ముక్తి నీ వదినె తడిసే, తలుపు తీయవే చెలియా తగువులున్నాయి" అని వరుడు చెప్పగా, దానికి అతని చెల్లెలు:

"ముత్యాల వాన కురలే ముక్తి మా వదినె తడలే, తలుపు తీయను అన్నా తగువులు లేవు అన్నా"

ఇలా అన్న చెల్లెలిద్దరూ ఒకరినొకరు ఆటపట్టిస్తూ పాట కొనసాగుతుంది.

"వజ్రాల వాన కురలే ముక్తి మా వదినె తడలే, అన్నా నా ఆడబొట్టి అరణమీయన్నా అన్నా అరణమీయన్నా
ముక్కుకి ముంగిలిస్తా చెవికి చెలువలిస్తా, అమ్మా నీ ఆడబొట్టి అరణమియ్యను
ముక్కుకి ముంగివలదు చెవికి సెలువ వలదు, అన్నా నా ఆడబొట్టి అరణమీయన్నా
కాలుకి కడియాలిస్తా కాలవెన్ని మట్లు ఇస్తా, అమ్మా నీ ఆడబొట్టి అరణమియ్యను
కాలుకి కడయా వలదు కాలవెండి మట్లు వలదు, అన్నా నా ఆడబొట్టి అరణమీయన్నా"

ముత్యాల వాన, వజ్రాల వాన కురుస్తున్నదనీ, వదినె తడిసిపోతుందనీ, తలుపు తీయమనీ చెల్లెలిని బతిమాలినా, అమెకు అనేక ఆభరణాలు ఇస్తానని అన్న చెప్పినా చెల్లెలు ఒప్పుకోదు. తనకు వదినె అరణం కావాలని చెల్లెలు చెప్తుంది. అన్నకు చెల్లెలికి మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని చిత్రిస్తాయి ఈ పాటలు.

ముగింపు :

పెళ్ళి అంటే ఇద్దరి మనుష్యుల మధ్య మాత్రమేకాక, రెండు కుటుంబాల మధ్య ఏర్పడే బంధం. పెళ్ళిలో పెళ్ళిపాటలు కీలక పాత్ర వహిస్తాయి. సమాజంలో ఇవి ప్రతిబింబించే సాంస్కృతిక, సాంఘిక అంశాలను నిర్లక్ష్యం చేయటం అసాధ్యం. ఈ అంశాలు ప్రపంచ సాంస్కృతిక దృష్టిలోని అంతర్భాగాలు. ఈ పాటల్లో అనేక సందేశాలూ పదాలూ దాగివున్నాయి. మారిషస్ సమాజంలో అనేక భాషల్లో పెళ్ళిపాటలున్నాయి. ఇక్కడ ప్రచారంలోనున్న తెలుగు పెళ్ళిపాటలను పరిశీలిస్తే పెళ్ళిళ్ళో బంధు మిత్రుల ప్రాముఖ్యం స్పష్టమవుతుంది. కుటుంబంలో ఏదైన కార్యం జరుపుకోవాలంటే చుట్టరికాల మీదనే ఆధారపడటం మామూలైన విషయం. ఈ ఆధునిక కాలంలో వ్యక్తి జీవితంలోని సమయాభావంవల్ల కుటుంబ విలువలు క్షీణించిపోతున్నాయి. కాబట్టి ఈ విలువలనూ బాంధవ్య సంబంధాలనూ పునరుద్ధరించేవి పెళ్ళిళ్ళే అనటం అతిశయోక్తి కాదనుకుంటాను.

ఉపయుక్త గ్రంథాల సూచి :

1. నాగయ్య, జి. (2009). తెలుగు సాహిత్య సమీక్ష - రెండవ సంపుటము. (ఆరవ ప్రచురణ). తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణలు. మోహన్, జి.ఎస్. (2010). జానపద విజ్ఞానాధ్యయనం. కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం.
2. విజయలక్ష్మి, ఎమ్. (n.d). జానపద గేయ గాథల్లో స్త్రీ. తిరుపతి: శారదా ప్రింటర్స్.
3. సుందరం, ఆర్.వి.యస్. (2015). అంధ్రుల జానపద విజ్ఞానం. (4వ ముద్రణ). హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
4. BHASKAR, T.L.S. (2015). Telugu Language in Mauritius. Available at: https://mauritiantelugu.wordpress.com/2015/06/16/18/
5. MULAUDZI, P. A. (2013). The role of indigenous weddings songs in modern times, Muziki, Vol. 10 (1), pp. 42-51, DOI: 10.1080/18125980.2013.805968 [Accessed on: 04.10.2021; 11:42]
6. RAJAH-CARRIM, A. (2007). Mauritian Creole and Language Attitudes in the Education System of Multiethnic and Multilingual Mauritius. Journal of Multilingual and Multicultural Development, Vol. 28 (1), pp. 51-71.
7. SOKAPPADU, R. (2013). The Telugu Marriages in Mauritius. (2nd ed.). Mauritius: HS 3 Printing.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఎరుకల భాషి – బహువచన రూపాలు

– డా॥. వి.ఎమ్.సుబ్రహ్మణ్య శర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్(సి), భాషాశాస్త్ర విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం.

ప్రపంచలో దాదాపు 8000 భాషలు ఉంటే రాబోయే రోజుల్లో సగం భాషలు అంతరించిపోయె ప్రమాదం ఉంది అని పరిశోధనలు చెబుతున్నాయి. భారతదేశలో కూడా గిరిజన భాషలు చాలావరకు అంతరించి పోయే ప్రమాదం ఉందని యునెస్కోలాంటి సంస్థలు హెచ్చ రిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలోని ఎరుకల భాషపై భాషా శాస్త్ర దృక్పథంతో పరిశోధన చేస్తున్నాను. దానిలో భాగంగా ఎరుకల బహువచన రూపాన్ని, వాటి పరిసరాలను పత్రంలో విశ్లేషిండం జరిగింది.

ముఖ్యాంశాలు :

తెలంగాణ, ఎరుకల భాష, బహువచన రూపాలు, భాషాశాస్త్రం.

ఉపోద్ఘాతం :

ఎరుకల ద్రావిడ భాషకుటుంబానికి చెందినది. తెలుగు, తమిళ, కన్నడ భాషాపదాలను కలిగిఉన్న ఒక విలక్షణమైన భాష. ఎరుకల భాష మూలాల్ని, ఏ ఉప భాషాకుటుంబానికి చెందుతుందనే అంశాలపై పరిశోధకు లకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికి ఇది తెలుగు, తమిళ, కన్నడ భాషలతో పాటే ములద్రావిడభాష నుంచి విడిపడి పోయిందని అభిప్రాయం (ఉమా మహేశ్వర రావు, రూసా2.0 లో భాగంగా ఉపన్యాసం,2020). ఎరుకల వారిని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. గ్రియర్సన్ (1906) 'కొర, కుఱ్ఱు, కొరవ, కొరచ' అనేవి ఎరుకలకు సామానార్థకాలుగా చెప్పారు. ఆంధ్ర,, తెలంగాణ ప్రాంతాల్లో 'ఎరుకలు, యెరుకలు, ఎలుకల' అని, కర్ణాటకలో 'కోరమరాలని', తమిళనాడులో 'కొరద, కొరచ' అని, మహారాష్ట్ర లో 'కైకడీ'లని మధ్యప్రదేశ్‌లో 'కుర్రు' అని, శ్రీ లంకలో 'వెల్లలు'లని, పాండిచ్చేరిలో 'నిద్దనార్' అని వీరిని పిలుస్తున్నారు (కుర్రు మాసపత్రిక, 2006).

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో ఎరుకలవారుగా వ్యవహరింపబడుతున్న ఈ గిరిజన తెగవారు తమను తాము కుర్రుగాపిలుచుకుంటున్నారు.

పూర్వ పరిశోధనలు :

ఎరుకల భాషా? మాండలికమా? అనే విషయంలో కొంతమంది భాషాశాస్త్రజ్ఞులు ఎరుకలను తమిళ మండలికంగా అభిప్రాయ పడ్డారు (కృష్ణమూర్తి, ద్రవిడియన్ లాంగ్వజెస్, 2003 & శ్రీనివాస వర్మ, ఎరుకల డైలెక్ట్, 1978). తెలంగాణ ప్రాంత ఎరుకల భాష పైన ప్రశోధన చేసిన శర్మ(2007), ఎరుకలను ప్రత్యేకమైన భాషగా పేర్కొన్నారు. యునెస్కో నివేదికలో ఎరుకల కూడా తప్పకుండా అంతరించి పోతుందని అభిప్రాయ పడ్డారు. ఎథ్నోలాగ్ అనే వెబ్సైట్ ప్రకారం ఎరుకలను మిడ్ సైజెడ్ (పది వేలకు పైగా భాషీయులు ఉన్న విభాగంగా) భాషగా గుర్తించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంత ఎరుకల భాషను పరిశీలించినపుడు త్రిప్పట జీవనం కలిగిన వీరి భాషలో తెలుగు, తమిళ కన్నడ భాషల పదాలు నిలిచి ఉన్నాయి అనే విషయాన్ని గమనించాను. ఈ రకమైన పదజాలోంలో బహువచన రూపాలు ఏ రకంగా ఉన్నాయి అనే విషయాన్ని పరిశీలించడమే ఈ పాత్ర ముఖ్య ఉద్దేశం.

అనుకున్న ఉద్దేశాన్ని సాధించడానికి వరంగల్ జిల్లాలోని వ్యవహర్తలనుండి ఎరుకల పదజాలం తీసుకున్నాను. సేకరించిన పదజాలాన్ని సాధ్యమైనంత వరకు పరిశీలించి, బహువచన రూపాలను గుర్తించి వాటి పరిసరాలను సూత్ర రూపంలో క్రింద వివరించాను.

విశ్లేషణ :

1. ఎరుకల నామపదాలు ఏకవచనంలో 'ఉ' అచ్చుతో అంతమయ్యే పదాలు 'గ' అనే బహువచన

ప్రత్యయాన్ని తీసుకుంటాయి. -గలు అనే కన్నడ బహువచన ప్రత్యయాన్ని - గ అనే రూపంలో ఎరుకల భాషలో వాడుతున్నారు.

ఉదా :

ఎరుకల ఏకవచనం	ఎరుకల బహువచనం	తెలుగులో అర్థం
మాడు	మాడుగ	ఎద్దు
ఊడు	ఊడుగ	ఇల్లు
కోలు	కోలుగ	కట్టే
నెల్లు	నెల్లుగ	వడ్లు
పెల్లు	పెల్లుగ	పన్ను/దంతము
నుగ్గు	నుగ్గుగ	కట్టే/కలప
కుంజు	కుంజుగ	పక్షి

2. 'అ'తో అంతమయ్యే పదాలు '-లు' అనే బహువచన ప్రత్యయాన్ని తీసుకుంటాయి. తెలుగులో -లు, -రు అనే బహువచన ప్రత్యయాలలో -లు అనే బహువచన ప్రత్యయాన్ని ఎరుకలు తీసుకున్నారు.

ఈర్క	ఈర్కలు	కాలేయం
ముట్ట	ముట్ట	గుడ్లు
కొడ	కోడలు	ప్రేగు
దొబ్బ	దొబ్బలు	ఊపిరితిత్తులు
పూన	పూనలు	పిల్లి
కేద	కేదలు	గాడిద
కప్ప	కప్పలు	కప్ప

3. అ. పదాంతంలో 'ఒ/ఓ' ఉన్న పదాలు బహువచన పదంగా మారడానికి '-అంగ' అనే ప్రత్యయాన్ని తీసుకుంటాయి. - అంగ అనే ప్రత్యయం తమిళ బహువచన ప్రత్యయానికి దగ్గరగా ఉంది.

కవ్వో	కవ్వంగ	కాకి
కర్గో/కొర్గో	కొర్గంగ	కోతి
నర్సిగో	నర్సిగంగ	నక్క

ఆ. ప్రథమ పురుష ఏకవచన సర్వనామాలు కూడా 'అంగ' ప్రత్యయాన్ని తీసుకుంటాయి.

నాను	నంగ	నేను
నీను	నింగ	నీవు

ఇ. 'మ ' కారం తో అంతమయ్యే పదాలు బహువచన రూపంలో '-అంగ' ప్రత్యయాన్ని తీసుకుంటాయి.

నెరం	నెరంగ	నరం
అద్దం	అద్దంగ	అద్దం
పాదం	పాదంగ	పాదం
సొలమ్	సోలంగ	ఊరు/పట్టణం

4. అ. బంధువాచక శబ్దాలు '-మారు/వారు ' అనే బహువచన ప్రత్యయాన్ని తీసుకుంటాయి.

తెంగిషీ	తెంగిషీమారు	చెల్లే
తెమ్మి/తెంబి	తెమ్మివారు /తెమ్మారు	తమ్ముడు
నంగ	నంగమారు	వదిన
కుల్చి	కుల్చిమారు	భార్య
మెచ్చించి	మెచ్చించిమారు	మరదలు

ఆ. బంధువాచక శబ్దాలు కాని కొన్ని నామ పదాలు (ంమనుష్య) '-ర్రు ' అనే బహువచన ప్రత్యయాన్ని తీసుకుంటాయి. ఇది' -మారు' ప్రత్యయం యొక్క మరొక రూపం.

మొనుసో	మొనుసోర్రు	మనిషి
తెక్కో	తెక్కుర్రు	దొంగ
మూకో	మూకుర్రు	పోలీసు
మొనువో	మొనువోర్రు	రాజు

5. '-దు/-అదు'తో అంతమయ్యే సార్వనామిక ప్రత్యయంతో కూడిన పదాలు -అయే అనే ప్రత్యయాన్ని తీసుకుంటాయి.

కుర్రుదు	కుర్రాయే	ఎరుకల ఆయన /ఆమె
ఉలుగదు	ఉలుగాయే	ముస్లిం ఆయన /ఆమె
ఎన్నదు	ఎన్నాయే	చాకలి ఆయన /ఆమె
తెన్నికోర్దు	తెన్నికోరాయే	బ్రాహ్మణ ఆయన /ఆమె

విశేషణ పూర్వక సార్వనామిక పదాలు కూడా -అయే ప్రత్యయాన్ని తీసుకుంటాయి.

కర్తదు	కర్తాయే	నల్లటి వ్యక్తి
ఒల్లదు	ఒల్లాయే	తెల్లటి వ్యక్తి
గుడ్డిదు	గుడ్డాయే	గుడ్డి వ్యక్తి

6. కొన్ని అమనుష్య వాచక పదాలు -ఇ తో అంత మయ్యేవి బహువచనంలో -ఏ గా మారిపోతాయి.

వాయి	వాయే	నోరు
కోయి	కొయే	కోడి
ముయ్యి	ముయ్యే	నోరు
తుని	తునే	బట్ట

ముగింపు :

ఎరుకల భాష బహువచన రూపాలు, ఇతర ద్రావిడ భాషలతో ఉన్న సంపర్కాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తెలుగు, కన్నడ, తమిళ బహువచన రూపాలు కొంచం రూప భేదంతో ప్రత్యేక పరిసరాల్లో కనపడుతున్నాయి.

ప్రస్తుత పత్రాన్ని చారిత్రక భాషా శాస్త్ర పద్ధతిలో ఎరుకల బహువచన మూలరూపాన్ని నిర్ధారణ చేయడానికి కావలసిన ప్రాథమిక సూత్రాలను ఈ పత్రంలో పొందు పరచడం జరిగింది. అంతే కాకుండా ఎరుకల భాషజ్ఞుల విశాల దృక్పథాన్ని (తెలుగు, తమిళ్, కన్నడ ప్రత్యయాలను భాషలో ఇముడ్చుకున్న విధానం) ఈ పత్రం వివరించింది.

నూతన విద్యావిధానాన్ని (2020) అమలు పరిచి ఎరుకల భాషలోనే వారికి బోధన చేస్తే వారి మాతృ భాషలో బహువచన విధానాన్ని పరిచయం చేయడానికి, పుస్తక తయారీలోనూ, అధ్యాపకులకు పైన ఇచ్చిన విశ్లేషణ ఉపయోగపడుతుంది. యునెస్కో నివేదిక ఆధారంగా అంతరించిపోయే భాషల్లో ఎరుకల కూడా ఉంది కాబట్టి ఎరుకల భాషను భాషాశాస్త్ర పరంగా అవిష్కరించాల్సిన అవసరాన్ని ఈ పత్రంలో చెప్పడం జరిగింది.

ఆధార గ్రంథాలు :

1. Burrow, T. & M.B. Emeneau.1984. Dravidian Etymological Dictionary (second edition). Oxford: Clarendon Press.
2. Grierson,G.A. 1906. Linguistic survey of India vol.iv. Munda and Dravidian Languages. Calcutta: Government of India.
3. Krishnamurti,Bh. 2003. Dravidian Languages. Cambridge University press.
4. Srinivasa Verma, G. 1978.Yerukala dialect: An introduction, Annamalai University, Tamilnadu.
5. దేవి, జి. ఎన్, ఉషాదేవి, ఏ : చంద్రశేఖర్ రెడ్డి,డి.:భారతీయ భాషల ప్రజాసర్వేక్షణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల భాషలు : సంపుటి -3, భాగం -1 .ఎమెస్కో.
6. భీమమ్మ,బి.2017. ఎరుకలసంస్కృతి-సాహిత్యం. గ్లోబల్ రీసెర్చసాసైటీ, హైదరాబాద్ .
7. సుబ్రమణ్యశర్మ,వి.ఎం., 2007. ఎరుకలభాషావర్ణనాత్మక అధ్యయనం: అముద్రిత ఎం.ఫిల్. సిద్ధాంత గ్రంథం. పొట్టిశ్రీరాములు తెలుగు యునివర్సిటి, హైదరాబాద్.
8. http://www.unesco.org/new/en/culture/themes/endangered-languages/atlas-of-languages-in-danger/
9. https://www.ethnologue.com/size-and-vitality/yeu

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు దిన పత్రికలలో ప్రత్యేక సాహిత్య శీర్షికలు (కాలమ్)

– జి. మహేందర్, సహాయ ఆచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగు, తెలంగాణ.

పత్రికా రచనలో ప్రత్యేక శీర్షికలకు గల స్థానం విశిష్టమైంది. ఒకే శీర్షిక (మకుటం)తో రచయితలు పత్రికకు వారం వారమో, పక్షమో, మాసానికి క్రమం తప్పకుండా రాసే ప్రత్యేక వ్యాసాన్ని కాలమ్ (Column) అంటారు. ఈ శీర్షికా రచనలో ఏ వారానికావారం ఏదో ఒక విషయాన్ని తీసు కొని విమర్శ చేయడం, లేదా ఏదో ఒక విస్తృత విషయాన్ని తీసుకొని, దాన్ని అనేక అంశాలుగా విభజించి ప్రతి వారం క్రమానుగుణంగా వివ రించడం కనిపిస్తుంది. పత్రికల్లో సాహిత్య పేజీలకు పండితులు రాసే కాలమ్‌కు అమితాదరణ ఉంటుంది.

ఆంగ్లంలో Column అనే పేరుతో వ్యవహరించే ఈ ప్రక్రియను తెలుగు లో సాహిత్య విమర్శకులు వివిధ పేర్లతో వ్యవహరించారు. ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యం ధారావాహిక శీర్షిక, ధారావాహిక విమర్శ, సీరియల్ శీర్షికలు అని పేర్కొన్నారు. టి. ఉదయవర్లు వారం వారం శీర్షికలు అని, సి. హెచ్. దయానంద్ ప్రత్యేక శీర్షికలు అని, కల్లూరి భాస్కరం సాహిత్య శీర్షికలు అని, డా. జె. చెన్నయ్య శీర్షికలు అని, డా. కె. రామదాస్ సాహిత్య శీర్షికలు అని వ్యవ హరించారు. ప్రస్తుతం ఈ వ్యాసంలో (Literary column) కి సమానంగా సాహిత్య శీర్షిక అని పేర్కొనటం జరిగింది.

శీర్షికను ప్రధానంగా నాలుగు రకాలుగా విభజించవచ్చు

1. సాహిత్య శీర్షికలు 2. సృజనాత్మక శీర్షికలు 3. అనుభూతి ప్రాధాన్యమున్న శీర్షికలు 4. వ్యంగ్య శీర్షికలు

సాహిత్య అంశాలే ప్రధానాంశంగా వెలువడిన శీర్షికల్నిసాహిత్య శీర్షికలుగా పేర్కొనవచ్చు. ప్రస్తుత వ్యాసం లో సాహిత్య శీర్షికలును గురించి వివరించడం జరిగింది. ఇట్లా సాహిత్య సంబంధమైన వ్యాసాలలో (కాలమ్) సాహిత్య విమర్శ కూడా చోటు చేసుకుంటుంది. ఇలాంటి కాలమును నిర్వహించే కాలమిస్టు లకు ఉండే ప్రధాన మైన బాధ్యతలు రెండు అవి. 1. అందరికీ తెలిసినటు వంటి విషయాలమీద ఒక కొత్త దృక్పథం నుండి పరిశీలించటం 2.ఏదో ఒక కారణం వల్ల ప్రధాన స్రవంతి అందరి దృష్టికి రాకుండా పోయిన కవిని కవిత్వాన్ని పరిచయం చేసి సాహిత్యంలో దానికి తగిన విలువ ఆపాదించడం తొలి పత్రికల్లో ఒకటైన 'శ్రీమద్వర్త మానతరంగిణి'(1894-96)లో 'సత్కవి ప్రశంసనము' శీర్షికన ప్రతీ సంచికలో సమకాలీన కవులను గురించి ప్రచురించడాన్ని బట్టి పత్రికలు ప్రారంభమైన కాలంలోనే శీర్షికలు ప్రాముఖ్యం వహించాయని తెలుస్తున్నది.

1913-33 ప్రాంతాల్లో సువర్ణరేఖ, ఆంధ్రపత్రికల్లో పానుగంటి లక్ష్మీ నరసింహారావు వ్రాసిన "సాక్షి" పరంపర ఈ శీర్షికా రచనకు ఒరవడి దిద్దిందని చెప్పవచ్చు. రావూరు సత్యనారాయణ ఆంధ్రప్రభలో నిర్వహించిన ఆషామాషీ (1959) శీర్షిక దాదాపు 35 సంవత్సరాలు కొనసాగింది. తెలుగులో సుదీర్ఘంగా కొనసాగిన సాహిత్య శీర్షికగా దీన్ని పేర్కొనవచ్చు. ఆంధ్రప్రభ వివిధ వ్యాసాను బంధంలో 1957 డిసెంబర్ నుంచి ఆచంట జానకీరాం 'నా స్మృతిపథంలో' శీర్షిక నిర్వహించారు.1977లో విశాలాంధ్రలో ఆర్వీయార్ 'పనికొచ్చేముక్క' శీర్షిక నిర్వ హించారు. ఉదయం'లో 1987లో జి. కృష్ణగారి 'మనసులో మాట' అనేక దశాబ్దాల పరిణామాలను, విశేషాలను తెలియచేస్తూ సాగింది. 1978లో ఉషశ్రీ ఆంధ్రప్రభ ఆదివారం విజ్ఞాన వేదికలో 'భారతంలో చిన్నకథలు' శీర్షిక నిర్వహించారు. 1981లో లత 'ఊహాగానం' శీర్షిక నిర్వ హించారు. 1984 నుంచి ఆంధ్రప్రభలో జి. కృష్ణగారి 'అప్పుడు ఇప్పుడు', అరిపిరాలవిశ్వంగారి 'పరంపర' శీర్షికలు వచ్చాయి.1987 లో కె.వి. రమణారెడ్డి ఆంధ్ర ప్రభలో 'ఆధునిక భారత సాహిత్యకర్తలు' అనే శీర్షిక నిర్వ

హించారు. అదేకాలంలో వుప్పల నరసింహంగారి 'తెలంగాణా' శీర్షిక, తర్వాత పులికంటి కృష్ణారెడ్డిగారి 'రాయలసీమ జీవనశైలి' శీర్షిక ఒక దాని తర్వాత మరొకటి వచ్చాయి.1980 తర్వాత దినపత్రికల్లో సాహిత్య శీర్షికలకు ప్రాధాన్యం పెరిగింది. సాహిత్య పేజీల్లోనూ, ఆదివారం అనుబంధాల్లోనూ సాహిత్య శీర్షికలు ప్రముఖమైన స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా సమకాలీన సాహిత్య రంగం మీద వాటి ప్రాధాన్యం ఎంతో కనిపిస్తుంది. ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'ఆరుద్ర వ్యాసపీఠం'(1982) శీర్షికగా వెలువడిన వ్యాసాల్లో సాహిత్య విమర్శను, పరిశోధనను గాఢమైన అంశంగా స్వీకరించి అనేక కొత్త విషయాలను సైతం సోపపత్తికంగా ఆరుద్ర వివరించారు. ఈ శీర్షిక సాహిత్య శీర్షికకు పరిశోధనాత్మక విలువను సంతరించిపెట్టింది.

ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రాచీన సాహిత్య విషయాలను చర్చిస్తూ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 'ముఖేముఖే' సాహిత్య శీర్షిక నిర్వహించారు. ప్రాచీన సాహిత్యాన్ని పరామర్శిస్తూ ఆంధ్రభూమి సాహితీలో పూర్వ సాహిత్య అపూర్వ విషయ పరిచయ వేదిక 'సరస్వతీ మహల్' (1997) శీర్షిక ను యామిని సరస్వతి గారు నిర్వహించారు. ఆంధ్రభూమిలో ఆధునిక తెలుగు పద్యాన్ని అద్దంలో చూపే వినూత్న శీర్షిక అనే విశేషంతో ప్రారంభమై సుమారు 70 వారాల పాటు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారు నిర్వహించిన సాహిత్య శీర్షిక 'పద్యారామం' (1999). పద్య కవిత్వం పోకడలను ఛందో వైవిధ్యాన్ని ప్రయోగ రీతులను ఈ శీర్షికలో విశ్లేషించారు. ఆంధ్ర భూమిలో ప్రాచీన సాహిత్య కవులని,ఆధునిక పద్య కవులను కూడా పరిచయం చేస్తూ సౌభాగ్య 'తేట తేనెలు' (2000) శీర్షిక నిర్వహించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో తర్వాత ఆదివారం ఆంధ్రభూమి పత్రికలో రాపాక ఏకాంబరాచార్యులు 'అవధానం' (2004)శీర్షిక నిర్వహించారు. ఇందులో అవధానుల ప్రజ్ఞా విశేషాలను వివరించారు. వార్త దినపత్రిక లో ప్రతివారం ఒక పద్యాన్ని విశ్లేషిస్తూ శేషం రామానుజాచార్యులు పద్యం- హృద్యం (2007) శీర్షిక నిర్వహించారు. వేమన కవిత్వాన్నివిశ్లేషిస్తూ డాక్టర్ ఎన్.గోపి గారు సాక్షి ఆదివారం ఫన్ డేలో వేమన్న వెలుగులు (2009) సాహిత్య శీర్షిక నిర్వహించారు. అన్నమయ్య సాహిత్యాన్ని విశ్లేషిస్తూ తాడేపల్లి పతంజలి సాక్షి ఆదివారం ఫన్ డే లో 'అన్నమయ్య అన్నమాట' (2010) శీర్షిక నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో సుదీర్ఘకాలం పాటు వెలువడిన చేరాతలు(1986-94) సాహిత్య శీర్షిక ఆధునిక కవిత్వానికి ఒక విమర్శవేదికగా ఉపయోగ పడింది. భాషాశాస్త్ర దృక్పథం నుంచి చేకూరి రామారావు దాదాపు రెండు వందలకు పైగా ఖండికలను రాశారు. ఈ శీర్షిక ఒక సాధారణమైన కాలమ్ మాదిరిగా కాకుండా ఆధునిక కవిత్వానికి సంబంధించి విమర్శా,పరామర్శలకు ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. ఆంధ్రపత్రికలో 'వారానికో రోజు'(1986) శీర్షికను టి.ఎల్.కాంతారావు నిర్వహించారు. ఈ శీర్షికలో ఆయన సాహిత్యానికి సంబంధించిన అనేక అంశాలను విశ్లేషించారు. ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధంలో టి. ఎల్ కాంతారావు నిర్వహించిన మరో శీర్షిక 'కలాలు - సంకలనాలు'. సుదీర్ఘకాలం పాటు నిర్వహించబడిన ఈ శీర్షికలో కొత్త రచనలు గురించి, పుస్తకాల గురించి ప్రత్యేకించి ఆయన విశ్లేషణ అందించారు. ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధంలో ఆచార్య జి. వి సుబ్రహ్మణ్యం 'సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు' (1988) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ప్రాచీన, ఆధునిక, సమకాలీన సాహిత్యాలను గురించి, ఆయా సందర్భాలలో తలెత్తిన వివాదాల గురించి జి.వి.సుబ్రహ్మణ్యం ఈ శీర్షిక ద్వారా దీర్ఘంగా చర్చించారు. తెలుగులో ప్రక్రియాపరమైన విమర్శకు నాందిపలికిన శీర్షిక ఇది. ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధంలో 'శేషేంద్ర లేఖలు' (1987) శీర్షికగా వెలువడ్డాయి. ఆంధ్ర జ్యోతి ఆదివారం అనుబంధంలో 'తారీఖులు - దస్తావేజులు' (1988) అనే శీర్షికలో హరి సాహిత్యానికి సమాజానికి మధ్య

కాలానికి సంబంధించిన అంశాలను చర్చించారు. ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో జి.లక్ష్మీనరసయ్య 'కవిత్వ నిర్మాణ పద్ధతులు'(1997), 'సామాజిక కళా విమర్శ'(1998) సాహిత్య శీర్షికలను నిర్వహించారు. సమకాలీన, ఆధునిక కవిత్వ నిర్మాణ పద్ధతులను ఇంగ్లీషు పరిభాష ఆధారంగా తెలుగు కవిత్వానికి అన్వయించి చర్చించారు. సామాజిక విమర్శ,కళా విమర్శ రెండు రీతులను ఒక దగ్గరకు చేర్చి కాల్పనిక సాహిత్య రచనల్ని, కవిత్వాన్ని విశ్లేషించారు. ఆధునిక సాహిత్యాన్ని విశ్లేషిస్తూ ఆంధ్రభూమిలో అఫ్సర్'అక్షరాలా'(1997)సాహిత్యశీర్షిక నిర్వహించారు.సమకాలీన సాహిత్యం, దళిత, స్త్రీవాద, మైనారిటీ, ప్రాంతీయ అస్తిత్వవాద సాహిత్యం, అత్యాధునిక సాహిత్యంపైన విశ్లేషణలతో ఈ సాహిత్య శీర్షిక కోన సాగింది. ఆంధ్రభూమి దినపత్రికలో చందు సుబ్బారావు గారు 'చందన చర్చ'(1998) సాహిత్య శీర్షికను నిర్వ హించారు. ఈ శీర్షిక పున: ప్రారంభమై ప్రస్తుతం విశాలాంధ్ర 'సాహితి' అనుబంధంలో నిర్వహించబడు తున్నది. ఆంధ్రప్రభ సాహితీ గవాక్షంలో సిద్ధార్థ నిర్వహించిన సాహిత్య శీర్షిక ప్రెజెం'టెన్స్'(1999). కేవలం కవిత్వ ప్రక్రియను మాత్రమే విశ్లేషించిన సాహిత్య శీర్షిక ఇది. సమకాలీన పత్రికల్లో ప్రచురితమైన ఒక కవితను విశ్లేషించడం ఈ శీర్షిక ప్రత్యేకత. ఆంధ్రప్రభ దినపత్రికలో ఆకెళ్ళ నాలుగో సింహం(1999) సాహిత్య శీర్షికను నిర్వహించారు. విశాలాంధ్ర ఆదివారం సాహిత్య అను బంధంలో డాక్టర్ సోమసుందర్ నిర్వహించిన సాహిత్య శీర్షిక 'చుట్టుచూపు' (2001). ఆధునిక సాహిత్యానికి సంబంధించిన అంశాలు ఈ సాహిత్య శీర్షికలో ఎక్కువగా చర్చించబడ్డాయి. ఆంధ్రభూమిలో జింబో 'గుండెతడి' (2004) శీర్షిక నిర్వహించారు. ఈ శీర్షికలో జింబో ప్రతి వారం ఒకరినుంచి ముగ్గురు వరకు కవులను వారి కవితలను పరిచయం చేస్తూ దాదాపు రెండు వందల మంది కవులను పరామర్శించారు. ఆదివారం ఆంధ్ర ప్రభలో జింబో 'ప్రస్తావన'(2005) పేరుతో సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్రభూమిలో ప్రాచీన,ఆధునిక సాహిత్యాలను విశ్లేషిస్తూ కోవెల సుప్రసన్నాచార్య నిర్వహించిన సాహిత్య శీర్షిక 'రసలోకం' (2005). సాహిత్య పరిణామాన్ని ప్రాచీన, ఆధునిక సాహిత్య వికాసాన్ని గురించి విశ్లేషణలు ఈ సాహిత్య శీర్షికలో మనకు కనిపిస్తాయి. ఆంధ్రభూమి సాహితీలో డాక్టర్ ద్వా.నా.శాస్త్రి ద్వానాం'తరంగం' (2005) సాహిత్య శీర్షికను నిర్వహించారు. ఆంధ్రభూమి సాహితీ అనుబంధంలో సౌభాగ్య స్వ'గతం'(2005) సాహిత్య శీర్షిక నిర్వహించారు. సమకాలీన సాహిత్య విషయాలపై విశ్లేషణతో సూర్య దినపత్రికలో అమ్మంగి వేణుగోపాల్ గారు 'దస్తూరి' (2008) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్ర ప్రభ దిన పత్రికలో ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ 'భావన' (2008) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఇందులోకవులు సాహిత్య గ్రంథాలను గురించి కూడా వివరించారు. ఆంధ్రప్రభ దిన పత్రికలో సుధామ 'కవి కాలమ్'(2009) సాహిత్య శీర్షిక నిర్వహించారు.

సాహిత్య శీర్షికా రచనలో "ప్రొఫైల్స్"కు మొదటి నుండీ ప్రముఖస్థానం ఉంది. ఈ ప్రక్రియను చేపట్టి తర్వాతి శీర్షికా రచయితలకు ఆదర్శప్రాయుడైన శివలెంక శంభు ప్రసాద్ అనేక రంగాల్లో ప్రసిద్ధులైన ఆంధ్రనాయకులను గురించి 'తెలుగు వెలుగులు' శీర్షికతో ఆంధ్రపత్రికలో దాదాపు యాభై ప్రొఫైల్స్ రాశారు. ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం 'తెలుగులో వెలుగు' శీర్షికతో ఆంధ్ర ప్రభలో వారం వారం రాసిన వ్యాసాలు ఆలోచనాత్మకంగా రాశారు. సమకాలీన సాహితీ వేత్తలను పరిచయం చేస్తూ విశాలాంధ్ర దిన పత్రికలో డా. ఎస్వీ.సత్యనారాయణ 'ఈతరం'(2000) సాహిత్య శీర్షిక నిర్వహించారు. వార్త దినపత్రికలో అశోక్ కుమార్ 'అక్షర హాలికులు' (2006) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్రభూమి సాహితీ అనుబంధంలో సౌభాగ్య ఈ కాలం కవులు (2006) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్ర ప్రభ దిన పత్రికలో వృత్తి రీత్యా పోలీసులైన రచయితల పరిచయం చేస్తూ

ఉపాధ్యాయుల రామ్మోహన్ 'పోలీస్ రచయితలు' (2003) నిర్వహించారు. రావులపాటి సీతారాం రావు ,పి. వి సునీల్ కుమార్, పి.రామ్ నారాయణ్ , తేజ్ దీప్ కౌర్ మీనన్ , చిత్తూరి కోటేశ్వరరావు మొదలగు రచయితల ఇంటర్వ్యూలు ప్రచురించారు. మహిళా సాహిత్య వేత్తలను పరిచయం చేస్తూ ఆదివారం విశాలాంధ్రలో సాహితీ పేజీలో ఘట్టమరాజు 'స్మృతి సుగంధం(1998)' సాహిత్య శీర్షిక నిర్వహించారు. వార్త చెలి పేజీలో కవయిత్రులను పరిచయం చేస్తూ పాలంకి సత్య 'కలంకారిణి'(2009) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్రభూమి దిన పత్రికలో ఉర్దూ భాషా కవుల పరిచయం చేస్తూ సౌభాగ్య 'ముషాయిరా' (2000) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్రభూమి ప్రియదర్శిని పేజీలో భారతీయ సాహిత్య రచయిత్రులను గురించి పరిచయం చేస్తూ డా.దేవరాజు మహారాజు 'సాహితీ సుమాలు(1997)'సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆదివారం ఆంధ్రజ్యోతిలో భారతీయ సాహిత్య రచయితలను పరిచయం చేస్తూ నలిమెల భాస్కర్ 'సాహితీ సుమాలు'(1997) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్రభూమి దినపత్రికలో ఆంగ్ల కవులను గురించి పరిచయం చేస్తూ సౌభాగ్య ఇంగ్లీష్ అత్తరు (2003) సాహిత్య శీర్షిక నిర్వహించారు. ఆంధ్రప్రభ దిన పత్రికలో పాశ్చాత్య సాహిత్య వేత్తలను పరిచయం చేస్తూ ముక్తవరం పార్థసారథి 'పగిలిన అద్దం'(2004) సాహిత్య శీర్షికను నిర్వహించారు .

ఆంధ్రజ్యోతి దినపత్రికలో కోడూరి శ్రీ రామమూర్తి గారు 'అందాల తెలుగు కథ' శీర్షిక నిర్వహించారు. ఈ శీర్షికలో కొన్ని అద్భుత కథలను కోడూరి శ్రీ రామమూర్తి విశ్లేషణాత్మకంగా పరిచయం చేశారు. ఆంధ్రభూమి దిన పత్రికలో కాళీపట్నం రామారావు 'కథలెలా రాస్తారు' అనే సాహిత్య శీర్షికలో కథకు సంబధించిన సృజనాత్మక, విమర్శనాత్మక అంశాలను విశ్లేషించారు. ఆంధ్రభూమి దిన పత్రికలో కథా సాహిత్యాన్ని విశ్లేషిస్తూ కాలువ మల్లయ్య గారు 'సహితం'(2003) సాహిత్య శీర్షిక నిర్వ హించారు. ఎక్కువగా కథా సాహిత్యం పైన విశ్లేషణ కొనసాగినప్పటికీ తెలంగాణ కవిత్వం పైన కూడా ఈ శీర్షికలో చర్చించబడింది. విశాలాంధ్ర ఆదివారం పత్రికలో పెనుగొండ లక్ష్మీనారాయణ వివిధ కథారచయితల ప్రసిద్ధ కథలను పరిచయం చేస్తూ 'విశేష కథ' (2003) సాహిత్య శీర్షిక నిర్వహించారు. వార్త దిన పత్రిక అనంతం పేజీలో ప్రసిద్ధ రచయితల తొలి కథలను పరిచయం చేస్తూ కె.వి.యస్ వర్మ 'తొలి కథ' (2004)సాహిత్య శీర్షిక నిర్వహించారు. వార్త దినపత్రికలో విహారి 'కథావిహారం' (2007) సాహిత్య శీర్షిక నిర్వహించారు. తెలుగు కథానిక నూరేళ్ళ పండుగ జరుపుకుంటున్న సందర్భంలో ఆంధ్రభూమి దినపత్రికలో బి.ఎస్.రాములు 'కథాకళి' (2010) సాహిత్య శీర్షిక నిర్వహించారు. తెలుగు కథానిక శతజయంతి వందేళ్ల పండుగ నిర్వహించుకుంటున్న సందర్భంగా ప్రసిద్ధ కథకుల కథలను ఇంకో రచయిత చేత పరిచయం చేస్తూ సాక్షి దిన పత్రిక సాహిత్య పేజీలో నిర్వహించిన ఎంపు(2010) సాహిత్య శీర్షిక నిర్వహించింది. గొల్లపూడి మారుతీరావు గారు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి అరికాళ్ళ కింద మంట కథ విశ్లేషణతో ఈ శీర్షిక ప్రారంభమైంది. బండారు అచ్చమాంబ దంపతుల ప్రథమ కలహం అనే కథను ముదిగంటి సుజాత రెడ్డి విశ్లేషించారు.

ఆంధ్ర పత్రిక ఆదివారం ఆహ్లాద వేదికలో నాటక రంగం విశేషాలను పరిచయం చేస్తూ గాంధీ 'ఆంధ్ర నాటక రంగం'(1990) సాహిత్య శీర్షిక నిర్వహించారు. తెలుగు నాటక రచయితల విశిష్టతను ఈ శీర్షిక వివరించింది. ఆదివారం విశాలాంధ్రలో నాటక రంగంలోని అంశాలను పరిచయం చేస్తూ వి.ఎన్ 'రంగస్థలం'(2002) సాహిత్య శీర్షిక నిర్వహించారు. నాటక రచయితలు గురించి, నాటకాలు, నాటక పోటీల విశేషాలను ఈ శీర్షిక ద్వారా అందించడం జరిగింది. ఆదివారం ఆంధ్రజ్యోతిలో ఇంద్రగంటి శ్రీకాంత శర్మ 'అలనాటి నాటకాలు'(1991) సాహిత్య శీర్షిక నిర్వహించారు. వార్త దినపత్రిక ఆదివారం

సంపాదకీయ పుటలో పి.వి.రామ్మోహన్ నాయుడు అడుగు జాడలు (2001) సాహిత్య శీర్షికలో నాటక రంగ ప్రముఖులను పరిచయం చేశారు.

అబ్బూరి వరదరాజేశ్వరరావు 'ఉదయం'లో నిర్వ హించిన శీర్షిక 'వరదకాలం'.ఇదీ సాహిత్య ప్రధానమైన శీర్షికే. అబ్బూరి రామకృష్ణారావు తనయుడవటమే కాక 'వరద' స్వయంగా కవి,విమర్శకుడు కాబట్టి తనకు సాహిత్యంతో, సాహితీ వ్యాసంగంలో మునిగితేలిన మహనీయ కవిరచయితలతో ఉన్న పరిచయానికి సంబంధించిన ఆత్మీయ విషయాలను ఈ శీర్షికలో రాశారు. ఉదయంలో నగ్నముని 'అక్షరాయుధం' శీర్షిక నిర్వహించారు. 'ఆంధ్ర భూమి దినపత్రిక లో ఇంద్రగంటి శ్రీకాంతశర్మ 'పరి పరి పరిచయాలు'(2004) సాహిత్య శీర్షిక నిర్వహించారు. సాహిత్యరంగంలో తనకు పరి చయం ఉన్న సాహిత్య వ్యక్తిత్వాలను గురించి వివరించి నప్పటికీ అయా రంగాల్లో సాహిత్యకారుల విశిష్టతను కూడా తెలియచేస్తూ నిర్వహించిన శీర్షిక ఇది. ఆంధ్ర భూమి ఆదివారం పత్రికలో ఉత్పల సత్యనారాయణ గారు 'అంతర్దర్శనం'(1990) సాహిత్య శీర్షిక నిర్వహించారు.

తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నాయి. భిన్న భిన్న రూపాలున్నాయి అయితే వీటికి మూలాలు ఉంటాయి. ఎవరో ఒకరు శ్రీకారం చుడతారు. ఆ తర్వాత ఆ ప్రక్రియ విస్తృతమౌతుంది. అలా శ్రీకారం చుట్టిన వారిని, ఒక బాట వేసిన వారిని, వారి రచనలను పరిచయం చేస్తూ ఆంధ్రపత్రిక ఆదివారం అనుబంధం ఆహ్లాద వేదికలో గుజ్జర్ల పూడి కృపాచారి, బండారు జ్యోతి స్వరూప రాణి 'తొలి తెలుగు వెలుగు' (1990) సాహిత్య శీర్షిక నిర్వహించారు. తెలుగు సాహిత్యంలో ఆయా ప్రక్రియలలోని తొలి రచనలను పరిచయం చేస్తూ ఆంధ్రభూమిలో ద్వా.నా.శాస్త్రి 'తొలి రచన' (2010) సాహిత్య శీర్షికను 25 వారాల పాటు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి నవ్య పేజీలో ప్రాచీన సాహిత్యంలోని పురాణ స్త్రీ పాత్రలను గ్రహించి పాత్రల స్వభావాన్ని, సాహిత్యంలో కవులు అర్థం చేసుకున్న విధానాన్ని తులనాత్మకంగా వివరిస్తూ పాత్రల వ్యక్తిత్వాన్ని ఆవిష్క రిస్తూ మృణాళిని గారు 'ఇంతిహాసం'(1998) సాహితీ శీర్షిక నిర్వహించారు.

ఆంధ్ర ప్రభ దినపత్రికలో డా. వెలుదండ నిత్యానంద రావు గారు 'డాక్టరేట్'(1996) శీర్షిక నిర్వహించి పిహెచ్.డి పరిశోధన గ్రంథాలను పరిచయం చేశారు.

జానపద సాహిత్యాన్ని, అంతరించిపోతున్నకళలను వివరిస్తూ ఆదివారం వార్త దినపత్రికలో ఆచార్య జయధీర్ తిరుమల రావు 'చావిడి' (2003) శీర్షిక నిర్వహించారు. ఆంధ్రప్రభ దినపత్రికలో, వార్త ఆదివారం అనుబంధంలో జానపద వృత్తి పురాణాలను గురించి తెలియచేస్తూ ఆచార్య ననుమాస స్వామి 'వృత్తి పురాణాలు' (2009) శీర్షిక నిర్వహించారు.

ఒకే రచయిత నిర్వహించిన సాహిత్య శీర్షికలు కాకుండా వివిధ రచయితల చేత పత్రికల వారు రాయిం చిన శీర్షికలు కూడా ఉన్నాయి. వాటిల్లో ప్రసిద్ధమైనది ఆంధ్రజ్యోతి దినపత్రిక నిర్వహించిన 'నేపథ్యం' శీర్షిక. సమకాలీన రచయితలు, కవులు వారి వారి నేపథ్యాన్ని వివరిస్తూ ఆత్మకథాత్మకంగా రాసిన శీర్షిక ఇది. గత తరానికి చెందిన కవులు, రచయితలు తమ కాలం నాటి సాహిత్య సామాజిక స్థితిగతులను వివరించడానికి కూడా ఈ శీర్షిక ఉపయోగపడింది. ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో 'జ్ఞాపకాలు' అనే శీర్షిక మరియు ఆంధ్ర జ్యోతి సాహిత్య వేదికలో 'నా స్మృతిపథంలో' అనే శీర్షికలో ఎందరో రచయితలు, కవులు తమ జ్ఞాపకాలను తెలియ చేశారు. ఆంధ్రభూమి దినపత్రికలో 'దృక్పథం' అనే శీర్షికలో సమకాలీన కవులు సాహిత్యజీవనానికి సంబంధిం చిన కొన్ని ముఖ్యమైన అంశాలపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కొత్తగా కథలు రాసే వారికి, రాస్తున్న వారికి ఉపయోగపడే విధంగా ఆంధ్రజ్యోతి దిన పత్రిక ఆది వారం అనుబంధంలో 'కథా నేపథ్యం'(1998) సాహిత్య

శీర్షిక నిర్వహించింది. కథారచయితలకి ఈ శీర్షిక ఒక పాఠశాల లాగా ఉపయోగపడింది. అనుభవం కథగా మారిన వైనాన్ని ప్రముఖ కథా రచయితలు కథా నేపథ్యంలో వివరించారు. ఉదయం ఆదివారం అనుబంధంలో సుప్రసిద్ధమైన శీర్షిక సంతకాలు (1985)లో ఎందరో సుప్రసిద్ధుల గురించి పరిచయాత్మక విశ్లేషణా వ్యాసాలు వెలువడ్డాయి. తెలుగు పత్రికలు సాహిత్య శీర్షికలను పరిశీలిస్తే శీర్షికల ద్వారా అన్ని వర్గాల పాఠకులకు సాహిత్యాన్ని గురించి ప్రయోజనాత్మకమైన విషయసంపదను అందించి నట్లు తెలుస్తున్నది.

ఉపయుక్త గ్రంథసూచి :

1. గోపాల్ రెడ్డి,జి.,విశ్వేశ్వర రావు,పి.ఎల్.(సంపాదకులు).2001. తెలుగు పత్రికా రంగం నిన్న - నేడు - రేపు. హైదరాబాద్ : రచన జర్నలిజం కళాశాల.
2. చెన్నయ్య, జె. తెలుగు దిన పత్రికలు భాషా, సాహిత్య స్వరూపం. ప్రథమ ముద్రణ.,రవికిరణ్ పబ్లికేషన్స్, హైదరాబాద్, 1998.
3. తిరుమల, రామచంద్ర. తెలుగు పత్రికలు సాహిత్య సేవ. ప్రథమ ముద్రణ.,హైదరాబాద్, విశాలాంధ్ర పబ్లీషింగ్ హౌస్, 1992.
4. రామదాస్, కె. తెలుగు దినపత్రికల్లో సాహిత్యం 1970 - 90. మొదటి ముద్రణ ., బిగ్ ఫైవ్ పబ్లీషర్స్, హైదరాబాద్, 2001.
5. రామారావు, ఎస్వీ. తెలుగులో సాహిత్య విమర్శ అవతరణ - వికాసములు. పసిడి ప్రచురణలు, హైదరాబాద్, 2007.
6. లక్ష్మణ చక్రవర్తి , సి.హెచ్. మరియు సంపాత్కుమారాచార్య కోవెల, (సం). తెలుగు సాహిత్య విమర్శ దర్శనం. పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం , హైదారాబాద్, 2016.
7. వేంకటేశ్వర రావు, పొత్తూరి. ఆంధ్ర జాతి అక్షర సంపద తెలుగు పత్రికలు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి, హైదరాబాద్, 2004.
8. సుబ్రహ్మణ్యం,జి.వి.సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు నాలుగవ ముద్రణ, హైదరాబాద్, తెలుగు అకాడమి, 2012.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వైజ్ఞానిక కాల్పనిక రచనల్లో సృజనాత్మకత

– గజ్జల ప్రమీల, తెలుగు అధ్యాపకురాలు, కె.వి.ఆర్ మహిళా ప్రభుత్వ కళాశాల, కర్నూలు.

ఆంగ్లంలో 'సైన్స్ ఫిక్షన్' సమానార్థకంగా తెలుగులో 'వైజ్ఞానిక కాల్పనిక రచన' అనే పదాలను వాడుతున్నాము. వస్తుపరంగా కూడా ఇది కొత్త పోకడలతో కనిపిస్తుంది. ఫిక్షన్ అంటే కల్పనా శాస్త్రీయ సూత్రాలు. వైజ్ఞానిక వాస్తవాల ఆధారంగా సృష్టించిన కాల్పనిక సాహిత్యమే 'సైన్స్ ఫిక్షన్' అని చెప్పవచ్చు. జార్స్ వెర్న్, హెచ్ వెర్స్‌లు రచనలు చేసిన నాటికి చంద్రమండల యాత్ర ఊహే. కానీ తర్వాత అది వాస్తవం అయింది. ఇంకొక విశేషం ఏమిటంటే జార్స్ తన 'ఎరౌడ్ మూన్' నవలలో చంద్రమండలానికి అంతరిక్షయాత్రకులను రాకెట్ ద్వారా పంపినట్లు రాశాడు. వాస్తవంలో కూడా అదే జరిగింది. అందుకే సైన్స్‌ఫిక్షన్‌లో రచయిత శాస్త్రీయత ఊహల్లో ఉంటుంది. అది భవిష్యత్తుల్లో నిజం కాదు అని చెప్పలేం. అలాగని కచ్చితంగా జరుగుతుందని కూడా చెప్పలేం.

వైజ్ఞానిక కాల్పనికత రచనల ప్రత్యేకత :

వైజ్ఞానికంగా రచయిత ఊహించడం, కల్పించడం అనేది అశాస్త్రీయమైనా దానిని పాఠకులు నిజమని నమ్మేలా రాస్తాడు. అందుకే 'వైజ్ఞానిక కల్పన అనేది కల్పనారీతి. ఇది ఎక్కువగా భవిష్యత్తుల్లో సంభవించే విజ్ఞానం. సాంకేతిక నవలకల్పన సంబంధించిన ఊహల ప్రభావానికి సంబంధించినది.

దీనికి ఫాంటసీకి ఉన్న వ్యత్యాసం ఏమిటంటే, కథ యొక్క ఇతివృత్త పరిధిలోనే దీని ఊహాత్మక అంశములు శాస్త్రీయముగా స్థిరపడిన లేదా శాస్త్రీయంగా సిద్ధాంతీకరించిన ప్రకృతి నియమములతో ఎక్కువగా సంభవిస్తాయి. (అయినప్పటికి కథలోని కొన్ని అంశములు ఇంకా పూర్తిగా కాల్పనిక ఆలోచనలుగా ఉంటాయి) అటువంటి వ్యత్యాసములను అన్వేషించటం వైజ్ఞానిక కల్పన యొక్క ప్రాచీన లక్ష్యం. ఇది దీనిని ''ఆలోచనల సాహిత్యంగా తయారు చేస్తుంది. వైజ్ఞానిక కల్పన అనేది ప్రత్యామ్నాయ ఆస్కారముల గురించి హేతుబద్ధంగా రాయటం పైన ఎక్కువ ఆధారపడి వుంటుంది. వైజ్ఞానిక కల్పన కొరకు ఏర్పాట్లు ఎక్కువగా సహాజత్వానికి దూరంగా వుంటాయి. కాని వైజ్ఞానిక కల్పనలో ఎక్కువ భాగము విస్తరమైన అపనమ్మకం యొక్క నిలుపుదల పైన ఆధారపడి వుంటుంది. ఇది వివిధ కల్పానిక అంశములకు తగిన శాస్త్రీయ వివరణలు మరియు పరిష్కారముల ద్వారా మనన్సులను నమాధాన పరుస్తుంది''

(http:medbox.iiab.me/kiwix/wikipedia_te_all-naxu_2019_)

వీటి వల్ల భవిష్యత్తులో, ప్రత్యామ్నాయ కాలములో, తెలిసిన చరిత్ర సత్యాలను లేదా పురావస్తు శాస్త్ర విషయాలను వ్యతిరేకించే ఒక ఏర్పాటు వీటిలో వుంటుంది. బాహ్యావరణంలో లేదా మరో ప్రపంచంలో లేదా గ్రహాంతర వాసులతో కూడిన కల్పనకూడ వుంటుంది. జీవసిద్ధాంతాలను వ్యతిరేకిస్తు లేదా సమర్థిస్తూ సాంకేతిక, వైజ్ఞానిక సిద్ధాంతాలతో కూడిన కల్పనికత వుంటుంది. ఇంక కాలములో ప్రయాణించడం వంటి నూతన వైజ్ఞానిక సిద్ధాంతాలను సృష్టించడం కూడా కనిపిస్తుంది. ఉదాహరణలకు నానోటెక్నాలజీ, కాంతికన్నా వేగంగా ప్రయాణించే మరమనుష్యులు వంటివి ఇంక చెప్పలంటే వైవిధ్యమైన రాజకీయ, సామాజిక వ్యవస్థలను అన్వేషించే క్రమములో కొత్త వాటి రూపకల్పన కూడా జరుగుతుంది.

వైజ్ఞానిక కాల్పనిక రచనల ప్రత్యేకత :

వైజ్ఞానిక అంశాలతో కాల్పనిక రచన చేయడనికే రెండు అంశాలమీద పట్టు వుండాలి. వాటి మధ్య సయోధ్య

కుదిరి పాఠకులకు నమ్మకం కల్గించాలి. 19వ శతాబ్దంలో ప్రాశ్చాత్య సాహిత్యంలో విజ్ఞాన కాల్పనిక రచనలు ఎక్కువగా వుంచాయి. ఎడ్గర్ అలెన్ పో.జూల్స్ వెర్న్, హెచ్.జి.వెల్స్, మేరీ షెల్లీ, ఆసిమోవ్, సి.ఆర్.క్లార్స్, ఫిట్ జెమ్స్, ఓబ్రియన్, నాతనియేల్ హౌతార్న్ వంటి వారు ఇంగ్లీషులో కథలు, నవలలు వ్రాశారు. 1866-1946 సం॥ల మధ్య జీవించిన హెచ్.జి.వెల్స్‌గా ప్రఖ్యాతి పొందిన జార్జివెర్స్ రాసిన War of the Wrold ఇతివృత్తం అంగారక గ్రహం మీద దాడి చేయడం.

అంగ్ల రచయితల ప్రభావం కొద్దో గొప్పో తెలుగు సైన్స్ ఫిక్షన్ రచయితలందరి మీద వుంది. సైన్స్ ఫిక్షన్ సృష్టించలంటే కాల్పనిక నైపుణ్యం చాల అవసరమని రచయితల అభిప్రాయం తెలుగులో వచ్చిన వైజ్ఞానిక రచనల విషయానికి 19వ శతాబ్దపు పూర్వ భాగములో పుట్టింది. తొలి వైజ్ఞనిక నవల "విహంగ యానం" అని చెప్పవచ్చు. తేన్నేటి హేమలత దేవి "మహాయాత్ర" అనే సోషియో ఫాంటసీ నవల రాసారు. జోన్నలగడ్డ రమాదేవి "చంద్రమండలంలో శశిరేఖ పరిణయం" కూడా ఈ కోవకు చెందినదే డా॥సి.ఆనందారామం "నీటిసెగలు" డా॥మొరంపల్లి అన్నపూరారెడ్డి "జులియన్" కె.పద్మావతి రాసిన "ది ప్లానెట్ ఎంపోరియం" వంటివి వైజ్ఞానికి నవలలని పరిశోధకులు గుర్తించారు. ఇక కల్లూరి సోమశంకర్ "ఒక స్పేస్ ఓపెరా" పాంటసీ నవల రాశాడు. విశ్వనాథ సత్యనారాయణ రాసిన "హాహాహుహూ"లో కూడాఈ లక్షణాలు కనిపిస్తాయి. రావూరి భరద్వాజ "చంద్రమండల యాత్ర' రోదసీ యానానికి సంబంధించి నది. బొల్లిముంత నాగేశ్వరరావు ''గ్రహాంతర యాత్రికుల"లో మరోలోకం నుండి పర్యాటకులు భూలోకం వచ్చి,ఇక్కడ మనవారిలో ఉన్న ఆర్థిక వ్యత్యాసాలు చూసి చాలా అసహజంగా ఉందే అని ఆశ్చర్యపోతారు. కొమ్మూరి వేణుగోపాల్ రాసిన "ఒకే రక్తం ఒకేరక్తం మనుష్యులు" కొడవటిగంటి కుటుంబ రావు ''గంధర్వలోక యాత్ర'' గ్రాంతర యాత్ర'' వంటి కథానికిలు, కొమ్మూరి సాంబశివరావు"భూభ్రమణం" వంటివి వైజ్ఞానిక కాల్పనిక రచనలేనని చెప్పవచ్చు.

వైజ్ఞానిక రచనల్లోకాల్పనికత :

1982-83 సంవత్సరంలో ఆంధ్రోజ్యతి, ఆంధ్రప్రభ వారపత్రికలు సైన్స్ ఫిక్షన్ కథల పోటీలు నిర్వహించాయి. ఈ పోటీలకు చాలా స్పందన వచ్చింది. అలాగే యండమూరి వీరేంద్రనాథ్. కె.సదాశివరావు, పురాణ పాండురంగనాథ్, మైనంపాటి భాస్కర్, వాకాటి పాండురంగారావు, వెన్నలకంటి వసంతసేన వక్కలంక వెంకటరమణ, మధురానంతకం నరేంద్ర, కె.ఎస్.వి.వర్మ, కె.కె.మీనన్, పిల్లలమర్రి రాజ్యలక్ష్మి అడవి సూర్యకుమారి వంటి వారు ఇలాంటి థలు చాలా రాశారు.

యస్.ఆర్.నంది "గుడ్‌బైభూదేవి" పురాణ పండరంగ నాథ్ "నక్షత్రాల మధ్య అంధకారం" అలాగే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందిన కంచి రమాదేవి రచించిన "అనంతంలో అంతం కథలు కె.ఆర్.కె.మోహన్ కథానికలు గుడ్‌బై మెర్విన్ "ది థ్రిల్లింగ్ డెత్" "అంగారక యాత్ర" "సమసిపోయిన సంక్షోభం"జెర్ని అంకారక యాత్ర" వంటివి గ్రహాంతర యానానికి సంబంధించిన కథలు "హాలి పై హాపి" జెర్ని అంగారక యాత్ర"లలో స్వల్పకాలిక తోకచుక్కలను అంతరిక్ష నౌకలుగా ఉపయోగించి గ్రహాంతరం చేయడం ప్రధాన ఇతివృత్తం దీనలో కె.ఆర్.మోహన్ చేసిన సూనచలు అమెరికాలో నాసా ప్రశంసలు పొంది వారి అంతరిక్ష కార్యక్రమాలలో ఉపయోగించడానికి ఎంపికైంది. అందుకే ఇలాంటి సైన్స్ ఫిక్షన్ లలోని సృజనాత్మకతలో వాస్తవికత కనిపిస్తుందని చెప్పవచ్చు.

కె.ఆర్.కె.మోహన్ కథానికలు"ప్రాణంవచ్చిన రోజులు" మనిషి మర " మర విప్పిన మర్మం " రాజులకు సంబం ధించినవి జెనిటిక్స్ సంబంధించిన కథలు రాసిన వారిలో మైనంపాటి భాస్కర్ ఒకరు వీరి "దీమ్ ఫ్రీజ్" ఇలాంటిదే పిల్లలమర్రిరాజ్యలక్ష్మి "జెనెసెన్ "వరదగుడి కూడా జెనిటిక్స్‌కు సంబంధించిన కథలు.

ఎక్కువ సైన్స్ ఫిక్షన్ కథలురాసిన వారిలో కె.ఆర్.కె.మోహన్ ఒకరు. వీరికి భారత ప్రభుత్వం బహుమతి కూడా ఇచ్చింది. ఈ అవార్డు పొందిన తెలుగువారి ఈయన ఒక్కరే. సైన్స్ ఫిక్షన్ కథలను పుస్తక రూపంలో తెచ్చారు. ఈకథలు స్పేస్ ట్రావెల్‌కు సంబంధించివని దీనిలోని ''చంద్రమండల యాత్ర' కథలో అంతరిక్షనౌకలో చంద్రమండలం యాత్ర చేయడం. చంద్రుని మీద నగరాలు కాలనీలు, వృక్షాలు, నీరు ,బుద్ధి జీవులు ఉంటాయని గుర్తిండం ప్రధానాంశం. చంద్రుని మీద కాలుమోపిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఆతర్వాత వాళ్లు చేసిన పరిశోధనల్లో నీరు చంద్రమండలంలో ఉన్నట్లు కనుగొన్నారు. అక్కడ మానవులు నివసించడానికి అనువుగా ఉందని కూడా నిరూపించారు.

కె.ఆర్.కె. రాసిన 'అంగారక గ్రహయాత్ర'' కథలో అంగారకుడు ఒకప్పుడు అంగారకుడు భూమిలో అంతర్భాగమనీ, ఏదో కారణం చేత విడిపోయాడని వివరించాడు. ఇటీవల జరిపిన పరిశోధనల్లో అంగారక గ్రహం మీద నూరు సంవత్సరాలక్రితం చాలా నదులు ప్రవహించయని అనడానికి ఆధారాలూ దొరికాయి. కె.ఆర్.కె. మోహన్ రాసిన ''మాయమైన మమ్మీ'' కథలో ప్రధాన ఇతివృత్తం ఈజిప్షియన్ మమ్మీకి ప్రాణం వచ్చి మరో లోకానికి పోవడం. మధురాంతకం నరేంద్ర "2020" కథలో ఆ కాలం నాటి రాజులు సేవలు, ఇంధనం మొదలైన అంశాలు ఇలా ఉంటాయో చిత్రించాడు. హేమలత రాసిన "కన్నతల్లి" కథ "బెస్ట్ ట్యూట్ బేబీస్" నేపథ్యంతో సాగుతుంది. పిల్లలమర్రి రామలక్ష్మి జీవపరిణామమాన్ని కాదని రబోట్స్ ద్వారాపనులు చేయించడాన్ని క్లోనింగ్ ద్వారా మనషులను సృష్టించడాన్ని ఇతివృత్తంగా తీసుకొని "జెనెసిస్' కథనురాశారు. మొరపల్లి అన్నపూర్ణారెడ్డి రాసిన "సోలాండ్ మై ఫ్రెండ్" కథ మెదడు మార్పుకు సంబంధించినది. అంటే మెదడును ట్రాన్స్ ప్లెంట్ చేస్తే వచ్చే పరిమాణామాలు ఉంటాయో చెప్పారు.

కస్తూరి మురళీకృష్ణ "సైన్స్ ఫిక్షన్ కథలు'' పేరుతో ఓ సంపుటిని ప్రకటించారు. దీనిలో బుధగ్రహ వాతావరణాన్ని చిత్రికరిస్తూ "ప్రయోగం" అంతర్జాల యుద్ధాలను ఆధారం చేసుకొని "వైరస్‌తోయుద్ధం" కథలను రాసారు. శనిగ్రహ ఉపగ్రహమైన టైటాన్ పై వుంటే జీవనైపథ్యాన్ని తీసుకొని "టైటాన్‌తో కరచాలము" రాసారు. అంతర్జాములో జరుగుచున్న మోసాలను ఆధారం చేసుకొని "మిథ్యాసుందరి" కథను, యాంత్రిక వ్యవస్థను ప్రతీకారముగా తీసుకొని "కీక్, కీక్, కీక్" కథలను చిత్రీకరించారు. మనిషి ఒక విధమైన రోబో అన్న ఊహకు వాస్తనాన్ని జోడించి "నేనెవరిని" కథలు రాసారు. అలాగే '' సైన్స్ ఫిక్షన్ మరికొన్ని కథలు" పేరుతో డాక్టర్ చిత్తర్వు మధు ఓ సంపుటిని ప్రకటించారు. పేరుకు తగ్గట్టుగానే దీనిలో ఎక్కువగా సైన్స్ పిక్షన్ కథలు వున్నాయి. జాంబీలు అంటే మరణించిన జీవచ్ఛవాలంటివాటిని ప్రస్తావించిన తొలిసైన్స్ ఫిక్షకథ ఈ సంపుటిలోనే వుంది.

"తెలుగు విజానశాస్త్ర కాల్పనిక రచయిత్రులు తమ రచనలలో ఒకవైపు సైన్సు సంబంధించిన విషయాలు చెబుతూనే మరోవైపు సమాజంలోని అసమానతలను గూర్చి, స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి, స్త్రీ విశక్షతను గూర్చి సందర్భోచితంగా వివరిస్తూ సమాజాన్ని చైతన్యపర్చే ప్రయత్నం చేస్తున్నారు. వైజానిక సాంకేతికాభివృద్ధి ఎంత జరిగినా భారతీయ స్త్రీ స్థితిగతులలో ఏ మాత్రం మార్పు రావడంలేదనే ఆవేదన వీరి రచనలల్లో కన్పిస్తుంది. సైన్స్‌ను సామాజిక స్థితిగతులను మిళితము చేసి రచనలుచేస్తున్న, చేసిన తెలుగు విజ్ఞాన శాస్త్ర కాల్పనిక రచయిత్రులు అభినందనీయులు"

(http://bhumika.org/archives/52323)

ప్రపంచ సాహిత్యంలో సైన్స్ ఫిక్షన్ అత్యున్నత స్థాయికి ఎదిగింది. తెలుగు సాహిత్యములో మాత్రము వైజ్ఞానిక కథలు ఇంక తక్కువగానే వస్తున్నాయి. ఇందుకు అనేక కారణాలు వున్నాయి. మొదటి నుండి రచయితలు విమర్శకులు సామాజిక సృహకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం. పాఠకులకు కూడా ఇలాంటి రచనలను గురించిన అవగాహన లేకపోవడం అలాగే మన తెలుగు

రచయితలలో ఎక్కువ మంది ఏదో ఒక ఉద్యమానికో, వాదనికో కట్టుబడి వుండం. సైన్స్ ఫిక్షన్ కథలు లేదా నవలలు రాయలంటే అందుకు సంబంధించి సాంకేతిక, శాస్త్ర జ్ఞానం కూడా అవసరమే. ఈజ్ఞానం తెలుగు రచయితలకు సరిగా లేదు.

మొత్తంగా వైజ్ఞానిక కథల్లోనూ సామాజిక సృహను ప్రవేశపెట్టోచ్చున్న అవగాహన ఇంకా తెలుగు రచయితల్లో పెరగాల్సిన అవసరం వుంది. మొత్తంగా తెలుగు వైజ్ఞానిక కథలు ఇంకారావాల్సినంతగా రావడంలేదన్నది అందరూ ఒప్పుకోవాల్సిన సత్యం.

ఆధార గ్రంథాలు :

1. వేంకటేశ్వరరావు వేమూరి డిసెంబర్ 14,2015 సాక్షి దినపత్రిక "తెలుగు సైన్స్ ఫిక్షన్ రచనలు"
2. http://te.wikipedia.org/wiki/ తెలుగులో వైకల్పనలు
3. htpp://medbox.iiab.me/kiwix/wikipedia_te_all_mai_2019
4. https://te.efferrit.com/విజ్ఞాన కల్పనా/
5. http://bhumika/org.archieves/253

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అందమైన కుటుంబం – వేమన స్వప్నం

– డా॥ కె. పుల్లారెడ్డి, తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

చెప్పలోని రాయి చెవిలోని జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింతకాదయా
విశ్వదాభిరామ! వినురవేమ!

వేమన ప్రాచీన తెలుగు కవులలో విభిన్నమైన కవి. విశిష్టమైన కవి. ప్రాచీన తెలుగు కవులలో ప్రజాకవి అని పించుకున్న ఒకే ఒక కవి వేమన. పాలకులను గురించి కాక, ప్రజలను గురించి ఆయన ఆలోచించి కవిత్వం చెప్పాడు గనక ప్రజాకవి అయ్యాడు. కష్టజీవుల గురించి, పీడితుల గురించి కవిత్వం చెప్పాడు గనక ప్రజాకవి అయ్యాడు. తన కాలంకన్నా తదనంతర కాలంలో ప్రాచుర్యం పొందిన విశిష్టమైన కవి వేమన.

వేమన క్రీ.శ. 17వ శతాబ్దం నాటి కవి. అప్పటి సమాజాన్నే ఆయన విమర్శనాత్మకంగా కవిత్వంలో ప్రతిబింబించాడు. ఆయన కవిత్వం ఆయనదే. తనకాలపు సమాజంలోని సకల సామాజిక రంగాలనూ వేమన ప్రజలమధ్య తిరుగుతూ నిశితంగా పరిశీలించారు. చూచిన ప్రతి అంశం మీద కవితాత్మక వ్యాఖ్యలు చేశారు. వేమన తన పద్యాలలో ఎవరిని ఎలా హెచ్చరించాలో అలా హెచ్చరించాడు. ఎవరిని తీవ్రంగా మాట్లాడాలో వాళ్ళను అలా తీవ్రంగా మాట్లాడాడు.

వేమన కుటుంబ వ్యవస్థ మీద బాగా దృష్టి సారించాడు. అప్పటికే కుటుంబాలు కలతల కాపురాలు కావడం గమనించాడు. గమనించి, భార్యాభర్తలను, సంతానాన్ని అనేక రకాలుగా జాగృతపరిచాడు. కలతలు లేని కుటుంబం ఆయన స్వప్నం. అందమైన కుటుంబం ఆయన స్వప్నం. భార్యాభర్తలు పరస్పరం విధేయులుగా ఉండాలని వేమన ప్రబోధించాడు. ఇద్దరూ కుటుంబ ధర్మాన్ని అతిక్రమించ రాదన్నాడు. ముఖ్యంగా కుటుంబే తర స్త్రీపురుష సంబంధాలను వేమన ఆమోదించలేదు. ఈ విషయంలో వేమన ఇద్దరినీ హెచ్చరించాడు. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే భార్యా భర్తలిద్దరూ పరస్పరం విశ్వాసంగా, విధేయంగా ఉండాలని వేమన అభిప్రాయపడ్డాడు.

ఇంటియాలి విడిచి యిలజారకాంతల
వెంట తిరుగువాడు వెర్రివాడుపంటచేను
విడిచి పరిగ యేరినయట్లు
విశ్వదాభిరామ! వినుర వేమ!

భార్య ఇంట్లో ఉండగా, జారకాంతలతో సంబంధం పెట్టుకోవడం ఎలాంటిదంటే పంట చేను ఉండగా, రాలిపోయిన పరిగను ఏరుకోవడం వంటిదని అన్నారు. ఆ ఉపమానంలో వేమనకు పరాయి స్త్రీసంబంధంపట్ల గల వైముఖ్యం అర్థమౌతుంది. మొగవాడికి బోధించినట్లే స్త్రీకి కూడా ఇలాగే బోధించాడు వేమన.

తగిన కులజుడైన తనయెత్తు ధనమైన
పరపురుషుని ఏలపట్టనెంచు
పరమసాధ్వి చూడ పరుల నంటదు సుమీ
విశ్వదాభిరామ! వినురవేమ!

భర్తతో సంప్రదాయబద్ధమైన జీవితం గడుపుతున్న 'సాధ్వి' పరాయిమగవాడు, సమాన కులానికి చెందిన వాడైనా, తన ఎత్తు ధనం పోసినా, పరాయి మగవాడివైపు మొగ్గదు అన్నాడు వేమన. అనుకూలవతియైన భార్య ఎలా ఉండాలో వేమన చెప్పాడు. ఇతర సదుపాయాల కోసం స్త్రీ కుటుంబ ధర్మాన్ని కాలదన్నకూడదు అని వేమన అభిప్రాయం. కుటుంబ స్త్రీ, కుటుంబ ధర్మాన్ని అతిక్రమిస్తే వచ్చే ప్రమాదాలను కూడా వేమన చెప్పాడు.

పురుషుడెరుగ జంపు, భూపతి వినచేటు
అఖలి నిందకెల్ల నాలయంబు

పరపురుష గమనము ప్రత్యక్ష నరకము
విశ్వదాభిరామ! వినురవేమ!

కుటుంబస్త్రీ తన ధర్మాన్ని అతిక్రమిస్తే ఎన్నివైపుల నుండి ఎన్ని సమస్యలొస్తాయో చెప్పి జీవితాన్ని నరకం చేసుకోవద్దని గృహిణికి బోధించాడు వేమన. వేమన భార్యాభర్తలలో ఏ ఒక్కరికో బోధించి ఉంటే ఆయనకు పాక్షికత అంటగట్టడానికి అవకాశం ఉండేది. ఇద్దరికీ బోధించాడు.

కుమారులకు వేమన ఎన్ని రకాలుగా బోధించాలో అన్ని రకాలుగా బోధించాడు. బహుశా కుటుంబంలో కుమారులు తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టడం విరివిగా గమనించి ఉంటాడు. అందువల్ల కొడుకులకు చాలా చెప్పాడు వేమన.

చక్కదనములేల? సంపత్కరములేల?
విద్యలేల? భూమి విరివియేల?
పుత్రపదవి కన్న పుట్టునా పదవులు
విశ్వదాభిరామ! వినురవేమ!

తల్లిదండ్రులకు కొడుకుగా పుట్టడం కన్నా మించిన పదవి లేదు అని వేమన అన్నాడు. అందం లేకపోయినా, విద్య లేకపోయినా, ఆదాయాలు లేకపోయినా, ఎక్కువగా భూవసతి లేకపోయినా, ఏమీ నష్టం లేదు అన్నాడాయన. కొడుకులు భౌతిక సదుపాయాల కోసం తల్లిదండ్రులతో గొడవపడటం గమనించి వేమన ఈ పద్యం చెప్పి ఉంటాడు.

కొడుకులకు తల్లిదండ్రులు జన్మనిస్తారు. పెంచి పెద్దచేస్తారు. కొడుకులు ఎల్ల కాలం తల్లిదండ్రుల శ్రమ మీద ఆధారపడి జీవించకూడదు అని బలమైన నీతిని బోధించాడు వేమన. కొడుకులు స్వయంకృషితో బతకాలని ఆయన చెప్పారు.

చెటుమకారునట్లు శ్రమపెట్టి దేహంబు
గడనచేసి కూడు కుడువ వలయు
తల్లిదండ్రి సొమ్ము తాదింటకారాదు
విశ్వదాభిరామ! వినురవేమ!

శ్రమ విలువ తెలిసిన వేమన ప్రతిమనిషీ స్వయం కృషితో జీవించాలని, పరాన్న భుక్కు కారాదని ఆత్మగౌరవ ప్రబోధం చేశాడు.

మంచి తండ్రికి పనికిమాలిన కొడుకు పుడితే ఎలా ఉంటుందో, అలాగే తండ్రిని మించిన తనయుడు పుడితే ఎలా ఉంటుందో వేమన చెప్పాడు. అనేకమంది కొడుకులను తేరిపార చూచి వేమన మాట్లాడాడు.

ఉత్తముని కడుపున నోగు జన్మించిన
వాడు చెరచు వానివంశ మెల్ల
చెరకు వెన్ను పుట్టి చెరచదా తీపెల్ల
విశ్వదాభిరామ! వినురవేమ!

ఉత్తముడైన తండ్రికి పనికిమాలిన కొడుకు పుడితే, వాడు వాళ్ళ వంశాన్నే చెడగొడతాడు. చెరకు గడకు ఎన్నుపూత వచ్చిందంటే చెరుకులోని తీపి చచ్చి పోయినట్లు. వ్యవసాయ కుటుంబంలోంచి కవిగా, యోగిగా పుట్టిన వేమన ఆ జీవితం నుంచే ఉపమానం తీసుకొని పద్యం రాశాడు.

తండ్రి కన్న సుగుణి తనయుడు గల్గెనా
పిన్నపెద్ద తనము లెన్నదగదు
వాసుదేవు విడిచి వసుదేవునెంతురా
విశ్వదాభిరామ! వినురవేమ!

ఒక తండ్రికి అతనికన్నా ఉపయోగకారి, మేధావి, మంచివాడు అయిన కొడుకు పుట్టితే ఆ కొడుకును మెచ్చుకోవాలి. శ్రీకృష్ణుని ముందు వసుదేవు ఎంత? అన్నాడు వేమన. అంటే ఎవరు ఎక్కువ గుణవంతుడు, ప్రయోజనకారి అయితే అతని గురించీ మాట్లాడాలి అన్నది వేమన అభిప్రాయం.

తల్లిదండ్రుల మీద జన్మనిచ్చినందుకు కొడుకులు దయగలిగిన ప్రవర్తించాలని వేమన చెప్పాడు. తల్లి

దండ్రుల మీద దయలేని కొడుకు పుట్టకపోయినా నష్టం లేదు అని అన్నాడు వేమన.

తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమివాడు గిట్టనేమి!
పుట్టులోన చెదలు పుట్టదా గిట్టదా
విశ్వదాభిరామ! వినురవేమ!

తల్లిదండ్రుల మీద దయ, కృతజ్ఞత కలిగి ఉండడమే కాదు, తల్లిని, తండ్రిని, అన్నను నిష్కారణంగా ధిక్కరించ డాన్ని కూడా వేమన ఉపేక్షించలేదు. పెద్దవాళ్ళపట్ల చిన్నవాళ్ళు విధేయంగా వినయంగా ఉండాలని ప్రబోధించాడు.

తల్లికెదురు కొనుట తండ్రికెదురుకొంట
అన్నకెదురుకొనుట అనెడు మూడు
పాతకముల నెరిగి వర్తింపగావలె
విశ్వదాభిరామ! వినురవేమ!

కుటుంబం సుఖసంతోషాలతో జీవనం సాగించాలంటే అందరూ అన్యోన్యంగా ఉండాలని వేమన ప్రబోధిం చాడు.

వేమన తండ్రికి ఎంత ప్రాముఖ్య మిచ్చాడో, తల్లికి కూడా అంతే ప్రాముఖ్యమిచ్చాడు. అమ్మ ఉన్నప్పుడు సంతానానికి దొరికే గౌరవం, అమ్మ పోయిన తర్వాత కూడా కొనసాగదు. అందువల్ల అమ్మ ఉండగానే సంతానం తమదైన గౌరవాన్ని సంపాదించుకోవాలి అన్నాడు వేమన. ఇంతకన్నా వ్యక్తిత్వ వికాసం ఏముంటుంది.

తల్లియున్నయపుడె తనదు గారాబంబు
ఆమె పోవ తనను అరయరెవరు
మంచికాల మపుడె మరియాద నార్జించు
విశ్వదాభిరామ! వినురవేమ!

తల్లి ఉన్నంత కాలం కొడుకులు ఏమి చేసినా ఆమె గారాబంగానే చూస్తుంది సంతానాన్ని. ఆమె పోతే తరువాత ఎవరూ పట్టించుకోరు. అందువల్ల తల్లి ఉండగానే పలానా తల్లి పిల్లలు మంచివాళ్ళు అనిపించుకోమన్నాడు వేమన. కుటుంబం భద్రంగా ఉండాలంటే కుటుంబ సంబం ధాలు భద్రంగా ఉండాలి. ఈ పద్యం చూడండి. వేమన కుటుంబాన్ని అన్ని వైపుల నుండీ సంరక్షించే ప్రయత్నం చేశాడు.

ఆలివంకవార లాత్మబంధువులైరి
తల్లివంకవారు తగినపాటి
తండ్రి వంకవారు దాయాది పగవారు
విశ్వదాభిరామ! వినురవేమ!

పెండ్లిచేసుకున్న కొడుకులకు వేమన బోధించిన నీతి ఈ పద్యం. పెండ్లి కాగానే అత్తామామ, బావమరదులు, మరదళ్ళు హడావిడి ఎక్కువ. అప్పుడు తండ్రివైపు వాళ్ళపట్ల ఈ కొడుకుల దృష్టి మారుతుంది. ఇది చాలా ప్రమాదకరం. ఈ ప్రమాదాన్ని వారించే ప్రయత్నం చేశాడు వేమన.

వేమన సంసార జీవితం గడిపాడో లేదో గానీ, ఆయన అనేక సంసారాలను గమనించి, కుటుంబాలు ఛిద్రం కాకుండా ఉండడానికి అవసరమైన ప్రబోధాలు చేశాడు. సామాజిక వ్యవస్థలో కుటుంబ వ్యవస్థ గుండెకాయ వంటిది. అది ఆరోగ్యంగా వని చేయాలన్నది వేమన అభిప్రాయం.

కూలినాలిజేసి గుల్లాము పనిజేసి
తెచ్చిపెట్టనాలు మెచ్చ నేర్చు
లేమి జిక్క విభుని వేమారు తిట్టును
విశ్వదాభిరామ! వినుర వేమ!

ఆధార గ్రంథాలు :

1. వేమన పద్యరత్నావళి - తాడంకి వెంకటలక్ష్మీ - నరశింహారావు (2005) - జె.పి. పబ్లికేషన్స్, అరండల్‌పేట, విజయవాడ.
2. విశ్వదాభిరామం - స॥ కట్టా నరసింహులు (2020) - రెడ్డి సేవాసమితి, ఎర్రముక్కపల్లి, కడప.
3. మన వేమన - ఆరుద్ర - వేమన ఫౌండేషన్స్, దోమలగూడ, హైదరాబాద్.
4. ప్రజాకవి వేమన - డా॥ ఎన్. గోపి - ఎన్. అరుణ, రాంనగర్, హైదరాబాద్.
5. లోకకవి వేమన - మరుపూరు కోదండరామిరెడ్డి - వేమన ఫౌండేషన్స్, దోమలగూడ, హైదరాబాద్.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సినిమా పాటల్లో దాశరథి ప్రయోగాలు

- కల్లోజి సుశీల్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్స్, ఆర్ట్స్‌కాలేజి, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న దాశరథి కృష్ణమాచార్య కవిగా తెలుగువారికి సుపరిచితులు. సినీకవిగా ప్రతి తరాన్ని అలరిస్తున్న విశిష్టకవి. వారి గీతాలు వినిపించని రోజు ఉండదు. ఏదో సందర్భంలో దాశరథి సినిమాపాటలు మన చెవిన పడుతూనే ఉంటాయి. తెలుగు సినిమాపాటకు కావ్యవైశిష్ట్యం సంతరించిపెట్టిన అరుదయిన కవి దాశరథి. కవిగా అగ్నిధార, రుద్రవీణ, మహాబోధి, మహాంధ్రోదయం, పునర్నవం, తిమిరంతో సమరం, గాలిబ్ గీతాలు వంటి కృతుల ద్వారా మహాకవిగా ప్రసిద్ధి చెందిన దాశరథి 33 ఏళ్ళ వయసులో అనుకోకుండా సినీరంగంలోకి ప్రవేశించారు. దాదాపు ఆరువందల పాటలు రాశారు. అనేకానేక సన్నివేశాలకు తగినట్టు సినిమా గీతాల రచనలో విభిన్న ప్రయోగాలు చేశారు. భావంలో, భాషలో, శబ్దంలో ఆయన ప్రదర్శించిన కవితా కౌశలం అనన్యం. అలంకారాల్ని ప్రయోగించడంలో, రెండు భాషలకు చెందిన పదబంధాల కూర్పులో, కొత్తపదాల్ని సృష్టించడంలో దాశరథి చేసినన్ని ప్రయోగాలు ఇతరులెవరూ చేయలేదు. డాక్టర్ సి.నారాయణరెడ్డి, ఆరుద్ర, ఆత్రేయ, కొసరాజు, దేవులపల్లి కృష్ణశాస్త్రి వంటి అనేకమంది సినిమా పాటలు రాసినప్పటికీ దాశరథి పాటల ప్రత్యేకత వారి ప్రయోగాల్లో ఇమిడివుంది.

భాషలపై సాధికారిత :

తెలుగు, సంస్కృతం, ఉర్దూ, హిందీ, ఆంగ్లం, పారశీ భాషల్ని, ఆయా భాషల్లోని సాహిత్యాన్ని సంపూర్ణంగా అధ్యయనం చేసిన సృజనశీలి దాశరథి కృష్ణమాచార్య. అటు పద్య కవితనీ, ఇటు వచనకవితనీ, సరళమైన రీతిన సినిమాపాటను రాయగలిగిన దాశరథి సినిమా పాటలు పండితుల ప్రశంసలనీ, పామరుల మనసునీ దోచుకున్నాయి. వారి పాటల్లో వస్తు వైవిధ్యం అపారం. దాశరథి రాసిన వాటిలో జానపద గీతాలు, వీణపాటలు, మహిళలకు సంబంధించిన ప్రత్యేకమైన పాటలు, బాలల గేయాలు, విషాద, వియోగాల గురించి ఆర్ద్రమైన గీతాలు, సమాజాన్ని జాగృతం చేసే చైతన్యగీతాలు ఉన్నాయి. ఈ తరహా గీతాల రచనలో తనదైన ప్రత్యేక సంవిధానాన్ని పాటించారు. సినిమా రంగంలోకి ప్రవేశించేనాటికి విశ్వసాహిత్యాన్ని అధ్యయనం చేసిన రుషితుల్యుడు దాశరథి. ఉర్దూ, పారశీ సాహిత్యాలని అవపోసన పట్టారు. తెలుగు, సంస్కృత భాషలపై వారికి ఉన్న పట్టు అనన్యమైంది. ఈ కారణంగా ఒక సన్నివేశానికీ, సందర్భానికీ తగినట్టుగా కొత్తపాటని సృజించడంలో తనదైన రీతిన ప్రయోగాలు చేశారు.

ఈ ప్రయోగాల ఫలితంగానే కవాలీ తరహా గీతాలు, గజల్ అనువర్తిత గీతాలు, రుబాయిల రూపాన్ని అనుసరించే మదిరాతత్త్వగీతాలు, ధ్వని ప్రధాన గీతాలు అనేకంగా రాశారు. కొత్త పదాల్ని సృష్టించి ఆకట్టుకున్నారు. ఈ క్రమాన పాత్ర ఔచిత్యానికి భంగం కలగకుండా సన్నివేశానికి బలం చేకూర్చేలా రాయడం దాశరథి పాండిత్య గరిమకు ప్రతీక.

తెలుగు - ఉర్దూ పదాల మేళవింపు :

ఇతర భాషల పదాల్ని కలుపుకుపోవడం ద్వారానే భాష విస్తృతిని సంతరించుకుంటుంది. పరభాష పదాల్ని ఔచితీమంతంగా వాడుకోవడంలో తప్పు లేదు. భౌగోళిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక కారణాల వల్ల ఇతర భాషల పదాలు తెలుగులోకి వచ్చాయి. ఒక భాష నుంచి మరో భాషలో పదాలు చేరిపోవడం కాలక్రమంలో పరాయి

భాషలో ఇమిడిపోవడం సర్వసాధారణం. ఈ కారణంగానే తెలుగు, ఉర్దూ పదాల మేళవింపుతో దాశరథి రాసిన పాటలు తెలుగు సినిమా రంగంలో సరికొత్త ప్రయోగాలకు ఒరవడి పెట్టాయి. ఈ కోణంలో దాశరథి రాసిన మొట్ట మొదట పాట - 'ఇద్దరు మిత్రులు' చిత్రానికి రాసిన గీతం 'ఖుషీఖుషీగా నవ్వుతూ/ చలాకి మాటలు రువ్వుతూ...'. ఈ పాట నడక ఎలా ఉన్నదో ఇక్కడ చూడండి:

అతడు : ఖుషీఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ
హుషారు గొలిపేవెందుకే నిషా కనుల దానా
/ఖుషీ/

ఆమె : మేనాలోని ప్రియుని జేర వెళ్లింది నా చెలి మీనా
నింగిదాటి ఆనందసాగరం పొంగి పొరలె నాలోన
ఖుషీ ఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ
హుషారు గొలిపేవెందుకో నిషా కనులవాడా

అతడు : ఓ..ఓహో...చెలియ నీవు కూడ ఓ పెళ్లి పల్లకి చూసుకో
హాయి గొలుపు సన్నాయి పాటలో వలపు బాటలే వేసుకో

ఆమె : నే వెళితే మరి నీవు మజ్నువౌతావు

అతడు : మజ్ను నేనైతే ఒ లైలా లోకమే చీకటైపోవునే
/ఖుషీ/

ఆమె : ఖుషీ ఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ
హుషారుగా ఉందాములే నిషా కనులవాడా

అతడు : ఆకాశంలో ఇంద్రధనసుపై ఆడుకుందమా నేడు

ఆమె : నీలినీలి మేఘాల రథముపై తేలిపోదామీ నాడే

అతడు : చంద్రుడు నేనై నీవు వెన్నెలై కలసి పోదామా హాయిగా

ఆమె : నేను వీణనై నీవు నాదమై ఏకమౌదుమా తీయగా

ఇద్దరు : ఖుషీ ఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ
హుషారుగా ఉందాములే హమేషా మజాగా
....

ఈవిధంగా తెలుగు-ఉర్దూ పదాల మేళవింపుతో కొత్తగా గమ్మత్తుగా రాసిన ఈ గీతం అనన్య ప్రచారం పొందింది. ఈ పాటలోని వేగం యువతని ఆకర్షించింది. ఆ తరువాత కాలాన తెలుగు సినిమా రంగంలో ఇది హుషారైన గీతాలకు ఒరవడిపెట్టింది.

ఈ గీతంలో ఖుషీఖుషీ, చలాకి, హుషారు, నిషా, మేనా, హమేషా, మజా వంటి ఉర్దూ పదాల్ని తెలుగు పదజాలంతో మేళవించి రాశారు. అయినప్పటికీ తెలుగు సినిమా పాట అనిపిస్తుందే తప్ప పరాయిభాష పదాల్ని బలవంతంగా చొప్పించినట్టు తోచదు. భావం, అర్థం, పాటలోని వేగం కలగలసిపోయి మనసుకు హాయిగా, ఉల్లాసంగా తోచడం ఈ గీతరచనలోని సాఫల్యం. కనుకనే దాశరథి చేసిన భాషా ప్రయోగాలు అర్థవంతంగా ఉన్నాయనడంలో సందేహం లేదు.

'రామ్ రహీం' చిత్రంలో పాత్రలను బట్టి తెలుగు, ఉర్దూలు కలగలపిన పాట అవసరమైంది. కథాను గుణంగా రహీం పాత్రధారి ఉర్దూ భాషలో ఒక చరణం ఆలపించాల్సిన అవసరం ఏర్పడింది. ఆ పాటను దర్శకుడు బి.ఎ. సుబ్బారావు దాశరథితో రాయించారు. అందులో రహీం - 'యూనానీ హకీమ్ హూ/ ఈరాన్‌సే ఆయాహూ/ బీమారీ జేసెహోవైసీ దవా లాయా దీహూ' అనే గీతం రాశారు. ఒక తెలుగు కవి ఇంత అందంగా ఈ పాట రాయడం అపురూపమని గాయకుడు మహమ్మద్ రఫీ అనడం దాశరథికి లభించిన గొప్ప

ప్రశంస. తెలుగు భాషా సంప్రదాయంతోపాటు, ఉర్దూ భాషా సంప్రదాయం తెలిసిన కవి గనుక దాశరథి ఇలాంటి పాటలని అవలీలగా రాసేవారు. రామ్ రహీం చిత్రం కోసమే 'నేను కత్తుల రత్తయ్యనులే నేను నెత్తురు నరసయ్యనులే' గీతంలో కొన్ని ఆసక్తికరమైన లైన్లు ఉంటాయి.

"మల్లె పూల పల్లకీ నీవు ఊరేగాలిలే
పెహన్ కర్ పూలోంకా సెహరా, జాయేగీ ససురాల్ మే' అని,
'నవ్వులు నీ జీవితాన రవ్వలై వెలగాలిలే
చమ్కే ఖుషియోకే సితారే జిందగీకీ రాత్ మే"

అని రాయడం ఒకవిధమైన ప్రయోగం. మొదటి పంక్తికి రెండో పంక్తి పూరకం. ఇలా అవసరమైనప్పుడు ఒకే సారి రెండు భాషలలో రాయగలిగిన ప్రతిభా సంపన్నుడు దాశరథి.

ఇతరేతర ప్రయోగాలు :

కవాలీ గీతాల రచనలో సిద్ధహస్తుడు దాశరథి. పర్షియన్, భారతీయ సంప్రదాయ సంగీతాలని మేళవించే ఉండేదే కవాలీ గీతం. ఈరకమైన సంగీతం, పాటలు సూఫీ దర్గాలలో ఆలపించేవారు. అనంతర కాలంలో ప్రపంచమంతటా పరివ్యాప్తమయ్యాయి. తొలుత హిందీ సినిమాలలో ఈతరహా గీతాల్ని ప్రవేశపెట్టారు. తెలుగులో ఈతరహా గీతాల రచనకు దాశరథి ఆద్యులు. మొదటి ద్విపాత్రాభినయ చిత్రం 'ఇద్దరు మిత్రులు' చిత్రం కోసమే దాశరథి కవాలీ తరహా గీతం రచించారు.

పల్లవి : నవ్వాలి నవ్వాలి నీ నవ్వులు నాకే ఇవ్వాలి
అందాల చిన్నవాడ బంగారు వన్నెకాడ
నీకున్న చింతావంతా ఈనాడే తీరాలి /నవ్వాలి/

చరణం: కలిమీ బలిమీ కలవాడవోయీ
కలతలలో మునిగిపోనేలనోయీ
మనసూ దోచుకొని ఏ చిన్నదో దాచినదా?
నిన్ను కవ్వించి నిన్ను నమ్మించీ
దగా చేసి పోయినదా? /నవ్వాలి/

చరణం: వేదాంత విచారాలకూ వేచే
సమయముందిలే
వెన్నెల రోజులనూ ఇలా వృథా చేయకుమా
వలపుల రోజాలు వాడిపోనీయకుమా /నవ్వాలి/

చరణం: మీ కోసమేనోయి నా విలాసము
ఈ అందరిదేనోయి ఈ వినోదము
పున్నమ చందురుడు చిందించే అందాలు
కలువల కన్నిటికీ కలిగించును సరదాలు
/నవ్వాలి/
(ఇద్దరుమిత్రులు)...

చిత్రం కోసం రాసిన ఈ గీతం బహుళ ఆదరణ పొందింది. తరువాత కాలాన కవాలీ గీతాలకు ఒరవడి పెట్టింది. డాక్టర్ సి.నారాయణరెడ్డి కూడా ఈరకమైన గీతాలు రాసినప్పటికీ ఆద్యుడు మాత్రమే దాశరథి.

బంగారు కలలు చిత్రం కోసం మరో కవాలీ పాట రాశారు.

పల్లవి : నాలోన వలపుంది మీలోన వయసుంది
ఈ రేయెంతో సొగసైనది... /నాలోన/

చరణం: కన్నుల్లో కైపుంది చేతుల్లో మధువుంది
తనువూ మనసూ పొంగేవేళ
నాట్యాల అలరించి స్వప్నాల తేలించు
నీ రాణి నేనే! నా రాజు నీవే /నాలోన/

గజల్‌ను ఉపయోగించుకున్న ప్రతిభాశాలి. తెలుగులో ఇవాళ చాలామంది గజల్స్ రాస్తున్నారు. అయితే మొదట తెలుగులోకి ఉర్దూ గజళ్ళను అనువదించిన వారు దాశరథి. గాలిబ్ గీతాలు అనువదించడమే కాక స్వయంగా గజళ్ళను రాశారు. ఉర్దూ కవిత్వంలో ప్రధాన ప్రక్రియ గజల్. దానిని తెలుగు సినిమాలో ప్రవేశపెట్టి గజల్ తరహా చిత్ర గీత రచనకు ప్రయోగాలు చేసి సాఫల్యం చెందిన కవి దాశరథి. 'దాగుడు మూతలు' చిత్రం కోసం రాసిన ఈ కింది పాటనే అందుకు ఉదాహరణ.

పల్లవి : గోరొంక గూటికే చేరావు చిలక
భయమెందుకే నీకు బంగారు మొలక
/గోరొంక/

చరణం: ఏ సీమ దానవో ఎగిరెగిరి వచ్చావు
అలసి ఉంటావు మనసు చెదరి ఉంటావు
మా మల్లెపూలు నీకు మంచి కథలు చెప్పునే
ఆదమరిచి ఈ రేయి హాయిగా నిదురపో
/గోరొంక/

చరణం: నిలువలేని కళ్లు నిదురలేని కళ్లు నిదుర పొమ్మన్నాయి
దాగని చిరునవ్వులు వద్దన్నాయి...అబ్బ ఉండన్నాయి
పైట చెంగు రెపరెపలు పదపద లెమ్మన్నాయి
పలుకైనా పలుకవా బంగారు చిలక
/గోరొంక/

గజల్ కవితారూపాన్ని అనుసరించి ప్రియురాలిని వేడుకుంటున్న ప్రియుని మనోగతాన్ని మనోహరంగా ఆవిష్కరించిందీ గీతం. ఈవిధంగా సినిమా పాటల్లో రాసిన మరో వియోగగీతం కూడా గజల్ తరహా లో ఉండటం గమనార్హం.

పల్లవి : నిజమైనా కలయైనా నిరాశలో ఒకటేలే
పగలైనా రేయైనా ఎడారిలో ఒకటేలే...ఒకటేలే...
/నిజమైనా/

చరణం: పదేపదే ఎవరినో పరాకుగా పిలిచేను
నా నీడే నా తోడై జగమంతా తిరిగేను
/నిజమైనా/

చరణం: గులాబినై నీ జడలో మురిశానే ఆనాడు
బికారినై నీ కోసం వెదికానే ఈనాడు
/నిజమైనా/

అలాగే 'పూలరంగడు' చిత్రం కోసం 'నీవు రావు నిదుర రాదు/ నిలిచిపోయె ఈ రేయి' అనే గీతం రాశారు.

రుబాయి తరహా గీతాలు :

ఉమర్‌ఖయ్యాం రుబాయిలంటే దాశరథికి అపారమైన ఇష్టం. వాటిని ఆంగ్లంలోకి అనువదించాడు పిట్స్ జిరాల్డ్ అనే పండితుడు. తెలుగువారికి సైతం ఈ రుబాయిల సొగసుదనం పంచాలనుకున్నారు దాశరథి. కనుకనే వారి రుబాయిలను అనువదించి పరవశింపజేశాడు. ఆ అనుభవంతో అక్కడే ఆగిపోలేదు. తెలుగులో రుబాయి పద్ధతిని అనుసరించి సినిమా పాటలు కూడా రాశారు. 1971లో శ్రీమంతుడు చిత్రం కోసం రాసిన ఈ పాటనే ఇందుకు తార్కాణం.

పల్లవి : ఎంతో చిన్నది జీవితం
ఇంకా చిన్నది యవ్వనం
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు యవ్వనం /ఎంతో/

చరణం: ప్రతి నిమిషం విలువైనది
ప్రతి మగువ సొగసైనది
రోజొక రోజాపై మోజుపడేదే యవ్వనం
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు యవ్వనం /ఎంతో/

చరణం: మమతల నీలో పెంచకు
భ్రమలో కాలం గడపకు
ఎవరికి వారే తెలుసుకో
యమునా తీరే కలుసుకో
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు యవ్వనం /ఎంతో/

చరణం: హాయిగా జీవించేందుకు
వెనుకా ముందూ ఎందుకు
మధువులు చిందే అధరము
అన్నిటిలో అతి మధురము
అనుభవించరా జీవితం
ఆగదు ఆగదు ఆగదు యవ్వనం /ఎంతో/

జీవితం ఎంతో విలువైంది. మనిషి ఒకేఒక్కసారి జీవిస్తాడు. అతనికి ఉన్న కాలం చిన్నది, అది ఎంతో

విలువైంది. కనుక దానిని వృధా చేయకుండా అర్థ వంతంగా, ఆనందంగా గడపాలన్న తాత్విక చింతనని ప్రోది చేసే లక్షణాలతో సాగిన ఈపాట స్ఫూర్తిదాయక మైంది. ప్రబోధాత్మకమైంది. రుబాయి లక్షణాలలో సందేశం ఇవ్వడం, తాత్వికతని అందించడం అంతర్భాగం. వీటిని ఆధారం చేసుకొని తెలుగు సినిమా పాటల్ని సంపద్వంతం చేశారు దాశరథి.

దాశరథి డిక్షన్ :

కవితారచనలోనే కాదు సినిమా గీతరచనలోనూ తనదైన డిక్షన్ (పదజాలం) సృష్టించిన కవివరేణ్యుడు దాశరథి కృష్ణమాచార్య. అనేక నూతన పదబంధాల్ని సృష్టించి వాడుకలోకి తెచ్చారు. వలపు వనంతం, నిదురమబ్బులు, బొంగరాల బుగ్గలు, మల్లెలగాలి, మమతలమూట, సన్నజాజి సొగసు, మేఘాల రథం, వెన్నెలమోము, పూలమేడ, వలపు సితారు, పూలమేడ, ప్రేమదీపం, అనురాగ వీణ వంటి పదబంధాల్ని సృజించడం దాశరథి భాషాగరిమని తెలియజేస్తుంది. తనదైన పదజాలంతో రసరమ్య భావచిత్రాల్ని శ్రోతల మనోఫలకం ముందు ఆవిష్కరింపజేయడం దాశరథి గీతాల సంవిధానం.

అలంకారాలు :

దాశరథి గీతారచనలో అలంకారాల్ని అర్థవంతంగా వాడుకున్నారు. సాధారణంగా రెండు అలంకారాలు వీరి పాటల్లో కనిపిస్తాయి. అవి అర్థప్రధానం, శబ్ద ప్రధానం. అర్థ ప్రధానమైనవి అర్థాలంకారాలు. శబ్ద ప్రధానమైనవి శబ్దాలంకారాలు. వీటిని చక్కగా వాడుకున్నా కవితారుషి దాశరథి.

'చేతికి గాజులందము చెంపకు సిగ్గులందము...' అనడం ఎంత చక్కనైనా ప్రయోగం.

'అందము లొలికే మోమును చూచీ/ సిగ్గిల్లి మేఘాల దాగెనే' అంటారు

'కలువల మరపించు నీలాల కనులు/ మధువులు కురిపించు మధురాధరములు' (వసంతసేన) వంటి ప్రయోగాలు మనోహరంగా ఉండి శ్రోతలని అలవికాని అనుభూతికి లోను చేస్తాయి. కవి ఊహాశాలిత మనసును పరవశింపజేస్తుంది.

'అధరం సోకిన వేణువు మధురం/ నామం మధురం రూపం మధురం/ తలపే మధురం పిలుపే మధురం నీవే మధురం' అంటూ శ్రీకృష్ణుడి ఘనతని సంభావించడం విశేషం. అనేకరకాల అలంకారాల విభిన్న భావార్థాలతో దాశరథి పాటల్లో కనిపిస్తాయి.

కవి పండితుల్ని మెప్పించగలిగే కవిత్వం రాసిన దాశరథి నిరక్షరాస్యులయిన వారి మనసుని అలరించే సినిమా గీతాలు రాయడం వారి సృజనాత్మక ప్రతిభకు నిదర్శనం. సినిమా పాట రచనకు కావ్యగౌరవం దక్కడి దాశరథి గీతాల వల్లనే చేకూరింది. మామూలు మాటలతో కూడా గొప్ప కవిత్వాన్ని సృజించవచ్చని సినీగీత రచన ద్వారా నిరూపించారు. ఒక్కొక్క పాటని తీసుకొని వాటి లోని భావం, భాష, అర్థం, అలంకారం, ఛందస్సు, నిర్మాణం, శైలి, సంవిధానం వంటి అంశాల్ని పరిశీలిస్తే దాశరథి చేసిన ప్రయోగాల వైశిష్ట్యం మరింతగా బోధపడుతుంది. భౌతికంగా లేకపోయినా తమ అక్షరాల ద్వారా కలకాలం నిలిచి వుండటం అసలు సిసలయిన కవులకే సాధ్యం. కనుకనే దాశరథి కవితాక్షరాలు అను నిత్యం జనం నోళ్ళలో నానుతూ నిలిచి ఉన్నాయి. ఇంతకన్నా కవి జన్మకు సార్థకం మరొకటి లేదు.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ముదిగంటి సుజాతారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్

నవలల్లో కుల వృత్తుల జీవన చిత్రణ

- డా॥. కొప్ప సుభాష్ చంద్రబోస్

ముదిగంటి సుజాతారెడ్డి రచించిన 'సంకెళ్లు తెగాయి' (1994) నవల ఒక మారుమూల పల్లెలో (క్షురక) మంగలి జీవితాన్ని ఆవిష్కరించిన నవల. "ఈరయ్య మంగలి పెట్టే చంకన పెట్టుకొని దొర రాజేశ్వరరావు గడివైపు నడిచాడు" అని ప్రారంభ వాక్యంతోనే కులవృత్తిపై గురిపెట్టడం కనిపిస్తుంది.

ఈ పల్లెలో 'ఈరిగా అని పిలవబడే ఈరయ్యది కులవృత్తియే జీవనాధారంగా నడుస్తున్న కుటుంబం. భార్య రంగి, ముగ్గురు కూతుళ్ళు పూలమ్మ చంద్రమ్మ, పద్మమ్మ ఒకే ఒక్క కొడుకు నారాయణ. అతని ఆస్తి 4 ఎకరాల మడి చెలక, మంగలి పెట్టి ఆ గ్రామానికి మోతుబరి రాజేశ్వరరావు భూస్వామి. బడుగువర్గాలను అణచి వుండే స్వభావం కలవాడు. కూతురు సుశీల, అల్లుడు డాక్టర్ అమెరికాలో స్థిరపడతారు. కొడుకు రాజేశ్వరరావు.సుశీల భర్తతో పసిబిడ్డతో పుట్టింటికి రావడంతో కథ ప్రారంభం. పుట్టువెంట్రుకలు తీసే సంప్రదాయ కార్యక్రమం ఒక భూస్వామి ఇంట్లో ఎంత ఆర్భాటంగా జరుగుతుందో ఇక్కడ చిత్రించబడింది. రోజులు తరబడి ఆ పల్లెకు చెందిన మంగలి, చాకలి, వంటి కులాల చాకిరీ కనిపిస్తుంది. భార్యకు జ్వరం, నీళ్లు లేక ఎండిన పొలంలో ఆగిపోయిన పని ఒత్తిళ్ల మధ్య రాజేశ్వరరావు ఇంటిలో వెంట్రుకలు తీయడానికి వస్తాడు. వీరయ్య "ఏందిరా! ఈరిగా నీకోసం ఎప్పటినుంచి చూస్తున్నాం. చిన్న దొర తయారయి ఎంతసేపయే! మునుపటి కాలం కాదురా ! నీకు మస్తీలు ఎక్కువైనయి. మునుపటి భయాలు లేవు. ఇప్పుడెందుకు మాట వింటరు." (పుట.6) ఇది రాజేశ్వరరావు దొర గద్దింపు వేడుక అనంతరం అక్కడికి వచ్చిన పెద్దలు, బంధువులు భోజనం చేసి వెళ్ళిపోతారు. డప్పులు వాయించిన వాళ్లకు, చాకలి, మంగలి పనివాళ్ళకు అందరికీ కలిపి సాయంత్రానికి పెరట్లో మిగిలిపోయిన అన్నం, కూరలు పెడతారు. "మాంసం బొక్కయినా మన దాకా రాలేదే" అని ఆశ్చర్యపోయాడు మేకలను కోసి కోసి అలసిపోయిన చాకలి అంజయ్య" (పుట:12) అనే ఆవాక్యం ఆ మొత్తం సంఘటనను మనముందుంచుతుంది. వీరయ్య కొడుకు నారాయణ మంచిగా చదువుకునేవాడు.

పల్లెల్లో బలహీనవర్గాల అణచి వేత పట్ల కలత చెందుతాడు. తన గ్రామంలో తండ్రి పడుతున్న యాతన, బానిసల్లా రాజేశ్వరరావు ఇంట్లో శ్రామిక కులాలు చేస్తున్న ఊడిగానికి బాధపడతాడు. తను చదువుతున్న కళాశాలలోనే రాజేశ్వరరావు కొడుకు రామేశ్వరరావు చదువుతాడు. కానీ నారాయణ అంటే రామేశ్వరరావుకు చిన్న చూపు తన బానిస కొడుకు తనతో సమానంగా చదువుకోవడం ద్వేషానికి కారణం అవుతుంది. కళాశాలలో వేదప్రకాష్ చరిత్ర అధ్యాపకుడు. నారాయణ విద్యార్థి. నారాయణ ఏకాగ్రత పట్ల, కష్టించి అధ్యయనం చేయడం పట్ల, సహనం పట్ల ముగ్ధుడు అవుతాడు. డిగ్రీ చివరి సంవత్సరం చరిత్ర పరీక్షలో నారాయణకి అందరికంటే ఎక్కువ మార్కులు వస్తాయి. ఉక్రోషం పెంచుకున్న రామేశ్వర రావు, వేదప్రకాషపై నిందమోపుతాడు. నారాయణతో ఇంట్లో పనులు చేయించుకొని ఎక్కువ మార్కులు వేసినట్లు ప్రచారం చేస్తాడు. వేదప్రకాష్ పై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నిస్తాడు. కానీ వేదప్రకాష్ ప్రేమతో రామేశ్వరరావుని దగ్గరగా తీసుకొని ప్రేరణ కలిగిస్తూ మాట్లాడుతాడు. నారాయణ మంగలికులం వాడని, రామేశ్వర్రావు తన స్నేహితులతో పాటు అందరితో చెప్పి దూషించేవాడు. నారాయణ అన్నీ ఓపిగ్గా సహించేవాడు.

నారాయణతో కాలేజిలో పోటీచేసి రామేశ్వరరావు దొంగ ఓట్లతో గెలుస్తాడు.అనల కూడా అదే కాలేజి విద్యార్థిని. నారాయణను ప్రతి విషయంలోనూ ప్రోత్సహిస్తుంది. ఆమె ద్వారా అనేక విషయాల్లో నారాయణ ఎంతో ప్రేరణ పొందుతాడు. ఇలా నారాయణ డిగ్రీ, ఎం.ఎ., చదువులు చదివి యు.జిసి స్కాలర్ షిప్ ను కూడా పొంది, పిహెచ్.డిలో చేరుతాడు. తన పరిశోధనకు కావలసిన విషయాలను సేకరిస్తూనే ఐ.ఎ.ఎస్ పరీక్షకు ప్రిపేరయ్యి, పరీక్ష రాసి సెలక్ట్ అవుతాడు. ఇలా నిమ్నకులంలో పుట్టిన ఒక సాధారణ వ్యక్తి తనకు కాలేజీలో పరిచయమైన వ్యక్తుల సహాయంతో, తను సముపార్జించిన అనంత విజ్ఞానంతో, తరతరాల దాస్యాన్ని కులాల సంకెళ్ళను తెంచుకొని బయటపడ్తాడు.

అనల డిగ్రీ రెండో సంవత్సరం విద్యార్థిని. ఒకరోజు అనల నారాయణతో వెళ్లి గందుకే ఇప్పటి పోరలెవ్వరూ గీపని నేర్చుకుంటలేరు. ఎవసాయం కూలిపని చేసుకుంటున్నారు. వరి కోతలు, చెరువు కొట్టే కాలంలో నాగార్జున సాగరం అని బెజవాడ అని దూరదేశాలకు పోతుండ్రు. కుండలు ఎవరికి కావాలమ్మ గిప్పుడు ! నేనేదో ముసలొన్ని గీపని ఒదులుకోక చేస్తున్న'' (పుట.108) అని తన వృత్తిలోని కష్టనష్టాలను ఏకరువు పెట్టాడు మల్లయ్య, కమ్మరం, వడ్రంగం, కంసాలి పనులు చేయడంలో వృత్తి పనితనాన్ని కళాత్మకతను అందులో ఇమిడివున్న విజ్ఞానాన్ని పరిశీలిస్తుంది, బంగారం పనులు చేసే వృత్తి పరికరాలను ఆసక్తిగా గమనిస్తుంది. వ్యవసాయానికి ఆధారమైన వడ్రంగి పనితనాన్ని గమనిస్తుంది. బండి చక్రాలు. నాగలి వంటి సాధనాలు చరిత్రలో ఎలాంటి మలుపులు తీసుకున్నది. నాగరికత వృద్ధిలో వాటి స్థానాన్ని మననం చేసుకుంటుంది. కమ్మరి కొలిమిలో ఇనుము సైతం ఎలా వంపులు తిరుగుతుందో కొడవలి, పార వంటి వస్తువులు తయారీ వెనుక ఎంత శ్రమ దాగి ఉందో విశ్లేషించుకుంటంది. చివరగా రాజేశ్వరరావు గడి చేరుకుంటుంది. ప్రజల్ని కొల్లగొట్టి తన ఆధిక్యతను ప్రదర్శించిన ఇంటి వైభవాన్ని తన అహంకారాన్ని గమనిస్తుంది. నారాయణ, ఈరయ్య వంటి చిన్న కులాల వాళ్లు ఎలా అణచి వేయబడింది గ్రహిస్తుంది. రాజ్య లక్ష్మమ్మ కట్టుకున్న చీర వెనుక ఎంత దోపిడీ దాగివుందో విశ్లేషించుకుంటుంది. నారాయణ సివిల్స్ రాయ డానికి ప్రయత్నిస్తాడు. అతనికి స్ఫూర్తిని ఇవ్వటానికి అనల కూడా కోచింగ్ తీసుకుంటుంది. నారాయణ బావ రాజయ్య పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణిస్తాడు. పూలమ్మ పుట్టింటికి చేరుకుంటుంది. పోలీసులు విచారణ పేరుతో కుటుంబాన్ని వేధిస్తారు. ఈ సంఘటనకు నారాయణ కదిలిపోతాడు. మొత్తం శక్తిని వినియోగించి పరీక్ష రాస్తాడు. రాతపరీక్షలో ఉత్తీర్ణుడు అవుతాడు. సమాజంలో ఎవరి స్థానం వారిది. అందరూ సమాజంలో ఒక్కంత ప్రాముఖ్య మున్న వారమనే గ్రహించాలి. బుద్ధి కుశలతతో, కార్య నైపుణ్యంతో అవకాశమిస్తే అందరూ ఒక్కలాగే ఉండ గలుగుతారని కాలమే నిర్ణయిస్తుంది. అయితే ఎవరైనా హింసతో, తిరుగుబాటుతో క్రమశిక్షణ, చిత్తశుద్ధులు లేకుండా మాత్రం సాధించలేరు. శ్రమతో తమ అస్థిత్వం తామే ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలి. అప్పుడే సమాజంలో క్రమంగా సమానత రాగలుగుతుంది అని వేద ప్రకాశ్ సాలోచనుడై నారాయణను దృష్టిలో పెట్టుకొని తన అభిప్రాయాలను చెప్పాడు.' (పుట.49) ఇందులో సమాజాభ్యుదయం కన్పిస్తుంది. నారాయణ కొత్త చైతన్యంతో వేదప్రకాశ్, అనల సహకారంతో బంగారు భవిష్యత్ వైపు అడుగేస్తాడు.సంకెళ్లు తెగాయి నవల పేరుకు తగినట్లుగా ఉంది. తరతరాలుగా సంకెళ్ళుగా ఉన్న కులాన్ని, కులాంతరాల్ని తెంచి వేయాలనే సంకేతం. కుల భావన పట్టణాల్లోకంటే పల్లెల్లో ఎక్కువగా ఉన్నట్లు చిత్రించింది. నవల, ఈ నవల వివిధ కులవృత్తుల అవిష్కరణ, దోపిడీతనం, చైతన్య రహితమైన భావజాలం, వారి ఎదుగుదలను ఎలా నిరోధిస్తుందో వ్యక్తీకరించింది. ఇది క్షురక వృతిపై వచ్చిన తొలి నవల అవుతుంది. 'బతుకుతాడు' (2004) గౌడ వృత్తి జీవితాన్ని చిత్రించిన

నవల 'బతుకుతాడు' రచయిత నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్. రచయిత స్వయంగా గీత కార్మికుడు. రచయిత కుటుంబ కథయే ఈ నవల నేపథ్యం. ఈ నవల15 భాగాలుగా ఉంది. ఈ నవలలోని కథ ప్రధానంగా మూడు కుటుంబాల మధ్య నడుస్తుంది. ఈ మూడు కుటుంబాలు కూడా కులవృత్తిని నమ్ముకున్నవే. కుటుంబం పెద్ద ధర్మయ్య గౌడ్. ధర్మయ్య గౌడ్, లింగమ్మల సంతానం భూమయ్య గౌడ్, నారాయణ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ కూతుర్లు. సత్తవ్వ, ఎల్లవ్వ, నర్సవ్వ.

"నా నేనేమి సేతూ ... నేనెట్ల బతుకుడు
.....
పొద్దాడు ఎల్లింది
పొట్ట నింపుద్దకుంటి,
మూడొద్దులే పారింది.
మురిపించి పోయిందే..." అని పాటపాడుతూ

నారాయణ గౌడ్ తాటి చెట్టుమీద గోల చేస్తున్నాడు. అనే పాటతో నవల ప్రారంభమవుతుంది. వీరిది తెలంగాణలోని జగిత్యాల దగ్గర హన్మాజీపేట గ్రామం. ధర్మయ్య గౌడ్ పెద్దకొడుకు భూమయ్య గౌడ్, ఊర్లో ఉండి తాటి చెట్లు ఎక్కుతున్న తన తండ్రి, తండ్రిలాంటి నారాయణ గౌడ్ ఎంత బ్రతిమిలాడినా వదిలిపెట్టడు. ఈ విషయం తెలిసిన నారాయణ గౌడ్ తల్లిదండ్రులు లింగమ్మ, ధర్మయ్య గౌడ్, భార్య లక్ష్మి వచ్చి ప్రాధేయ పడతారు. అయినా వదలడు. లక్ష్మీ ఊర్లోని బగరి రాజన్న, గడిగొప్పుల రాయమల్లును తీసుకొచ్చి వారితో చెప్పించిన వినడు లక్ష్మణరావు పటేలు. చివరకు తమ్ముడు లక్ష్మణ్ గౌడ్ వచ్చి కట్లు విప్పబోటుంటే లక్ష్మణ గౌడ్ బజార్లోకి నెట్టుతాడు లక్ష్మణరావు పటేల్. ఈ సందర్భంలో కులస్థుల నిరంకుశ ధోరణిని మన కళ్ళ ముందుంచాడు రచయిత. నారాయణ గౌడ్ భార్య లక్ష్మి నారాయణ గౌడికి నలుగురు పిల్లలు, శ్రీనివాస్ గౌడ్ గంగవ్వ తిరుపతి, మంగవ్వ. నారాయణ గౌడ్ ఆర్థికంగా వెనుకబడి ఉంటాడు. ఎంత కష్టపడినా వృత్తిలో ఎదుగుదల లేక కుటుంబమును పోషించడమే కష్టమవుతుంది. తన భార్యకు జ్వరం వచ్చినా సరైన వైద్యం చేయించలేని స్థితిలో ఉంటాడు. గీత కార్మికుల శ్రేయస్సును కాంక్షించే విధంగా గౌడ సంఘం చేసే పోరాటాలు, మండల కేంద్రమైన జగిత్యాలలోని గౌడ సంఘం దగ్గర మామూలు (పన్ను) కట్టడం ఆ పన్ను ప్రతి సంవత్సరం పెంచడంతోపాటు పడే ఇబ్బందులు పడుతుంటారు. తాళ్ళను పంచుకునే విధానంతో పాటు తాటి, ఈత చెట్లలోని రకాలు, తాటి చెట్లకు చెల్లించే పన్ను గురించి ఇందులో చిత్రించబడ్డాయి.లక్ష్మణ్ గౌడ్ బొంబాయిలో ఆర్థికంగా నష్టపోయి అనారోగ్యంతో మరణిస్తాడు. లక్ష్మణ్ గౌడ్ మరణంను జీర్ణించుకోలేని తల్లి లింగమ్మ కొన్ని రోజులకు బావిలో పడి చనిపోతుంది. తర్వాత ధర్మయ్య గౌడ్ మరణిస్తాడు.లక్ష్మణ్ గౌడ్ సంతానం శ్రీనివాస్ గౌడ్ రాధ. రాధను చెల్లె ఎల్లవ కొడుకుకు ఇచ్చి వివాహం చేసాడు. కట్నం దగ్గర కొంత మనస్పర్ధలు వస్తాయి. చివరికి లక్ష్మణ్ గౌడ్ డబ్బులు ఇచ్చిన రాధను సరిగా చూసుకోదు అత్త, చివరకి రాధకు విడాకులు ఇచ్చింది. రాధకు మళ్ళీ పెళ్లి చేయడం కష్టమైనప్పటి కొండగట్టు దగ్గర హిమ్మత్‌రావు పేటకు చెందిన రాజయ్యతో పెండ్లి చేశారు.

ఇదే సమయంలో "రాష్ట్రంలో మల్లా సుబ్బమ్మ మద్యపాన నిషేధ ఉద్యమం లేవదీసింది. రాష్ట్రంలో సారానిషేధ ఉద్యమం తీవ్రస్థాయిలో ఉన్న సందర్భంలో నారాయణమూర్తి 'దండోరా ! పేరుతో ఒక సినిమా తీశాడు. ఈ సినిమా ప్రజల జీవితంపై విశేషమైన ప్రభావాన్ని చూపింది.. అక్టోబర్ ఒకటి నుండి సారా నిషేధిస్తున్నట్లు ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి అధికారికంగా ప్రకటించాడు."సారానిషేధంలో గీత కార్మికుల కళ్ళలో ఆనందాన్ని నింపి వారి కల్లు అందరూ తాగడంతో గిరాకి పెరిగి వారి ఆదాయాన్ని పెంపొందించింది. ఇదే అదునుగా కల్లుకు పన్ను పెంచుతారు జగిత్యాల సొసైటీ వారు. జగిత్యాల విధానాలతో తాము వేరుగా మాములు

చేయించడానికి జితేందర్ రావు కలిసి కమిషనర్‌కు అప్పీలు చేయడంతో కళ్ళు దుకాణం సాంక్షన్ అవుతుంది. దీనికోసం నారాయణ గౌడ్ తన ఆస్తినంతా అమ్ముతాడు. అతనికి ముందు ఇస్తాన్న డబ్బులు తోటి వృత్తిదారులు ఇవ్వకపోవడం లాంటి విషయాలతో పాటుగా అబ్కారి అధికారుల లంచగొండితనం మొదలగు విషయాలు మన ముందుంచాడు. చివరికి లక్ష్మణ్ గౌడ్ కొడుకు చిన్న శ్రీనివాస్ గౌడ్ కూడా తాళ్లు గీయడం నేర్చుకొని గీత వృత్తిదారుడిగా మారుతాడు. చివరికి నారాయణ గౌడ్ ఉన్న ఆవులు అమ్మి సొసైటీకి పెట్టడంతో బతకడం కష్టమవుతుంది. ''ఈ సందర్భంలో ఈ కుల వృత్తులన్నీ కూడు పెట్టని కులవృత్తులే'' అనే ముగింపు పలుకులతో ముగుస్తుంది. ఈ నవలలో మూడు తరాల జీవితాలను చిత్రించాడు రచయిత.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపదం సామాన్యుడి ప్రతిభకు సజీవ సాక్ష్యం

- యం. కురుమయ్య యాదవ్

సాహిత్యం అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది రామాయణం, భారత భాగవతాలు, అష్టాదశ పురాణాలు, వేద వేదాంగాలు, కావ్యాలు, ప్రబంధాలు వంటి పండిత శిష్ట సాహిత్యమే. కానీ ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. సామాన్య మానవుని లోని ప్రతిభకు, పాండిత్యానికి, అతనిలోని భావుకతకు,తాత్విక చింతనకు నిలువెత్తు సజీవ సాక్ష్యంగా నిలిచిన ఆ రెండో పార్శ్వమే జానపద సాహిత్యం. ఒకప్పుడు చదువురాని వారు మాట్లాడే భాషను గ్రామ్యం అన్న పేరుతో దానికి ప్రామాణికతను ఇవ్వటానికి ఇష్టపడే వారు కాదు, అలాంటి సందర్భాలలో వారి సాహిత్యాన్ని ఇక ఏ విధంగా గుర్తించగలరు. కానీ నన్నయ, నన్నెచోడుడు, పాల్కురికి సోమనాథుడు, శ్రీ నాథుడు దేశి కవితా ఉద్యమకారులు పదకవులు వంటి కొద్దిమంది ప్రాచీన కవులు మరియు ఆధునిక కాలంలో నేదునూరి గంగాధరం బిరుదురాజు రామరాజు నాయని కృష్ణకుమారి వంటి జానపద పరిశోధకుల కృషి ఫలితంగా,వాడుక భాషను సైతం సాహిత్య మాధ్యమంగా గుర్తించిన తర్వాత ఈ జానపద సాహిత్యం సైతం వెలుగులోకి తీసుకు రాబడింది. అసలు దీని గురించి విచారిస్తే,

జనపదం అంటే పల్లెటూరు అని, అందులో నివసించే ప్రజలను జానపదులు అని అంటారు కానీ ఎర్రన్న గారు "జానపదుల్ పురీ జనుల్" అని అభివర్ణించారు. అలా చూస్తే జానపద సాహిత్యం పల్లెటూరి వాళ్ళదా లేక పట్టణాల వాళ్లదా అసలు జానపద సాహిత్యం అంటే ఏమిటి?దానికి ఉండవలసిన లక్షణాలు ఏమిటి? అని పరిశీలిస్తే, "సహజ స్ఫురణ శక్తి గల అనాలోచిత కళ" నే జానపద సాహిత్యం అంటారు. అంటే జానపద సాహిత్యం ఆశువుగా అప్రయత్నంగా వెలువడుతుంది. దీనికి ఎటువంటి శిక్షణ, అనుభవం అవసరం లేదు. పరస్పర కళాత్మక సంబంధం గల సంగీతంతో కూడిన సాహిత్యం ప్రక్రియ.

"సంగీత సాహిత్యలతో కూడిన నిరక్షరాస్యుని భావ గీతమే జానపద సాహిత్యం". అంటే జానపద సాహిత్యం సృష్టికర్తలు అందరూ ఎలాంటి అక్షర జ్ఞానం లేని కార్మిక, కర్షక, శ్రామిక జనాలే. భావగీతం అంటే మనసులోని అనుభూతికి ఒక రూపం ఇవ్వటం.ఇందులో సంగీతంతో పాటు సాహిత్యం కూడా మిళితమై ఉంటుంది సాహిత్యం అంటే నిబద్ధమైన చందో నియమాలు,లక్షణాలు కావు కేవలం లయను సృష్టించే పద విరుపులు మరియు అంత్యప్రాసలు.

జానపద సాహిత్యం యొక్క ముఖ్య లక్షణం "ఆత్మాశ్రయత్వ కవిత్వం". ఆత్మాశ్రయత్వం అంటే తన మనసులోని అనుభూతికి ఒక రూపం కల్పించడమే, ఇందులో ఎటువంటి నియమాలు సూత్రాలు ఉండవు కేవలం వ్యక్తి అనుభూతికే తొలి ప్రాధాన్యత ఉంటుంది.తాను అనుకున్నది మాత్రమే చెబుతాడు. తొలితరం వ్యక్తి తనకు నచ్చిన అంశాలు, తనకు నచ్చిన రీతిలో వివరిస్తే, ఆ తర్వాతి తరం వ్యక్తి అదే భావాన్ని మరో రీతిలో వివరిస్తాడు. అందువల్ల జానపద సాహిత్యానికి నిర్దిష్టమైన లక్షణాలు ఉండవు.

దీన్ని బట్టి చూస్తే "జానపద సాహిత్యం అంటే ఒక నిర్దిష్ట ప్రాంతానికి సంబంధించినది కాదు ఒక నిర్దిష్ట తత్వానికి సంబంధించినది" అని తెలుస్తుంది.

- మనిషి సంచార జీవి నుంచి సంసారం జీవిగా మారిన తర్వాత తన భావ వినిమయం కోసం భాష ఏర్పర్చుకున్నాడు. ఆ భాష ద్వారానే తన భావాలను పరస్పరం మార్పిడి చేసుకున్నాడు.తొలుత కేవలం భాష మాత్రమే ఉండేది దానికి లిపి ఉండేది కాదు.

తన మనసులోని భావాన్ని మాటల ద్వారా వ్యక్తం చేయడం వల్ల భాషా జ్ఞానం పెరిగింది. తన మాటల లోని పదాలకు క్రమ పద్ధతిలో విరుపుల వల్ల దానికి లయ చేకూరి, ఆ మాటలకు ఆకర్షణ పెరిగేది. లయ కలిగిన వాక్కు నాదం గా పరిణతి చెందింది. లయ లేని వాక్కు వచనం గాని స్థిరపడిపోయింది. ఆ నాదానికి అంత్యప్రాసను చేకూరిస్తే అది సంగీత స్పర్శ గల గేయం గా పరిణామం చెందింది. అదే జానపద సంగీత ఆవిర్భావానికి తొలిమెట్టుగా అభివృద్ధి చెందింది. ఆనాటి మనిషి పూర్తిగా శ్రమజీవి ఒక పని చేసేటప్పుడు అలసట తెలియ కుండా ఆ పని మరింత ఆసక్తిగా ఉండడానికి సంగీతంను ఆశ్రయించేవారు. అలా ఈ జానపద సంగీతం ఒకరి నుంచి మరొకరికి నోటి ద్వారానే చేరింది. ఒకరి ద్వారా మరొకరు నేర్చుకొని పాడే వారు. అలా సంగీత ప్రక్రియ పుట్టింది. కానీ దానికి అంశం కావాలి. సమాజ జీవిగా మారిన తర్వాత మనిషి తన చుట్టూ ఉన్న వ్యక్తులను,ప్రకృతిని పరిశీలించగా అందులో కొన్ని రకాల అంశాలు కనపడ్డాయి అవి

- ప్రణయ/ప్రేమ/అనురాగాలు
- తాత్వికత/మార్మికత.

''ప్రణయం / ప్రేమ / అనుబంధం'' ఇందులో వ్యక్తులు / ఒక అంశం తో తనకు గల అనుబంధం లోని అంత సౌందర్యం వుంటుంది.

బావ మరదళ్ల మధ్య ఉండే సరసం, అలకలు,
తల్లీ బిడ్డల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమ
అన్నాచెల్లెళ్ల అనురాగాలు
పల్లెటూరి పై ఉండే మమకారం
తను చేసే పనిపై ఉండే ఇష్టం వంటివి.

''తాత్వికత/మార్మికత'' తన చుట్టూ జరిగే సంఘ టనల వెనుక ఉన్న తన ఆలోచనలకు, మేధస్సుకు అందని అలౌకిక భావనలను తత్వంగా వర్గీకరించారు.

జననం - మరణం, కర్మ ఫలం, దైవం వంటివి. మానవుడికి కి లిపీ పరిచయం అయిన తర్వాతనే వేదాలు పురాణాలు ఇతిహాసాలు కావ్యాలు వంటి శిష్ట సాహిత్యం పురుడుపోసుకుంది. కానీ లిపి ఏర్పడక ముందే జానపద సాహిత్యం జన్మించి, తనకంటూ ఒక అస్తిత్వాన్ని ఏర్పరచు కుంది. అలా చూస్తే మానవుని తొలి సాహిత్యం గా జానపద సాహిత్యం నిలుస్తుంది. ''సాహిత్యానికి అల్లిక నేర్పించింది జానపదం అయితే సాహిత్యానికి రాత నేర్పిం చింది మాత్రం శిష్ట సాహిత్యమే. కానీ అల్లిక అంటరాని దైంది రాత రాజై కూర్చుంది.

జానపదులు పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు తాము జరుపుకునే వేడుకల్లోనూ తాము చేసే ప్రతి పనిలోనూ ఉన్న మూల తత్వాన్ని పాటల రూపంలో పాడుకునేవారు. అందులోనే ప్రేమ, హాస్యం, వెటకారం, ఆవేశం, బాధ, భక్తి…….. వంటి ఎన్నో భావోద్వేగా లను చేర్చేవారు.

''లాలి పాటలు'' ప్రతి తల్లి తన బిడ్డ నిద్రపుచ్చడానికి లాలి పాటలు పాడేవారు.

''శోభనం'' మంగళ హారతి ఇచ్చే సమయాల్లోనూ, మంగళ స్నానాలు చేయించే సమయాల్లోనూ ముత్తయి దువులు పాడే పాటలను శోభనం అనేవారు.

''సువ్వి'' ధాన్యం దంచేటప్పుడు పాడే పాటలు.
''ఏలలు''నాయకుని గురించి నాయక ఆహ్వాన పూర్వకంగా పాడే పాటలు.

''అప్పగింతల పాటలు'' తల్లి తన కూతురికి పెళ్లి చేసి అత్తవారింటికి పంపే సందర్భంలో అత్తవారింట్లో ఎలా విధంగా నడుచుకోవాలి తెలియజేస్తూ పాడే పాటలు.

జానపదులు కేవలం పాటనే కాదు తమ విరామ సమయాన్ని ఆహ్లాదంగా గడపడానికి ఎన్నో కళారూపాలు కూడా సృష్టించుకున్నారు అవి ''కురవంజి తోలు బొమ్మలాట వీధి నాటకం యక్షగానం బుర్రకథ హరి కథ……..'' మొదలైనవి.

జానపదుల కథలన్నీ చాలా వరకు గేయ రూపంలోనే ఉంటాయి. మనిషి తలచుకుంటే దేన్నైనా సాధించగలడు అనే ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేలా ఉంటాయి. జానపద కథలు ఎక్కువభాగం వీరరస ప్రధానమైన కథలు ఉంటాయి. గాయక భిక్షువులు వీటిని ఊరూరు తిరుగుతూ పాడుతుంటారు.

జానపదులు తమ కోసం మరణించిన వీరులను, వ్యవసాయానికి చెందిన దేవతలను, చెట్లు పుట్టలు పశువులు జంతువులు మొదలగు ప్రకృతిలోని ప్రతి అంశాన్ని దైవం గానే పూజించేవారు.

జానపద సాహిత్య మంతా కేవలం సాధారణ మానవుని జీవితాన్ని, శ్రమైక్య జీవన సౌందర్యాన్ని గురించి వివరించేవి. మనిషి పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు అతను చేసే కార్యక్రమాలను అతడి సంపూర్ణ జీవన చట్రాన్ని రసరమ్యంగా వర్ణించేదే జానపద సాహిత్యం. జానపద సాహిత్యంలో పురుషులు తోపాటు స్త్రీకి కూడా సమ ప్రాధాన్యం ఉంటుంది జానపద సాహిత్యంలో స్త్రీని ప్రేమకు ప్రతిరూపంగా, దైవాంశం గాను భావించేవారు.

ఇలా శిష్ట సాహిత్యానికి ఏ మాత్రం తీసిపోని అద్భుతమైన సాహిత్యం కలది జానపద సాహిత్యం. కానీ వీటికి గ్రంథస్థం లేకపోవడం వలన, పండితులు శిష్ట సాహిత్యం పట్ల చుపినంత ఆదరణ దీని పట్ల చూపకపోవడం వలన అంతగా ప్రాధాన్యం పొందలేకపోయాయి. రాజులు జమీందార్ల ప్రేమకథలు ప్రణయగాథ లు శృంగార విలాసాలు గురించి వివరించే కవులు పండితులకు జానపద సాహిత్యం అనేది అంతగా మింగుడుపడని విషయమే. వారి దృష్టిలో జానపద సాహిత్యం అంతా గాలివాటపు కవిత్వమే.

విస్తృత పరిధి, సామాన్యుడి జీవితానికి సారూప్యత ఉండటం వలన సమాజాన్ని జానపద సాహిత్యం చైతన్యం చేసినట్లుగా శిష్ట సాహిత్యం చేయలేక పోయింది. అందుకే పద కవులు తమ భావజాలాన్ని ప్రసరింప చేయడానికి జానపద సాహిత్యంలనే ఎన్నుకొన్నారు. చరిత్రలో ఎన్నో ఉద్యమాలు ప్రజలను చైతన్యం చేయడానికి జానపద సాహిత్యాన్ని మాధ్యమంగా ఎన్నుకొన్నారు. జానపద సాహిత్యం ఒక భాషకు,ఒక జాతికి, ఒక దేశానికి,ఒక కాలానికి సంబంధించినది కాదు ప్రతి భాషలోనూ ప్రతి జాతిలోనూ జానపద సాహిత్యం ఉంటుంది. ఇది సార్వ జనీనమైనది అలాగే జానపద సాహిత్యం అనేది నిరంతర ప్రక్రియ, పాత కొత్తల కలయిక.

సాహిత్యం అంటే సంస్కృతిని ప్రతిబింబించేలా చేసేది అని అర్థం పురాణాలు ఇతిహాసాలు కావ్యాలు ప్రబంధాలు వంటి నిబద్ధ విషయాలను పూర్వుల లక్షణాలు, నిర్దిష్టత లకు అనుగుణంగా ఒక రూపాన్ని సంతరించుకున్న శిష్ట సాహిత్యం కంటే సామాన్య మానవుని జీవన విధానానికి కళాత్మక అభివృద్ధిని జోడించిన జానపదమే సాహిత్యం అన్న పేరుకు అసలైన అర్హత కలది కానీ సాహిత్య చరిత్ర రచనకు యోగ్యమైన తత్వం లేకపోవడం మూలాన జానపద సాహిత్యం గుర్తింపు నోచుకోలేక పోయింది. అలా అని కవులందరూ పూర్తిగా జానపద సాహిత్యంను విస్మరించలేదు. కొంతమంది కవులు సమయానుగుణంగా తమ రచనల్లో జానపద సాహిత్యము సైతం చొప్పించారు. మరి కొంతమంది జానపద సాహిత్యంనే రచన మాధ్యమంగా ఎన్నుకున్నారు.

> నన్నయ్య నాగీ గీతాలుగా,
> నన్నెచోడుడు గౌడ్ గీతాలు,అంకమాలికలు,
> ఆరతులు అన్న పేరుతో

పాల్కురికి సోమనాథుడు సువ్వి పాటలు, శంకర పదాలు, ఆనంద పదాలు, తుమ్మెద పదాలు వెన్నెల పదాలు గొబ్బి పదాలు అన్న పేరుతో తమ రచనల్లో జానపద సాహిత్యానికి సైతం స్థానం కల్పించారు.

శివకవి యుగంలో దేశి కవులంతా జానపద సాహిత్య రచనకే మొగ్గు చూపించారు.

శ్రీనాథుడు తాను రాసిన "పల్నాటి వీర చరిత్ర"లో జానపద సాహిత్యం గురించిన వివరణ కలదు కలదు. వేమన వీర బ్రహ్మం వంటి వారు తమ రచనల్లో జాన

పదుల వికాసానికి ఆసక్తి కనబరిచారు. అన్నమయ్య అచ్చమైన తెలుగు బాణీలలో పాటలు పాడి ప్రజలలో సామాజిక చైతన్యాన్ని కల్పించారు.అన్నమయ్య కవిత్వంలో జానపద సాహిత్యం అంతర్భాగమై విలసిల్లుతుంది.

కానీ ఆధునికకాలంలో రచయితలంతా వివిధ భావ జాలం అన్న పేరుతో జానపద సాహిత్యాన్ని పూర్తిగా విస్మరించారు.

పాశ్చాత్యులలో తొలిసారి జానపద సాహిత్యంపై ఆసక్తి కనబరిచిన వారు గ్రిమ్స్ సోదరులు. తొలినాళ్ళలో జానపద సాహిత్యంలో ''పాపులర్ ఆంటీ క్వీట్స్''అన్న పేరుతో పిలిచేవారు. వాటికి folk lore పేరును సూచించిన వారు విలియం జాన్ థంస్. అందుకే అతడిని శబ్దబ్రహ్మగా పిలుస్తారు. జానపద సాహిత్యంను వాటి స్వభావాల ఆధారంగా విభజించివారు R.S. భాగ్స్ & డార్సన్. పాశ్చాత్యులలో జానపద గేయాల సేకరణకు ఆద్యుడు కె. ఏ బోయల్.

తెలుగునాట జానపద విజ్ఞానం గురించి శాస్త్రీయ పద్ధతిలో కృషి చేసింది కల్నల్ మెకంజీ. . జానపద సాహిత్య అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి నేదుకురి గంగాధరంగారు. జానపద సాహిత్య అభివృద్ధికి తన పాలాన్ని సైతం అన్ని వేసి, అనేక ప్రాంతాల్లో పర్యటించి 6 వేలకు పైగా జానపద గీతాలు సేకరించారు. జనపదం అన్న పదాన్ని జన భాహుల్యంలో ప్రచరం చేసిన ఘనత ఇతనికే దక్కుతుంది. అందుకే ఇతడిని జానపద వ్యామోద్ధరకుడు గా ఇతడిని కీర్తిస్తారు. జానపద విజ్ఞానం గురించి తొలిసారిగా పరిశోధన చేసిన వ్యక్తి బిరుదురాజు రామరాజు గారు. ఇతడు'' జానపద గేయ సాహిత్యం'' పై విశేష కృషి చేశారు. జానపద సాహిత్యంను మానవతా దృక్పథంతో పరిశోధించిన మరో వ్యక్తి నాయని కృష్ణకుమారి గారు. జానపద సాహిత్యం లోని కళాత్మకత, సాహిత్యత వెలుగులోకి వచ్చిన తర్వాత ఎన్నో విశ్వవిద్యాలయాలు జానపద సాహిత్యంపై పరిశోధన అవకాశాలు కలిపిస్తున్నాయి.

జానపద సాహిత్యము సామాన్య మానవుని జీవన విధానం ను వివరించటమే కాక ఆనాటి రాజరిక పరిపాలనలోని అసలైన సామజిక జీవన చిత్రణను నిక్కచ్చిగా వివరిస్తుంది.సమాజంలో గల విభిన్న కుల, మత, వర్ణాల సమైక్య జీవన విధానంలో ఇమిడివున్న అంతసౌందర్యన్ని ఆనాటి సమాజ నిర్మాణ చట్రన్ని పరిపూర్ణంగా,కళాత్మకంగా వివరించగలిగేది జానపద సాహిత్యం మాత్రమే.

ఒక్క మాటలో చెప్పాలంటే జానపద సాహిత్యంను అధ్యయనం చేయడం అంటే మానవ సంఘ సంస్కృతిని అధ్యయనం చేయడమే!!!!

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

చిత్తూరు జిల్లా జానపదుల నమ్మకాల్లో దిష్టి ప్రాముఖ్యత

– కె. మహేష్, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

జానపద సాంఘికాచారాలలో భాగంగా దిష్టిని జానపదులు ఆచరిస్తున్నారు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు అనేక ఆచార సంప్రదాయాలను పాటిస్తున్నారు. అవి వంశపారపర్యంగా కావచ్చు లేదా పెద్దలు ఆచరిస్తున్నారు అని మనము ఆచరిస్తున్నాము అన్న నేపథ్యం నుంచి ఇవి పుట్టుకకు కారణము అవుతున్నాయి. మానవ సముహములోనే పుట్టి మనుషుల పైన ఆదిపత్యాన్ని చలాయిస్తున్నాయి. నిజజీవితంలో ఏదో ఒక సందర్భములోకాని, ఇతరుల పాటించడాన్ని చూసి జానపదులు దిష్టిని పాటిస్తున్నారు.

'దృష్టి' అన్న పదానికి వికృత రూపం దిష్టి. దీనికి నిఘంటువులో చూపు, కన్ను, బుద్ధి అనే అర్థాలు వున్నాయి. దిష్టి మనిషిని శారీరకంగా మానసికంగా ఉత్సాహాన్నిస్తుంది. ఈ దిష్టిని పోగొట్టుకోవడానికి జానపదులు అనేక రకాలు ప్రయత్నాలు చేసి ఫలితాలను పొందుతుంటారు. మనిషికి, వ్యాపారానికి, ఇంటికి, వాహనాలకు, వృత్తికి, జంతువులకు మొదలైన వాటికి ఏవైన ఆటంకాలు కలిగితే దిష్టి తగిలింది అని గ్రామీణ ప్రాంతాల్లోను అటు పట్టణ ప్రాంతాల్లోను ఆచరించి నమ్ముతున్నారు. ఈ దిష్టిదోషాలను పోగొట్టు కోవడానికి ఎలాంటి పద్ధతులను అవలంభించారో పరిశీలిద్దాము.

కన్ను దిష్టి హానికరమైనది అని జానపదుల నమ్మకం. అందుకని దిష్టి తగిలిన వెంటనే దిష్టితీయాలి అని అంటువుంటారు. ఇందులో భాగంగా కొన్నింటిని పరిచయం చేస్తున్నాను.

బాల్యంలో పిల్లలకు సంబంధించినవి :

అమ్మ పసిపిల్లవానికి స్నానం చేసిన తరువాత కనుబొమ్మలపైన కాటుకను రుద్ది, నుదిటి మీద చుక్క, బుగ్గపైన ఒక చుక్క పెడతారు. బుగ్గమీద పెట్టిన చుక్కను దిష్టి చుక్క అని అంటువుంటారు. ఎందుకంటే చాలామంది చిన్నపిల్లలను ఇష్టపడతారు. వారి కన్నుదిష్టి తగలకుండా వుండటానికి అలంకరణలో భాగంగా దీనిని పాటిస్తారు. అంతే కాకుండా చిన్నపిల్లల చేతికి నలుపు దారాలను ధరించివుంటారు. ఆధునీకరణలో భాగంగా కొన్ని పూసలతో కూడుకొన్న దారాన్ని ధరింపజేస్తారు. ప్రస్తుతం కొంతమంది స్త్రీ పురుషులు ఇరువురు ఎడమ కాలికి నలుపుదారాన్ని కట్టుకుంటున్నారు. ఇలా చేయడం ద్వారా దిష్టి తగలకుండా వుంటుంది అని జానపదులు నమ్ముతున్నారు.

మట్టితో దిష్టి :

పిల్లలు ఆటలు ఆడుకుంటున్న సమయములో నేలపై పడిపోతే ఆ నేలపైన లేదా రాతిపైన మూడుసార్లు తుపుతుపుమని ఉమ్ముతారు. నీరసంగా వున్నప్పుడు ఎడమకాలితో మట్టిని రుద్ది ఆ మట్టిని తీసుకొని మూడు సార్లు దిగదీసి మట్టిని పారేస్తారు. కొంత సమయానికి ఉపశమనం లభిస్తుందని నమ్మకం.

చిపుర పుల్లతో దిష్టి :

మనిషి నీరసంగా సత్తువ లేకుండా వున్నట్లు అయితే దిష్టి తగిలి వుంటుంది అని ఎండు చిపురు పుల్లలను తీసుకొని దానికి నిప్పు అంటించి మూడుసార్లు దిగతీస్తారు. ఆ చిపురు బుడిద అయిన తర్వాత దానిని నుదిటిపైన, ఎడమచేతికి, అరికాలికి బొట్టుపెడతారు. కాళ్ళు చేతులు విదిలించుకొని ఆ స్థలం నుంచి పక్కకు వెళ్ళమంటారు. ఇలా చేయడం వలన దిష్టి తొలగిపోతుందని జానపదుల నమ్మకం.

ఉప్పుతో దిష్టి :

దిష్టి తగిలిన వ్యక్తికి ఉప్పుతో కూడా దిష్టి తీస్తారు. నాలుగు ఉప్పురాళ్ళను పిడికిల్లోకి తీసుకొని

ఇరుగుదిష్టి
పొరుగుదిష్టి
ఇంట్లోవాళ్ళ దిష్టి
ఊళ్ళో వాళ్ళ దిష్టి
నా దిష్టి తుప్పు తుప్పు

అని దిష్టి తీసి ఉప్పును మండుతున్న పొయ్యిలో వేస్తారు. ఆ సమయంలో వచ్చే శబ్దాన్ని బట్టి దిష్టి ఎక్కువ తక్కువ అని అంచనా వేసి చెబుతుంటారు జానపదులు.

ఎర్రనీళ్ళు దిష్టి :

దిష్టి తగిలిన వ్యక్తిని తూర్పు ముఖాన కూర్చోబెట్టి ఒక పాత్రలో నీళ్ళు పసుపు కలుపుకొని అందులో ఒక నిప్పు ముక్క వేసి దిష్టి తీస్తారు. అలా మూడుసార్లు నిప్పు ముక్కును వేసి దిష్టి తీసిన తరువాత ఆ నీళ్ళు ఎరుపుగా మారితే దిష్టి తగిలింది అని చెబుతారు. ఈ దిష్టి తీసేది చాకలివాళ్ళు కాని, ఇంట్లో ముసలివాళ్ళు దిష్టితీస్తారు. దిష్టి దోషం పోడానికి దిష్టి తీసిన వారికి డబ్బుకాని ఆకువక్కలుగాని ఇస్తువుంటారు. అలా చేయడం వలన దిష్టి తగలదు అని ఇప్పటికి గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు నమ్ముతున్నారు.

పంట పొలాలకు సంబంధించి :

రైతు మంచి పంటను పండించినప్పుడు ఇతరుల యొక్క దిష్టి పంటకు తగిలి పూతరాలిపోవడము లేదా దిగుబడి తక్కువకావడము జరుగుతుందని జానపదులు నమ్ముతున్నారు. ఆ దిష్టిని పోగొట్టడానికి ఒక మట్టి దుత్తనుగాని, కుండనుగాని తీసుకొని దాని చుట్టూ తెల్లసున్నం పూసి దానిపైన నల్లబొగ్గుతో చుక్కలు పెడతారు. ఈ కుండను తీసుకొని పంటపొలాల మధ్యలో ఒక కర్రను ఉంచి దాని పై దిష్టి కుండను బొర్లపెడతారు. ఈ విధంగా చేయటం వలన పంటలకు దిష్టితగలదు అని రైతులు నమ్ముతున్నారు.

శిష్టసాహిత్యంలో దిష్టిబొమ్మలను గురించి ధూర్జటి శ్రీకాళహస్తిమాహాత్మ్యంలో ప్రస్తావించారు. ఎఱుకల వాళ్ళు తమ చేనికి దిష్టిదోషాన్ని నివారించడానికై ఏనుగు తలల బొమ్మల్ని, పశువుల తలల్ని దిష్టిబొమ్మలుగా తయారు చేసి పెట్టేవాళ్ళని క్రింది పద్యాన్ని చెప్పారు.

ఏనుగుల తలలు కొమ్ముల
తో నారబములకు దృష్టి దోషమువాయం
గా నెత్తుదు ఱెఱకులు దమ
చేనికి బసరంబు తలలు చెలువంబెసగన్

అని దిష్టి బొమ్మను పెట్టే ఆచారాన్ని గురించి ప్రస్తావించబడింది.

పశువులకు సంబంధించి :

దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు అని పెద్దలు చెప్పారు. గ్రామాల్లో పశువులు ఎక్కువగానే వుంటుంది. పశువుల పోషణపై ఆధారపడివున్న కుటుంబాలు వున్నాయి. ఈ పశువుల ద్వారా ఎక్కువ పాలుపోస్తువుంటే పశువులకు దిష్టి తగులుతుందని భావిస్తారు. పశువులు సులుగా వున్నప్పుడు పొట్ట, పొదుగు భారీగా వుంటుంది. అది చూసినవారు దిష్టిపెడతారు అని పశువుల మెడలో గవ్వ, పూసలతో కూడిన నలుపుదారాన్ని పశువు కొమ్ములకు ధరింపజేస్తారు. పశువులు ప్రశవించిన తరువాత వేడినీళ్ళతో కడుగుతారు. పసుపు నీళ్ళతో దిష్టి తీసిన కొబ్బరి చిప్పను పశువు మెడలో వేలాడదీస్తారు. పశువులకు ఉప్పుతో దిష్టితీసి కుడితిలో వేస్తారు. పశువులు, ఎద్దుల మెడలోను, కుడికాళ్ళకు నలుపుదారాలను కడతారు. దీని వలన దిష్టితగలదు అని నమ్ముతారు.

వాహనాలకు సంబంధించి :

కొత్త వాహనాన్ని కొన్నప్పుడు ముందుగా సమీపంలోని గుడికి వెళ్ళి పూజలు చేయిస్తారు. నలుపు దారము దానితోపాటు మూడు నిమ్మకాయలను గుచ్చి వాహనానికి కడుతుంటారు. చక్రాలు కింద నిమ్మకాయలు ఉంచి గుమ్మడి కాయను దిగతీసి వాహనం ముందు కొడతారు. వాహనపూజ చేయడం ద్వారా వాహనానికి, నడిపే వ్యక్తికి ఏ విధమైన కీడు సంభవించదు అని జానపదుల నమ్మకం.

ఇల్లకు సంబంధించి :

వాస్తు శాస్త్రం ప్రకారం ఇంటి నిర్మాణం చేస్తు వుంటారు. కొన్ని కారణాలు వల్ల వీధిపోటు వుండటము వలన ఆ ఇంటిలో యజమానులకు ఆరోగ్యం సరిగా లేకపోవడము, ఏదో ఒక నష్టము కలగడం వంటివి జరుగుతుంటాయి. వీటిని నివారించుకోవడానికి వీధికి ఎదురుగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించేసి నిత్యం పూజలు చేస్తారు. అలాగే కన్నుదిష్టి గణపతి ప్రతిమలను వేలాడదీస్తారు కొత్తగా ఇల్లు కట్టేటప్పుడు దిష్టిబొమ్మలను పెట్టడం జానపదుల నమ్మకాలకు గుర్తులు.

మరికొంతమంది ఇంటి గడపకు ఒక తెల్లరాయితో పాటు నల్లటి దారాన్ని చుట్టి వేలాడదీసి వుంటారు. ఇవే కాకుండా మరికొన్ని వస్తువులు కూడా వుంటాయి అవి గాడిదల చిత్రపటాలుగాని, రాగిరేకులుగాని, తెల్లజిల్లేడు గడ్డనుగాని, పశుపు బట్టను చుట్టిన కొబ్బరి కాయలను వేలాడదీసి వుంటారు. ప్రతి అమావాస్య నాడు ఇంటికి గుమ్మడికాయను దిగతీసి నాలుగు ముక్కలు చేసి ఇంటికి నాలుగు ములల్లోను పుంచుతారు. ఈ విధంగా దిష్టిదోషాలను తొలగించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.

వ్యాపారానికి సంబంధించి :

చాలామంది వ్యాపారస్తుల దుకాణాలు దగ్గర ఒక గాబుగ్లాసులో నీళ్ళు పోసి అందులో నిమ్మకాయను ఉంచడం మనం చూస్తూనే వుంటాము. నిమ్మకాయను ఒక గాజుగ్లాసు నీటిలో వేసి ఉంచటం వల్ల చెడుని గ్రహించి మంచిని విడుదల చేస్తుంది. కేవలం వ్యాపారం చేసే దుకాణాల్లోనే కాకుండా ఇళ్ళలో కూడా గ్లాసు నీళ్ళలో నిమ్మకాయ వేసి గది మధ్యలో ఉంచడం వలన దిష్టి దోషాలుపోయి ధనాకర్షణ కలుగుతుందని నమ్ముతారు. దుకాణాదారులు తమ అంగళ్ళకు నిమ్మ, మిరప కాయలను వేలాడదీస్తారు. నల్లెరును గల్లాలో వుంచుకొంటే అద్భుత పలితాలనిస్తాయి అనే నమ్మకం జానపదుల్లో ఉంది.

వ్యాపారం బాగా జరగకపోతే ఒక నిమ్మకాయను తీసుకొని కర్పూరం అంటించి నిమ్మకాయను దిగతీయడం వల్ల శని బయటకు వెళుతుందని వ్యాపారవేత్తలు నమ్ముతున్నారు.

దిష్టికి ఉపయోగించే వస్తువులు :

నిమ్మకాయ, మిరప, గుమ్మడికాయ, నల్లేరు, టెంకాయ మొదలైన వస్తువుల ద్వారా దిష్టి తీస్తారు.

నిమ్మకాయ :

నిమ్మకాయతో అనేక ఉపయోగాలున్నాయి. ఇది మనిషికి ఉత్తమ ఆరోగ్యాన్నిస్తుంది. ఆధ్యాత్మిక కార్య క్రమాల్లోను నిమ్మకాయ పాత్ర విశిష్టమైనది. ఇందులో వుండే విటమిన్ 'సి' వ్యాధి నిరోధక శక్తిని పెంచడమే కాకుండా అందాన్ని, ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందన్న విషయం మనందరికి తెలిసిందే. ఇది దిష్టిదోషాలను, చెడు శక్తుల ప్రభావాలను నశింపజేస్తుందని జానపదులు నమ్ముతారు.

కొబ్బరికాయ :

కొబ్బరికాయ పవిత్రమైన వస్తువులలో ఒకటిగా భావిస్తారు, కొబ్బరి చెట్లను పెంచుకోవడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయి. కొబ్బరిచిప్ప గట్టిగా ఉంటుంది. ఇది అహంకారానికి ప్రతీక అని, దీనిని పగులగొట్టడం వల్ల మనిషిలోని అహంకారాన్ని తొలగించినట్లు అవు తుందని నమ్ముతున్నారు. కొబ్బరి లోపల తెల్లని పదార్థం అంత తెలుపుగా వుంటుంది అలాగే మనస్సు కూడా స్వచ్ఛంగా వుండాలని కోరుకుంటారు. కొబ్బరి కాయలో తీపి, నీళ్ళు వుంటుంది. ఇది భావావేశం లేదా భక్తికి ప్రతీకగా ఉంటుంది. కొబ్బరిపైన మూడు కళ్ళను సత్వ, రజో మరియు తమో లేదా భూత, భవిష్యత్, వర్తమాన కాలాలను లేదా స్థూల, సూక్ష్మ, శరీరం మొదలైన వాటితో పోలుస్తారు. మన పూర్వీకులు చాలాకాలం క్రితం ఈ నిజాన్ని చెప్పారు.

కొబ్బరికాయను దిగతీసి దుకాణాలు ముందుకాని, దేవాలయాలు దగ్గరకాని పగలగొడుతు వుంటారు. అలా

చేయడం వలన అరిష్టాలు పోయి మంచి జరుగుతుందని నమ్ముతారు.

మనిషి నిత్యజీవితంలో అనేక మార్పులు సంభవించిన అనాదిగా వస్తున్న ఆచారాలను ఏ మాత్రము వదులుకోకుండా ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో దిష్టిని ఆచరిస్తున్నారు అంటే అతిశయోక్తి లేదు. నిత్యం తిరుపతి నగరంలో దుకాణాలు దగ్గర దిష్టి తీయడం మనం చూస్తూనే వుంటాము. అవిద్యావంతులైన గ్రామీణుల సంగతి ఎలా ఉన్న ఉన్నత విద్యావంతులైన నాగరికులు కూడా దిష్టిని ఆచరించి నమ్ముతున్నారు. ఇలా ప్రజలలో దిష్టిపై గల నమ్మకాలను అత్యంత ప్రాచీన కాలం నుండి ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తు వస్తున్నా యనడానికి ఏ మాత్రం సందేహం లేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో మనిషి అభివృద్ధి చెందిన ఏదో ఒక సందర్భములో దిష్టిని ఆచరిస్తున్నారు.

ఆధార గ్రంథాలు :

1. ధూర్జటి - శ్రీకాళహస్తి మాహాత్మ్యం
2. మోహన్, జి.యస్. - జానపద విజ్ఞానాధ్యయనం
3. సుందరం, ఆర్వీయస్ - ఆంధ్రుల జానపద విజ్ఞానం

అధస్సూచికలు :

1. విద్యార్థి కల్పతరువు - శ్రీముసునూరి వేంకట శాస్త్రి, పుట: 724
2. యం. రాజమ్మ, వయసు: 71, బోడిదేవరపల్లి, శ్రీరంగరాజపుర మండలం
3. ఎ. దొరస్వామి నాయుడు, వయసు: 76, గొల్లపల్లి, పెనుమూరు మండలం
4. శ్రీకాళహస్తి మహాత్మ్యం- ధూర్జటి, 3 అశ్వాసం 8వ పద్యం, పుట: 132
5. జి. యయాతి, వయసు: 40, బాలాజి కాలనీ, తిరుపతి
6. అన్నమయ్య పత్రిక - ఫిబ్రవరి, 2017, పుట:7
7. పెద్దబాలశిక్ష -2 - గాజుల సత్యనారాయణ, పుట: 676.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సి.యస్.రావు నవలల్లో ఆదర్శ పురుష పాత్రలు (సాహిత్య వ్యాసం)

– మొల్ల పిచ్చయ్య, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

21వ శతాబ్ధపు అత్యాధునిక తెలుగు ప్రముఖ నవలా రచయితల్లో సి.యస్.రావు ఒకరు. సి.యస్.రావు పూర్తి పేరు చింతపెంట సత్యనారాయణరావు.తెలుగు సాహిత్యంలో సి.యస్.రావు అనే పొట్టిపేరును కలం పేరుగా మార్చుకొని నవలా రచయితగా స్థానాన్ని సంపాదించారు. ఈయన తూర్పు గోదావరి జిల్లాలోని ద్రాక్షారామం గ్రామంలో సత్యవతి, రామారావు దంపతులకు 1935 సంవత్సరం డిసెంబర్ 20వ తేదీన జన్మించారు. వీరు మాధవరాయుడుపాలెంలో పెరిగారు. వీరి విద్యాభ్యాసమంతా తూర్పు గోదావరి జిల్లాలోనే సాగింది. సి.యస్.రావు గారికి 1956 మే 5వ తేదీన తన మేనమామ గారి కూతురు సూర్యమణితో వివాహం జరిగింది. సి.యస్. రావుగారు ఎం.ఏ., బి.యిడి., పూర్తి చేశారు. స్వగ్రామానికి 21వ ఏటనే తొలిసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1959 నుండి 1964 వరకు ఐదేళ్ళు సర్పంచ్‌గా పనిచేసారు. హైదరాబాదులోని కేశవ మెమోరియల్ హైస్కూల్‌లో ఇంగ్లీషు టీచర్‌గా 1964లో చేరారు. 1966వ సం॥లో ప్రభుత్వ అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా ఉద్యోగంలో చేరి 1993లో పదవీ విరమణ చేశారు. తర్వాత హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గీతాంజలి హైస్కూల్‌ను స్థాపించారు. వీరు 14 ఏప్రిల్ 2020వ తేదీన హైదరాబాద్‌లోని మెట్టుగూడ రైల్వే ఆసుపత్రిలో మరణించారు.

సి.యస్. రావు గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. నవలాకారునిగా, కథా రచయితగా, నాటక రచయితగా, దృశ్యమాధ్యమ రచయితగా, సంపాదకునిగా, నటునిగా, వ్యాసకర్తగా రాణించారు. ఎన్టీఆర్ నటించిన 'సరదా రాముడు', సంగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో వచ్చిన 'సొమ్మొకడిది సోకొకడిది', 'మట్టి మనుషులు' చిత్రాల్లో సి.యస్.రావు గారు నటించారు. వీరి కలం నుంచి 80 కథలు, 15 నవలలు, 25 నాటికలు, 25 నాటకాలు, 15 టి.వి. సీరియల్స్, 10 సినిమాలు వెలువడ్డాయి. సి.యస్.రావు గారి సాహిత్య కృషికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని సాహిత్య సంస్థలు అవార్డులు, పురస్కారాలతో పాటు సన్మానాలను, సత్కారాలను చేశాయి. వీరి నవలలకు అనేక అవార్డులు వచ్చాయి. ఆంధ్రజ్యోతి నవలా ప్రియదర్శిని పోటీల్లో ఉత్తమ నవలా అవార్డు 'రాతిపువ్వు'కు వచ్చింది. 'అమ్మకావాలి' నవలకు చక్రపాణి అవార్డు, 'ప్రాణం ఖరీదు' సినిమా కథకు మద్రాసు వారి 'కళాసాగర్' అవార్డు 'ఊరుమ్మడి బ్రతుకులు' సినిమాకు బెస్ట్ రీజినల్ ఫిల్మ్ అవార్డు, 'మళ్లీ ఎప్పుడొస్తారు?' నాటికకు ఉత్తమ రచనగా 'నంది' అవార్డు, ఎన్టీఆర్ జీవిత సాఫల్య అవార్డు వచ్చింది. ఈ విధంగా సాహిత్య, కళాసంస్థలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అనేక అవార్డులు పొందారు. సాంస్కృతిక శాఖ నిర్వహించిన నాటక రచన ప్రదర్శన పోటీలకు న్యాయనిర్ణేతగా, ఆంధ్రప్రదేశ్ చిల్డ్రన్ ఫిలిం స్క్రిప్ట్ కమిటీకి సభ్యునిగా, నంది నాటకోత్సవ సభ్యునిగా, ఫిలిం అవార్డుల కమిటీ సభ్యునిగా పనిచేశారు.

ఆదర్శ పురుష పాత్రలు :

చంద్రం :

"జీవనవీణ" నవల్లో ప్రధానమైన పాత్ర చంద్రం. చంద్రం తల్లిదండ్రులు సుబ్బయ్య, కనకమ్మ, చెల్లెలు లక్ష్మి. చంద్రం తన తండ్రి సుబ్బయ్యతోపాటు వ్యవసాయం చేస్తుంటాడు. ఒకరోజు పొలం నుండి ఇంటికి వస్తుంటే దారిమధ్యలో కారు చెడిపోయి ఇబ్బంది పడుతున్న వాణి, మురళిలను ఆ రాత్రికి తమ ఇంట్లో ఉండమని ఆశ్రయం ఇస్తాడు. ఇంటికి వచ్చాక సుబ్బయ్యతో మాటల సందర్భంలో వాళ్లు తమకు దూరపు బంధువులవుతారని తెలుసుకుంటాడు. సుబ్బయ్య

కొలుకు తీసుకున్న భూమి యజమాని రాఘవరావు వీళ్ళ తండ్రిని తెలుస్తుంది. మురళి, వాణిలను పొలాలు చూపించడానికి, పల్లెటూరు చపించటానికి బయటకు తీసుకువెళ్తాడు చంద్రం. అమాయకంగా, అల్లరిగా ఉన్న వాణి మనస్తత్వం, చంద్రానికి నచ్చుతుంది. రాఘవరావు, సుబ్బయ్య కలిసి తమ పిల్లల పెళ్ళిళ్ళు నిర్ణయించడంతో చంద్రం, వాణీల పెళ్లి జరుగుతుంది. పెళ్లి తర్వాత వారు రామన్నపాలెంలో కాపురం ఉంటారు. పెళ్ళైన కొత్తలో వాణికి పల్లెటూరు వాతావరణం అందంగా, కొత్తగా కనిపిస్తుంది. రాను రాను చిన్నతనం నుంచి తనకున్న వసతులు, సౌకర్యాలు లేకపోవడంతో పట్నంలో కాపురం పెట్టాలని ఆశపడుతుంది. వాణి బలవంతం మీద నాలుగు రోజులు విజయవాడలో ఉండటానికి వెళ్తారు. అక్కడి పద్ధతులు, వేషధారణ చంద్రానికి యిబ్బందిగా ఉంటుంది. తిరిగి రామన్నపాలెం వచ్చిన తర్వాత కొన్ని రోజులకు చంద్రంకు, వాణీకి గొడవ జరుగుతుంది. ఆమె నాన్నకు చెబితే అన్నీ ఏర్పాటు చేస్తాడని అంటుంది. ఆ మాటలకు "మీ నాన్నగారిచ్చే సామాన్లు నాకక్కర్లేదు వాణి! మీ నాన్నగారి అంతస్తు చూసి నేను నిన్ను పెళ్లాడలేదు. నాకు కావాల్సింది నువ్వు గానీ, నీ ఆస్తికాదు. మనకు ఉన్నదాంట్లో తృప్తిగా బతకాలి కాని" అన్నాడు చంద్రం (జీవనవీణ, సి.యస్.రావు, పుట 108). మాట మాట పెరిగి ఇద్దరికి గొడవ జరిగింది. వాణి కోపంగా పుట్టింటికి వెళ్ళిపోయింది. నాలుగు రోజుల తర్వాత కోడలిని తీసుకురమ్మని తల్లి చంద్రాన్ని అడిగితే తన కోపం తీరాక తానే వస్తుందిలే అని చెబుతాడు చంద్రం. నెలరోజులు గడిచాయి కోడలు ఇంటికి తిరిగిరాదు. ఊరిలో అందరు నాలుగు రకాలుగా మాట్లాడుకుంటారని సుబ్బయ్య విజయవాడ వెళ్లి కోడల్ని తీసుకురావాలనుకుంటాడు. తండ్రి మాటకు ఎదురుచెప్పకుండా తండ్రితో పాటు తను విజయవాడకు వెళ్తాడు చంద్రం.

చివరకు వాణి తన తప్పు తెలుసుకుని చంద్రాన్ని క్షమించమని వేడుకున్నపుడు తమ మధ్య క్షమాపణలు ఏమిటని ఆమెను ప్రేమగా దగ్గరకు తీసుకుంటాడు. పొలాన్ని నమ్ముకున్న రైతుగా, పల్లెటూరు మీద ప్రేమ ఆప్యాయతలు కలిగినవాడిగా చంద్రం కనిపిస్తాడు. తండ్రి మాటకు విలునిచ్చే కొడుకుగా, డబ్బుకన్నా ప్రేమాభిమానాలు కలిగిన ఆత్మాభిమానం ఉన్న వ్యక్తిగా చంద్రం పాత్రను చిత్రించాడు రచయిత.

డాక్టర్ గౌతం :

"తపస్వి" నవల్లో ప్రధానపాత్ర డాక్టర్ గౌతం. గౌతం డాక్టర్ కోర్స్ చదువుకునే సమయంలో హైదరాబాద్‌లో తన అక్క హాస్పిటల్ సరోజిని నర్సింగ్ హోమ్‌లో ప్రాక్టీస్ చేసేవాడు. సున్నితమైన స్వభావం, మంచి వ్యక్తిత్వం కలవాడు గౌతం. ఒకరోజు తాగినమత్తులో ఉన్న గౌతం, సాధన తల్లికి ఒంట్లో బాగాలేదని చూడటానికి వెళ్తాడు. ఆమెకు వైద్యం చేసిన తర్వాత ఆ వర్షం రాత్రి తాగిన మత్తులో సాధన చేతులు కట్టేసి ఆమెను బలత్కరిస్తాడు. గౌతంకి సాధన పేరుకాని, వాళ్ళు ఉంటున్న ఏరియాకాని గుర్తుండదు. ఆ సంఘటన తర్వాత గౌతం మందు తాగడం పూర్తిగా మానేస్తాడు. తర్వాత డాక్టర్‌గా వేరే హాస్పటల్‌లో ఉద్యోగం చేయడం ప్రారంభిస్తాడు. అక్కడ వైద్యానికి వచ్చిన రోగులను వదిలి ఒక చిన్న దెబ్బకోసం రాజకీయ నాయకుల ఇంటికి వెళ్ళాల్సి రావడంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కడ నుంచి వచ్చేస్తాడు.

వైద్యం అందక ఇబ్బందిపడుతున్న వాళ్ళ కోసం స్వచ్ఛందంగా ఊరూరా వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి చికిత్స చేయడం మొదలుపెడతాడు. గౌతం ఆలోచనలు, ఆశయాలు నచ్చిన నర్సు మంజు కూడా గౌతంకి సహాయంగా ఉంటుంది. గౌతంకి ఆస్తి, పలుకుబడి ఉన్నా తాను ఎంతో సాధారణ జీవితం గడపడం చూసి ఆమె ఆశ్చర్యపోతుంది. దానికి కారణం తన గతంలో జరిగిన సంఘటన అని మంజుకి చెబుతాడు డాక్టర్ గౌతం. ఒకరోజు తన వైద్యశిబిరాన్ని హైదరాబాద్ శివారు ప్రాంతంలో పెడతాడు. అక్కడికి సాధన కంటిచూపుని కోల్పోయి వస్తుంది. ఆమెకు ఆపరేషన్ చేస్తాడు గౌతం.

ఆపరేషన్ చేసిన డాక్టర్ పేరు గౌతం అని తెల్సుకుని కోపంతో రగిలిపోతుంది సాధన. విషయం తెలుసుకున్న రంగమ్మ, చిన్నోడు అక్కడకు వస్తారు. డాక్టర్ గౌతంని కలుస్తారు. ఆ రోజు తనుచేసిన తప్పుకి బలైపోయిన అమ్మాయి సాధన అని తెలుసుకుంటాడు గౌతం. సాధన వద్దకు వెళ్లి తనను క్షమించమని వేడుకుంటాడు గౌతం. "రాహుల్‌నీ, మిమ్మల్ని స్వీకరించడానికి నేను సిద్ధంగానే ఉన్నాను. నన్ను మీరు మన్నించి స్వీకరించలేరా" అన్నాడు గౌతం. (తపస్వి, సి.యస్.రావు, పుట- 148)

తన వ్యక్తిత్వానికి విరుద్ధంగా అనుకోని పరిస్థితుల్లో జరిగిన సంఘటనకు డా॥ గౌతం ఎంతగానో బాధపడ తాడు. దాంతో జీవితంలో అన్ని సుఖాలను వదులుకుని ఒక సన్యాసి జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుంటాడు. తనవల్ల ఒకరి జీవితం నాశనం అయిపోయిందని అనుక్షణం పశ్చాత్తాపపడతాడు. ప్రాయశ్చిత్తంగా వైద్య శిబిరాలు పెట్టి రోగులకు ఉచితవైద్యం చేస్తాడు. పరిస్థితుల ప్రభావంతో నీతి నిజాయితికి విలువనిచ్చే డా॥ గౌతంలాంటి వాళ్ళు తప్పు చేస్తే ఎలా వేదనకు గురయి, ప్రాయశ్చిత్తం కోసం సామాజిక సేవకు ఎలా పూను కుంటాడో ఈ పాత్రచిత్రణ ద్వారా రచయిత తెలిపాడు.

రాజా ఖానోదయ వర్మ :

"సౌందర్య సంగమం" నవల్లో ప్రధాన పాత్ర రాజా ఖానోదయ వర్మ. వందేళ్ళ క్రితం ఇంద్రగిరి కోట ఎంతో వైభవంగా ఉండేది. కాని అరవై ఏళ్ళ నుంచి దాని రూపురేఖలు మారిపోయాయి. అందరి రాజుల్లానే ఈ కోటకు సంబంధించినవారు కూడా బెంగళూరు, మద్రాసులో స్థిరపడ్డారు. వంశంలో మిగిలిన ఏకైక వారసుడు రాజా ఖానోదయ వర్మ. అందరూ చినబాబూ అని పిలుస్తారు. చినబాబు ఏడాదికి ఒకసారి వచ్చి రావాల్సిన ఆదాయమేమైనా ఉంటే వసూలు చేసుకొని, రాజమహల్‌కు పక్కనే ఉన్న గోపాదనదిలో పిండప్రధానం చేసి వెళ్ళిపోతూ ఉంటాడు. రాజమహల్‌కు వచ్చిన చినబాబు వారంరోజుల్లో అన్ని పనులు పూర్తి చేసుకుని వెళ్ళిపోతాడు. కాని ఈసారి మాత్రం అక్కడే ఉన్నాడు. వచ్చిన రోజునుంచి వీణ సాధన చేయడం మొదలు పెట్టాడు. చినబాబు వీణ సాధన చేస్తుంటే ఆ సంగీతానికి పెరట్లో కౌముది వచ్చి నాట్యం చేస్తుంది. మేడపైన తన గదిలో నుంచి కౌముది చేస్తున్న నాట్యాన్ని చూస్తాడు చినబాబు.

రాజపురోహితుడు సోమయాజి, మాధవయ్యలు చినబాబు వద్దకు వెళ్లి అతని పెళ్లి విషయం గురించి మాట్లాడతారు. పెళ్లి ప్రస్తావన తీసుకురాగానే విముఖత చూపుతాడు చినబాబు. పురోహితుడు, మాధవయ్యల మాట కాదనలేక అయన మౌనంగానే ఉండిపోతాడు. పురోహితుడు మాధవయ్యను ఒప్పించి తన మనుమరాలైన కౌముదిని చినబాబుకి ఇచ్చి పెళ్లి చేయడానికి సిద్ధం చేస్తారు. చినబాబు ఎలా ఉంటాడో కౌముదికి తెలియదు. మాధవయ్య చెప్పిన మాటలను బట్టి చినబాబును ఊహించుకుంటుంది. కాని పెళ్లి జరిగిన తర్వాత మొదటిరాత్రి ఎన్నో ఆశలతో అడుగుపెట్టిన కౌముది చినబాబుని చూసి నివ్వేరపోతుంది. నిలువెల్లా వణికి పోతుంది. అది గమనించిన చినబాబు దాన్ని ఆసరాగా తీసుకోడు. తన వయస్సు, తనకి ఒక కన్ను లేకపోవడం కౌముదికి తెలియడం గ్రహించి ఆమెకు దూరంగానే ఉంటాడు.

హరికథ చెప్పాడానికి వచ్చిన గోపాలం దాసుతో కౌముది మాట్లాడటం చూసి ఆమెను పిలిచి అడగలేదు. చివరికి కౌముది గోపాలందాసుతో వెళ్ళిపోవాలని నిర్ణ యించుకుని ద్వారం దగ్గరకు వెళ్ళిపోతుంది. ఆ సమయంలో చినబాబు ప్రాణ త్యాగం చేయడానికి సిద్ధ పడతాడు. రాజమహల్ నుంచి మంటలు కేకలు వినిపించడంతో గోపాలందాసుతో వెళ్ళిపోతున్న కౌముది వెనక్కి పరిగెత్తుకుని వస్తుంది. చినబాబు వీణానాదం చేస్తూ ఉంటాడు. చుట్టూ మంటలు అంటుకుని ఉంటాయి. అది చూసిన కౌముది సరాసరి చినబాబు ఉన్న గదిలోకి వెళ్తుంది. కౌముది రాకను చూసిన

చినబాబు "పిచ్చిదానా? ఎందుకొచ్చావు మళ్లీ తిరిగి? నువ్వు నా దగ్గర సుఖపడలేవనీ తెలుసు. ఆ గోపాలంతోనే సుఖపడగలవనీ తెలుసు. నావల్ల నీకు జరిగిన అన్యాయానికి నువ్వు అతనితో వెళ్ళిపోవడమే పరిష్కారమనుకున్నాను" అని చెబుతాడు చినబాబు. (సౌందర్య సంగమం, సి.యస్.రావు, పుటలు 47,48) ఆ మాటలకు తన తప్పు తెలుసుకున్న కౌముది చినబాబు ఒడిలో వాలిపోయింది. ఇద్దరు ఆ మంటల్లో పడి ప్రాణత్యాగం చేస్తారు.

పెద్దవాళ్ళు చెప్పారని పెళ్ళికి అంగీకరిస్తాడు చినబాబు. కాని తనకు పెళ్లి గురించి, సంసారం గురించిన ఆలోచన లేదు. తనకన్నా బాగా చిన్నవయస్సు గల అమ్మాయిని వివాహం చేసుకుని ఆమె జీవితాన్ని నాశనం చేశారని భావిస్తాడు. కౌముది ఆనందానికి అడ్డుపడకూడదని నిర్ణయించుకుంటాడు. అందుకే చివరికి కౌముది తను యిష్టపడుతున్న వ్యక్తితో వెళ్లి హాయిగా బతకాలని దానికోసం తన ప్రాణాలు సైతం వదిలెయ్యడానికి సిద్ధపడతాడు. స్త్రీ మనసు తెలుసుకున్న ఆదర్శ పురుషుడిగా చినబాబు పాత్ర కనిపిస్తుంది.

భీమశంకరం :

"సమాగమం" నవల్లో భీమశంకరం పాత్ర ప్రధానమైనది. భీమశంకరం దత్తత కూతురు శ్రావణి. చెల్లెలు మాణిక్యాంబ. భీమశంకరం వయస్సు 46 సంవత్సరాలు. తెలుగువాడైనప్పటికి ఢిల్లీలో సిద్ధపడి సుప్రీంకోర్టులో లాయర్‌గా చేస్తుంటాడు. భీమశంకరం ఒక అవిటివాడు. మోకాలు కిందనుండి కాలు చచ్చుబడిపోతుంది. భీమశంకరం అతని చెల్లెలు చిన్నవాళ్ళుగా ఉన్నప్పుడు వరదలలో తల్లిదండ్రులు చనిపోతారు. వీరు మేనమామ ఇంట్లో పెరుగుతారు. భీమశంకరంను బి.ఏ. వరకు చదివిస్తాడు. సంపన్నుడైన మేనమామ ఇంటినుండి భీమశంకరం బయటికి వచ్చి ఓ స్నేహితుడి రూమ్‌లో ఉండి ట్యూషన్స్ చెప్పుకుంటూ లా పాసై, కొంతకాలం లెక్చరర్‌గా చేసి తరువాత సుప్రీంకోర్టులో లాయరవుతాడు. కాలుకు ఆర్టిఫిషియల్ లెగ్ పట్టించుకుంటాడు. భర్త చనిపోయిన చెల్లెల్ని చేరదీసి తన ఇంట్లో ఆశ్రయం కల్పిస్తాడు.

భీమశంకరం వేసవికాలం సెలవులకు ఆంధ్రా ప్రాంతానికి వచ్చి ద్రాక్షారామంలో దేవుడ్ని దర్శించుకుంటాడు. మేజువాణి పాటలు వినాలనిపించి రిక్షావాడి ద్వారా వేశ్య పారిజాతం ఇంటికి వెళ్తాడు. ఆమె మాటలు పాటలు, విని ఆనందిస్తూ, ఆమె కూతురు రెండేళ్ళ పాపను చూసి వేసవి కాలంకదా గ్రేప్‌వాటర్ పట్టండి మంచిదని అంటాడు. పోలీసులు రైడ్ చేసినప్పుడు వారినుండి ఆమెను రక్షిస్తాడు భీమశంకరం. ఆమె కోరిక మేరకు రెండేళ్ళ పాపను తీసుకుని తన కూతురిగా పెంచుకుంటాడు. ఆ పాపకి శ్రావణి అని పేరుపెట్టి పెంచి పెద్దచేసి, చదివిస్తాడు. భీమశంకరంకు పుట్టి పెరిగిన ప్రాంతమన్నా, కళలన్నా అభిమానం. పండుగలు, ఉత్సవాలు, తీర్థాలు, జాతర్లు పుష్కరాలలో పాల్గొనడం అంటే ఇష్టంగా భావిస్తాడు.

భీమశంకరం తన కూతురు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో ప్రథమస్థానం సాధించిందని ఆనందిస్తాడు. ఆ ప్రోగ్రామ్ ఆల్బమ్స్‌లోని ఫోటోలను చూస్తూ గత జ్ఞాపకాల్ని గుర్తు తెచ్చుకుంటాడు. ఒక ఫోటోను తీసి తన స్నేహితుడు శేషగిరిద్వారా పారిజాతానికి అందజేస్తాడు. తన కూతురు వేణును ఇష్టపడుతుందని తెల్సుకుని స్వయంగా వేణు చదివిన కాలేజికి వెళ్లి ఎంక్వరీ చేసి, వేణును కల్సి వారింటి అడ్రాస్సు తీసుకుని అక్కడికి వెళ్ళి కుటుంబసభ్యులతో మాట్లాడి పెళ్లి నిశ్చయం చేసుకుంటాడు. తర్వాత భీమశంకరంకు పెళ్ళికాలేదని, శ్రావణి ఒక వేశ్య కూతురని తెల్సుకున్న వేణుగోపాల్ తండ్రి ఆ పెండ్లికి నిరాకరిస్తున్నాడని తెలుసుకొని వారింటికి వస్తాడు. వారి కుటుంబ సభ్యులకు, వేణు, శ్రావణిలకు జరిగిన విషయం వివరిస్తాడు భీమశంకరం. అప్పుడు ఆ ఇంటి పెద్ద 'ఒక సాంఘిక దురాచారానికి ఆ తరంలో తెరదించటం కోసం ఆమె బిడ్డనే తెచ్చి పెంచారు. అభిమానించారు, ఆదరిం

చారు. ఆ తల్లి నీడను ఆ పిల్ల మీద పడనివ్వలేదు అంటూ మెచ్చుకుంటారు.

ఆ మాటలకు భీమశంకరం ''కళ్ళు చెమ్మగిల్లాయి. ఆర్ద్రతతో మాటలు కూడా బలుక్కుంటూ నేను పెంచి పెద్ద చేసినంత మాత్రం చేత ఈ సంస్కరణ పూర్తికాదు. శ్రావణి ఒక ఇంటి ఇల్లాలైనప్పుడే పారిజాతంతో ఆ తరానికి తెరపడినట్టు శ్రావణితో కొత్త తరానికి మార్గం ఏర్పడినట్టు అవుతుంది'' అంటాడు. (చతుర నవలలు, సమాగమం, సి.యస్.రావు, పుట 485). అప్పుడు శ్రావణి ''ఈ మహానుభావుడు నాకు నాన్నయి ఇన్నేళ్ళు పెంచి ఉన్నత మైన ఆలోచనలతోపాటు ధైర్యాన్నిచ్చాడు. ఈయన రుణం ఎలా తీర్చుకోగలను?'' అంటూ భీమశంకరం పాదాల మీద పడి ఏడుస్తుంది. (చతుర నవలలు, సమాగమం, సి.యస్.రావు, పుట-489) వేణు, శ్రావణిలు దంపతులై పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటూ భీమశంకరం పాదాలకు నమస్కరిస్తారు.

అవిటివాడైన భీమశంకరం స్వయంకృషితో సుప్రీంకోర్టు లాయర్ అవుతాడు. అవిటివాళ్ళైనా భీమశంకరంలాగా పట్టుదలతో కృషిచేస్తే ఉన్నత శిఖరాలకు ఎదగగలరని రచయిత భీమశంకరం పాత్రద్వారా సందేశం ఇచ్చాడు. అదేవిధంగా భీమశంకరం వేశ్య పారిజాతం కూతురైన శ్రావణిని తెచ్చి పెంచడం ద్వారా తల్లి వృత్తి బిడ్డకు రాకూడదని భావించిన సంఘ సంస్కరణ భావాలు కలిగిన ఆదర్శవాదిగా రచయిత చిత్రించాడు.

మోహన్‌రావు :

''రాతిపువ్వు'' నవల్లో మోహన్‌రావు పాత్ర ప్రధాన మైనది. మోహన్ పూర్తి పేరు మోహన్‌రావు. మోహన్‌రావు తండ్రి కృష్ణమూర్తి. మోహన్ అభ్యుదయ భావాలతో పాటు సాంఘిక చైతన్యం కలిగినవాడు. చిన్నతనం నుండి హైదరాబాద్‌లో ఉండి చదువుకుంటూ రావూజీ ఉపన్యాసాలకు ప్రభావితుడై బి.ఏ. చదువుకునే రోజుల్లో నటునిగా నాటకాల్లో నటిస్తాడు. యమ్.ఏ. చదువు తుండగా ఒక అమ్మాయితో ప్రేమ విఫలమవడంతో తాగుడుకు అలవాటౌవుతాడు. అతని మాటతీరు ఎదుటి వ్యక్తిని సులువుగా ఆకర్షించేదిగా ఉంటుంది. నాటక సమాజంలో మోహన్ చిన్నవాడు కావడంతో ఆచారి వేషం వేస్తాడు. క్రమంగా రావూజీ నాటకాల్లో హీరోగా మోహన్, హీరోయిన్‌గా మంజులలు నటిస్తారు. అక్కడ వారిద్దరి పరిచయం ప్రేమగామారి సినిమాలకు వెళ్ళి మరింత దగ్గరవుతారు. తన కాళ్లమీద తాను నిలబడిన తర్వాత మంజులను పెళ్ళి చేసుకోవాలనుకుని ఐ.పి.యస్. పరీక్ష రాసి, పాసై ట్రైనింగ్‌కి వెళ్తాడు. తన కొడుకు ప్రేమ వ్యవహారం తెలిసి మోహన్ తండ్రి లంచం ఇచ్చి ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్ చేత మంజులను అత్యాచారం చేయిస్తాడు.

''కొంతకాలంగా మంజుల నుంచి మోహన్‌కి ఉత్తరాల్లేవు. దాంతో ట్రెయినింగ్ పూర్తికాగానే సరాసరి విజయవాడకే వెళ్తాడు మోహన్. పెద్ద ఆఫీసర్ హోదాలో పెళ్ళిచేసుకోవాలని మంజుల ఇంటికి వెళ్తాడు.'' (రాతి పువ్వు, సి.యస్.రావు, పుట 70) ''సర్వాధికారాలు గల పోలీస్ ఆఫీసర్‌వి, నన్ను ప్రేమించావు కాబట్టి ఎంతో విశాలహృదయంతో... నన్ను స్వీకరించడానికి చేతులు చాస్తున్నావు. మనం పెళ్ళి చేసుకుని సుఖంగా ఉంటాం. కాని నాలాంటి వారి గురించి ఆలోచించి ఉద్ధరించాలి నీవు. ఈ వ్యవస్థను నంస్కరించాలని'' మంజుల మోహన్‌ను కోరుకుంటుంది. (రాతిపువ్వు, సి.యస్.రావు, పుట-71) అలా మోహన్‌రావు సమాజం గురించి ఆలోచించటం ప్రారంభిస్తాడు.

మోహన్‌రావు చిన్నప్పటి నుండి తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్‌లో ఉండి చదువుకున్న విద్యార్థి, రావూజీ ఉపన్యాసాలకు ప్రభావితమైన యువకుడు. నాటకాలలో నటుడు. కష్టపడి చదివి పోలీస్ ఆఫీసర్ అయ్యాడు. తను పెద్ద పోలీస్ ఆఫీసర్ అయినా ప్రేమించిన మంజులను వివాహం చేసుకోవాలనుకుంటాడు. మోహన్‌లాంటి వాళ్ళు జీవితంలో ఎంత ఎదిగినా తాము ప్రేమించిన మనుషులను మరవరని తెలపడమే రచయిత మోహన్ పాత్రచిత్రణలోని ఉద్దేశ్యమని భావించవచ్చు.

క్రాంతిబాబు :

''కాంచన కుటీరం'' న2వల్లో ప్రధానమైన పాత్ర క్రాంతిబాబు. రాజేష్, స్రవంతిల కొడుకు క్రాంతిబాబు. క్రాంతి తన ఐదవ ఏట నుండి మద్రాసులో కాన్వెంట్‌లో చేరి, యమ్.ఏ. వరకు అక్కడే చదవటం వల్ల జమిందారీ వారసునిగా కాకుండా సామాన్య వ్యక్తిగా జీవిస్తాడు. దివాణంలో జరిగిన సంఘటనల వల్ల రాజశేఖరం క్రాంతి బాబును చిన్నప్పుడే దివాణంకు దూరంగా ఉంచి పెంచు తాడు. చివరకు తాత రాజశేఖరం చనిపోయినప్పుడు మాత్రమే కర్మకాండలు చేయడానికి వస్తాడు. తనకు తల్లి ప్రేమ అసలు దక్కలేదని ఆవేదన చెందుతాడు. ఎం.ఏ.లో ఫస్టుక్లాసులో పాసవుతాడు. అప్పుడు స్రవంతి తన జమిందారీ అధికారాల్ని కొత్త జమిందార్‌గా క్రాంతిబాబుకి అప్పగిస్తుంది. క్రాంతిబాబు తన క్లాస్‌మేటైన భారతిని ప్రేమించి పెళ్ళాడతానంటాడు. కాని భారతి తన బాబాజీ అనుమతి లేకుండా పెళ్ళి చేసుకోననగా, తానువచ్చి పెద్దలతో మాట్లాడి ఒప్పించి వివాహం చేసుకుంటానని మాటిస్తాడు. భారతి ఇంటికి వెళ్ళినప్పుడు క్రాంతిబాబుకి భారతి కుటుంబం తన కుటుంబం ఒకటే అని తెలుస్తుంది. తన తాత రాజశేఖరం చేసిన కుట్రలకు, స్వార్థానికి బలైపోయినవాళ్ళే భారతి కుటుంబం అని తెలుస్తుంది.

క్రాంతిబాబు దివాన్‌జీ ద్వారా తన వంశం గురించి అన్ని విషయాలు తెలుసుకుంటాడు. తన ముత్తాత మంచివ్యక్తి కాదని, అతనికి పుట్టినవాడే రాఘవయ్య అని ఆయా ద్వారా తెలుస్తుంది. తన తాత వలన శ్రావణికి అన్యాయం జరిగిందని, తాత వలన పుట్టిన కళ్యాణి అనాథగా దివాణంలో బతికిందని తెలుస్తుంది. అదే విధంగా తన తండ్రి రాజేష్, కళ్యాణికి దగ్గరవుతున్నాడనే ఆలోచనతో కళ్యాణిని దివాణం నుంచి పంపించి వేయడం, బాబాయి చైతన్య తన తల్లి స్రవంతిని ఇష్ట పడటం అనుకోని పరిస్థితుల్లో తన తండ్రి రాజేష్‌తో పెళ్ళికావటం వంటి ఎన్నో విషయాలు క్రాంతిబాబు తెలుసుకుంటాడు.

తన తల్లి స్రవంతి భారతితో పెళ్ళికి అంగీకరించక పోవడంతో భారతిని పెళ్ళి చేసుకుని దివాణంకు తీసుకు వస్తాడు క్రాంతిబాబు. ''కాదమ్మా! ఎవరు కాంచన కుటీరంలో ఉండాలో ఎవరు ఉండతగినవారో నే చెప్పేది విన్న తర్వాత మీకే తెలుస్తుంది. నేను చెప్పేది మీకు కూడా తెలియని విషయాలు'' అంటూ క్రాంతిబాబు అన్ని విషయాలను స్రవంతికి చెప్పి కాంచన కుటీరాన్ని అనాధా శ్రమంగా మారుస్తాడు. (కాంచన కుటీరం, సి.యస్.రావు, పుట-191). దీనికి ధర్మకర్తలుగా తల్లి స్రవంతిని, బాబాయి చైతన్యను, నాయనమ్మ శ్రావణిని, అత్త కళ్యాణిని, తాత దివాన్ జీ రాఘవయ్యను నియమిస్తాడు. తాను భారతిని తీసుకుని బయటి వెళ్ళిపోతాడు.

క్రాంతిబాబు జమిందార్ వంశంలోనివాడైనా బాగా చదువుకున్నవాడు. యువకునిగా, తన పూర్వీకుల గురించి తెలుసుకుంటాడు. కాంచన కుటీరాన్ని అనాధాశ్రమంగా చేసి ఎందరో అనాధలకు నీడను కలిపించిన ఆదర్శ వంతుడిగా క్రాంతిబాబు పాత్రను చిత్రించాడు రచయిత. క్రాంతిబాబు లాంటి వాడు సమాజానికి ఆదర్శం.

వాసు :

''అమ్మకావాలి'' నవల్లో ప్రధానమైన పాత్ర వాసు. వాసు తల్లిదండ్రులులేని ఒక అనాధ. అనాధాశ్రమంలో పెరిగి బాగా చదువుకుని ఇంజనీర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తాడు. వాసు ఇంజనీర్‌గా ఉన్నప్పటికీ ఎవరింట్లోనూ కప్పు కాఫీ తాగి ఎరుగడు. ఏదైనా క్యాంపుకు వెళ్ళినా తన సొంత ఖర్చులతోనే కావాల్సిన ఏర్పాట్లు చేసు కుంటాడు. వాసు నిజాయితీ పై ఆఫీసర్లకూ తెలుసు. పెళ్ళికాలేదని, ఒంటరివాడని, పిల్లలు సంసారం ఏర్పడితే దారిలో పడతాడని కొందరు ఆఫీసర్లు అనుకునేవారు. జూనియర్ ఇంజనీర్‌గా చేరిన మూడేళ్ళలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా వాసుకు ప్రమోషన్ వస్తుంది. అరకులోయలో సరిగంగ జలపాతం మీద డ్యాం నిర్మాణంకోసం ప్రభుత్వం వాసును నియమిస్తుంది. ఉద్యోగరీత్యా తొలిసారిగా ఆ ప్రాంతానికి వెళ్ళి, కాంట్రాక్టర్ గోవిందరావు ఇంట్లో

మూడురోజులుండి తర్వాత వర్క్‌స్పాట్‌లో చిన్న కాటేజిని వాసు నిర్మించుకుంటాడు.

వాసు ఏ వ్యసనాలు లేని వ్యక్తి. కాటేజిలో స్వయంగా వంట చేసుకుంటూ ప్రాజెక్టు కోసం ప్లానింగ్ గీస్తుంటాడు. అడవిలో పులిగాండ్రిస్తూ ఇద్దరు యువతులపైకి రావటం చూసిన వాసు తన ప్రక్కనున్న గార్డు చేతిలోని తుపాకీ తీసుకుని పులిని కాల్చి వారిని రక్షిస్తాడు. పులి బారినుండి కాపాడినట్లు మనిషిరూపంలోని మృగం తనమెళ్ళో తాళి కట్టడానికి వస్తున్నాడని, తనను కాపాడమని వచ్చిన పద్మావతి కోరుతుంది. తన గతంచెప్పి వివాహం చేసుకోమని అడిగినప్పుడు, "ఆపదలో ఉన్నవాళ్ళను రక్షించడం వేరు, తాళి కట్టడం వేరు. ఆపద నుంచి కాపాడటం క్షణికం. పెళ్లి యావజ్జీవితం. మీరు తీసుకునే నిర్ణయం తొందరపాటులో తీసుకుంటే మీ జీవితం నా జీవితం కూడా నరకం కావచ్చు. నేను ఏమిటో నా గతం ఏమిటో తీసుకుంటే మీ నిర్ణయాన్ని మార్చుకోవచ్చు" అంటాడు వాసు. (అమ్మ కావాలి, సి.యస్.రావు, పుట 93) పద్మావతి బంధువులు తమపై దాడి చేస్తారేమోనని ముందస్తుగా పోలీస్ రిపోర్ట్ ఇచ్చి, జీపులో వాసు, పద్మావతిలు వస్తుంటారు. దారిలో వారిపై గోవిందరావు అనుచరులు దాడి చేయటం, వెనుకనే పోలీసులు వచ్చి రక్షించటం జరుగుతుంది.

వాసు ఆ ప్రాంతంలో పని చేస్తున్నప్పుడు రెండుసార్లు హత్యాప్రయత్నం జరిగి తృటిలో తప్పించుకుంటాడు. తర్వాత వాసుకి ధవళేశ్వరం ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఇద్దరు కొడుకులు పుట్టడం, కొన్ని రోజులకే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ప్రమోషన్ పొందటం జరుగుతుంది.

వాసు పిల్లలిద్దర్ని హైద్రాబాద్‌లోని పబ్లిక్ స్కూల్‌లో చేర్పిస్తాడు. రాజమండ్రి దగ్గర గోదావరి మీద నిర్మిస్తున్న రోడ్ కమ్ రైలు బ్రిడ్జికి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్‌గా ట్రాన్స్‌ఫర్ కావడంతో రాజమండ్రికి మకాం మార్చుతాడు. బ్రిడ్జి పనులు జరుగుతున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఒక కూలివాడి ప్రాణాలు కాపాడటంకోసం తను ప్రమాదంలో పడతాడు. అందరు కలిసి వానుని హాస్పటల్‌కి తీసుకువెళ్తారు. సాయంత్రానికి స్పృహ వచ్చిన వాసుకు పద్మావతితో "మన బాబులిద్దర్ని నేనుండగా ఎలా పెంచానో నా తర్వాత కూడా నువ్వు అలాగే పెంచి పెద్దవాళ్ళను చెయ్యాలని చివరి కోర్కెను కోరి చేతిలో చెయ్యి వేయించుకుని శాశ్వతంగా కన్నుమూస్తాడు" వాసు. (అమ్మ కావాలి, సి.యస్.రావు, పుట 104)

వాసు ఒక అనాధగా పెరిగి చదువుకుని ఇంజనీర్ అవుతాడు. నిజాయితీగా ఏ వ్యసనాలు లేనివ్యక్తిగా నడుచుకుంటాడు. తనను నమ్ముకుని, కాపాడమని వచ్చిన పద్మావతిని వివాహం చేసుకుంటాడు. భార్యను ప్రేమగా చూసుకునే భర్తగా, కొడుకులిద్దర్నీ చక్కగా చదివించే తండ్రిగా, పనివారి ప్రాణాలను కాపాడలను కుని తన ప్రాణాలను పోగొట్టుకున్న వ్యక్తిగా వాసు పాత్ర కనిపిస్తుంది. వాసు ఆదర్శ ప్రభుత్వోద్యోగిగా ఉంటాడు. ప్రభుత్వ ఉద్యోగులు, సమాజానికి ఆదర్శమన్నది రచయిత భావన. ఇలాంటి ఉద్యోగస్తులు చక్కటి సామాజిక వ్యవస్థ ఏర్పడడానికి దోహదం చేస్తారని ఈ పాత్రను చిత్రించాడు రచయిత.

రాఘవరావు :

"జీవనవీణ" నవల్లోని పాత్రలలో రాఘవరావు పాత్ర ప్రధానమైనది. రాఘవరావు భార్య శాంతమ్మ, కొడుకు మురళి, కూతురు వాణి. రాఘవరావు పట్నం వచ్చి కాంట్రాక్ట్ వ్యాపారం చేస్తూ డబ్బు బాగా సంపాదించాడు. డబ్బు, పరపతి ఉన్న అహంకారం లేని మనిషి. కూతురు, కొడుకు స్నేహితుల పెళ్ళికి వెళ్ళినప్పుడు మధ్యలో కారు చెడిపోయి రామన్నపాలెంలో సుబ్బయ్య ఇంటికి వెళ్తారు. అక్కడనుంచి ఇంటికి తిరిగి వచ్చాక వాళ్ళ మాటలు విని ఒక అంచనాకు వస్తాడు. వాళ్ళ మనసులో ఏముందో తెలుసుకోవడానికి సుబ్బయ్య గురించి, చంద్రం గురించి అయిష్టంగా మాట్లాడతాడు. ఆ మాటలకు మురళి, వాణీలు కోపంతో వెళ్ళిపోతారు. తను ఎప్పటినుంచో

అనుకుంటున్న సమయం వచ్చిందని గ్రహించిన రాఘవరావు రామన్నపాలెం వెళ్లి సుబ్బయ్య కొడుకు చంద్రానికి తన కూతురు వాణిని, తన కొడుకు మురళికి సుబ్బయ్య కూతురు లక్ష్మికి పెళ్లి చేయాలని సుబ్బయ్యను అడుగుతాడు.

రాఘవరావు తన కూతురు వాణిని చంద్రంతో, కొడుకు మురళి పెండ్లిని లక్ష్మితో వైభవంగా జరిపించాడు. రామన్నపాలెంలో కొడుకు మురళి పెళ్లి జరిగింది. మురళి, లక్ష్మి విజయవాడలోను, చంద్రం, వాణీలు రామన్న పాలెంలో కాపురం పెట్టారు. లక్ష్మి పట్నంలో అందరితోను కలిసిపోయింది కానీ, వాణీ చిన్నతనం నుంచి పట్నంలో అన్ని సౌకర్యాలతో పెరగడం వల్ల పల్లెటూరు అయిన రామన్నపాలెంలో ఇమడలేక ఇబ్బందులు పడుతుంది. చివరికి భర్త చంద్రంతో గొడవపడి పుట్టింటికి వచ్చేస్తుంది. కూతురు నాలుగు రోజులుండి వెళ్ళడానికి వచ్చిందేమో అని పట్టించుకోడు రాఘవరావు. వాణి రామన్నపాలెం తిరిగి రాకపోవడంతో సుబ్బయ్య రాసిన ఉత్తరం రాఘవరావు చదవడం వల్ల అసలు విషయం తెలుస్తుంది. రాఘవరావు కూతురు వాణిని పిలిచి "అసలు నువ్వు పాలెం నుంచి ఎందుకొచ్చావు? చెప్పు అని గద్దించాడు రాఘవరావు. అక్కడ ఉండటం నీకు యిష్టం లేకపోతే నా యింట్లో నిన్ను ఉండనివ్వడం నాకు యిష్టం లేదు" అన్నాడు రాఘవరావు. (జీవనవీణ, సి.యస్.రావు, పుట-120) ఆ మాటలకు తండ్రి ఆలోచన ఏమిటో వాణికి అర్థం అయ్యింది. తనను తీసుకువెళ్ళి ఇంటిలో దించి వస్తాను మావయ్య అని లక్ష్మి అనగానే వద్దమ్మా ఒంటరిగానే వచ్చింది తన ఇంటికి ఒంటరిగానే వెళ్తుంది అని చెబుతాడు.

పల్లెటూరు నుంచి పట్నం వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నతస్థితికి చేరుకున్న వ్యక్తిగా రాఘవరావు కనిపిస్తాడు. డబ్బు ఎంత సంపాదించినా తాను వచ్చిన మూలాల్ని మరిచిపోకుండా తన బంధువుతో వియ్యం అందడానికి ఆశపడతాడు. పల్లెలోని సౌకర్యాలలో సర్దుకోలేక కూతురు భర్తతో గొడవపడి వస్తే తనకు జీవితం గురించి చెప్పిన రాఘవరావు పాత్ర ఎందరో డబ్బున్న తండ్రులకు ఆదర్శంగా నిలుస్తుంది.

ఆధార గ్రంధాలు :

1. సి.యస్.రావు - జీవనవీణ
2. సి.యస్.రావు - తపస్వి
3. సి.యస్.రావు - సౌందర్య సంగమం
4. సి.యస్.రావు - సమాగమం
5. సి.యస్.రావు - రాతిపువ్వు
6. సి.యస్.రావు - కాంచన కుటీరం
7. సి.యస్.రావు - అమ్మకావాలి

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నేర్చుకోవడంలో పేదరికం : ఒక సామాజిక భాషాశాస్త్ర పరిశీలన

- మెండెం బాబూజీ
హైదరాబాదు విశ్వవిద్యాలయం,
హైదరాబాదు.

- డా॥. దీపక్ త్రయంబక్ మోరే
అసిస్టెంట్ ప్రొఫెసర్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

నేటి బాలలే రేపటి భారతీయ దేశాన్ని తీర్చిదిద్దే ఉన్నత పౌరులు, ఇదే అంశాన్ని జవహర్ లాల్ నెహ్రూ చాల సందర్భల్లలో ప్రస్తావించారు. మనం ఏ విధంగానైతే వారిని పెంచుతామో, అది మన దేశం స్థితి గతిని నిర్ణయిస్తుంది. ఎందుకంటే వీళ్ళు దేశం యొక్క అభివృద్ధిలో పాలుపంచుకుంటూ దిశ- నిర్దేకులుగా మరియు మార్గదర్శకులుగా ఉంటారు. ఇల్లాంటి మార్గదర్శకులుగా ఉండే బాల బాలికలను చదువుల నైపుణ్యంతో సిద్ధ పరచడం చాల ప్రవిన్యనతను కలిగి ఉంటుంది. ప్రాథమిక విద్యలో బాల బాలికలను సరైన విధానలో శిక్షణ ఇచ్చి తీర్చి తీర్చిదిద్దినట్లయితే వారి దేశ అభివృద్ధికి ఎంతోగానో తోడ్పడ్డారు. భారత దేశానికి వ్యవసాయం ఏవిధంగా వెన్ను మొక్క లాగా ఉంటుందో ప్రాథమిక విధ్యకుడా భారతదేశాని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఒక గొప్ప వెన్నుముక్కలాగా సాహాయపడుతుంది. ప్రాథమిక విద్యలో నైపున్యత కలిగిన బోధించడం అనగా చదవటం, రాయడం, మరియు అర్థం చేసుకోవడం, భవిషత్తులో చదవబోయే పెద్ద మరియు ఉన్నత చదువుఅకు ఎంతగానో సహాయకారిగా ఉంటుంది. అంతేగాక, ఇవి వారిని జ్ఞానవంతులుగా తిర్చిదిద్దుతుంది. దీనితో పాటుగా వ్యక్తిత్వ వికాసాన్ని, మరియు న్యాయ విలువలను అవలంబించు కొనేటట్టుగా ప్రాథమిక విద్యా తిర్చిదిద్దుతుంది. ఎప్పుడైతే ఇలాంటి విలువతో కలిగిన ప్రాథమిక విధ్యాను పొందుతారో, వారు సమాజంలో నిస్వార్థంపరులుగా సమాజంలో మనగలుగుతాయి. ఐక్యరాజ్య సమితి 2012 లో బీచెప్పినటుగా దేశం యొక్క స్థిరమ్మెన అభివృద్ధి జరగాలంటే విద్య అనేది ప్రాథమిక పాత్ర పోషిస్తుంది అని సూచించారు. ప్రస్తుత భారతీయ విద్యావిధానంలో ప్రాథమిక విద్యలో ఉన్నటువంటి బాల బాలికలు నేర్చుకోవడంలో పేదరికానికి లోనయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 2019 ప్రపంచబాంకు వివరించినట్లుగా నేర్చుకోవడంలో పేదతనం అనేది పేదరికం మరియు ఆకలి కంటే అతిఘోరమైనదిగా. దీనిని నిర్మూలించడం ప్రతి దేశానికి ముందున్న సవాళ్లలో అతి ముఖ్యమైనది.. దీనిని నిర్మూలించి పోయినట్లయితే ఆయా దేశాలు వాటి యొక్క వినాశాన్ని కోరి తెచ్చుకోనట్లు అవుతుంది. ఇలాంటి వినాశానికి దారి తీసే ముఖ్యమైన విషయం 'నేర్చుకోవడంలో పెధతనాన్ని' అనేక వేదికల ద్వారా వెలుగులోకి తోసుకోనిరావడం ముఖ్యంగా విద్య వ్యవస్థలోను, ప్రజా ప్రణాళికలను వివరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో విద్య వ్యవస్థ :

పిల్లల సమగ్ర అభివుద్ధికి పునాది ప్రధాన అంశాలలో ప్రాథమిక విద్య ఒకటి. దీనితో పాటుగా దేశం యొక్క భవిషత్తు మరియు అభివృద్ధి రెండు కుడా వారు పొందు పరుచుకున్న సమగ్ర అభివృద్ధి పైనే ఆధారపడి ఉంటుంది. స్వతంత్రం వచ్చినప్పటినుంచి విద్యకు కేటాయించే బడ్జట్లను పరిశీలించినట్లయితే 2020 వ ఆర్థిక సంవత్సరంలో ఎన్నడు లేను విధంగా 99,3011, 52 కోట్లకు చేసుకుంది. ఇందులో పాథశాల విద్యకు 59,485 కోట్లు కేటాయించారు, అంటే మొత్తంగా అయిదు శాతం బడ్జట్టు పెరిగినది. పాఠశాలాను నిశితంగా పరిశులించినట్లయితే ఇవి రాష్ట్రంలోని పదమూడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. వీటిని అవి పొందిన ఆర్థిక సహాయంను

మరియు ఉద్దేశాలను బట్టి, పట్టాన గ్రామీణ మరియు రెసిడెన్షియల్ పాఠశాలుగా వర్గీకరించారు. వీటితో పాటుగా మున్సిపల్, సాంఘిక, జిల్లా పరిషత్, ఎయిడెడ్, అం ఎయిడెడ్ గా వర్గీకరించారు. బోధనా మాధ్యమాన్ని అనుసరించి పైన ఉదహరించినా అన్ని పాఠశాలను, ఆంగ్ల మాధ్యమం మరియు ఆంగ్ల మాధ్యమం కాని పాఠశాలలుగా విభజించారు. ఏడవ ఆల్ ఇండియా స్కూల్ ఎడ్యుకేషన్ సర్వే (2006) ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలలను స్థానిక సొంత సహాయం ఉన్న పాఠశాలు (ప్రవేట్ అయిదేడ్ స్కూల్స్) సొంతగా సహాయం లేని పాటశాలలు సంఖ్య క్రింద ఇవ్వబడింది : (LB - చదవండి - స్థానిక సంస్థ, PA - ప్రైవేట్ ఎయిడెడ్, UPA - ప్రైవేట్ అన్‌ఎడిడెడ్)

నేర్చుకోవడంలో పేదతనం అంటే ఏమిటి?

ప్రపంచా బ్యాంకు నిర్వచనం ప్రకారం నేర్చుకోవడంలో పేదరికం అంటే ఏ పిల్లలు అయితే పది సంవత్సరాలు వయస్సు నిండి ఉండి వారి యొక్క కింది తరగతులా పాఠ్యపుస్తకాలను చదవటం లోను అర్థం చేసుకోవడం లోను విపలమయ్యే విధానాన్ని నేర్చుకోవడంలో పేదరికం అని అంటారు. ఇలాంటి వారు చాల తేలిక పాటి కథను, పుస్తకం ఇచ్చినట్లయితే వాటిని చదవలేని స్థితిలో ఉంటారు. ఇదే విషయాన్నీ 2019లో మరల తిరిగి చేపట్టిన సర్వ్ ప్రకారం ఎవరైతే చదవటాన్ని, అర్థం చేసుకోవటంలో విపలం అవుతారో , వారిలో ఈ నేర్చుకోవడంలో పేదరికం ఎక్కువగా ఉంటుంది అని అధ్యయనంలో తెలిసింది. చదవం అనేది నేర్చుకోవటానికి ఒక గొప్ప మార్గంగా బావిస్తారు. కానీ, ప్రాథమిక విద్యలో ఆ చదవటాన్ని సరిగా నేర్చుకో లేనట్లే అయితీ ప్రాథమిక విధ్యాలో చదవటంలో అసమర్థ ఏర్పడినట్లయితే దాన్ని స్నోబాల్ ప్రభావంగా బావిస్తారు. ఎందుకంటే అది తరువాతి స్థాయి విధ్యాలో ప్రభావం చూపుతుంది కాబట్టి వారు నైపుణ్యం లేని శ్రామిక శక్తిగా దేశంలో తయారు అవుతారు. ప్రస్తుతం ఉన్న ప్రపంచీకరణలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి అవసరం పెరుగుతున్న అందున నైపుణ్యం లేని శ్రామిక శక్తి తోలిగించాబాడతారు. పర్యవసంగా సాముహికా నిరుధ్యంగం ఏర్పడుతుంది. అది అంతిమంగా పేదరిక ప్రక్రియను పెంచుతుంది. కావున ఇలాంటి జటిలమైన సమస్యలను ముందస్తు దశలోనే పరిష్కరించకపోతే దేశం యొక్క అభివృద్ధి తీవ్రంగా కుంటుపడుతుంది. దీనిని బట్టి చుస్తే నేర్చుకోవడంలో పెదతనాన్ని నిర్మూలించడం అనేది ఎంత ముఖ్యమో అని చెప్పవచ్చు.

సాహిత్య సమీక్ష :

2019లో యునెస్కో మరియు ప్రపంచా బ్యాంకు నిర్వహించిన సర్వ్ దిని యొక్క తీవ్రతను విపులంగా వివరిస్తుంది. ఇంగ్రాం 2006వ సంవత్సరపు అధ్యయనం నేర్చుకోవడంలో పేదరికం వలన పాఠశాలను మానేసిన వారి పరిస్థితిని వివరిస్తుంది. దానితో పాటుగా ఈ పరిశీలన ఎలాంటి పరిస్థితిలను ఎదుర్కుంటున్న విద్యార్థులను మరింతా ప్రోత్సాహాన్ని అందించాలని పైన ఉదహరించిన అధ్యయనం చుసిస్తుంది. పై వాటితో పాటుగా కొన్ని జాతియా వార్త పత్రికలూ టైమ్స్ అప్ ఇండియా, హిన్స హిందూస్తాన్ టైమ్స్, దక్కన్ క్రానికల్ నేర్చుకోవడంలో పేదతనం మీద ప్రింట్ మరియు అంతర్జాల వేదికలో ప్రచురించాయి. వాటిల్లో 2018లో రుద్ర నిల గోష్ రాసిన 'విపలమవుతున్నా పాఠశాలు, చదువులో నాణ్యత లేని భారతీయా విద్యార్థులు ' వ్యాసం ఈ సమస్య యొక్క తీవ్రతను గురించి విపులంగా వివరిస్తుంది. దీనితో పాటుగా భారతీయ ఉపాధ్యాయులు ప్రాథమిక విధ్యార్థాలను ఉత్తీర్ణులు చేసే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు కానీ నాణ్యమైన విద్యను అందించడం కోసం కాదని పేర్కొన్నారు. చివరగా రచయత బోధనా నాణ్యతను మేరుగుపరచాలని చుసించారు. అదే క్రమంలో 2019లో వార్షిక విద్య స్థితి అనే ఒక నివేదిక ((ఏ. ఎస్. ఆర్)) అయిదవ తరగతి పిల్లలలో 50.3%

మంది రెండవ తరగతి పాఠ్యాలను చదవలేని స్థితిలో ఉన్నారని చెప్పింది. దీనితో పాటుగా పునాది అభ్యాసం మరియు వయస్సుకి తగిన పఠనం ద్రుష్టి పెట్టాలని చుసించింది. అదే 2019లో కుంకం దాష్ గుప్త నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ (ఎన్ఇపి) ప్రతిపాదించిన ప్రధాన అంశాలలో ఒక దానిని మీడియా హైలైట్ చేయలేక పోవడాన్ని వ్యాసంలో రచయిత విమర్శించాడు, రచయిత ప్రకారం "ఫౌండేషనల్ లెర్నింగ్ అంటే అర్థంతో చదవడం మరియు 3వ తరగతి ద్వారా ప్రాథమిక గణిత గణనలను చేయడం". NEP విధానం ప్రకారం, ప్రీ-ప్రైమరీ మరియు గ్రేడ్‌లు 1 మరియు 2లను పునాది దశలుగా పరిగణిస్తారు, ఇవి అనుసరించే అన్ని అభ్యాసాలకు ఆధారం. దేశం పునాది నైపుణ్యాలను సాధించాలని కూడా ఈ విధానం భావించింది. 2025 నాటికి ప్రైమరీ స్కూల్ పిల్లలలో చదవడం, రాయడం మరియు అంకగణితం సరిగా నేర్చుకోవాలని లేకపోతే వాటిని తర్వాత పట్టుకోవడం కష్టంగా ఉంటుంది రచయత చూసించారు. దీనిని గనుక ప్రీ-ప్రైమరీ మరియు గ్రేడ్‌లలో సరిచేయకపోయినట్లయితే అది తీవ్ర పర్యవసానాలకు దారి తీస్తుందని చూసించారు.

అధ్యయన విధానం :

ఆంధ్ర రాష్ట్రంలోని ప్రాథమిక విద్యాలో నేర్చు కోవడంలో పేదరికం ఉందా లేదా అని కనుక్కోవడానికి పరిశోధకులు ఆంధ్ర రాష్ట్రంలోని కృష్ణ మరియు గుంటూరు జిల్లాలలో అధ్యయనాన్ని నిర్వహించారు. దీనికి గల కారణం గ్రామీణ, పట్టణ నేపధ్యం నుంచి వచ్చిన విద్యార్థులు ఎక్కువగా ఉండటమే ఒ ప్రాథమిక కారణం. పైలట్ అధ్యయనం తరువాత రెండు పాఠశాలను ఎంపిక చేసారు. ఒక వెలగపూడి గ్రామంలోని జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు మానధనం గ్రామంలోని ఒక ప్రవేట్ పాఠశాల. రెండు పాఠశాలలోని అయిదు నుంచి పది సంవత్సరాల వయస్సు మధ్యగల అమ్మాయి లను మరియు అబ్బాయిలను ఎంపిక చేసుకోవడం జరిగింది. వారిలో వివిధ సామాజిక వర్గాల నేపధ్యాన్ని కుడా పొందు పరచడం జరిగింది. నేర్చుకోవడంలో పెదతనాన్ని ఏమైనా సామాజిక కోణం ఉందా అనే అంశంలో విద్యార్థులా యొక్కా తల్లిదండ్రుల అభి ప్రాయాలను పరిగణలోకి తీసుకోవడమ జరిగింది.

పరిశోధన సాధనాలు :

నేర్చుకోవడంలో పెదతనాన్ని గుర్తించడం కొరకు వారు చదివిన మరియు చదువుతున్న పాఠ్యాంశాలలోని కొన్ని నమూనాలలను మరియు వారు రాసిన జవాబు పత్రాల నుంచి కొన్ని నమూనాలను పరిశోధన సాధనాలకు ఉపయోగించడం జరిగింది. తీసుకున్న సాధనాలను అయిదవ తరగతి చదువుతున్న బాల, బాలికల మూడవ తరగతి పాఠ్యాంశ నమూనాలను, మూడవ తరగతి చదివే ఒకటవ తరగతి పాఠ్యాంశా నమూనాలను ఇవ్వడం జరిగింది. ఇచ్చిన నమూనాలను వారు ఏ మాత్రం కుడా చదవడం మరియు చదివిన దానిని అర్థం చేసుకోవడంలో పూర్తిగా విపలం అయ్యారు.

పైన ఉదహరించిన పరిశోధనలో మొత్తం 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అయిదవ తరగతి చదివే వారు 32 మంది మూడవ తరగతి చదివే 32 మంది వీరిలో బాలబాలికలు సమనగా ఉండే విధంగా చూసుకోవడం జరిగింది. పైన పరిశోధనలో అయిదవ తరగతి తెలుగు మాధ్యమానికి చెందిన విద్యార్థులు మంచి ప్రావిణ్యంతో చదవగలిగారు, కానీ ఆంగ్ల వ్యాసాన్ని చదవి అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. చాల పదజాలాన్ని సరిగా ఉచ్చరించక పోవడం మరియు అర్థాన్ని అర్థం చేసుకోవడంలో పూర్తిగా విపలం అయ్యారు. కానీ ఆంగ్ల మాధ్యమ అయిదవ తరగతి విద్యార్థులు ఇంగ్లిష్ మరియు తెలుగు రెండు భాషలను సరిగా అర్థం చేసుకోలేక పోయారు. దీనికి కారణం తెలుసోకోవడం కొరకు వారి తల్లిదండ్రులను సంప్రదించడం వలన ఈ కింది పేర్కొనబడిన కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ఒకటి ఆంగ్ల మాధ్యమం :

తల్లిదండ్రులు చదువులేని వారి అవ్వటం వలన ఆంగ్ల భాష మోజులో తమ విద్యార్థులను ఆంగ్ల మాధ్యమంగా

ఉన్న పాఠశాలకు పంపించటం వలన, వారి ఇచ్చే హోమ్ వర్క్ తల్లిదండ్రు లకు అర్థం కాక, పిల్లలకు చెప్పలేని స్థితి ఉండటం వలన, పిల్లలు రాయటం మరియు అర్థం చేసుకోవటంలో పూర్తిగా విపలంమయ్యారు.

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న దాదాపు 14 మంది తల్లిదండ్రులు మరియు వారి పిల్లలకు మంచి విద్యను అందించలేకపోయారు. అయితే, ఈ తల్లిదండ్రులు తమ పిల్లలకు భావి భవిష్యత్తు గురించి కలలు కంటున్నవారు డబ్బును అప్పుగా తీసుకొని ఖరీదైన ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు ఖర్చు చేశారు. తల్లితండ్రుల ఉద్దేశం మంచిదే కావచ్చు కానీ బాగా డబ్బున్న కుటుంబాలతో పోల్చే పాత్ర లేకపోలేదు. అలాంటి రుణాలు వారి కష్టా లను మరింతగా పెంచుతూ ఆర్థిక ఒత్తిడితో వారికి భారంగా మారాయి. పలితంగా వారి యొక్క లక్ష్య కేవలం దాబ్బు సంపాదించే ఆలోచనలోనే ఉంది కాని వారిని చదువును అర్థం చేసుకోవడంలో తయారు చేసే విధానంలో విఅపలంమయ్యారు.

కొంతమంది తల్లిదండ్రులు తెలుగు నేర్చుకొన్ ముందు అయిదు సంవత్సరాలలో ఆంగ్ల భాషను పరి చయం చేయటం వలన వారు తెలుగులోనూ, ఆంగ్లం లోను చదవటం మరియు అర్థం చేసుకోవడంలో విపలం అయ్యారని వాపోయారు.

ముగింపు :

నేర్చుకోవటంలో పేదతనం అనగా పది సంవత్సరాలు కలిగిన అయిధవ తరగతి విద్యార్థి, మూడవ తరగతి పాఠ్యంశాలను, ఎనిమిదవ సంవత్సరాలు కలిగిన మూడవ తరగతి విద్యార్థి ఒకటవ తరగతి పాఠ్యంశాలను చదివి అర్థం చేసుకోవడంలో విఫలం అవ్వడాన్ని నేర్చు కోవడంలో పేదతనంగా అని ప్రపంచ బ్యాంకు అధ్య యనం ద్వారా యునెస్కో ప్రకటించింది. ఇలాంటి పేదతనం ఏ దేశంలో అయితే ఎక్కువగా కనిపిస్తుందో ఆ దేశ అబివుద్ధి కచ్చితంగా కుంటుపడుతుంది. ఎందుకంటే, జవహల్ నెహ్రు అన్నట్టుగా నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి, వారు చదివిన దానిని సరిగా అర్థం చేసుకోక పోతే వారి చేసే ప్రతి పని నిరర్థకంగా ఉంటుంది. పైన ఉదహరించిన పరిశోధన ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఈ నేర్చుకోవడంలో పేదతనం ఎక్కువగా కనిపిస్తుంది. దినిని ఆపవలసిన బాధ్యత తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఎంతైన అవసరం ఉంది. ఎలాంటి తీవ్ర సమస్యను పసిగట్టి దేశ అభివుద్ధికి తోడ్పడాలని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ముఖ్యంగా ప్రాథమిక అధ్యా పకులను చుసించడం జరుగుతుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దగ్ధం కథలు – విశ్లేషణ

– పుష్పలత, నల్లగొండ.

రచయిత అన్నట్టు భారతీయ సమాజము నిచ్చెనమెట్ల వర్ణవ్యవస్థ లోపభూయిష్ఠంగా దుర్మార్గంగా కింద ఉన్నటువంటి అదమ వర్గం వారిని తొక్కిపెట్టే విధంగా ఏర్పాటు చేసుకోవటం జరిగింది. అలా తొక్కి పెట్టబడిన శూద్రులు అతి శూద్రులు జీవితాలను ఆదిమ కాలం నుంచి ఈనాటి భావ అభ్యుదయ యుగం వరకు ఎవరు వారి జీవితాలను పట్టించుకున్న పాపాన పోలేదు. 19వ దశకంలో కాని 20వ దశకం ప్రథమార్ధంలో కాని ఆధునిక సాహిత్యం పురుడు పోసుకున్న క్రమంలో పాశ్చాత్య సాహిత్యాన్ని అవపోసన పట్టినటువంటి ఇక్కడ రచయితలు కొందరు ఆ సాహిత్యాన్ని దిగుమతి చేసుకొని పాత విధానానికి స్వస్థిపలికి వాస్తవిక యదార్థ వాదంతో సమాజాన్ని చూస్తూ సాహితీ ఉనికిపై పేదలు మధ్యతరగతి జీవితాలను అక్షర బద్ధం చేస్తూ సాహితీ సృజన కావించారు. ప్రబంధ, పద్య, గద్య, గ్రాంధిక భాషలకు చరమగీతం పలికి నూతన ఒరవడిలో సాహిత్యాన్ని కొత్తపుంతలు తొక్కించారు. ఆకోణంలో గేయ కావ్యాలకు పరిమితం కాకుండా ఆధునిక సాహిత్య పద్ధతులైన నవల, కథ, వ్యాసం, నాటకం, జీవిత చరిత్రలు విభిన్న పార్శ్వాలను స్పృశిస్తూ సాహితీ యవనికపై లిఖించారు. ఆ ఒరవడిలో కొందరు ఆనాటి అభ్యుదయ రచయితలు కవులు అట్టడుగు జీవితాలను స్పృశిస్తూ వారి జీవితాల్లోకి తొంగి చూస్తూ గాంధేయ మార్గంలో దళిత జీవితాలను రికార్డు చేశారు. అయితే అది సానుభూతి రచనలుగా పేర్కొన వచ్చు. అయినప్పటికి దళిత జీవితాలను రికార్డు చేసి సాహిత్యానికి కొత్త చూపునిచ్చారు.

1910 లో మాలవాండ్ర పాటలతో మొదలైన దళిత సాహిత్య శ్రీపాదవారి "పుల్లంరాజు కథ" అగ్రభాగాన నిలిపింది. ఆ కోవలో ఉన్నవ లక్ష్మినారాయణ మాలపల్లి నవల, తల్లాప్రగడ సూర్యనారాయణ "హెలావతి" నవల, కారా మాష్టారు "యజ్ఞం" కథ, చాసో "యంప్ర" మరి కొందరు రచయితలు దళిత జీవితాల్లోకి తొంగిచూసి వారి అనుభవంలో అక్షరబద్ధం చేసి వినుతికెక్కారు. అయితే బోయిభీమన్న పాలేరు, గుడిసెలు కాలిపోతున్నాయి, జాషువా గబ్బిలం ఇతర ఖండికలు ఆనాటి సాహిత్యానికి ముందు వరుసలో నిలిచాయనుటలో సందేహం లేదు. అదే క్రమంలో మేదరి బాగ్యరెడ్డి వర్మ "వెట్టి మాదిగ" కథతో దళిత సాహితీ యుగం ఆవిర్భవించింది. నల్లగొండ జిల్లాకు చెందిన దైద దేవేందర్ "తొండం" కావ్యం ఆంధ్రాకు చెందిన "తాడి నాగమ్మ కథలు" అలాగే బోయ జంగయ్య బోజ కథలు, చీమలు, గొఱ్ఱెలు కథలు, దున్న మరికొన్ని కథా సంపుటాలు అలాగే జాతశ్రీ 'చలివేంద్రం', 'హెచ్చరిక' మరికొన్ని కథా సంపుటాలు నవలలతో దళిత సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ వచ్చారు. వీరి అడుగు జాడలో వీరి తర్వాత నల్లగొండ జిల్లాకె చెందిన దళిత కవి, రచయిత వేముల యల్లయ్య స్ఫూర్తితో దళిత జీవితాలను కథలుగా, నవలలుగా కథా వస్తువుగా తీసుకొని భూతం ముత్యాలు అరవైకి పైగా కథలు, అయిదు నవలలు రచించారు. 'బేగరి కథలు', 'బుగాడ కథలు', 'దగ్ధం కథలు', 'మాలపల్లి కథలు' సంపుటాలు వెలువరించారు. 'సూర', 'పురుడు', 'ఇగురం', 'మొగలి', 'మాలచ్చువమ్మ' నవలలు భూతం ముత్యాలు తీసుకు వచ్చారు. వీరు రాసిన దగ్ధం కథలు దళిత జీవితాల యదార్థ వాస్తవిక స్థితిని కళ్ళకు కట్టినట్టు మన ముందుంచారు. దళితుల యొక్క ఇతిబాధలు, పీడన, వెలివేత, మూడాచారం, సాంఘిక దురాచారం, పేదరికం, నిరక్షరాస్యత, రాజకీయ కుల అస్తిత్వపు పెనుగులాట దళిత కథలలో చూడవచ్చు. ఇందులో 16 కథలున్నాయి. జాలి, మీనా, ఈదురుగాలి, దగ్ధం, కన్నపేగు, గుడిసెలు అంటు

కున్నాయి, ఆశయాల కల, క్యాన్సర్ గౌరమ్మ మొదలగు కథలను తరచి చూస్తూ దళిత ఉనికి, ఆర్తి, కన్నీటి రోదన, మూగవేదన కళ్ళముందు అక్షరాలను దృశ్యంగా చిత్రించాడు రచయిత. దళిత జీవితాల్లోని మానవ సంబంధాలు ఎలా విచ్ఛిన్న మవుతున్నాయో మనుషుల పట్ల ఎలా సానుభూతి కరువవుతుందో వివరించే కథ జాలి, జీవితం పట్ల ఎన్నో కలలు పెంచుకుని, ఆ కన్నకలలు సాకారం కావడానికి కల గన్న ఒక బాలకార్మికురాలి జీవితం అమె కన్న కలలు గూడు చెదిరిపోయిన తీరు మీనా కథలో చూడవచ్చు. తల్లిదండ్రి నిరక్షరాస్యులై కూలి, నాలి చేసుకుని పొట్టపోసుకొని జీవిస్తున్న వారికి అప్పు ముప్పై కూర్చుంది. అదే ఆ కుటుంబం పాలిట చితిని పేర్చింది. అలా తండ్రి మరణం, తల్లి ఆకస్మిక మరణం. తల్లి దండ్రిలేని దయలేని స్థితిలో మీనా జీవితం నిరాదరణకు గురై బతుకీడుస్తున్న వైనం కళ్ళముందు రక్తి కట్టించాడు రచయిత.

మరో కథ ఈదురుగాలి. ఈ కథ రైతు జీవితం చితికిన తీరు కళ్ళముందు సాక్షాత్కరింప జేశాడు. ఈ కథలో ఎదిగొచ్చిన కూతురు కోతకు వచ్చిన వరిచేను రెంటిని సమన్వయం పరుస్తూ సింబలైజ్ చేస్తూ రక్తి కట్టించిన తీరుతో ఈ కథ ఉత్కృష్ట స్థాయికి చేరింది. తెలంగాణలో అప్పుడప్పుడు పిలవకుండా వచ్చే ఈదురు గాలులు రైతుల పాటిల శాపంగా మారి అకాల వర్షంతో వడగండ్ల వానతో పంటచేలను తడిపి కల్లంలో వరికుప్పలను తడిపి రైతులను కడగండ్లు మిగిల్చిన వైనాన్ని హృద్యంగా చిత్రించాడు రచయిత. దిక్కుతోచని స్థితిలో బక్కయ్య చావే శరణ్యమనుకున్న వేళ అతని పెళ్ళీడు కొచ్చిన బిడ్డ తండ్రి వాలకం చూసి 'నాయనా' చింతజేయకే "అయ్యా గీ యేడు గాకుండే ముందుకు తీర్చుదాం అప్పగనీ నువు చింతలు బడితే మేమేం గావాల్నె ఆడపిల్ల అయినా తరీక తోనె ధైర్యం చెప్పే బిడ్డ, మగపిల్లవాడిలా పెంచినందుకు వారి మాటలతో అతనికి కొండంత ధైర్యానిచ్చింది. పుట్టి ముంచిన వర్షం తట్టుకొని నిలబడిన జీవితం ఈ రైతు జీవితం ఈదురు గాలి కథ. అలాగే కథా సంపుటాకి శీర్షికయైన దగ్ధం కథ. కుటుంబాలు ఎలా విచ్ఛిన్న మవుతాయో, విలువలు నశించే తీరు, అక్రమ సంబంధాలకు అలవాటైన ఓ తండ్రి ప్రశ్నించిన తల్లిని ఆ తండ్రి నన్ను ప్రశ్నిస్తావా అని ఆమెను చంపుతుంటే కళ్ళారా చూసిన కొడుకు తండ్రిని చంపడం కొసమెరుపు. పగ ప్రతీకారానికి పరాకాష్ట ఈ కథ. అలాగే బలి, మర్మం అనే కథలు మంత్రాలు, మూఢనమ్మకాల పేరుతో నేటికి స్వైరవిహారం చేస్తున్న చేతబడులు, బాణామతి మొదలగు రుగ్మతులకు, అనుమానం పెనుభూతమై మూఢ విశ్వాసాలతో అమాయకులను సజీవ దహనం చేయడం, మంత్రాల నెపంతో చంపడం నేటికి చూస్తున్నాం. అయితే ఈ బలికథలో బలి అవుతున్న వారందరు కూడా దళితులే బలి కావడం గమనార్హం. దానిక్కారణం అవిద్య, మూఢ నమ్మకం, చదువుకున్న వారు అంధులుగా వాటిని పాటించడం సమాజపు పోకడకు నిదర్శనం. అలాగే మరోకథ ఆశయకల ఉన్నత చదువులు చదివిన యువకుడు యూనివర్సిటి మెట్లెక్కి తను కన్న కలలు నెరవేరక అటు పల్లెలో ఇమడలేక సమాజంలో రాజీపడలేక అంటరాని తనం పేరుతో ఎంత చదివినా నీచంగా చూసే ఘటనలు (వేముల రోహిత్) అనేకం. అలాంటి గుండెను మెలిపెట్టె కథే "ఆశయకథ". చివరగా క్యాన్సర్ గౌరమ్మ కథను చూసినట్లయితే గౌరమ్మకు నలుగురు కూతుళ్లు ఉండి కూడా నిరాదరణకు గురై మాయదారి క్యాన్సర్ వ్యాధితో మంచం పట్టిన దీనురాలి కథ గౌరమ్మ. డబ్బు ఉంటే చూయించుకో లేకుంటే నీ యిష్టం అని చేతులెత్తేసిన కార్పోరేటు వైద్యం కుహనా కుతంత్రం కథలో చూడవచ్చు. భర్త ఆమెను చస్తే పారెస్తా బ్రతికితే సాదుకుంటా అంటూ ఊరికి బయలుదేరి మొండిగా ఆశలన్ని వదిలి ఏసి బతుకీడ్చే దళిత దంపతుల హృదయ విదారక కథ. చదువరికి కళ్ళు చెమ్మగిల్లక మానవు. రచయిత ఈ సంపుటిలోని కథల నిండా అట్టడుగు దళిత జీవితాల అస్తిత్వ ప్రసవపు వేదన వెట్టి, కులంకాటు అంటు సాంఘిక

దురాచారం మూడ నమ్మకాలను విభిన్న పార్శ్వాలను స్పృశిస్తూ పాఠకుల ముందుంచారు. తెలంగాణ భాష ముఖ్యంగా నల్లగొండ మాండలిక భాష యాస, పలుకు బడులు, సామెతలు అవసరం మేరకు సందర్భానుసారం పుష్కలంగా వాడుకొన్నారు. రచయిత, అకర పికర కూట్లరాయి తీయలేనోడు ఎట్లోరాయి లేప బోయిండట, ఏలెడు పిలగాడు పుట్టంగ పెట్టంగ పూసినై పూతలు గావు కానినై కాతలు గావు, గుఱ్ఱం వరిగడ్డి మేసిందట, గురువింద గింజ నీతులు ఎన్నైనా చెప్పొచ్చు, యాడా చెల్లనోడు పోయికాడ పొందిండట. ఈ కథలు దళిత వాడల జీవితాలకు వెలుగుటద్దం. భూతం ముత్యాలు దళిత భావజాలాన్ని కులం నేపంతో మనుషుల్ని హింసించే సమాజ పోకడలను నిరసించాడు. సాటి మనిషిని మనిషిగా చూడలేని కులవ్యవస్థ నశించడమో లేదా సంస్కరించడమో జరగాలని రచయిత ఉద్దేశం కాబోలు. ఈ కథలు చదువుతుంటే యదార్థంగా మనకు ఎక్కడో ఒకచోట తారసపడే సంఘటనలుగా చూడవచ్చు. లేదా మనం విన్నవి కావచ్చు. దళితజాతి అస్థిత్వం కోసం ఆత్మగౌరవం కోసం పెనుగులాటలో ఉద్భవించిన కథలుగా చెప్పవచ్చు. దళిత సాహిత్యానికి కొత్త తరానికి జవనిస్తున్న కథలు "దగ్ధం" కథలు ఆదరించండి అక్కున చేర్చుకోండి....

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీ ఏ.వి. రెడ్డి శాస్త్రి 'ఒక మహా స్వప్నం ముగిసాక' కథలోని వస్తు, మాండలిక సొగసుల పరిశీలన

- శవయ్య రొజులపాటి, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వకళా పరిషత్

సాహిత్యం ద్వారా, సమాజంలోని ఒక బాధ్యాయుత పౌరునిగా గ్రామీణ జీవితాన్ని అచ్చమైన మాండలిక నడకతో సహజాతం చెడకుండా చదువరుల చెంతకు చేర్చిన కథకుల్లో ఏ.వి. రెడ్డి శాస్త్రి గారు ఎన్నదగినవారు. ప్రాంతీయతను ప్రతిబింబించేలా, వస్తువుకు తగిన వాతావరణం, అందుకు తగ్గ పాత్ర చిత్రణ, పాత్రకు తగిన మాండలిక భాషా సొగసు-నుడికారంతో కూర్చి కథను కంటికి కట్టినట్టుగా చెప్పటానికి శ్రమిస్తారు. ఆయా ప్రాంతాల ప్రజల జీవితాన్ని ఉన్నదున్నట్టుగా అర్థం చేసుకోవడానికి ఈ శిల్పమే ఆయువుపట్టు అంటారు వారు.

సమాజం ఊపిరి తీసుకుంటున్న ఈ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనిషిదే అంటారు. అస్తిత్వ వాదాల నీడల్లో కమిలిపోతున్న మానవ జీవితాలు అనుబంధాల ఆత్మీయతను మర్చిపోయి, పెద్ద వయసు వారిని 'ముదార్నా కొడుకులు' అని పిలుస్తూ వారు చెప్పే హితాన్ని పెడచెవిన పెడుతున్న కొత్తతరం పోకడల్ని, మొత్తానికి జీవన సంఘర్షణల్ని అంతే సహజంగా తమ కథల్లో చిత్రించారు. ప్రపంచీకరణ, పర్యావరణం, మానవ సమాజాల అభివృద్ధి వీటితో పాటుగా జీవుల మనుగడనూ గమనిద్దాం అంటున్నారు... శ్రీకాకుళం ఉత్తరాంధ్ర కథారచయితగా తెలుగు కథా సాహిత్యంలో చెరగని ముద్ర వేసిన ఏ.వి. రెడ్డి శాస్త్రి గారు.

కథా వస్తువు :

'ఒక మహా స్వప్నం ముగిసాక' -- ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం నుండి ప్రసారమైన శ్రవ్య కథ. ఈ కథలోని వస్తువు, ప్రధానంగా, అభివృద్ధి-ప్రపంచీకరణ చుట్టూ తిరుగుతుంది. అభివృద్ధి పేరిట అవాసాలు, అనుబంధాలు, అనుభూతులు కోల్పోయి సహజమైన జీవనశైలికి దూరమై నతమతమయ్యే జీవితాలు కనిపిస్తాయి.

కేవలం కొందరి ఎదుగుదలకి ఎందరినో ఇక్కట్లపాలు చేయడం వల్ల 'బలవంతుడు బతుకుతాడు, బలహీనుడు నశిస్తాడు ఇది ప్రకృతి ఎంపిక' అన్న చందంగా ప్రపంచీకరణ జరుగుతోందని కథకులు చెప్తున్నారు.

కథా సంగ్రహం :

పచ్చని చేలు-చెట్లు, పొంగి పొర్లే చెరువులు, నిండైన ధాన్యం గాదులు, కనువిందుగా పశువులు, నందన వనంలా ఊరు, ఊరు చెట్టూ అడవి --ఆ ఊరి వాడు 'రాబందు' అసిర్నాయుడు. అవును, అభివృద్ధి అన్న మాట వింటే చాలు రాబందులా వచ్చి వాలతాడట ఈ అసిర్నాయుడు. రచయిత, ఊరి పెద్దాయన తాత మాటల ద్వారా కథ వినిపిస్తున్నారు.

అలాంటి ఊళ్ళో, పంట పండని తన మెట్ట భూమిని లే అవుట్లు చేయించి ఇంటి జాగాలుగా అమ్మేస్తాడు అసిర్నాయుడు. మెరక మూడెకరాలూ పదివేలకిస్తానన్నా ఎవడూ రాలేదు, ఇపుడు దాన్నే ప్లాట్లు చేసి ఆరులక్షలు లాభం గడించాడు.

ఆ తర్వాత, ఊర్లో చెట్లు కూలాయి. అడవి మాయమైంది. పొలాలు ఇళ్ల స్థలాలయ్యాయి. చెరువు మట్టికుప్ప అయ్యింది. కొండలు రాళ్ళ దిబ్బలయ్యాయి. వాగులు ఎండిపోయాయి. వాటిలోని ఇసుక ఎగుమతి అయిపోయింది.

ఇపుడు, ఊరి జనం చేతుల్లో బోలెడు డబ్బు. చెరువుల్లో భవంతులు లేచాయి. తాగే నీటికి చెరువులు లేవు, సీసాల్లో నీరు డబ్బెట్టి కొనుక్కుంటున్నారు.

ఊర్లో, అబివుద్ది నాయుడు 'బార్' తెరవబోతున్నాడు. తాతతో సహా పెద్ద వాళ్ళందరూ కలిసి వెళ్ళి అడిగితే, ఇది నా వ్యాపారం అనలేదతడు, మీకేంటి కష్టం అనీ అనలేదు.

"... వూర్ల యే అబివుద్ది జరగాలని చూసినా మీ ముదర్నా కొడుకులు వోర్వలేరా? ... నేను మాత్రం వూరిని అబివుద్ది సెయ్యకుంట వూరుకోను" అని ఊరి వయో వృద్ధులతో అనేస్తాడు అసిర్నాయుడు.

కథ ముగిసింది. తెలిసితెలిసి జరుగుతోన్న ఈ విధ్వంసానికి జనం మౌన సాక్షులుగా, చేవలేని భీరువుల్లా, చేతగాని బలహీనుల్లా మిగిలిపోతే స్వర్గం లాంటి ఊరు కలగా మారిపోతుంది, సౌభాగ్యం కరిగిపోతుంది, ఒక మహాస్వప్నం ముగిసిపోతుంది - అని కథకులు ఏ.వి. రెడ్డి శాస్త్రి చెబుతున్నారు.

అభివృద్ధి, సామాజిక స్థితి, జన జీవనం :

పర్యావరణ ధ్వంసం, ప్రకృతి వనరుల కాలుష్యం, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు కుదేలైపోవటం జరుగుతున్న చోట అయ్యేది అభివృద్ధి కాదనేది ఆలోచనాపరుల అభిప్రాయం. పంట భూముల్ని ఇండ్ల స్థలాలుగా మార్చేయడం లాంటి అసిర్నాయుడి నయా అభివృద్ధి వాదం ఊరి ప్రజల జీవితాల్ని, ఒక సమాజపు ఆరోగ్యకర జీవన విధానాన్ని అడుసులో ముంచేసి పోతుంది.

మేలుకోక పోతే రేపు మనమూ ఆ ఊబిలో పడిపోతాం. ఇది వివేకం కాదు. అన్నం పెట్టిన చేతులతోనే తమ ప్రాణాలు తీసుకోవడం పురోగామి సమాజం లక్షణం కాదు.

పాత్రల మనోచిత్రణ, ఉత్తరాంధ్ర మాండలిక భాషా సొగసుతో కథన శైలి ఎలా సాగిందో గమనిద్దాం :

తాత పాత్ర ద్వారా రచయితే మనకు కథను చెప్తూ వచ్చారు. ఆ ఊరి జనం మనమే. జనం అందరి ఉమ్మడి మనోచిత్రణలో ఊరు ఒక బృందావనం, నందన వనం, చూడవచ్చినవారికి అదొక స్వర్గం. ఇపుడా స్వర్గం అసిర్నాయుడి కన్ను పడి వాడిపోయింది.

బడి పంతులు, అసిర్నాయుడి దృష్టిలో ఒక "..... పిచ్చి నాకొడుకు ...", ఇంకా "... వూర్ల యే అబివుద్ది జరగనివ్వకంట - గడ్డికుప్ప దగ్గిర కుక్కలా అడ్డు పడిపోతన్నాడు"... కనుక తనకున్న పలుకుబడితో ఆయన్ని బదిలీ చేయించేస్తాడు. లేకుంటే, పంతులు గారు చెప్పే బడి పాఠాలు, జీవిత పాఠాలు విని ఊళ్ళోని "... మన గుంటలు యియాల రేపు పెపంచికానికి కావలిసిన సుళువులూ, బలువులూ నేర్సుకోరు ..." అని అసిర్నాయుడి బాధ, మనోవ్యధ.

అందుకే, దీనికి కొనసాగింపే.. మెట్టల్నీ, మాగాణుల్నీ ఇళ్ల ప్లాట్లు చేయించేసాడు. అందుకే అసిర్నాయుడికి 'అబివుద్ది నాయుడ'న్న పేరు వ్యత్యాసంగా సరిగ్గానే పెట్టారు ఊరి ప్రజలు.

అలాగని, ప్రజలేమైనా కలిసికట్టుగా ఉన్నారా అంటే అదీ లేదు. లేకపోబట్టే గవిర్నాయుడు, " ... నా పొలం కూడ లేఅవుటు సెయ్యనాని కవుతాదేట్రా?" అని అడిగాడు.

"... వోరసత్వంగ వొస్తన్న మాన్యం... ఈ బూ మాలచ్మిని అమ్మీసి - దిక్కు లేనోళ్ల లాగ మరో కాడికెల్లి పోడవా?" అని బావురుమంది, గవిర్నాయుడి భార్య.

"... వొచ్చిన డబ్బుతోటి యిక్కడే మేడ కట్టుకొని హాయిగా వుంటాం" అంటాడు గవిర్నాయుడి కొడుకు.

తమ మాట ప్రకారం భూమి అమ్మేసారు, భర్తా కొడుకులు.

యేళ్ళ నుండీ అందరికీ తిండి పెట్టి పోషిస్తున్న "... బూ మాలచ్మి ... తల్లిని సంపేసి ... పాడు పెట్టేసి ... మేడలు ... కట్టేసి ... మనుసులుకి తిన్నానికి యింత కూడు లేకంట ... సూస్తన్నారు ..." అని ఊరి జనాన్ని నిలదీసింది, చివరికి అదే జరిగితే, "..... సీతమ్మోరి ... లెక్కనే నన్నూ తన వొళ్ళోకి తీసుకోదా తల్లి బూదేవి" అని భోరున ఏడ్చిన ఆ ఇల్లాలు, భూమి అమ్మిన మూన్నాళ్లకే దేవుడి పటం ముందు దీపం పెట్టి తన ప్రాణ దీపాన్ని అందులో కలిపేసింది.

"... ఈ నడమంత్రపు సిరి వొచ్చి..." ఊర్లో జనానికి ఏం చెయ్యాలో తోచక, తాగుడికి బానిసలయ్యారు. తలెత్తుకోలేని పెద్దరికాలేమో పురుగుల మందు తాగి చచ్చాయి - అని తాత పాత్ర చెప్తుంది.

ఒక్క మనిషి అభివృద్ధి ఆలోచన ఎంత పని చేసిందో, వాళ్ళ మాటల్లోనే ఆయా పాత్రల మనోచిత్రణ కనిపిస్తోంది. అభివృద్ధి అంటే స్వీయ హాని కాదు, మన జీవన విధానాన్ని మార్చేసుకోవడం కాదు, మన ప్రకృతిని వికృతి చేసుకోవడం కాదు అని హెచ్చరించిన కథానికకి శీర్షిక కూడా మాండలికపు సొంపు వినిపించేలా పెడితే బావుండును. అయితే, వస్తువుకున్న సార్వకాలీనతను, ప్రాపంచికతను దృష్టిలో పెట్టుకొని శీర్షిక మాత్రం గంభీరత ధ్వనించేలా పెట్టారు కావచ్చు.

ఊరు నందనవనంలా ఉందని చెప్తూ, అందరూ ఉన్నంతలో ప్రశాంతంగా జీవించేవారని చెప్పడానికి, ఒక వ్యతిరేకపుమాట ద్వారా సమర్థించారు రచయిత.

"... అప్పట్లో - వున్నవాడూ బతికీవోడు, లేనివోడూ బతికీవోడు. వాడు పరమాన్నం తిని బతికితే-వీడు గంజి నీళ్లు తాగి బతికీవాడే తప్ప - నేనీ బతుకు బతకలేక పోతన్నాను - చెర్లపడి సస్తాను అని యెవుడూ అనుకోలేదే" అని తాత చేత ఊరి గొప్పని వినిపించారు, ఘనంగా చెప్పించారు.

"ఇదేటిది-యేదో సొర్గంలోకి గాని వొచ్చీ సేనేటి?" అని కొత్తవాళ్లు అనుకొనేవారు, "మా బృందావనం దుక్కు చూస్తు నిలబడిపోయీవోరు" అంటాడు తాత.

మచ్చుకి, పంటల కాలంలో ఊరిని గురించి బడి పంతులు పాట కట్టి పాడారు, ఆ పాట...

"సెట్టూ సెట్టూ సుట్టూ సిక్కానీ సిలకరంగు, పైరూ పైరూ కాడా పచ్చాని కోకరంగు
సెరువూ సెరువూ నిండా మత్యావతారాలు, వూరు వూరల్లాను సరదాల సిందులు"

ఊరు ఎంత సుభిక్షంగా ఉందో అంత అందంగానూ ఉందీ పల్లె పాట. మాండలికపు గుబాళింపు చెవులకి ఇంపుగా తాకుతోంది.

సెట్టు = చెట్టు
సుట్టు = చుట్టూతా
సిక్కానీ = చిక్కని, దట్టమైన, ముదురుగా నున్న
సిలకరంగు = పచ్చని రంగు ...

అంటే ముదురాకుపచ్చని రంగుతో చెట్లు పచ్చగా ఉన్నాయని అర్థం.

చెరువుల నిండా నీళ్లు, ఆ నీళ్ళలో 'మత్యావతారాలు' అంటే చేపలు, ఇన్ని విధాలా అన్ని వనరులూ కూడి ఊరి వాళ్ళు సంతోషంగా ఆడిపాడుతున్నారు - అని చెప్పటంలో, ఊరు ఎంత స్వయంపోషకంగా, ఎంత నిండుగా, ప్రశాంతంగా జీవిస్తోందో చెప్పారు కథకులు.

అలాంటి ఊరు,

ఇపుడు ఎలా ఉందంటే, తాత మాటల్లో...

"... వేసంగిలో తాటికమ్మతో నేసిన గుడిసెలకి అగ్గంటుకుంటే- గేమ గేమం యావత్తు ... బూడిదయి పోతుంటాది ... అలాగే తగలబడిపోయిందిరా - మావూరు. ... పొలాలు ... తోపులూ ... కంచెలూ ... అన్నిట్నీ, నరికి పోగులు పెట్టీసినారు. చిలక సముద్రాల్లాటి సెరువుల్ని కప్పెట్టీసినారు ... నిలబడిన దేవతల్లా కని పిస్తన్న కొండలన్నిట్నీ మందుపెట్టి పేల్చేసి ... తరిలించుక పోయినారు ..." - భూకంపమో, మహా ప్రళయమో వచ్చి పోయినట్టు లేదూ ఇది వింటుంటే, మనిషి చేజేతులా చేసుకొంటున్న ఆత్మహత్య ఇది.

కొండలు పగిలాక, "... మిగిలిపోయిన రాళ్ళ దిబ్బలు ... బూవి వొంటిమీద నెగిసిన గజ్జికురుపుల్లా వున్నాయి ... కాలువులంటా, గెడ్డలంటా నీరు రాకుండ ఆపీసి - గరిటడంటె గరిటెడేన మిగల్నివ్వకంట ఇసకనంతా వూర్సు కెలిపోనారు ... బగవంతుడు మనకోసం యేటి యిసకలో నీటిని దాచివుంచీవోడు ... మరి ... యే నదిలోని యిసకన్నమాటే లేదు కదా - యెండాకాలంలో మనకి

నీరెకడ్నుండొస్తాది? ... నిన్ను నువ్వే సంపుకోరా అని-మనిషికి సేపం యిచ్చిసినాడు గావాల ... మరి దేవుడిచ్చిన వరాలన్నిట్నీ నాసినం చేసేస్తన్నాం కద" అంటాడు తాత.

ఈ కథా కథనం ఇంకా చెప్పుకోవలసిన పనిలేకుండానే, ఆ 'మగిసిన మహా స్వప్నం' ఏమిటో అర్థం అయింది కదా. గమనించండి, మన కడుపు మనమే కొట్టుకుంటున్నాం, ఆయాచితంగా ప్రకృతి ఇచ్చిన అమూల్యమైన వనరుల్ని చేతులారా నాశనం చేసుకుంటున్నాం. బృదావనం లాంటి ఊరు కరువొచ్చి కొట్టుకుపోయినట్టు అయిపోయింది.

కథలోని కొన్ని మాండలిక పదాలు :

దుక్కు = దిక్కు
గడ్డి కర్రలు = గడ్డి పరకలు
కుర్రసజ్జ = కుర్రవాళ్లు, పిల్లలు
గుంటలు = (ఈ కథలో) పిల్లలు
కసింత = కాస్తంత
బూవి = భూమి
ఒగ్గీసి = వదిలిపెట్టి
సొగంతరం = స్వాతంత్ర్యం
సేసన = చేసిన
సేపం = శాపం
గేమం = గ్రామం
గెహచారం = గ్రహచారం, గ్రహాల నడక
మడకలంట = చుటపట = చుట్టుపక్కల
మెకాలు = మొహాలు = ముఖాలు
నడుం సాలొస్తంది = నడుము గుంజుతోంది, నడుము నొప్పి పుడుతోంది
తొంగుంతాను = పడుకుంటాను, నడుము వాలుస్తాను
ముదరోళ్ళు = పెద్ద వయసు వాళ్ళు, వయసు ముదిరిన వాళ్ళు

కథలోని కొన్ని అన్యభాషా పదాలు :

పేపర్లు = Paper పత్రికలు
ట్రాన్స్ ఫర్ = Transfer = బదిలీ
కన ఫరమ్మో కన్ఫర్మ్ = Confirm = నిర్ధారణ
టవున్లో టౌన్ లో = in the Town = పట్నంలో
జాగా = జగహ్ = ??? = చోటు, స్థలం
లే అవుటు = Layout = భూమిని ఇంటి స్థలంగా చేసే ఏర్పాటు

కథలోని కొత్త పదబంధం :

అభివుద్ధి నాయుడు = అభివృద్ధి చేస్తానంటూ తిరిగే ఆసిర్నాయుడికి జనం పెట్టిన ముద్దుపేరు (= అభివృద్ధి నాయుడు)

కథలోని నానుడులు, సామెతలు :

గడ్డికుప్ప దగ్గిర కుక్కలా అడ్డు పడ్డం = కుక్క ఎటూ గడ్డి తినదు, అలాగని గడ్డి కుప్ప దగ్గరికి ఎవరినీ రానివ్వదు, మొరుగుతూ ఉంటుంది, అంటే తనకు ఉపయోగం లేకపోయినా, ఆ పని చెయ్యబోయిన వారికి అడ్డు పడడం - అని చెప్పడం

సుళువులూ, బలువులూ = నైపుణ్యాలు, అడ్డంకులూ

రాయిసిరినంత దూరం = ఫలానా చోటు ఎంత దూరంలో ఉందో చెప్పటానికి ఈ నానుడి ప్రయోగిస్తారు

డబ్బు రంధి = డబ్బుల పట్ల విపరీతమైన వ్యామోహం

ఆలోచనలు బెమ్మచెవుడు డొంకల్లా పెరగడం = కాక్టస్ జాతి మొక్కైన బ్రహ్మజెముడు ఎలా పాదలాగా పెరిగి పోతుందో, అలా అన్నిదిక్కుల నుంచీ ఆలోచనలు కూడా ముసురుకుంటున్నాయని చెప్పటం

పేణం గాల్ల కలిసి పోవడం = ప్రాణం పోవడం

చిలక సముద్రాల్లాంటి చెరువులు = తూర్పు కోస్తా తీరంలో ఒడిషా రాష్ట్రంలో ఉన్న పెద్ద ఉప్పునీటి సరస్సు చిల్క సరస్సు, వాడుకగా చిలక సరస్సు, చిలక సముద్రం అంటారు.. సముద్రం అంత పెద్దగా ఉంటుంది కనుక, ఈ ఊరిలో చెరువులు కూడా అలా ఉన్నాయని చెప్పడం

నడమంత్రపు సిరి = ఆకస్మాత్తుగా వచ్చి చేరిన సంపద, కష్టపడకుండా వచ్చిన సొమ్ము

నందనవనం లాంటి ఊరు 'ఒక మహా స్వప్నం', అది 'ముగిసాక' మేలుకున్నా ఏమీ ప్రయోజనం ఉండదు.. అన్నది కథకుని హెచ్చరిక.

- ఇది 'ఒక మహా స్వప్నం ముగిసాక' కథా పరిశీలన

కథాంశానికి, రేడియో ప్రసారానికి ఉన్న అనుగుణ్యత ఏమిటో చూద్దాం :

అభివృద్ధి అనేది దేశ ప్రజలందరి సమగ్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు జరపబడాలి. అంటే ఆలోచన మొదలు ప్రణాళికా రచనతో సహా అమలు జరిగేదాకా ఎంతో మెలకువతో, మెళకువగా వ్యవహరించాలి.

ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం ఉన్న భౌగోళిక ప్రదేశంలో మాట్లాడే ఉత్తరాంధ్ర ప్రాంత మాండలిక గుబాళింపుని బలంగా వినిపించడంలో కథా శిల్పం చెక్కు చెదరకుండా భావాన్ని... సమస్య స్వరూపాన్ని శ్రోతల ముందు ఉంచారు. ప్రజాసేవా ప్రసార మాధ్యమంగా ఆకాశవాణి కార్యక్రమాలు సులభంగా అందరకీ చేరుకుంటాయి, ఆలోచనని కలిగిస్తాయి.

స్వార్థ రాజకీయాలకి సర్వం కోల్పోయి, 'ఒక మహా స్వప్నం ముగిసాక' మేలుకొంటే అభివృద్ధి పలకదు, బ్రతుకు నడక సాగదని గుర్తెరగాలి.

మనిషినీ-మొక్కనీ-మృగాన్నీ ప్రకృతిలో భాగంగానే చూడాలి. ఆలోచనాపరుడు కాబట్టి వీటన్నిటి గురించీ మనిషే మనసు పెట్టి పనిచేయాలి.

ఈ స్పృహని మనలో కలిగించేందుకే ఈ రేడియో కథ ద్వారా ఏ.వి. రెడ్డి శాస్త్రి మన ముందుకు వచ్చారు.

ఆధార గ్రంథాలు :

1. ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం - గ్రంథాలయం నుండి సేకరణ
2. డా. పోరంకి దక్షిణామూర్తి - ''కథానిక-స్వరూప స్వభావాలు''
3. 'తెలుగు కథకులు -- కథన రీతులు' సింగమనేని నారాయణ గారి సంకలనం లోని కోడూరి శ్రీరామమూర్తి గారి వ్యాసం 'ఏ.వి. రెడ్డి శాస్త్రి'

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ వాగ్గేయకారులు – సాహిత్యం

- సంగి సంజీవ్ కుమార్, పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

తెలుగు సాహిత్యంలో అతి ప్రాచీనమైనది వాగ్గేయ సాహిత్యం. ప్రజలపై గాఢమైన ముద్రవేసిన ఈ సాహిత్య ప్రక్రియ, నాటి నుంచి నేటి వరకు బహుళ ప్రాముఖ్యాన్ని సంపాదించుకుంది. ప్రస్తుత రోజులలో పాటలు రాసే కవులు, ఆ పాటలకు స్వరాలను కూర్చే సంగీత విద్వాంసులు వేరు వేరుగా ఉన్నారు. కానీ సంగీతం ప్రాణం పోసుకున్ననాటి నుండి ఈ రెండు ప్రక్రియలను చేయగలిగిన వారే 'సంగీతకారులు'గా ప్రసిద్ధికెక్కారు. ఇలా సంగీతం, కవిత్వం రెండింటిపై పట్టుగలిగి, ఆశువుగా గానం చేసే కళాకారులని "వాగ్గేయకారులు" అంటారు. ఈ వాగ్గేయకార లక్షణాన్ని గూర్చి సవివరంగా అచార్య జి.ఎన్.రెడ్డి గారు 'వాగ్గేయకారుడు అంటే వాక్‌గేయం. వాక్కును, గేయాన్ని చేసే నేర్పు గలవాడు. అంటే వాక్కారుడూ, గేయకారుడూ అయినవాడు వాగ్గేయకారుడు అని పేర్కొన్నారు.

భారతీయ సంగీతానికి మూలం సామవేదం. ఎందరో గొప్ప తెలుగు వాగ్గేయకారులు ఈ సంగీతాన్ని సుసంపన్నం చేశారు. "పాట దేవుని సన్నిధికి తిన్నని బాట" అని భాగవతులు విశ్వసిస్తారు. తమ గానాన్ని ఉపాసించి, వాక్కును, గేయాన్ని భక్తి రసామృత ధారలుగా పోసి, గేయరూపంలో వెలిబుచ్చేవారిని 'వాగ్గేయకారులు" అన్నారు. ఇలా తెలుగు నేలపై ఒక్కరూ, ఇద్దరూ కాక వందల సంఖ్యలో వాగ్గేయకారులు ప్రభవించి, ఒక్కొక్కరు ఒక్కొక్క మార్మికతతో, భావజాలంతో తమ వాక్కులను గేయాల రూపంలో వెలిబుచ్చిన వారిలో తాళ్ళపాక అన్నమాచార్య, క్షేత్రయ్య, త్యాగయ్య, నారాయణ తీర్థులు, రామదాసు వంటి ఎందరో వాగ్గేయకారులు తెలుగు నేలపై నెలవొందారు. ఒక్కొక్కరిది ఒక్కొక్క బాణి. అలతి అలతి పదాలతో తమ భావాలను పేర్కొంటూ పండిత పామర జనులను విజ్ఞానవంతులుగా మార్చే మహోత్తములు వాగ్గేయకారులు. అయితే అన్నమయ్య, క్షేత్రయ్య వంటి వారు శృంగార, భక్తిరస ప్రధానములైన రచనలు చేసి, గానం చేయడంలో ప్రసిద్ధులైనవారు. అలాగే జయదేవుడు, నారాయణ తీర్థులు, ముత్తుస్వామి దీక్షితు, త్యాగరాజస్వామి వంటి ఎందరో మహానుభావులు మన సాహిత్యాన్ని, సంగీత శాస్త్రాన్ని ఉన్నత స్థితిలో నిలిపిన వాగ్గేయకారులు.

ప్రాచీన వాగ్గేయకారులైన అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్యలు. వీరు క్రీ.శ. 15, 16, 17 శతాబ్దాలలో భక్తి రసంతో కూడిన గేయాలే కాక, శృంగార, సంస్కార పరమైన గేయాలు వెలువరించారు. కానీ ఆధునిక వాగ్గేయ సాహిత్యంలో రాజ్యధిక్కారత, సంఘ సంస్కరణ, అంటరానితనం, ప్రాంతీయ చైతన్యం, బ్రాహ్మణాధిక్యతపై తిరుగుబాటు, సామాజిక రుగ్మతలు వంటి అంశాలు వాగ్గేయ సాహిత్యానికి ప్రధాన వస్తువులుగా మారాయి. తెలంగాణ ప్రాంతంలో కూడా వాగ్గేయ సాహిత్యం రామదాసు కీర్తనల రూపంలో క్రీస్తు శకం 17వ శతాబ్దంలో ప్రజల్లో ప్రాచారం పొందాయి. రామదాసు వాగ్గేయ సాహిత్యంలో భక్తి రసం పాటు ధిక్కార స్వారాన్ని ప్రదర్శించాడు.

రామదాసు (క్రీ.శ.1620) :

భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన ఇతని పేరు కంచెర్ల గోపన్న. ఇతను ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో లింగన్నమూర్తి, కామాంబ దంపతులకు జన్మించినాడు. వీరి భార్య కమలమ్మ శ్రీరాముని కొలిచి, కీర్తించి భక్త రామదాసుగా ప్రసిద్ధుడైనాడు. భద్రాచల దేవస్థానమునకు ఇతని జీవిత కథకు అవినాభావ సంబంధం ఉన్నది. "తొలి తెలంగాణ వాగ్గేయకారుడు కంచెర్ల గోపన్న అని

చెప్పవచ్చు'' (తెలంగాణ వైభవం పరిచయ దీపిక. పుట.134). రామ సంకీర్తనలు, భద్రాచలం దేవస్థానము ఇవన్నీ రామదాసు నుండి తెలుగు వారికి సంక్రమించిన పెన్నిధులు. ఇతని గురువు శ్రీ రఘునాథ భట్టాచార్యులు.

శ్రీరాముని సేవలో, సంకీర్తనలో రామదాసు తమ శేష జీవితమును గడిపాడు. త్యాగరాజాదులకు అతను ఆద్యుడు, పూజ్యుడు. త్యాగరాజు కీర్తన - ''ధీరుడౌ రామదాసుని బంధము దీర్చినది విన్నామరా రామా?'' - ఇంకా ప్రహ్లాదవిజయములో ''కలియుగమున వర భద్రాచలమున నెలకున్న రామచంద్రుని పాదభక్తులకెల్ల వరుడనందగి వెలసిన శ్రీరామదాసు వినితింతు మదిన్'' అన్నాడు. రామదాసు కీర్తనలు వేలాది రచించగా 130 మాత్రమే చివరకు మనకు లభ్యమవుతున్నాయి.

1. ననుబ్రోవమని చెప్పవే సీతమ్మతల్లి న..
ననుబ్రోవమని చెప్పవే నారీశిరోమణి
జనకుని కూతుర జనని జానకమ్మ న..
ప్రక్కను చేరుక చెక్కిలి నొక్కుచు
చక్కగ మరుకేళి సొక్కుచుండెడి వేళ న..
ఏకాంతరంగుడు శ్రీకాంత నినుగూడి
ఏకాంతమున నేకశయ్యనున్న వేళ న..
అద్రిజవినుతుడు భద్రగిరీశుడు
నిద్రమేల్కొనువేళ నెలతరో బోధించి న..

2. ఇక్ష్వాకు కులతిలక ఇకనైన పలుకవె రామచంద్రా నన్ను
రక్షింపకున్నను రక్షకులెవరింక రామచంద్రా ఇ..
చుట్టుప్రాకారములు సొంపుగ చేయిస్తి రామచంద్రా
ఆ ప్రాకారమునకు బట్టె పదివేల వరహాలు రామ చంద్రా ఇ..
గోపురమంటపాలు కుదురుగ గట్టిస్తి రామచంద్రా నను
క్రొత్తగ జూడక నిత్తరిబ్రోవుము రామచంద్రా ఇ..
భరతునకు చేయిస్తి పచ్చలపతకము రామచంద్రా
ఆ పతకమునకుబట్టె పదివేల వరహాలు రామ చంద్రా ఇ..
శత్రుఘ్నునకు నేను చేయిస్తి మొలత్రాడు రామచంద్రా
ఆ మొలత్రాడునకు బట్టె మొహరీలు పదివేలు రామచంద్రా ఇ..
లక్ష్మణునకు జేయిస్తి ముత్యాలపతకము రామ చంద్రా

3. ఏ దేశమున నుండువారు - మీరు
ఎందుండి యిట వచ్చినారు?
తొలుత గోదావరియందు - మా స్థలము
భద్రాచలమందూ

4. పలుగే బంగారమాయెనా కోదండపాణి ప..
పలుగే బంగారమాయె పిలిచిన పలుకవేమి
కలలో నీనామ స్మరణ మరువ చక్కని తండ్రి ప..
ఇరువుగ నిసుకలోన బొరలిన యుడుత భక్తికి
కరుణించి బ్రోచితివని నెరనమ్మితిని తండ్రి

5. పల్లవి : అంతా రామమయం - బీజగ
మంతా రామమయం
చరణం : అంతరంగమున - నాత్మారాముడ
నంతరూపముల - వితలు సలుపగ
సోమ సూర్యులును - సురలు తారలును
ఆ మహాంబుధులు - నవనీజంబులు

భద్రాచల రామదాసు తెలంగాణ వాగ్గేయకారులలో ఆద్యుడు అని చెప్పవచ్చు. శ్రీరాముని సేవలో, సంకీర్తనల్లో రామదాసు తమ శేష జీవితమును గడిపాడని లభించిన ఆధారాల ద్వారా మనకు తెలుస్తుంది.

ఈ ధిక్కార స్వరాన్ని కొనసాగిస్తూ అనేకమంది వాగ్గేయకారులు పుట్టుకొచ్చారు. ఈ ధిక్కార స్వరాన్ని అందిపుచ్చుకున్న అనేక మంది దళిత, బహుజన వాగ్గేయ కారులు సాహిత్యం అంటే అగ్రకులస్తులదే అనే భావనను చెరిపివేస్తూ మాదిగ కులం నుండి తొలి వాగ్గేయకారుడు దున్నఇద్దాసు వెలుగు చూశాడు. అలాగే బహుజనులైన మన్నెంకొండ హనుమద్దాసు, రాకమచర్ల వెంకటదాసు,

వేపూరి హనుమద్దాసులు గేయాలు రచిస్తూ ప్రజల్లో వాగ్గేయ సాహిత్యాన్ని ప్రచారం చేశారు.

చింతపల్లి దున్న ఇద్దాసు (క్రీ.శ. 1811 - 1919) :

ఇతని అసలు పేరు ఇదన్న. మాదిగ దున్న రామయ్య, ఎల్లమ్మలకు 1811 ప్రాంతంలో జన్మించాడు. ఈయనకు అన్ని కులాలనుంచి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో వందలాది శిష్యులు భక్తులుగా ఉన్నారు. ఇతని తత్వాలను "శ్రీదున్న ఇద్దాసు గారి తత్వాలు" పేరుతో రాసిన మల్లేపల్లి శేఖర్ రెడ్డి 1999లో అచ్చు వేశాడు. "ఇతను తొలి దళిత కవి అవుతాడేమో పరిశీలించవలసి ఉంది" (ముంగిలి. పుట.524). అశువుగా తత్వగీతాలు పాడేవాడు. అవి విన్న ప్రాంతపు వాసులు ప్రసిద్ధ జంగమ దేవర పూదోట బసవయ్య ఇతనికి లింగ ధారణ చేయించి పంచాక్షరీ మంత్రం ఉపదేశించినాడు. ఆరు నెలలు అడవుల్లో సంచరించి ఒంటరిగా సాధన చేశాడు. పూర్ణయోగి అయిన తరువాత అష్టసిద్ధులతనికి కైవసమైనాయి. అనేక మహిమలను అతను ప్రదర్శించినాడు. ఇట్లా ఇద్దన్న ఇద్దాసు అయినాడు.

ఒక తత్వంలో 'పీరూరు తాలూకా, ఊరు చింతపల్లి ధరణి ఇద్దాసుని మొరవిని యిప్పుడు' అని పేర్కొన్నాడు. దీన్ని బట్టి, మరి కొన్ని ఆధారాలను బట్టి ఇతను నల్గొండ జిల్లా పెదవూరు మండలం, చింతపల్లి గ్రామం వారు అని తెలుపుతుంది.

పల్లవి : మీరయ్యావారా. బ్రహ్మము గన్న వారయ్యగారూ

అనుపల్లవి : మీరయ్య వారైతే మిగులు చెన్నంపురి కంటిగురుని సేవ కనబరిచి తిరుగక

చరణం 1 : గజరాజున కుమారు గ్రామ సూకరి బుట్టి గ్రామశుద్ధి చేసి గజము నేననియేటి దానితో మారు మాటాడ తెలియని వారు దానంతవారు

చరణం 2 : సింహమునకు మారు శునకనాథుడు బుట్టి రేయి పగలెల్ల భౌ భౌ మనయేటి దినితో మారు మాటాడ తెలియని వారు దానంతవారు

ఈ గీతంలో దున్న ఇద్దాసు బ్రాహ్మణ ఆధిపత్యాన్ని నిరసించాడు. అయ్యవార్లా మీరు అడగటంలోనే సామాజిక ధిక్కారం కన్పిస్తుంది. బాహ్య శుద్ధి కాదు అంతర శుద్ధి ముఖ్యమని తన మహిమను పదర్శించినప్పుడు బ్రాహ్మణులను ఉద్దేశించి అతను అశువుగా చెప్పిన పాటనిక్కడ చూడవచ్చు. "ఇతను తొలి దళిత కవి అవుతాడేమో అని పరిశీలించాల్సి ఉంది". (ముంగిలి పు.64).

రాకమచర్ల వేంకటదాసు (క్రీ.శ. 1834-1884):

ఇతని అసలు పేరు వెంకటయ్య. అనంతమాంబ, పురుషోత్తముల దంపతులకు జన్మించాడు. మొల్లర వంశం. నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకాకు చెందిన వాడు. భరద్వాజ గోత్రం. వేలాది కీర్తనలు రచించి గానం చేసిన వేంకటదాసు వికారాబాద్ జిల్లా పూడూరు మండలం లోని పెద్ద ఉమ్మెంతల గ్రామంలో రాకమచర్ల పీఠాన్ని నెలకొల్పి భజనలు చేసిన మహాత్ముడు అని చెప్పవచ్చు.

ఉమ్మెంతలో గురకరాళ్ళపై కూర్చుండి రెండు సంవత్సరాలు తపస్సు చేసినారు. సుమారు 4 కిలోమీటర్ల దూరంలో "రాకమచర్ల"కు చేరి అక్కడ తపస్సు చేసి, అంతకు ముందే రెండేండ్లు ఉపవాస దీక్షలతో గడిపాడు. ఆ తపస్సులో గణనీయమైన పరిణతినొందినాడు. మార్గ మధ్యంలో పుండరీపురం వెళ్తూ నీలగిరిలో వీరప్పయ్య స్వాములను కలిసి దివ్య జ్ఞానాన్ని పొందినాడు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలోని అనేక గ్రామాల్లో ఇతని కీర్తనలు పాడే భజన మండపాలు ఉన్నవి. ఇలా మన్నెంకొండ హనుమద్దాసు, వేపూరి హనుమద్దాసుల ప్రభావం వేంకటదాసు మీద ఉన్నది.

"తారకనామం తలుద్దాం తలుద్దాం
తాపత్రయంబులు గెలుద్దాం గెలుద్దాం

వారి వీరి చెంతజేరాగ మనకేల
నేరుపుతో హరినిజేరి భజింపుచు"

వేములపల్లిలో నెలవై యున్న హరిమీద చెప్పిన ఈ కీర్తన దాసుగారి భక్తి మార్గానికి, భజనకు నిదర్శనము. రాకమచర్ల వెంకటదాసు కీర్తనలు, మన్నెంకొండ హనుమద్దాసు, వేపూరి హనుమద్దాసుల ప్రభావం వెంకటదాసు మీద ఉన్నది. వేంకటదాసు ఆయా సందర్భాలలో సామాజిక, లౌకిక విషయాలపై ఆశువుగా కీర్తనలు పాడినారు.

పల్లవి : సాలెవరమమ్మా చక్కని సాలెవారమమ్మా

1 కోరిక లెల్లాను మీరే శ్రీ గురుని జేరి
ధరణి వస్త్రములరయనే సేటి

2 మంచి రేచక పూరి కుంచాతో సరిచేసి
పంచవన్నెల వస్త్ర మింటనే సేటి

3 గంగాయమునల మధ్య రంగాములోపల
లింగాని రూపుగ రంగు వస్త్రమునే సేటి.

వేపూరి హనుమద్దాసు - (క్రీ.శ. 1897 - 1947) :

హనుమద్దాసు అసలు ఇంటి పేరు తెప్పవాళ్ళని పిలిచేవారు. బాలమ్మ, అచ్చమ్మ దంపతులకు జన్మించాడు. మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా వేపూరి గ్రామనివాసిగా పిలిచేవారు. ఇతనికి పరాంకుశుడు అనే మరో పేరున్నది. ఇతని తాత తెప్ప రామన్న సంగీత జ్ఞానం కలవాడు. ఇతని కీర్తనలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో ఉండినవి. శారద రామాయణం, సీతా కళ్యాణం, కృష్ణ లీలలు, రామూర్తి శతకం, పుత్ర కామేష్టి, బతుకమ్మ పాట, బొబ్బిలి బుఱ్ఱకథ, ఉర్దూ కందార్థాలు, 'హక్‌కా నిహకేకత్' అనే ఉర్దూ కృతి ఇతని రచనలు. హనుమద్దాసు ఇన్ని రచనలు చేయడం అతని గురువు పరాంకుశ శర్మ గారి ప్రోత్సాహం కొంత ఉన్నది. అలాగే చిన్నతనమునుండి ఆధ్యాత్మిక వాతావరణం కూడా ఎంతో కొంత కారణమని మనకు స్పష్టమైతుంది.

హనుమద్దాసు ఎన్ని కీర్తనలు రాశాడో చెప్పలేము గాని "ప్రస్తుతం మనకు లభిస్తున్న ప్రతిలో 477 కీర్తనలు, తత్వాలు, ఒక దిగ్భంద కీర్తన ఉన్నాయి". మల్లేపల్లి శేఖర్ రెడ్డిగారు 483 కీర్తనలు దొరికినట్లు రాశారు.

1. అపారవార కృపారధార శ్రీ
వేపురోద్ధార సద్గురు మహారాజ
సిద్ధప్రతిష్ఠ ప్రసిద్ధయుత్కృష్టహను
మద్దాసాభీష్ట సద్గురు మహారాజ
(వేపూరి హనుమద్దాసు. పుట.12)

అని హనుమంతున్ని కూడా గురువుగానే స్తుతించాడు.

2. "కల్లోలం బహుకలికాలం గుల్లయిపోవునుకులశీలం
అల్లరిగాదిది అయిదువేల యేండ్లెల్లెను పెద్దల వేద
వాక్యమిది ?కల్లోలం?
దాని మగడు దీన్నంటుకొని దీని మగడు
దాన్నంటుకొని
కాని కులంబుల కలిసిమెలిసి యభిమానజ్ఞాన
జపధ్యానములుడుగును ?కల్లోలం?
(వేపూరి హనుమద్దాసు, పుట.35)

మనుషుల బుద్ధి ఎలా మారుతుందో, మనుషులు అక్రమంగా ఎలా జీవిస్తారో అన్న విషయం తెలియజేశారు. వేపూరు హనుమద్దాసు ఆశువుగా, ఆవేశంగా, బాధగా, భక్తి స్ఫూరకంగా, తాత్వికంగా పాడిన కీర్తనలు ఉన్నాయి.

"బూటకుండు శివ పూజ జేసిన బుద్ధిమంతు తగునా
కాటిగట్టి ఘనకళ్ళె మేసిన గాడ్ది గుర్రమగునా
యెలమి దాతనని యెంత ఎంత ఎగిసిన ఖలుడు కర్ణుండగునా
బలుపు యెక్కి పైబడగ దూదినా పంది యేనుగగునా
మనస్సు నిల్పక నీ భజన చేసినా మనిషి భక్తుడగునా
కనక పర్వతము నెక్కి కూసినా కాకా కోకిలగునా
....."

సాధారణ మనుషులను ఉద్దేశించినదే అయినప్పటికీ దీనిలో జీవిత తాత్త్వికతన లోతు పలుకుతుంది. అంతర్లీనంగా ఉన్నది మనిషి వాస్తవిక ప్రపంచంలో ఇతరులకు హాని కలిగిస్తూ తన ప్రయోజనాలను మాత్రమే నెరవేర్చుకునే స్వార్థపూరిత ధోరణిని హనుమద్దాను ధిక్కరిస్తున్నాడు.

ఈగ బుచ్చిదాసు (క్రీ.శ.1907 - 1957) :

ఈగ బుచ్చిదానుగారు 1907లో జన్మించారు. వరంగల్‌కు చెందినవారుగా తెలుస్తుంది. తల్లిదండ్రుల పేర్లు తెలియవు గాని ఇతను పద్మశాలి కులస్థుడని, బట్టల షాపులో గుమస్తాగా పని చేసినట్లుగా చెప్తున్నారు. ఆయన తల్లి ఆనారోగ్యం గురించి, అతనికి భార్య ఓ కుమారుడు ఉన్నట్లు శతకంలో చెప్పుకున్నాడు. ఇతనికి ఆరోగ్యం బాగుండకపోవడంచే యాదగిరిగుట్ట స్వామిని నమ్ముకొని గుట్టకు వచ్చారట. దానుగారు కొండపై గుండం దగ్గర చిన్న కుటీరం వేసుకొని రోజు శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామిని మొక్కుచూ స్వామి సంరక్షణలో జీవనం సాగిస్తుండేవారట. ఇలా కొన్ని రోజులకు ఆరోగ్యం బాగుపడగానే అక్కడే మరింత భక్తి నిష్ఠలతో నరసింహ స్వామి ఆరాధన చేసేవాడట. అలాగే ఉత్పల చెన్నయ్య (చెన్నదాసు) అనే గురువు దగ్గర ఉపదేశం పొందాడట... అలాగే కుటీరంలోనే 'కానిగిబడి' నడిపేవారట. ఆ పాఠశాలలో ప్రహ్లాద చరిత్ర, గజేంద్ర మోక్షం వంటి భాగవత ఘట్టాలు, పెద్ద బాలశిక్ష, నీతి శతకాలు చెప్పబడేవట. దానుగారు అనారోగ్యం ఉన్న సమయంలో కీర్తనలు రచించే వాడు. వాటిని 'బాధ నివారణ కీర్తనలు' అనే పేరుతో ప్రత్యేకంగా అచ్చు వేశాడు. దాను జీవిత మంతా యాదగిరి నరసింహస్వామి సేవలోనే గడిచింది. తల్లి గురించి బాధను దిగమింగుకొని కీర్తనను చెప్పాడు.

1. కన్ను నొప్పి మాతల్లికి బాధా
   కమ్మిజేయు శ్రీ నరసింహా
   కన్న తండ్రివని నమ్ముకుంటే -మీ
   కంటి యెవరు శ్రీనరసింహా
   మంటల బాధకు యింటిలోననూ
   వొంటిగ యేడ్చును నరసింహా - నీ
   కాటజూచి మందన్నబోసి - ఆ
   మంట బాపుమో నరసింహా
   (ఈగ బుచ్చిదాసు. పుట. 35.)
2. యేకులంబని నన్ను యెవ్వరన్నడిగితే
   యే కులంబో నాకు ఎరుకలేదు
   తొలి యొనర్చిన కర్మ వలన నాకిల పద్మ
   శాలి యంచును బిల్వసాగినారు

అందరిలాగే కుల నిరసన చేసిన ఈగ బుచ్చిదాసు సంకీర్తనలు మనకు తెలుస్తున్నాయి. ఈయన సంకీర్తనలను వెలుగులోకి తెచ్చిన వారు డా. పి. భాస్కరయోగి. ఈగ బుచ్చిదాసు సంకీర్తనలేగాక శతకములు, బతుకమ్మ పాటలు వంటి సాహిత్యము లభించాయి.

సుద్దాల హనుమంతు - (క్రీ.శ. 1910) :

నల్లగొండ జిల్లా మోత్కూరు మండలంలోని పాల డుగు గ్రామంలో 1910 డిసెంబర్ నెలలో జన్మించాడు. పద్మశాలి కుటుంబంలో బుచ్చిరాములు, లక్ష్మీ నరసమ్మ దంపతులకు జన్మించాడు. హనుమంతు ఇంటి అసలు పేరు గుర్రం, కానీ తర్వాత ఆయన గుండాల మండలం, సుద్దాల గ్రామంలో నివసించడంతో ఆ ఊరు పేరు ఇంటిపేరుగా మారింది. సుద్దాల హనుమంతు పేరు ఒక్క తెలంగాణకే పరిమితం కాలేదు, యావదాంధ్ర మారు మోగిందని చెప్పవచ్చు. పాట ద్వారా ప్రజల్లో ప్రచారమై ప్రజా కవిగా నిలబడ్డారు. నాటి నిజాం వ్యతిరేకోద్యమంలో బతికున్నంతకాలం ప్రజల బాణీలోనే పాటలందించి పోరాటాలకే తన జీవితాన్ని అంకితం చేసి అచ్చమైన ప్రజాకవి సుద్దాల హనుమంతు చిన్ననాటి నుంచే హరికథలు, పాటలు, నాటకాలంటే హనుమంతుకు చాలా ఇష్టం. హరి కథలు చెప్పే అంజనదాసు శిష్యుడై, ఆయన బృందంలో చేరాడు. హన్మంతు బతుకుతెరువు కోసం హైదరాబాదుకు వచ్చాడు. ప్రభుత్వ కార్యాలయంలో అటెండెంట్‌గా పని చేశాడు. తీరిక సమయాల్లో చురుకుగా, ఆర్య సమాజ్ కార్యకర్తగా పని చేయడం మొదలు

పెట్టాడు. కొన్ని రోజులకు ఉద్యోగం నచ్చక రాజీనామా చేసి నిజాం పరిపాలనతో, దొరల, భూస్వాముల దౌర్జన్యాలతో అతలాకుతలమై పోతున్న పల్లెల్లో తిరుగుబాటు తేవాలని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని రగిలించాలన్న లక్ష్యంతో, ఏటా లక్షలాది జనాన్ని సమీకరించాలన్న సంకల్పంతో, పోరాటయోధులుగా మల్చాలన్న ఉద్దేశ్యంతో సుద్దాల గ్రామంకు చేరుకొని స్థిరపడినాడు హనుమంతుగారు.

భూస్వాములు కొద్దిగంతా కూడా కనికరం లేకుండా, పేద పసిపిల్లలను అని కూడా చూడకుండా, ఎండ అనక వాన అనక పనిచేసే పిల్లలను గొడ్లకన్న హీనంగా చూసే వారు. అటువంటి బాధలను చూసి చలించి రాసిన పాటే ఇది.

పల్లెటూరి పిల్లగాడ
పసులగాచే మొనగాడ
పాలుమరచీ ఎన్నాళ్ళయిందో ఓ పాల బుగ్గల జీతగాడా
కొలువు కుదిరీ ఎన్నాళ్ళయిందో...
చాలీ చాలని చింపులంగీ
సగము ఖాళీ చల్లగాలీ
గోనెచింపు కొప్పెర పెట్టావా పాలబుగ్గల జీతగాడా
దానికి చిల్లులెన్నో లెక్కపెట్టావా

(సుద్దాల హనుమంకు, పుట. 13)

దశాబ్దాల తరబడి సుద్దాల వారి 'పాలబుగ్గల జీతగాడా' ప్రజల నాల్కలమీద ఆడుతూ, మార్మోగుతూ వచ్చింది. తరం తరువాత తరానికి అందుతూ వచ్చింది. ప్రజల హృదయాలను దోచుకుంటూ పనిచేస్తున్న సమయాలలో పనిలో పడి అలసట తెలియకుండా చాలామంది ఈ పాటను పాడుతూ సేద తీరేవారు.

ఉపయుక్త గ్రంథసూచి :

1. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య. 2010. 'తెలంగాణ ధూంధాం ఉద్యమ పాటలు.' హైదరాబాదు: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రచురణ.
2. కాశీం, సి. 2011. 'తెలంగాణ ఉద్యమాలు - పాట, సాహిత్య వ్యాసాలు.' హైదరాబాదు: సహచర ప్రచురణలు.
3. గద్దర్. 1981. 'గద్దర్ పాటలు' హైదరాబాద్: జననాట్యమండలి ప్రచురణలు.'
4. నారాయణరెడ్డి, సుంకిరెడ్డి. 2016. "ముంగిలి", హైదరాబాద్: తెలుగు అకాడమీ ప్రచురణ.
5. భాస్కరయోగి, పి. 2017. "వేపూరి హనుమద్దాసు". హైదరాబాద్: తెలుగు అకాడమీ ప్రచురణ
6. భాస్కరయోగి, పి. 2017. "ఈగ బుచ్చిదాసు". హైదరాబాద్: తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురణ.
7. రవీందర్, పసునూరి. 2012. "తెలంగాణ గేయ సాహిత్యం - ప్రాదేశిక విమర్శ." హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం. పిహెచ్.డి. పరిశోధన.
8. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ.2017. "తెలంగాణ వైభవం పరిచయ దీపిక". హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం.
9. వేణు, సంకోజు.2017. "సుద్దాల హనుమంతు".హైదరాబాద్: తెలుగు అకాడమీ ప్రచురణ.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దాశరథి సినిమా పాటలలో 'శ్రీకృష్ణుడు'

- తిరునగరి శరత్ చంద్ర, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

"యదాయదాహి ధర్మస్యగ్లానిర్భవతి భారత..".. ధర్మానికి ఆపద కలిగినప్పుడు, అధర్మం పెచ్చుమీరినప్పుడు నేను మళ్లీ అవతరిస్తానని, ప్రతియుగాన ధర్మాన్ని గెలిపించడానికి, న్యాయాన్ని రక్షించడానికి తాను పాటు పడతానని, ధర్మ సంస్థాపన చేస్తానని శ్రీకృష్ణుడు ద్వాపరయుగంలో 'గీత' ను వినిపించాడు. అతని లీలా మానుష రూపం అంత తొందరగా ఎవరికి అర్థం కాదు. అతని లీలల వెనుక ఎంతో పరమార్థం దాగి వుంది. ఏది చేసినా లోక కళ్యాణం కోసమే. పరమపురుషుడిగా జగాన కీర్తించబడుతూ భక్తుల హృదయాలలో పూజనీయుడై కొలువున్నాడు. అలాంటి శ్రీకృష్ణస్వరూపాన్ని, శ్రీకృష్ణనామ తత్వాన్ని వివరిస్తూ ఎన్నో సినిమాలు, పాటలు వచ్చాయి. తెలుగు సినిమాల్లో సందర్భం దొరిగిన ప్రతిచోటా అతన్ని ధ్యానిస్తూ ఓ పాటూండడం తప్పనిసరి అయిపోయింది. ఎంతోమంది గీతరచయితలు శ్రీకృష్ణున్ని కీర్తిస్తూ పాటలు రాశారు. అయితే శ్రీకృష్ణునిపై వచ్చిన సినీగీతాల్లో మహాకవి దాశరథి రాసిన పాటలే ఎక్కువగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయనడం అతిశయోక్తి కాదేమో. అందులో కొన్నింటిని పరిశీలిద్దాం.

"రారా కృష్ణయ్యా! రారా కృష్ణయ్యా!
దీనులను కాపాడ రారా కృష్ణయ్యా!
మా పాలిటి ఇలవేలుపు నీవేనయ్యా
ఎదురుచూచు కన్నులలో కదిలేవయ్యా
పేదల మొరలాలించే విభుడవు నీవే
కోరిన వరములనొసగే వరదుడవీవే"

(రాము-1968)

భక్తుడు బాధలో వున్నప్పుడు భగవంతున్ని బాగా ఆరాధిస్తాడు. భగవంతుని ధ్యానంలోనే జీవితాన్ని గడుపు తాడు. తన బాధలు తీర్చమని శ్రీకృష్ణున్ని రమ్మని పిలిచే తీరు ఈ పాటలో కనిపిస్తుంది. దీనులను కాపాడే దయా మయుడవని నిన్నే అర్చిస్తున్నానంటూ ఎంతో దీనంగా భక్తుడు భగవంతుని ప్రాధేయపడే సందర్భం ఈ పాటలో వుంది. ఎదురుచూసే వారి కళ్లల్లో శ్రీకృష్ణుడి రూపం నిండి వుంటుందనే భావన ద్వారా భక్తునికి శ్రీకృష్ణునిపై వున్న అపారమైన భక్తి స్పష్టమవుతుంది.

"రావయ్యా! నల్లనయ్యా! నీరాధ మనవి వినవయ్యా!
బృందావనిలో ఆటలాడి యమునాతటిపై పాటపాడి
వెన్నెలలో సురపొన్నల నీడలహాసముతో విలాసముతో
సదా నిను కొలుచుటె భాగ్యమయా!"

(రామరాజ్యం - 1973)

మీరాబాయి లాంటి పరమభక్తురాలు శ్రీకృష్ణుని మనోహర రూపాన్ని చూడాలనే ఆరాటంతో శ్రీకృష్ణున్ని పిలుస్తూ, తను కూడా రాధ లాంటి దానినేనని తనను చేరుకొమ్మని అర్థిస్తుంది. బృందావనంలో ఆడుతూ, యమునా నదీతీరంలో పాడుతూ, అతని నవ్వులను చూస్తూ మైమరచిపోతూ, అతని ధ్యానంలోనే తన జీవితాన్ని ధన్యం చేసుకోవాలనే సంకల్పం కలిగి వున్నదని ఈ పాట ద్వారా తెలుస్తుంది.

"పాట పాడనా ప్రభూ! పాట పాడనా!
నీ కౌగిట వీణను నేనై నీ పెదవిని వేణువును నేనై
పాట పాడనా పరవశించనా!
నీ చూపుల వెన్నెలలోన నిదురలేచు కలువను నేనై
కొలనులోని తరగల మీద నిలచి ఆడనా! ప్రభూ!
నిన్ను వేడనా!
గుడిలోపల నీ సన్నిధిలో గోరంతటి దీపము నేనై
కొండంతటి నీ వెలుతురుతో నిండిపోదునా - నీలో
కలిసిపోదునా!

(తల్లిదండ్రులు - 1970)

శ్రీకృష్ణున్ని ఆరాధిస్తూ, అతనిపై గల పరమభక్తితో గీతాన్నాలపిస్తూ అతని కౌగిలిలో వీణలా, పెదవిపై వేణువులా మారి పరవశించిపోవాలని అంటున్న ఒక పేదింటి భక్తురాలి అంతరంగం ఈ పాటలో స్పష్టంగా కనబడుతుంది. శ్రీకృష్ణుని చూపు వెన్నెల వంటి చల్లనిది. అందుకే అతని చూపుల వెన్నెలలో ఆ భక్తురాలు కలువలా నిదురలేస్తుందట. వెన్నెలలోనే కదా కలువ పూసేది. అంటే ఆ వెన్నెలను చూసే తాను కలువలా వికసించి కొలను లోని అలలపై ఆడుతూ స్వామిని వేడుకుందట. ఇక్కడ - శ్రీకృష్ణుని చూపుల వెన్నెల్లో భక్తురాలు కలువలా మారి పోవడమనేది ఎంతో లాలిత్యమైన భావన. స్వామి సన్నిధిలో దీపం తానై వెలగాలనుకుంటుంది. ఆ దీపం గోరంతటిదే కావచ్చు. కాని ఆ స్వామి యొక్క కొండంతటి వెలుతురుతో నిండిపోయి అతనిలో లీనమైపోవాలని భక్తురాలి ఆశ. గుడిలోని దీపం చిన్నదే. అయినా వెలుతురు దీపానిది కాదు. ఆ వెలుగు కృష్ణునిది. అందుకే ఆ వెలుతురు కొండంతటిది. శ్రీకృష్ణునికే అంకితమై పోవాలన్న ఆత్మనివేదనతో కూడిన భక్తి ఆమెలో వుంది.

"పాడెద నీ నామమె గోపాలా!
హృదయములోన పదిలముగానే
నిలిపెద నీ రూపమేరా!
మమతలతోనే మాలికలల్లి
నిలిచితి నీకోసమేరా
ఆశలతోనే హరతి చేసి
పదములు పూజింతురారా!"

(అమాయకురాలు -1971)

శ్రీకృష్ణుని నామమాధుర్యాన్ని తనివితీరా ఆస్వాదించా లంటే అతని రూపాన్ని ఎదలో పదిలంగా నిలుపుకోవాలి. అలా భగవంతున్ని గుండెలో దాచుకున్న భక్తురాలు కాబట్టి అతన్ని మానసికంగా అర్చిస్తుంది. మమతలను మాలికలుగా చేసి, ఆశలను హారతిగా చేసి పదములు పూజించడం ఆమెలో అణువణువున పొదిగి వున్న భక్తి సంస్కారానికి ప్రతీక. అయితే పదములు పూజించడమనేది సంప్రదాయ సంస్కారానికి గుర్తుగా చెప్పవచ్చు. వైదిక ధర్మంలో భగవంతుని రూపసౌందర్యాన్ని నేరుగా చూడ కూడదని, అతని రూపానికి అర్చన చేయడం కంటే ముందుగా పాదాలను అర్చించాలని చెప్పబడింది. ఆ పరమ సత్యాన్ని ఈ పాటలో ప్రస్తావించడం వున్నతమైన విషయం. భౌతికమైన అర్చన కంటే భగవంతున్ని మానసికంగా అర్చించడమే గొప్పదని ఈ పాట వివ రిస్తుంది.

"జయహే! నవనీల మేఘశ్యామా! వనమాలికాభిరామా!
నీ గానమ్ములో ఈ లోకమ్ములే పులకించు దేవదేవా!
వేదాల కొసలందు వెలుగొందు స్వామి వ్రేపల్లె
వాడలో వెలసినావేమి?"

(శ్రీకృష్ణ విజయం - 1971)

సినిమా కథపరంగా చూస్తే శ్రీమహావిష్ణువు శ్రీకృష్ణా వతారంలో చూపించిన లీలా విశేషాలను చాటుతూ, అతన్ని కీర్తిస్తూ పాడే పాట ఇది. నారద మహర్షి స్వామి వారి మహిమలను తెలియజేస్తూ, శ్రీకృష్ణుని జయగాథను వివరిస్తూ 'జయహే' పదంతో పాటను ప్రారంభించడం విశేషం. నవనీలాలతో ప్రకాశించే మేఘాల రంగు వంటి దేహము కల్గినవాడని, వనాలలోని మాలికలతో అలం కరించ బడినవాడని ఇందులో స్వామిని అర్చించడం జరిగింది. వ్రేపల్లె వాడలో వెలసి తన మాహాత్మ్యాన్ని చాటి భక్తులెందరికోముక్తి నొసగిన దేవదేవున్ని ధ్యానించడమే ఈ జన్మకు పరమార్థమని ఈ పాట సందేశమిస్తుంది.

"శ్యామసుందరా ప్రేమమందిరా నీ నామమె
వీనుల విందురా
అణువణువూ నీ ఆలయమేరా నీవే లేని చోటు లేదురా
నేనని నీవని లేనే లేదు నీకు నాకు భేదమే లేదు.
సుఖదుఃఖాలకు నిలయం దేహం ఈ దేహముపై
ఎందుకు మోహం
అహము విడిచితే ఆనందమురా అన్నిటమిన్నా
అనురాగమురా!"

(భక్త తుకారాం 1973)

పరమభక్తాగ్రేసరుడైన తుకారాం శ్రీ పాండురంగ పరంధాముని తన అభంగాలతో ఎలా అర్చించాడో ఈ పాటలో కనబడుతుంది. శ్రీకృష్ణుని నామమే వీనుల విందుగా భావిస్తూ, అతడు లేని చోటు లేదని, అంతటా నిండి వున్న స్వామిని తన మనోనేత్రంతో చూస్తూ, తనలో వున్న స్వామి దివ్య మంగళ రూపాన్ని హృదయంతో చూస్తూ తనకు స్వామికి భేదం లేదంటున్నాడు. కష్టసుఖాలకు నిలయమైన మానవ దేహంపై మోజు వలదని, అహంకారాన్ని వదిలిపెడితే అంతా ఆనందమేనని, శ్రీకృష్ణ తత్వాన్ని తన పాట ద్వారా వినిపిస్తాడు. పరమపావన మూర్తియైన పాండురంగనిపై రాసిన ఈ పాట దాశరథికి ఎనలేని పేరు ప్రతిష్ఠల్ని తెచ్చిపెట్టింది.

"వేణుగానలోలుని గన వేయి కనులు చాలవులే
సరసరాగమాధురిలో సకల జగము సోలునులే
చిన్ననాడు గోపెమ్మల చిత్తములలరించి
మన్ను తిన్న ఆ నోటనే మిన్నులన్ని చూపించి.."

(రెండు కుటుంబాలకథ - 1971)

శ్రీకృష్ణుని వేణుగానం ఎన్నిసార్లు విన్నా తనివి తీరదు. వింటున్నంత సేపు ఈ సమస్త జగత్తు రాగసరాగాలలో తేలియాడుతుంది. అతని రూపాన్ని చూడాలంటే వేయి కనులున్నా సరిపోవు. అతని బాల్యచేష్టలు వర్ణనాతీతం. గోపెమ్మల హృదయాలను దోచినవాడు. వెన్నముద్ద లారగించినవాడు. అందరి ఆకలి తీర్చినవాడు. కష్టాల కడగండ్లను దాటించినవాడు. మన్ను తిన్న ఆ నోటితోనే పదునాల్గు లోకాలను చూపించినవాడు. సర్వమంగళ కారకుడైన శ్రీకృష్ణ చరితను ఈ పాటలో పొదిగి చెప్పాడు దాశరథి.

"కంసుని చెరసాలలో ఖైదీవై పుట్టావు
కాంతల కౌగిళ్లల్లో ఖైదీవై పెరిగావు
కరకురాతి గుళ్లలో ఖైదీవై నిలిచావు
ఈ భక్తుని గుండెలో ఖైదీగా వుండాలని
నను పాలింపగ నడిచివచ్చితివా గోపాలా...

(బుద్ధిమంతుడు-1969)

శ్రీకృష్ణున్ని ఖైదీగా భావించి మధురభక్తి భావనతో దాశరథి రాసిన పాట ఇది. చెరసాలలో ఖైదీగా పుట్టినవాడే, కాంతలతో రాసలీలల్లో తేలుతూ ఖైదీగా పెరిగినవాడే. రాతి గుడులలో ఖైదీగా నిలిచినవాడే. అంతేకాదు పరమభక్తుల గుండెల్లో ఖైదీగా వుండేవాడు కూడా. శ్రీకృష్ణుడు భక్తసులభుడనడానికి ఈ పాటే నిదర్శనం .

"మ్రోగించకోయీ మురళీ -కృష్ణా! మ్రోగించకోయీ మురళీ
మైమరపించే నీ మురళీ - పగలే దోచేను ఆ రవళి
వెన్న దొంగవనుకున్నాను ఇన్నాళ్ళు - నా మనసు
దోచుదొంగవు నీవు అయినావు
పొంచి పొంచి పొన్నలమాటుకు వస్తాను- కవ్వించే
నీ వేణువును కాజేస్తాను"

(అనురాగాలు - 1975)

శ్రీకృష్ణుని వేణుగానాన్ని వినాలనే ప్రతి ఒక్కరి కోరిక. అయితే అతని వేణుగానంతో తాను మైమరచిపోతున్నానని, లోకాన్ని విడిచి ఊహల్లో తేలిపోతున్నానని, ఆ మురళీ రవం నన్ను దోచేసుకుంటుందని చెబుతూ మురళిని మ్రోగించవద్దని భక్తురాలు శ్రీకృష్ణున్ని వేడుకుంటుంది. వెన్నను దోచుకున్నాడనుకుంటే తన మనసును కూడా దోచేసుకున్నాడు. అందుకే పొన్న చెట్టు నీడల దొంగలా దాగి వేణువూదే శ్రీకృష్ణున్ని పట్టుకుని అతని వేణువును కాజేస్తానని ఎంతో చిలిపిగా, రమ్యంగా భక్తురాలు పాడే లాలిత్య గీతమిది.

"గలగలలాడే యమునా నదిలో
ఊయలలూగే పూల నావలో
కాలము మరిచీ లోకము విడిచీ
నీ దివ్యచరణాల నివసించనీరా!
గోపాలా నను పాలింపరావా!
బృందావనిలో వేచితిరారా !"

(మనుషుల్లో దేవుడు - 1974)

యమునాతటిలో విహరిస్తూ, పూలనావలో ఊయలలూగుతూ శ్రీకృష్ణుని మధురగాన లాహిరిలో తేలియాడుతూ అతని దివ్యచరణాల సన్నిధిలో నివసించాలన్న భక్తురాలి మనసు ఈ పాటలో కనబడుతుంది.

"కనరాని దేవుడే కనిపించినాడే
కనిపించి అంతలో కన్నుమరుగాయె
అల నీలిగగనాన వెలిగె నీ రూపు
ఆనందబాష్పాల మునిగె నా చూపు
మనసారా నిను చూడలేనైతి స్వామి
కరుణించి ఒకసారి కనిపించవేమి"

(రంగులరాట్నం - 1967)

శ్రీకృష్ణుడు మాయలు తెలిసిన మానుష రూపుడు. కొంటే చేష్టల గోపకిశోరుడు. కనిపించి అంతలోనే కను మరుగవుతాడు. ఆట పట్టిస్తాడు. అతని రూపు గగనాల వెలిగే దీపం వంటిది. చూస్తూ ఁంటే రెండు కన్నులు ఆనందజలధారతో తడిసిపోయి అతని దివ్యమంగళ రూపం కనబడదు. అందుకే అతన్ని మనసారా చూడలేక -పోతాం. అందుకే ఇలకు దిగి వచ్చి, మా కన్నుల ముందర అతన్ని ప్రత్యక్షమవ్వమని భక్తురాలు కోరే కోరికే ఈ పాట. ఇలా శ్రీకృష్ణుని మహిమాన్విత గాథను, దివ్య చరిత్రను తేజస్వరూపాన్ని తన పాటలో కీర్తించాడు దాశరథి. ప్రతి పాట శ్రీకృష్ణుని వేణుగానమంత మాధుర్యాన్ని పొదుగు కుంటుంది. శ్రీకృష్ణుని సుందర రూపాన్ని దాశరథి పాటల ప్రపంచం మనకు సాక్షాత్క రింపజేస్తుంది.

ఉపయుక్త గ్రంథసూచి :

1. దాశరథి కవితాదృక్పథం - డా॥టి.మురళీమోహన్ రెడ్డి
2. దాశరథి సినిమా పాటలు
3. మదిలో వీణలు మ్రోగే (దాశరథి సినిమా పాటలకు వ్యాఖ్య) - డా॥వి.వి.రామారావు

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద సాహిత్యం – స్త్రీ శ్రమజీవన సౌందర్యం

– ఐ. శ్రీదేవి, పరిశోధక విద్యార్థి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

జానపద సాహిత్యానికి జీవం, బలం, సొగసూ అంతా దాని వాస్తవ జీవిత చిత్రణలో ఉంది. భావం, భాష, సంఘటనలు, సంభాషణలూ అన్నీ జీవితం నుండి వచ్చినవే.

అందువల్లే జానపదసాహిత్యం అంటూనే మన మనసు నిండా ఆత్మీయత, ఆప్యాయతలు పొంగు కొస్తాయి. జానపదసాహిత్యంలో వస్తువు, రూపమూ కలగలసిపోయి మనల్ని మురిపిస్తాయి. ఇందులోని స్పష్టత, స్వచ్ఛత చెట్లగాలిలా చల్లని హాయినిస్తాయి. భావాలను ఇతరులకు అర్థం అయ్యేలా చెప్పడమే భాషకు ముఖ్య ప్రయోజనమయితే ఆ పనిని నెరవేర్చిన వాటిలో జానపద సాహిత్యమే ప్రథమ స్థానంలో ఉంటుంది.

ఇది లిఖిత సాహిత్యం కాదు. మౌఖిక సాహిత్యం. ఒకరు రాసినవి కావు. జానపద సాహిత్యం సొంతంగా నిలబడింది. జానపద సాహిత్యం అంటే తేలిక సాహిత్యం కాదు. జానపద సాహిత్యంలో ప్రజల, కష్టసుఖాల ఆటుపోట్ల జీవితం ఉంది. ఘర్షణ ఉంది. జీవితం కోసం తపన ఉంది.

ముఖ్యాంశాలు :

జానపద సాహిత్యంలో స్త్రీ గురించి చెప్పాలంటే ఆమె కుటుంబం గురించి చెప్పాలి. కుటుంబం సమకాలీన సామాజిక నిర్మాణంలో భాగం. జానపద సాహిత్యంలో స్త్రీ పరోభాగ్యపజీవి కాదు. ఆమె కష్టజీవి. ఆమె బ్రతికే ప్రతి నిమిష, వీరోచితంగా పోరాడి ఆమె సంపాదించు కున్నదే. ఆమె పురుషునితో సమవుజ్జీగా కష్టపడి సంపా దిస్తుంది. అదనంగా బండెడు ఇంటి చాకిరి.

శ్రామిక మహిళ :

జానపదులు శ్రమజీవులు. రెక్కాడితే కాని డొక్కాడని స్థితి వారిది. శ్రమే వారికి జీవనాధారం. శ్రమే వారి జీవితా లకు మూలం. వారి జీవితమంతా శ్రమమయం. శారీరక శ్రమనాధారం చేసుకొని జీవించే వారిని శ్రామికులు అనడం సమంజసం. శ్రమించే వారు తొందరగా అలసి పోతారు.

శ్రామికులు తమ దైనందిన జీవితంలో పిండి విసిరేటపుడు, ధాన్యాన్ని దంచేటపుడు, పొలాలలో పని చేసేటపుడు వారికి కలిగిన శ్రమను తొలగించుకొని ఉత్సాహాన్నీ ద్విగుణీకృతం చేసుకోడానికి గేయాలను పాడుకోవడం మనం నిత్యం గమనిస్తూనే ఉంటాం.

ఇంటి పని, వంట పని, పిల్లల సంరక్షణ బాధ్యత, స్త్రీకి అప్పగించి పురుషుడు కుటుంబపోషణ నిమిత్తం అవసరమయ్యే సంపదను సేకరించే బాధ్యతను స్వీకరిం చాడు. వ్యవసాయం, నాగరికత ఏర్పడ్డాక, స్త్రీకి అదనపు బాధ్యత ఏర్పడింది. పురుషుడు తనకు అప్పగించిన బాధ్యతతో పాటు వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించిన శ్రమలో కూడా పాలుపంచుకోక తప్పదు. వడ్లు దంచే టపుడు, నాట్లు వేసేటపుడు, కోతలు కోసేటపుడు వారి శ్రమను మరిచిపోవడానికి వివిధ రకాలైన గేయాలు పాడుకుంటూ ఉంటారు.

"ఏటికేతంబట్టి ఎయిపుట్లు పండించి
ఎన్నడు మెతకెరుగనన్నా -
గంజిలో మెతుకెరగన్నా"

అనే పాటలో ఓ సన్నకారు రైతు ఏతంతో నీళ్లు తోడి ఎంతో శ్రమించి వెయ్యిపుట్ల ధాన్యం పండించినా ఏ రోజు అన్నం కాదు కదా... గంజిలో మెతుకును కూడా చూడలేక పోయానని పాడుకుంటున్నాడు. అతని వెత అంతటితో ఆగలేదు. పొద్దంతా కాయకష్టం చేసి

"కాల్జేయి కడుక్కోని కట్టమీన కూసుంటె కాకి
తన్నీ పాయెరన్నా! కాకిపిల్లా తన్ని పాయెరన్నా!"

అని దుఃఖిస్తున్నాడు. ఏ భూస్వామికైతే వెయ్యిపుట్లు పండించినాడో అదే భూస్వామి, అతని కొడుకూ ఏదో తప్పును వెతికి దేహశుద్ధి చేసిన విషయాన్ని కాకి, కాకిపిల్లా అని ప్రతీకాత్మకంగా పాడుకుంటున్నాడు. నిజమే మరి భూస్వామి కొట్టాడని చెప్పుకునే ధైర్యం లేని పరిస్థితి అతనిది.

"వజనాల (వజ్రాల) బండమీద వడ్లెండాపోసి
ఉల్లి పువ్వుల జల్లెడ -
మల్లెల్ల చోట వడ్లోడు చేసినా,
వన్నెల గజము (రోకలి) -
కమ్మరోడు చేసిన గంటల్ల పోసి -
కుమ్మరోడు చేసినా కూటి కుందెనా -
కుసుమరోలు తుడిచి - కుదెండ్ల పెట్టి
కంకణాల చేత జగమందుకొని - ఉంగరాల
చేత ఊది పోటేసి - ఒక్కదాని పోటు
ఒనగూడదమ్మ - వదినెను లేపరా అన్ని
రఘురామా . . . . . "

ఈ గేయంలో అనేక విషయాలు దాగి ఉన్నాయి. వడ్లు బియ్యంగా మారడానికి దంపుడుచర్య - దానికి ఉపయోగపడే పనిముట్లు, ఆ పనిముట్లు వెనుక వివిధ వృత్తుల హస్తం, వడ్లు దంచే విధానం అన్నీ పది పాదాల్లో ఒదిగిపోయాయి.

జానపద స్త్రీ ఎప్పుడూ శ్రమిస్తూనే ఉంటుంది. ఊపిరి పీల్చడమో ఎట్లో శ్రమ చేయడమూ అంతే. శ్రమలేని జీవితాన్ని ఊహించలేరు. పనిని ప్రేమిస్తుంది. గౌరవిస్తుంది. పనిలో ఆనందాన్ని, అందాన్ని చూస్తుంది. పని ఎంత కష్టంగా ఉన్నా, వెనక్కి పోదు, బరువు పడదు. శక్తిని అంతా ధారపోసి వీరోచితంగా నెరవేరుస్తుంది.

పనిలో లీనమై అలా నెరవేర్చడమే మనిషి గొప్పదనంగా భావిస్తుంది. కొడవలి, గొడ్డలి, రోకలి, తిరగలి (విసుర్రాయి) ఇవి పని పరికరాలు. శ్రామిక మహిళ పనినే కాదు, పని పరికరాల్ని ప్రేమిస్తుంది. ఇవే ఆమె దృష్టిలో పనిపాటల వాయిద్యాలు. వాటిని సంగీత సాధనాలుగా ఆలపిస్తుంది.

ముగింపు :

జానపదస్త్రీ శ్రమా, ఆమె అనుభవించే ఆ శ్రమ ఫలితమూ, వారి జీవితాల్ని చుట్టుముట్టిన అసమంజసాల్ని న్యాయం, అన్యాయాలను, కష్టసుఖాలను, ఆనంద విషాదాలనూ, అనురాగ ద్వేషాలను, ఆశలనూ, ఆరాటాలను అంతేకాక వివిధ రకాలుగా అలరించే ప్రకృతి సౌందర్యాన్ని చూస్తున్నట్లు, ఒక మధురమైన అనుభూతి కల్గుతుంది. అందుకే శ్రమైక జీవన సౌందర్యం ఆమెది.

ఆధార గ్రంథాలు :

1. జానపద గేయసాహిత్యము - డా॥ బిరుదురాజు రామరాజు.
2. జానపదగేయాలు - విద్వాన్ దస్తగిరి.
3. తెలుగు వెలుగు - మాసపత్రిక - 2017.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భర్తృహరి సుభాషితాలు – కార్యసాధన

(THE WAY OF ACHIEVEMENT)

– డా॥. గరికపాటి తిరిబాబు, లెక్చరర్, తెలుగుశాఖ, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, రావులపాలెం, తూర్పుగోదావరి.

ఈ భూమ్మీద కోట్లమంది పుడుతున్నారు, చస్తున్నారు. పుట్టలో చెదపురుగులు మాదిరి. మానవులుగా పుట్టి నందుకు తమ జీవితాలను సార్థకం చేసుకొనేవారు అతి తక్కువ మంది. దీనికి కారణం ఏ లక్ష్యంలేని జీవన గమనం. లక్ష్యం ఉన్నా కృషిలేకపోవటం. సమాజంలో చదువులేని వారుకూడా తమ జీవితంలో అనేక విషయాల్లో సార్థకత పొందుతారు. లక్ష్యసాధనలు అనేవి వ్యక్తిగతం, సమాజగతం అది రెండు విధాలుగా ఉంటాయి. చదువు కున్న వారి లక్ష్యసాధనలు ఎక్కువగా సమాజగతమై ఉంటాయి. అందువల్లనే అక్షరాస్యత ఎంత ఎక్కువగా ఉంటే సమాజం అంత అభివృద్ధి చెందుతుంది. విద్యావేత్తల ద్వారానే Innovations జరుగుతాయి. విద్య ద్వారా మనిషిలో అన్వేషణా జిజ్ఞాస ప్రారభమవుతుంది. అందువల్ల మానవులు విద్యనభ్యసించటం సమాజానికి చాలా అవసరం.

ఆధునిక సమాజంలో విద్యనభ్యసించే విద్యార్థులలో సింహభాగం విద్యార్థులకు ఎలాంటి లక్ష్యాలు లేనివారు న్నారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థుల్లో కూడా ఎలాంటి లక్ష్యాలు లేకపోవటం సోచనీయం. ఇది చాలా బాధాకర మైన విషయంగా సమాజం భావించాలి. గమ్యంలేని సముద్ర ప్రయాణంలా-నేటి విద్యార్థుల విద్యా గమనం ఉంది. ఇలాంటి విద్యార్థులవల్ల సమాజానికి నష్టమే కాని లాభం లేదు. ఇది తల్లిదండ్రుల అజ్ఞానమా? విద్యార్థుల నిర్లక్ష్యమా? లేక ఉపాధ్యాయుల చేతగాని తనమా? అని ఆలోచన చేయాలి. డిగ్రీ చదివిన విద్యార్థులు యూని వర్శిటీ విద్యనభ్యసించె సంకల్పం లేకపోతే పరిశోధనాభి వృద్ధి కుంటుపడుతుంది. పరిశోధనలతోనే కదా ప్రగతి సాధన చేకూరేది. అందువల్ల ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండేవిధంగా, ఒక స్థిరమైన 'Goal' ని వారి మనస్సులో నాటుకొనే విధంగా, స్కూల్ వయస్సులోనే చెయ్యాల్సిన బాధ్యత గురువులపైన ఉంది.

కార్యసాధన గురించి భర్తృహరి సుభాషితాల్లో అనేక పద్యాలున్నాయి. ఇలాంటి పద్యాల్ని చిన్న వయస్సులోనే విద్యార్థుల మనస్సుల్లో చొప్పించాలి.

"ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారు బూసెజ్జపై,
నొకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్ట శాల్యోదనం,
బొకచో బొంత ధరించు, నొక్కొకతరిన్ యోగ్యాం బరశ్రేణి, లె
క్కకు రానీయడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్"

భావం :

కార్య సాధకుడు అవసరమైతే కొన్నిసార్లు నేలమీద పడుకుంటాడు. తనకు లభిస్తే పూల పాన్పుమీద శయనిస్తాడు. దొరికితే పంచభక్ష్య పదార్థాలను భుజిస్తాడు, దొరక్కపోతే కందమూలాలతో ఆకలి తీర్చుకుంటాడు. లభిస్తే పట్టువస్త్రాలు ధరిస్తాడు లేకుంటే గోనెపట్టాలు చుత్తుకుంటాడు. కష్టాలైనా సుఖాలైనా లెక్కచేయకుండా ముందుకు సాగుతాడు.

ఒక లక్ష్యాన్ని సాధించాలనుకునే వ్యక్తికి కష్టసుఖాల బేరిజు ఉండదు. తన ఆలోచన, దృష్టి అంతా గమ్యం మీదనే ఉంటుంది. ఏ లక్ష్యం లేకపోయినా ప్రతి మనిషి జీవితంలో కొంతకాలం సుఖాలు, కొంతకాలం కష్టాలు, కొన్నిసార్లు ఆనందం, కొన్నిసార్లు దుఃఖం సహజం.

ఇలాంటి జీవన ప్రయాణంలో ఃశ్రీఃశ్రీఃఉన్న వ్యక్తి దాన్ని సాధించే క్రమంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా, వాటిని లెక్కచెయ్యకూడదు. కార్యసాధనపైనే ధ్యాస ఉండాలి. విద్యార్థి 'Goal' అనేది సమాజగతం కావున వ్యక్తిగత ఒడుదుడుకులను విస్మరించాలి.

"ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజింతురురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్న నిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థములుజ్ఝగింపరు సుమీ, ప్రజ్ఞానిధుల్ గావునన్.

భావం :

ఏదైనా పనిచేయాలంటే, ఏ నష్టం వస్తుందో అనే తలంపుతో ఏ పనినీ తలపెట్టరు. అలాంటివారు అధములు, ఒక పనిని ప్రారంభించి చేస్తూ ఉన్నపుడు, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటికి భయపడి, ఆ పనిని మధ్యలోనే వదిలివేస్తారు. అలాంటివారు మధ్యరకం మనుషులు. ఏదైనా ఒక పనిని చేస్తున్నపుడు ఎన్ని కష్టాలు, నష్టాలు, ప్రమాదాలు సంభవించినా! వాటిని లెక్కచేయకుండా, మొక్కవోని ధైర్యంతో పట్టుదలతో ఆపనిని పూర్తిచేసి, విజయం సాధిస్తారు. అలాంటివారు ధీరులు, ఉత్తములుగా సమాజంలో గుర్తింపబడతారు.

మనిషికి ఒక లక్ష్యం ఉన్నపుడు, దానిని ప్రారంభించే సమయంలోకాని, నిర్వహణా కాలంలో కాని, అన్యాలోచనలు ఉండకూడదు. 'Positive Thinking' అనేది ఉండాలి. మంచి జరిగినా చెడు జరిగినా అంతా మనమంచికే అని గ్రహించాలి. కార్యసాధకుడు ఎప్పుడు ధైర్యాన్ని కోల్పోకూడదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మధ్యలో ఆపకూడదు. అధమ, మధ్యమ స్థితులను మనిషి నుండి విద్య దూరం చేస్తుంది. ఉత్తమ స్థితిలో మనిషిని నిలబెట్టేది చదువు మాత్రమే. ఉత్తమత్వం పుట్టుకలో ఉండదు. మనం సాధించే పనుల్లో ఉత్తమత్వం ఉట్టిపడుతుంది.

"కందుకమువోలె సుజనుడు
గ్రిందంబడి, మగుడమీదికిన్నెగయు, జుమీ
మందుడు మృత్పిండమువలె
గ్రిందంబడి, యడగియుండు గృపణత్వమునన్."

భావం :

సమర్థుడు, కార్యసాధకుడు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటాడు. ఎలాగునంటే! క్రిందపడిన బంతి అదే వేగంతో పైకిలేచిన చందాన. అసమర్థుడు ఒక్క దెబ్బకే చతికిలపడతాడు. అది ఏవిధంగా అంటే! మట్టిముద్ద క్రిందకేసి వేగంగా కొడితే అది నేలపై అతుక్కుపోతుంది. మరలా పైకిలేవదు. ఆ విధంగా అసమర్థుడు ఉంటాడు.

విద్యార్థి ఎప్పుడూ కూడా బంతిలా ఉండాలి. అపజయాల్ని లెక్కచేయకూడదు. "Every failure is the stepping stone of the victory" ప్రతి అపజయాన్ని కార్యసాధనకు ఒక్కొక్క మెట్టుగా మలచుకున్నవాడు తప్పనిసరిగా విజయాన్ని వరిస్తాడు. విద్యార్థి లక్ష్యాన్ని చేరుకోవడానికి కావలసింది "సాధన". జన్మ సార్థకం చేసుకోవటానికి పేదరికం అడ్డుకాదు. ఎంతోమంది శాస్త్రవేత్తలు పేదరికంలో పుట్టినవారే. రెండు కళ్ళుపోయిన "లూయిస్ బ్రెయిలీ" బ్రెయిలి లిపిని కనుగొని కొన్ని లక్షల మంది గుడ్డివారికి చదువుకొనే అవకాశం కల్పించి ఉద్యోగాలు తెచ్చుకునే అదృష్టాన్ని కల్పించాడు. ఆత్మ స్థైర్యంతో జీవించే మార్గాన్ని కలిగించాడు. డిగ్రీవరకు వచ్చిన చాలామంది విద్యార్థులు ఒక 'Goal' లేకుండా, అభివృద్ధి లేకుండా ఉన్నారు. మేము పేదవాళ్ళం, మా తల్లిదండ్రులు చదివించటంలేదు, ఏం చదవాలో తెలియటం లేదు అనే సమాధానాలు చెబుతున్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు కూడా పేదవారే. తను లండన్‌లో చదువుకుంటున్నప్పుడు తన భార్యా పేదరికంవల్ల ఎన్నోకష్టాలు

అనుభవించింది. డబ్బులు లేకపోవడంవల్ల అనారోగ్యంతో పిల్లల మరణాలను చవిచూడవలసి వచ్చింది. అయినా అంబేడ్కర్ గారు వెనుతిరిగి ఇండియాకి రాలేదు. తన లక్ష్యాన్ని చేరేవరకు చదువుకున్నారు. ప్రపంచ మేధావి అయ్యారు "THE SIMBLE OF KNOWLEDGE" గా గుర్తింపు పొందారు. కొన్ని కోట్లమంది ప్రజలకు చదువు కొనే అవకాశం కల్పించి, మూడు పూటలా అన్నం తినే భాగ్యాన్ని ప్రసాదించాడు. "కార్యసాధన" వల్ల పదిమంది ప్రజలకు, సమాజానికి వెలుగు నివ్వవచ్చు. సమాజం మొత్తం అనేకమంది లక్ష్య సాధకుల ఫలితాన్ని ఆనందంగా అనుభవిస్తుంది. కావున కళ్ళు లేకపోవటం, కాళ్ళుచేతులు లేకపోవటం, ధనం లేకపోవటం, తల్లిదండ్రులు చదివించకపోవటం, పరిస్థితులు సహకరించకపోవటం అనే సాకులతో విద్యార్థులు తమ జీవితాలను చీకటి కోరల్లోకి చేజార్చుకోకూడదు. చదువు చాలించమన్న తల్లిదండ్రులను ఎదిరించండి. చిన్నప్పటి నుండి ఎన్నో విషయాల్లో తల్లిదండ్రులను ధిక్కరించి చెడ్డపనులు చేసిన సందర్భాలు ప్రతిఒక్కరి జీవితంలో అనేకం ఉంటాయి. కాని చదువుకొని, ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే క్రమంలో తల్లిదండ్రులను ధిక్కరించినా పరవాలేదు. కాబట్టి ప్రతి విద్యార్థి గొప్ప 'Goal'ని ఏర్పాటు చేసుకోవాలి. "Always aim ia High, Low aim is Crime", అంటారు. విద్యార్థులందరూ "లక్ష్యసాధకులై" ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం.

ఆధార గ్రంథం :

భర్తృహరి - సుభాషితాలు - ఏనుగు.లక్ష్మణకవి. (సంకలన గ్రంథం APIIIT)

డా॥ ఉంటేల. మాలకొండారెడ్డి

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నిజామాబాదు జిల్లా కవుల సాహిత్య కృషి

- మేకల రామస్వామి, తెలుగు పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఉస్మానియావిశ్వవిద్యాలయం, హైదరాబాదు.

అనాదిగా విలక్షణమైన సామాజిక సంప్రదాయాలకు సంస్కృతికి నెలవైన తెలంగాణలో అమూల్యమైన సాహిత్య సంపదకు ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగిన ప్రాంతం నిజామాబాదు జిల్లా. ప్రస్తుతం కామారెడ్డి, నిజామాబాదు అనే కొత్త జిల్లాలుగా కొనసాగుతున్న ఈ ఉమ్మడి నిజామాబాదు జిల్లాకు ఇందూరు, ఇంద్రపురం అనే ప్రాచీన నామవ్యవహారం ఉంది. ఎన్నోఏళ్ళుగా హిందూ, ముస్లిం రాజవంశాల పాలనలో అంతర్భాగమై ఉన్నందున ఈ జిల్లా సామాజికంగా, చారిత్రకంగా ఎన్నో మార్పులను పొందింది. అందువల్ల ఇక్కడి ప్రజల జీవనవిధానం, సంస్కృతి, భాషా, ఆచారవ్యవహారాలు మొదలగు అనేకాంశాలు ప్రత్యేకంగా కన్పిస్తాయి. ఈ జిల్లా కవుల రచనల్లోనూ, కావ్యాలలోనూ అవి ప్రతిఫలించాయి. ముస్లిం పాలకుల ప్రభావం చేత నిజామాబాదు జిల్లాలో తెలుగు భాషా సాహిత్యాలు అణచివేతకు గురైనప్పటికీ, అక్కడక్కడ తెలుగు సాహిత్య కృషి జరుగుతూనే వచ్చింది. స్వాతంత్ర్యానంతరం ఇక్కడి కవులకు లభించిన స్వేచ్ఛ కారణంగా, విస్తృతమైన సాహిత్యం రావడం మొదలైంది. క్రమేపీ సాహిత్యంలో కవులు, ఉద్ధండులైన మహాకవులు వారునచ్చిన, మెచ్చిన, నమ్మిన, సాహిత్య సంప్రదాయాలను ప్రభావవంతంగా నిలుపగలిగినారు. కొందరుకవులు ఉన్నసంప్రదాయాలకు అనుగుణంగా రచనలు చేస్తే, కొందరు కవులు వారి రచనల్లో ప్రయోగాలు చేశారు. తదనంతరకవులు వారి అభీష్టం మేరకు ఆయా కవిత్వ సంప్రదాయాల్లో, ధోరణుల్లో ప్రయాణించారు.

కన్నడభాషలో ఆదికవియైన పంపకవి, భారత రచనలో నన్నయకు సహాయపడిన నారాయణభట్టు, సామాజిక జీవనాన్ని చిత్రిక పట్టిన కథాకావ్యం సింహాసనద్వాత్రింశికను రాసిన కొరవిగోపరాజు, ఇతని తాత రామాయణ కావ్యం రచించి, తొలిసారిగా తెలుగు సాహిత్యంలోనే ఆంధ్ర కవితాపితామహుడని బిరుదు పొందిన కొఱవిసత్తెనారన వంటివారు ఈజిల్లా ప్రాచీనకవులే. తెలుగు సాహిత్యంలో క్షీణయుగపు కాలానికి చెందిన దోమకొండ సంస్థానపు కవులు స్వయానా రాజకవులు, వారి ఆశ్రయం పొందిన ఆస్థానకవులు, జిల్లాలో తెలుగుసాహిత్యంను కాపాడినారు. దోమకొండ సంస్థానపు కవుల రచనలు ముఖ్యంగా పురాణ ప్రక్రియలో పట్టమెట్టసోమనాథుడి రచనలైన సూత సంహిత, బహ్వృత్తరఖండాలు. స్వయానరాజకవి కామినేని మల్లారెడ్డి రచనలైన శివధర్మోత్తరం, పద్మపురాణాలు. ప్రబంధపక్రియలో కామినేనిమల్లారెడ్డి రచన షట్చక్రవర్తిచరిత్ర, రాపాకలక్ష్మీపతికవి రచనలైన శ్రీకృష్ణవిలాసం, భద్రాయురభ్యుదయంలు సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించబడ్డాయి. ఆధునిక కాలంలో వెలువడిన సంస్థాన లఘుకావ్యాల్లో ఆదిపూడి ప్రభాకరరావు రచించిన ఉమాపత్యభ్యుదయం కామినేని వంశచరిత్రను తెలిపే ఏకాశ్వాస పద్యగ్రంథం. చివుకుల వేంకటాచలశాస్త్రి రచించిన రావేశ్వరవిలాసం, పెద్దమందడి వేంకటకృష్ణకవి రచించిన రాణిరాజవ్వ గారి జీవితచరిత్ర సంగ్రాహం అనే గ్రంథాలను రచింపజేసి, ముద్రింపజేసి, తెలుగుసాహిత్యానికి అందించిన దోమకొండ సంస్థానాధీశుల సాహిత్యసేవ సర్వదాస్మరనీయం.

నిజామాబాదుజిల్లా ఆధునిక సాహిత్య నేపథ్యం:

నిజామాబాదు జిల్లాలో ఆధునికకాలంలో జిల్లా కవులకు లభించిన స్వేచ్ఛ, అవకాశాల కారణంగా సాహిత్యం అధికంగా వెలువడింది. సాహిత్యం అన్నిరకాల ప్రక్రియలతోనూ, కవిత్వోద్యమ ధోరణులతోనూ, సుసంపన్నమైంది. ఈక్రమంలో జిల్లా కవులు పద్య, గేయ,

వచన కవితారూపాల్లో ప్రక్రియా వైవిధ్యాలతో పాటు అభివృద్ధిని, నవ్యతను ఆకాంక్షిస్తూ, సమకాలీన సమస్యలను ప్రతిబింబింపజేస్తూ, భాషలో సరళత్వంను సాధించారు. జిల్లాలోని వివిధ సాహితీ సంస్థలు, పత్రికల ద్వారా ఈ జిల్లాకవులు చేసిన సాహిత్యకృషి తెలుగు సాహిత్య పరిపుష్టికి కూడా ఎంతగానో ఉపయోగ పడిందనుటలో అతిశయోక్తిలేదు.

ఆధునికకాలంలో 19వశతాబ్ది చివరి నుండే జిల్లాలో చెదురు ముదురుగా సంప్రదాయ సాహిత్యం రావడం కన్పిస్తుంది. నిజాం పరిపాలన అంతమై, స్వాతంత్ర్య భారతంలో విలీనమైనప్పటి నుండి ఇక్కడి ప్రజలకు గల్గిన స్వేచ్ఛ వలన జిల్లాలో అధికంగా తెలుగుసాహిత్యం రావడం మొదలైంది. తెలుగు సాహిత్య పత్రికలు, సాహిత్య సంస్థలు జిల్లాలో ఏర్పడినవి. క్రమంగా తెలుగు సాహిత్యంలో వస్తున్న మార్పుల్ని ఇక్కడి కవులు, కళాకారులు అందుకున్నారు. తెలుగుపద్యకవిత్వంపై తిరుగుబాటుగా వచ్చిన వచనకవిత్వం ప్రీవర్సు, ఆధునిక కవిత్వంలో తిరగబాట్లుగా వచ్చిన కవిత్వధోరణుల్ని అందుకొని జిల్లాకవులు ప్రతిభావంతంగా కవిత్వాన్ని రాశారు. వచనకవిత్వంలో వస్తున్న రూపవైవిధ్యాలను కూడా అందిపుచ్చుకొని, మేటిరచనలు చేశారు. భాషలోనూ, వస్తువులోను, శైలిలోను జిల్లాకవులు తమ ప్రత్యేకతను నిల్పుకున్నారు.

ప్రాచీనకాలంలో జిల్లాలో సాహిత్యం సంస్థానాల జమీందార్ల పోషణలో కొనసాగింది. దోమకొండ, బోధన్, భీంగల్,సంస్థానాల్లో చెప్పుకోదగ్గ తెలుగుసాహిత్య కృషి జరిగింది. అయితే జమీందారులను కీర్తించే, మెప్పించే సంస్కృతితో ఈసాహిత్యం వెలువడింది. ప్రజాజీవితాన్ని ప్రతిబింబించే ప్రజాసాహిత్యం వీటిలో పరిమితంగానే కనిపిస్తుంది. ప్రజాసంస్కృతి సాహిత్యం లిఖితరూపంలో కంటే, ఆశుకళా రూపాల్లోనే ఎక్కువగా వెలువడింది. వీధినాటకాలు, చిరుతల బాగోతాలు, హరికథలు, చిందు ఆటలు, ఒగ్గుకథలు, శారదకారుల వంటి కళారూపాలు, ప్రక్రియలు జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో పరిమళించాయి. మౌఖిక ప్రచారంతో విస్తరించాయి. ఇటువంటి ప్రజాసాహిత్యం చాలా వరకు గ్రంథస్తం కాలేదు. లభిస్తున్న ఆధారాల మేరకు విజ్ఞానసర్వస్వం అనదగిన సింహాసన ద్వాత్రింశిక అనే 12ఆశ్వాసాల కథాకావ్యంను రచించిన కొఱవిగోపరాజును జిల్లాలో ఆదికవిగా చెప్పవచ్చును. జిల్లాలో మధ్యయుగకాలంలో దోమకొండ సంస్థానం తెలుగు సాహిత్యకృషిలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది

నిజామాబాదు జిల్లా రచయితలే కాకుండా జిల్లా జైలులో ఖైదుచేయబడిన దాశరథి, వట్టికోట ఆళ్వారుస్వామి వంటి కవులు,రచయితలు నిజామాబాదు జిల్లాను ఇతివృత్తంగా తీసుకుని ఆళ్వారుస్వామి 'ప్రజల మనిషి', 'గంగు' అనే నవలలు రాశారు. నైజాం నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ దాశరథికృష్ణమాచార్యులు జైలుగోడల మీద రాసిన "ఓనైజాముపిశాచమా కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటిరత్నాలవీణ" అని ధిక్కార స్వరాన్ని ప్రభావవంతంగా 'అగ్నిధార'గా వినిపించాడు. కిషన్చందర్ 'జైత్రయాత్రా' నవలను ఈ జిల్లా నేపథ్యంగా రాశాడు. నిజామాబాదు జిల్లా మీద 1955కుపూర్వం అభ్యుదయ సాహిత్య ప్రభావం దాదాపు లేదని చెప్పవచ్చును. 1955తరువాత అభ్యుదయ సాహిత్యోద్యమంలో తలెత్తిన సంస్కరణవాద సాహిత్య పరిణామాలు ఇక్కడి రచయితల మీద ప్రభావం కలిగించాయి. అప్పటి వరకు జిల్లాలో ఉన్న సాహిత్యం ప్రధానంగా సాంప్రదాయిక సాహిత్యమే. అది కూడా ఒక ఉద్యమంగా కానీ, వ్యవస్థీకృతంగాకానీ లేదు. సంస్కరణవాద ధోరణుల ప్రభావం ఇక్కడి రచయితల మీద గణనీయంగా పడింది. తత్ఫలితంగా జిల్లాలో 1960లో ఏర్పడిన ఇందూరుభారతి మొదలుకొని అనేక సాహిత్య సంస్థలు సంస్థాగతంగా ఏర్పడి, వివిధ భావజాలాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా సాహిత్యాన్ని, కవిత్వాన్ని జిల్లాకవులు, రచయితలు

వెలువరించసాగారు. 1960లో కుందుర్తిఆంజనేయులు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఫ్రీవర్స్ఫుంట్ సంస్థ స్థాపనతో వచనకవిత్వం ఉద్యమరూపం తీసుకుంది. దాని ప్రభావం నిజామాబాదుజిల్లా సాహిత్యం మీదపడి, జిల్లాలో వచన కవిత్వం అధికంగా వెలువడడం ప్రారంభమైంది. నాటికి నిజామాబాదు జిల్లాలో ఆధునిక సాహిత్య వాతావరణం చెప్పుకోదగినంతగా లేదని చెప్పవచ్చును. దీనికి భౌతిక పరిస్థితులే కారణం. చారిత్రక కారణాల రీత్యా నిజామాబాదు జిల్లాలో ఉర్దూభాషా ప్రభావం ఎక్కువ. తెలుగు భాషకు ప్రోత్సాహం లభించలేదు

నిజామాబాదు జిల్లాబీ సాహిత్య సంస్థల కృషి :

జిల్లాలో 1960 దశకం వరకు జిల్లాలో చోటు చేసుకున్న సాంఘిక, సామాజిక మార్పులకు అనుగుణంగా, జిల్లా వాసులు కూడా చైతన్యవంతులైనారు. నైజాం విమోచన ఉద్యమం తర్వాత లభించిన స్వేచ్ఛ కారణంగా, చెదురు మదురుగా కవిత్వం వెలువరిస్తున్న కవులందరూ సంఘటితమై, సంస్థలుగా ఏర్పడి, బహుముఖీనమైన, కవిత్వ వస్తువులతో రచనలు చేశారు. క్రమంగా కవులలో చోటుచేసుకున్న విభిన్న అభిప్రాయాలు, సిద్ధాంతాల కారణంగా, వారి లక్ష్యాలకు అనుగుణంగా కొత్త సంస్థలు స్థాపించుకుని, సమాజ చైతన్యానికి కృషి చేశారు. కొన్ని సంస్థలు కళా ప్రదర్శనలకు ఉద్దేశించినవి అయితే, కొన్ని సంస్థలు రచనలకు ప్రాధాన్యతనిస్తూ కొనసాగినవి. కొన్ని సంస్థలు పద్యానికి పట్టం కడితే, మరికొన్ని వచన కవిత్వంతో ముందుకు సాగుతున్నాయి. ఒక్కొక్క సంస్థ లక్ష్యాలు, ఉద్దేశాలు, వేరువేరుగా ఉన్నప్పటికీ, జిల్లా సాహిత్యాన్ని సుసంపన్నం చేయడంలో, సాహిత్య సంస్థల కృషి గణనీయమైనది. జిల్లాలో అంతకంతకు సాహిత్య సంస్థల సంఖ్య, కవుల సంఖ్య పెరుగుతూనే వస్తుంది. జిల్లాలో సాహిత్య సంస్థలు ప్రారంభమైన తర్వాత, సాహిత్య వికాసం వ్యవస్థీకృతంగా జరిగింది. సాహిత్య ప్రసంగాలు, సాహిత్యచర్చలు, కవిసమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువకవులను కలం పట్టేలా స్ఫూర్తినింపాయి.

హైదరాబాదు విమోచన ఉద్యమం తర్వాత తెలంగాణలో రాష్ట్ర స్థాయిలో పని చేసిన సాహిత్య సంస్థ "తెలంగాణ రచయితల సంఘం". దాశరథి, బిరుదురాజు రామరాజు, కాళోజీ, డా.సి.నారాయణరెడ్డి వంటి ఉద్దండులు నడిపినారు. దీనికి అనుబంధంగా నిజామాబాదు శాఖ ఏర్పడి, ఈ సంస్థ కార్యక్రమాలను మారుమూల గ్రామాల్లోకి కూడా విస్తరింపజేశారు. కామారెడ్డి పక్కన గల రామారెడ్డి వంటి గ్రామాల్లో కవిసమ్మేళనాలు, సాహిత్య ప్రసంగాలు నిర్వహించారు. ఛందోబద్ధమైన సంప్రదాయ పద్యకవిత్వం రాసే కవులు 1968లో "నిజామాబాదు జిల్లా తెలుగు రచయితల సంఘం"ను ఏర్పాటు చేశారు. సంప్రదాయ కవిత్వం పై అభిమానం గల కవి పండితులు దీనిలో సభ్యులు అయినారు. దీనిని నంబి శ్రీధర్ రావు, కందాళై లక్ష్మీనరసింహాచార్యులు, మహాదేవ శ్రీనివాసరావు వంటి ప్రముఖ కవులు నిర్వహించారు.

1969లో ఆవిర్భవించిన "ఇందూరు భారతి" కుందుర్తి ప్రారంభించిన " ఫ్రీవర్స్ ఫ్రంట్" సంస్థ ప్రేరణగా, ఛందో, అలంకార పద్యాన్ని పండితులకే వదిలివేసి, వచన కవిత్వానికి స్వాగతం పలుకుతూ, జిల్లా ఆధునిక సాహిత్యచరిత్రలో ప్రక్రియా పరమైన ముందడుగు వేసిన సంస్థ 'ఇందూరుభారతి'. మధ్యతరగతి రచయితల సాహితీ వ్యాసంగానికి ప్రోత్సాహం అందిస్తూ, ఆధునిక సాహిత్య ధోరణుల్లో అభ్యుదయ కవిత్వానికి, వచన కవిత్వానికి వేదికగా నిలిచి, సాహిత్యసేవ చేసింది. ఇందూరుభారతిలో క్రియశీలకంగా పనిచేసిన సైబపరంధాములు, ఏ.సూర్య ప్రకాశ్, బద్దురి నరసింహం, వీరభద్రాచారి, బొజ్జాతారకం, వి.పి.చందన్ రావు, కందాళై రాఘవాచార్య మొదలైనవారు ముఖ్యులు. జిల్లాలో యువకవులను ప్రోత్సహించి, కవిత్వం రాయించి, సంకలనాలుగా ప్రచురించింది. 1970లో ఇందూరుభారతి ప్రథమ వార్షిక సంచిక

'నగ్నచిత్రాలు'. 1971లో చౌరస్తా, 1973లో''వెలుగులోకి'' 1974లో బైసరామదాసు & బెడద రాజేశ్వర రావు జంటగా రచించిన ''రేపు'' 1987 లో త్రివేణి, వంటి కవితా సంకలనాలతో పాటు, వివిధ కవుల కవితా సంపుటాలుబీ తాళ్ళ లక్ష్మీనారాయణ గౌడ్ ''గంగి పాటలు''(1970), సూర్యప్రకాశ్ ''సంస్పందన''(1971) నగరంనీడలు,(1974), ''అలలకు ఓటమి లేదు''(1987), పంచరెడ్డి లక్ష్మణ్,'' ఇసిత్రం'' (1973), డి.వి.నుబ్బారావు'' వర్తమానం'' (1977), తొలకరి (1981), సైబ ''పదచిత్రాలు'' (1982), మెండా ప్రభాకర్ రావు ''బాలసాహిత్యం'' (1982), ఏ.ఎస్.పోశెట్టి ''విప్లవం వర్ధిల్లాలి''(1986), శోభనాథ్ సింగ్ ''మానసవీణ''(1987) మొదలగునవి ఇందూరు భారతి వేదిక నుండి ప్రచురించారు. 1990 దశకం తర్వాత మందగించిన ఇందూరు భారతి కార్యకలాపాలను, తిరిగి 2010 నుండి ఏ.సూర్యప్రకాశ్, మేక రామస్వామి వంటి ఔత్సాహికులు కొనసాగిస్తున్నారు.

ఇందూరు భారతి అభ్యుదయ రచయితల సంఘం భావజాలం వైపునకు మొగ్గడంతో, విప్లవ రచయితల సంఘం భావజాలంతో ఏకీభవించిన యువకవులు స్వేచ్ఛగా విప్లవ భావాలను వ్యక్తపరచడానికి, సాహిత్య ఉద్యమాన్ని నూతన దశకు తీసుకుపోవడానికి ప్రత్యేక వేదిక అవసరమైంది. తత్ఫలితంగా 1972లో ''చేతనా సాహితీ''. ఆవిర్భవించింది. 1971జనవరిలో అర్సపల్లి నుండి అభ్యుదయ విద్యార్థి సంఘం, వెలుగు సంచికను మొదట రాత పత్రికగా వెలువరించింది. రెండవది 'సైక్లోస్టైల్'గా, ఆ తర్వాత సంచికలను ప్రింటింగ్ రూపంలో వెలువరించారు. ''చేతనాసాహితీ'' ప్రారంభ సభలో విప్లవకవి వరవరరావు చేతులమీదుగా ఈ వెలుగు పత్రిక బాధ్యతను అభ్యుదయ విద్యార్థి సంఘం నుండి 'చేతనాసాహితీ' స్వీకరించింది. 'చేతనాసాహితీ'సంస్థ ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, సంఘాల వేదికల మీద ప్రగతిశీల సాహిత్యాన్ని అందించింది. రచయితలపై దాడులను, కుట్ర కేసులను, ఎత్తివేయాలని గోడలపై నినాదాలు రాశారు. 1973లో మే డే ఉత్సవాలు నిర్వహించారు. 'వెలుగు', 'ఎరుపు' అనే రాజకీయ పరిభాష పదాలను తెలియజేస్తూ''వెలుగు'' వ్యాససంపుటిని వెలువరించారు. విరసంలో సిద్ధాంతపరమైన చర్చలకు 'వెలుగు' తాత్విక ప్రాతిపదికలు చేకూర్చింది. జిల్లాలో ప్రగతివాద, విప్లవసాహిత్యం, విప్లవ భావజాలం, విస్తరించడానికి కృషిచేసిన చేతన సాహితీ 1975 వరకు చురుకుగా కొనసాగినప్పటికీ, ఎమర్జెన్సీసందర్భంలో పూర్తిగా మూత పడింది. జిల్లా ఆధునిక సాహిత్యంలో సామాజిక స్పృహ అవసరాన్ని నొక్కి చెప్పి, ప్రభావితం చేసిన వెలుగు రచయితలు, రచనా రంగంలో కొత్త చైతన్యాన్ని కలిగించారు. ప్రజాసమస్యల పరిష్కార మార్గంను చూపారు. ప్రజల పక్షం వహించేలా రచయితల ఆలోచనను పెంచేందుకు కృషి చేశారు. కె.ఎన్. రావు, కిరణ్ బాబు, సి.హెచ్. మధు, శంకర్, మొదలగువారు ఈ సంస్థలో ప్రముఖంగా పనిచేశారు.

ఇందూరు భారతికి అనుబంధంగా ఏర్పడిన కామారెడ్డి శాఖ, సంప్రదాయ వాదులకు, నవకవులకు వేదికగా మారింది. ఈ సంస్థ నిర్వహించిన రెండవ సమావేశంలోనే, 'వెలుగు' ప్రభావంతో, అభ్యుదయ, విప్లవ భావాలు గల కొందరు కవులు 1973లో ఆదర్శ కళాసమితి (ఆకస)గా స్వతంత్రతను ప్రకటించుకొన్నారు. యువకులలో నిద్రాణమైన సృజనాత్మకశక్తిని వెలికితీయడమే ఆశయంగా ప్రకటించుకున్న ఆకాస. తొలి సంవత్సరమే ''కొత్త మలుపు'' తర్వాత ''కదిలిరా'' అనే కవితా సంకలనాలను ప్రకటించింది. 1976-77 కాలంలో ''తరణి'' అనే లిఖిత సాహిత్య మాస పత్రికను వెలువరించింది. ఆకాస.కార్యక్రమాల్లో పాల్గొని వరవరరావు, జ్వాలాముఖి, శివారెడ్డి, దాశరధి రంగాచార్య, అజంతా వంటి ప్రముఖులు ప్రసంగించారు. ఎమర్జెన్సీ కారణంగా మందగించిన ఈ సంస్థ, రెండో తరాన్ని తయారు చేసుకోకపోవడం వల్ల పూర్తిగా తెరమరుగైంది. భారతీయ సంస్కృతీ, సంప్రదాయాల పట్ల, సాహిత్యాల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించి,

భారతీయత-జాతీయత భావాలను, దేశభక్తిని, పెంపొందించాలనే లక్ష్యంతో కామారెడ్డిలో 1974 ఆగస్టులో "హితసాహితీ సంస్థ" స్థాపించబడింది. పద్య ప్రక్రియ రచనలకు ప్రాధాన్యతనిచ్చే ఈ కవులు "కవితా స్రవంతి", "కవితాఝరి" సంకలనాలను ప్రకటించారు. "సాహితీ స్రవంతి" అనే లిఖిత పత్రికను నడిపారు. కసిరెడ్డి వెంకట రెడ్డి, గుండి వెంకటాచార్యులు, రంగనాథ వాచస్పతి, అయాచితం నటేశ్వరశర్మ, తిగుళ్ల వేంకటేశ్వర శర్మ, మేడవరం అనంత కుమార్ శర్మ, వంటి కవి పండితులు ముఖ్య పాత్ర పోషించారు.

నిజామాబాదు జిల్లాలో విప్లవ సాహిత్యానికి "వెలుగు" పునాది వేసింది. దీని ప్రభావంతో "ఇందూర్ భారతి"లోని ప్రగతిశీల భావాలు గల యువకులకు, అందులోని ఛాందస, భావ వాదులకు గల భావాల మధ్య ఘర్షణలు మొదలై, అభ్యుదయ హేతువాద దృక్పథం గల రచయితలు ఇందూరు భారతిని వదిలిపెట్టి 1975లో "ప్రజా సాహితి"గా నిర్మాణం అయినారు. ఇది 'చేతనా సాహితీ' వదిలి వెళ్లిన కర్తవ్యాన్ని నెరవేర్చింది. ప్రజాసాహితి రచయితలు వర్ధమాన యువకవులకు ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని, స్ఫూర్తిని కలిగిస్తూ, జిల్లా సాహితీ గుండెల్లో దీపాన్ని వెలిగించిచారు. సలంద్ర "వేడిగాలి", "చావు గీతం", మద్దిబోయిన పార్థసారథి "లోచన", మామిళ్ళపల్లి కృష్ణమూర్తి ''పన్నీరులో కన్నీరు'', ఎం.రాములు "కాలంకదలికలు", మొదలగునవి ప్రజాసాహితి వేదికగా వెలువడినవి. వీరు సాహితీ రంగంలో కృషి చేసినప్పటికీ, ప్రజాజీవనంలోకి చొచ్చుకొనిపోయి పని చేయలేక పోవడం వల్ల స్తబ్దతకు లోనయ్యింది. సాహిత్యాన్ని ఒక కుదుపు కుదిపి చారిత్రక దిశను పూర్తిగా మార్చిన ప్రగతిశీల దృక్పథం వైపు ప్రయాణించిన విరసం ప్రభావం నిజామాబాదు జిల్లా మీద కూడా పడింది. శ్రీ .శ్రీ. అధ్యక్షుడిగా 1970 లోఏర్పడ్డ రాష్ట్ర విప్లవ సంస్థకు అనుబంధంగా నిజామాబాదు జిల్లా శాఖ ఏర్పడింది. కానీ అణచివేతల కారణంగా, సంస్థ కార్యక్రమాలను ఎక్కువమంది రహస్యం గానే నిర్వహించారు. జిల్లా స్థానికుల కంటే, స్థానికేతరులే ఈ సంస్థలో ఎక్కువగా కృషి చేశారు. సాగర్, రవీందర్ రెడ్డి, సిహెచ్.మధు, మొదలగు వారు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తరువాత కాలంలో విరసం భావజాలంతో, ప్రభావంతో మిగతా కవులు కవిత్వాన్ని వెలువరించారు.

'హితసాహితీ' సంస్థ ఉధృతి తగ్గిపోయిన తర్వాత అవే లక్ష్యాలతో 1974 ఆగస్టు 15 రోజు ఆచార్య బిరుదురాజు రామరాజు ఆధ్వర్యంలో జాతీయ సంస్థకు అనుబంధంగా "జాతీయ సాహిత్య పరిషత్" కామారెడ్డి శాఖ ఏర్పడింది. జాతీయతాభావాలు పెంపొందించడం, సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు, చాటి చెప్పడం కోసం ప్రయత్నం చేసిన ఈ సంస్థ "కార్గిల్ యుద్ధం విజయోత్సవ కవి సమ్మేళనం"నిర్వహించి ఈ సంకలనాన్ని ప్రచురించింది. కరువు పరిస్థితుల నేపథ్యంలో "కదలిరా జలధారా!"కవితా సంకలనం ప్రకటించింది. కసిరెడ్డి వెంకటరెడ్డి, అయాచితం నటేశ్వరశర్మ , రంగనాథం వాచస్పతి, వంటి కవులు ముఖ్య పాత్ర పోషించారు.

ఎమర్జెన్సీ కాలంలో అన్ని రంగాలతో పాటు, సాహిత్యం మీద కూడా నిర్బంధం పెరిగింది. ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత ప్రగతిశీల రచయితలకు ఒక వేదిక లేకుండా పోయింది. అందువల్ల అభ్యుదయ ప్రగతిశీల భావాలు గల రచయితలను సమీకరించే ఉద్దేశంతో 1979లో "జన సంస్కృతి" సంస్థ ఆవిర్భవించింది. సాహిత్యానికి, ప్రజలకు మధ్య ఉన్న దూరాన్ని తొలగించడానికి కృషి చేస్తూ, ప్రగతిశీల రచయితలను, కళాకారులను తీర్చిదిద్దేందుకు ఈ సంస్థ కృషి చేసింది. ప్రజా పాటలు (1979), అక్షరాలు పదునెక్కినవేళ (1984), గిరినాగభూషణం చరిత్రలో నిజామాబాదు జిల్లా (1987), అక్షరస్వేచ్ఛ కోసం (1988), వీరభద్రాచారి కొత్తదారి (1988), ఏరువాక (1990), బి.నాగభూషణం బి.ఎన్.బి.పాటలు (1991), నరేంద్ర స్మృతిలో (1991) మొదలగునవి ప్రకటించినది. ఈ సంస్థ

వికాసంలో బైసరామదాసు, గిరినాగభూషణం, లిపి, నరేంద్ర వంటి ప్రముఖులు కృషి చేశారు.

"సాహిత్యం మానవ నైతిక విలువల శాస్త్రం. అది ప్రజలకు చేరువై సామాజిక చైతన్యానికి ఉపయోగ పడాలి" అనే ఆశయంతో సాహిత్యానికి సామాజిక ప్రయోజనాన్ని అందించేందుకు 1987లో సాహితీ మిత్ర సాహిత్య సాంస్కృతిక సంస్థ కామారెడ్డిలో ఏర్పడింది. ఈ సంస్థ వేదిక నుండి శివసాగర్, జి.లక్ష్మి నరసయ్య, శివారెడ్డి, నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, నందిని సిద్ధారెడ్డి, నలిమెలభాస్కర్, వంటి ఎందరో సాహిత్యవేత్తలు ఆధునిక కవిత్వోద్యమ ధోరణులపై ప్రసంగించారు. వి.ఆర్.శర్మ "వానపూలకొండ" (1996) ఈ వేదిక నుండి ప్రచురింప బడింది. రాష్ట్రస్థాయిలోనే ప్రజా రచయితల సమాఖ్యకు అనుబంధంగా "ప్రజా రచయితల సమాఖ్య" నిజామా బాదు శాఖ ఏర్పడింది. ప్రజా సమస్యలను చిత్రిస్తూ, ప్రజలను చైతన్యవంతులు చేసే దిశగా రచనలు చేశారు. మేమంతా ఒకటైతే కవితా సంకలనం వెలువరించారు. లిపి,అరవి, నరేంద్ర , ఎస్వీకే మొదలగువారు ఈ సంస్థలో ముఖ్యులు.

పద్య సాహిత్య ప్రియులైన కొందరు కవులు, రచయితలు ప్రాచీన సాహిత్య ప్రక్రియలపై అభిమానం గల వారు స్థాపించిన సంస్థ "సాహితీ స్రవంతి". దశరథుల బాలయ్య "శ్రీ వానర సరస్వతీ మధ్యాక్కరలు", గణపతిరామచంద్రరావు" "శ్రీసంతోషి మాతశతకం", కందాళైలక్ష్మీనరసింహాచార్యులతో కలిసి జంటగా "శ్రీఇందుపురీశ్వరవేంకటేశ్వరశతకం" వెలువరించారు. ఇటువంటి సంప్రదాయ కవులు, ఈ వేదిక నుండి వివిధ శతకాలను ప్రచురించారు. జిల్లాలో తాలూకా ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట ప్రాంతాల్లో సాహిత్య వాతావరణం సృష్టించ డానికి 1990లో "సమైక్య సాహితీ" సంస్థ నాగిరెడ్డిపేటలో స్థాపించబడింది. దీని నిర్మాణంలో నిర్వహణలో సూరారం శంకర్, చాలా కృషి చేశారు. వీరి "విద్యార్థి గేయాలు", "మహా సంకల్పం" రచనలు ప్రచురింపబడ్డాయి.

బాన్సువాడలో 1991 ఫిబ్రవరి 03 నాడు ఏర్పడిన సాహితీ సంస్థ "రసమయి". సాహితీ, సాంస్కృతిక వేదికగా ఈ ప్రాంతంలో సాహిత్య వాతావరణానికి కృషి చేసింది. సామాజిక మార్పుల కోసం, ప్రచార గేయాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. పెనుగొండ శ్రీనివాసులు, కే.గంగా ప్రసాద్, ఎస్.వి.ఎస్.ఎల్.ఎన్.శర్మ, మొదలగు వారు ఈ సంస్థలో చురుగ్గా పనిచేశారు.ఇదే ప్రాంతంలో ప్రగతివాద భావాలను ప్రచారం చేసిన మరో సాహిత్య సంస్థ "చైతన్య సాహితి". దీనిలో పట్లోళ్ల విఠల్ రెడ్డి, మామిడాల సుధాకర్, రాజశేఖర్ గౌడ్, క్రియాశీలంగా వ్యవహరించారు.1992లో తాలూకా ఎల్లారెడ్డిలో ఏర్పడిన" సాహిత్య తరంగిణి" సంస్థలో సూరారం శంకర్, క్రియాశీలక పాత్ర పోషించారు.వీరి "ఇవ్వాలే అంకు రిద్దాం", "హృదయం", రచనలు, పప్పు నారాయణ "వేద సుధ", ఈ వేదిక నుండి వెలువడిన రచనలు.

దళితులచైతన్యం, వారి అభివృద్ధిని కోరుకుంటూ, దళిత కవిత్వం ప్రచారానికి "దళిత రచయితల సంఘం" నిజామాబాదు శాఖ ఏర్పడింది. సిహెచ్. మధు రాష్ట్ర స్థాయిలో కీలకంగా వ్యవహరించారు. దళిత భావజాల వ్యాప్తికి ఉద్యమ నిర్మాణానికి. చాలా కృషి చేసింది. జిల్లాలో పద్య కవిత్వానికి ఆలంబనగా నిలిచే మరో సంస్థ "పద్య భారతి" 2006లో ఏర్పడింది. పద్యరచన అభిమానులకు శిక్షణా శిబిరాలు, పద్య పోటీలువంటి కార్యక్రమాలు నిర్వహించింది.ఒక అరుదైన ప్రయోగం 12 మంది పద్య కవులతో తెలంగాణ శతకం వెలువ రించింది. గణపతి అశోక్ శర్మ, తల్లావజలమహేశ్‌బాబు, శాస్త్రుల రఘుపతి, కాసర్ల నరేశ్‌రావు, తదితరులు ఈ సంస్థలో క్రియా శీలకంగా పనిచేస్తున్నారు.

తెలంగాణ ఉద్యమ కవిత్వాన్నివెలువరిస్తున్న వి.ఆర్. శర్మ, మోత్కూరి అశోక్ కుమార్, వి.శంకర్, వంటి కవులు 2004లో కామారెడ్డి లో స్థాపించిన సంస్థ "స్ఫూర్తి సాహితీ .వివిధ సాహితీ కార్యక్రమాల నిర్వహణతో పాటు, "అద్దం" కవితా సంకలనాన్ని ప్రకటించింది. 1991లో నిజామా

బాదులో ఏర్పడిన ''సాగర్ కళామందిర్'' సంస్థ కవిసమ్మేళనాలు, సాహితీ ప్రసంగాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది.తెలంగాణ ఉద్యమ కవిత్వంతో ''కలాల కవాతు''ప్రచురించింది.ఘనపురం దేవేందర్, తిరుమల శ్రీనివాస్ ఈ సంస్థలో ముఖ్యులు.

నిజామాబాదు సాహితీ సంఘాల సమాఖ్య, జిల్లాలో సాహితీ సంస్థల పరస్పర సమన్వయానికి, సాహితీ కార్య క్రమాలు నిర్వహించడానికి కందాళై రాఘవాచార్య, గణపురం దేవేందర్, ఎనిశెట్టి శంకర్, కొండ రాజశేఖర్ గౌడ్, మొదలగు వారు నిర్వహిస్తున్నారు. 2000 సంవత్సరంలో స్థాపించిన ''నవయువత'',యువతరంలో నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేస్తున్నది. గంట్యాల ప్రసాదు, నరేందర్ ప్రధాన బాధ్యత వహిస్తున్న ''సంస్కార భారతి'', పడాల రామారావు నిజామాబాదు లో నిర్వహిస్తున్న'' భావన సాహితీ'' సంస్థ ''మువ్వ గజ్జెలు'' ప్రచురించింది. బాన్సువాడలోని ''భీమన్న సాహితీ పీఠం''ను గోశిక్ నరహరి, సుప్పని సత్యనారాయణలు నిర్వహిస్తున్నారు. ఆర్మూర్‌లో ఓం ప్రకాశ్‌బోచ్కర్'' యశస్వినీ సాహితీ సంస్థ'' స్థాపించి, అష్టావధానాలు, పద్య సాహిత్యానికి ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. మల్లవరపు విజయ ''ధాత్రీ సాహితీ సాంస్కృతిక సంస్థ''ను ఏర్పాటు చేసి, వివిధ సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి, తెలంగాణ సాహిత్య చైతన్యానికి, నందిని సిధారెడ్డి, వేణు సంకోజుల నాయకత్వంలో 2002లో ''తెలంగాణ రచయితల వేదిక'' రాష్ట్రస్థాయిలో ఏర్పడింది. దీనికి అనుబంధంగా బైస దేవదాసు ఎనిశెట్టి శంకర్ నాయకత్వంలో తెరవే నిజామా బాదు జిల్లా కమిటీ ఏర్పడింది. 2002 నవంబర్ లోజిల్లాలో తొలి ఉద్యమ కవితా సంకలనం ''గాయి''ని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చేతుల మీదుగా ఆవిష్క రించబడింది. తర్వాత ''క్యాలి''ప్రత్యేక సంచికను ప్రకటించారు. గఫూర్ శిక్షక్, ప్రేమ్‌లాల్, ముఖ్య బాధ్యులుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఉత్సాహవంతంగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న మరో సంస్థ నిజామాబాదులోని ''హరిదా రచయితల సంఘం''. ఘనపురం దేవేందర్, కాసర్ల నరేష్ రావు, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, మొ.వారు నిర్వహిస్తున్నారు. సాహిత్య కార్యక్రమాలతో పాటు, సాంస్కృతిక, పుస్తకావిష్కరణ, ప్రముఖులతో ప్రసంగాలు, ప్రముఖుల జయంతి, వర్ధంతిలను జరపడం వంటి కార్యక్రమాలతో కొనసాగుతుంది. గన్నుకృష్ణమూర్తి ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహిస్తున్న సాహితీ సంస్థ ''అభిలేఖి రచయితల సంఘం'' 'అభి లేఖనం', 'కోటి గొంతుకలు, వంటి సంకలనాలను ప్రచురించారు. సూరారం శంకర్, వై.సాయిలు ఈ సంస్థలో కృషి చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలో కామారెడ్డి లోని అన్ని సాహిత్య సంఘాలు ఉమ్మడిగా ''కామారెడ్డి కవుల సమాఖ్య''ను ఏర్పాటు చేసుకున్నాయి. ఈ వేదిక నుంచి ''పొలికేకలు'',''ఆఖ్రీధక్కా''వంటి తెలంగాణ ఉద్యమ కవితా సంకలనాలు వెలువడ్డాయి.

బోధన్ కేంద్రంగా, పంపకవి స్మారకంగా నిర్వహిస్తున్న సాహిత్య సంస్థ ''పంపా సాహితీ పీఠం''. పురాణే అజయ్ కుమార్, శ్రీహరి రామం, కాట్రగడ్డ రాయన్న, మోహన ప్రసాద్ మొదలగువారు ఈ సంస్థలో కృషి చేశారు.'' పంపా తరంగాలు'' పేరుతో 3 కవితా సంకలనాలు వెలువ రించింది. అనేక సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 1950 దశకంలో దాశరథి, కాళోజీ, సినారే లు నడిపిన ''తెలంగాణ రచయితల సంఘం'' స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నందిని సిద్ధారెడ్డి, వి.శంకర్ సారథ్యంలో మళ్లీ నూతనంగా ''తెలంగాణ రచయితల సంఘం'' ఆవిర్భవించింది. దీనికి అనుబంధంగా నిజామా బాదు శాఖ ఏర్పడింది. నరాల సుధాకర్, శ్రీమన్నా రాయణ, గణపురం దేవేందర్, కాసర్ల నరేష్ రావు ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా మహాసభలు 2015 జనవరిలో నిర్వహించారు. ప్రముఖ కవులు నాళేశ్వరం

శంకర్, అయాచితం నటేశ్వరశర్మ, నందిని సిద్ధారెడ్డి ప్రసంగాలు ఈ వేదిక నుండి నిర్వహించింది. పొద్దుటూరు మాధవిలత కవిత్వం, "భక్తి లతా మాధవియం" వంటి కవితా సంపుటాలను ఆవిష్కరించింది. ఈ విధంగా జిల్లాలోని సాహితీ సంస్థలు నిరంతరం సాహిత్య వాతావరణాన్ని సృష్టింపజేస్తూ, జిల్లా ప్రజలను, యువకులను, యువకవులను, చైతన్యపరిచి వారికి స్ఫూర్తినిస్తూ, సాహిత్య రచనల సృష్టికి దోహదం చేస్తున్నాయి. జిల్లాలో ఆధునిక కాలంలో వెలువడిన సాహిత్యం వెనుక గల సాహితీ సంస్థల కృషి మరువలేనిది.

నిజామాబాదు జిల్లా బీ సాహిత్య వికాసానికి కృషి చేసిన పత్రికలు :

నిజామాబాదు జిల్లాలో కవిత్వం వికసించడానికి సాహిత్యసంస్థలతోపాటు, కొన్నిసాహిత్య పత్రికలు, కొన్ని దిన, వార, పక్ష, మాస పత్రికలు %యి%కూడా తమ సంచికల్లో కవిత్వం ప్రచురించి, జిల్లా కవులను ప్రోత్సహించాయి. కొన్ని సందర్భాల్లో ప్రత్యేక సాహిత్య సంచికలను ప్రకటించాయి. కొన్ని విద్యాసంస్థలు ప్రత్యేక సంచికలను వెలువరించాయి. సాహిత్య వాతావరణాన్ని కల్పించడంలో పత్రికలు తమ వంతు పాత్రను పోషించాయి. కనుక వాటిని సంక్షిప్తంగా తెలియజేస్తాను.

1952-53 ప్రాంతంలో ముప్కాల్ నుండి "తేనె పలుకు"అనే లిఖిత సాహితీ పత్రిక 'తంగుడిగె నరసింహం' వెలువరించారు. జిల్లాలో లభిస్తున్న ఆధారాల మేరకు ఇదే తొలి పత్రికగా చెప్పుకోవచ్చును. 1954 లో ఆర్మూర్ నుండి హైస్కూల్ విద్యార్థులు "సాహితీ తరణి"అనే లిఖిత పత్రికను నిర్వహించారు. 1955లో కామారెడ్డి డిగ్రీకళాశాల విద్యార్థులు"భాస్వతి"అనే సాహిత్య లిఖిత పత్రికను నడిపారు. కామారెడ్డి ఓరియంటల్ కళాశాల "మనస్విని" పేరుతో సంచికలను వెలువరించారు.1955లోనే జిల్లా తెలుగు రచయితల సంఘం "విరాజవీచికలు" అనే సైక్లోస్టైల్ పత్రిక నడిపింది. గరివెళ్ల కృష్ణమూర్తి సంపాదకత్వంలో నిజామాబాదు నుండి "పద్మజ్యోతి" అనే సాహితీ లిఖిత పత్రిక వచ్చింది. నిజామాబాదు జూనియర్ కళాశాలలో బైస రామదాసు సంపాదకత్వంలో "ధర్మచక్రం" అనే సాహిత్య పత్రిక నడిచింది. 1974లో సోమ గంగారం సంపాదకత్వంలో "జనని" పత్రిక యోగా మరియు విలువలతో కూడిన సాహిత్య ప్రచారం కోసం స్థాపించబడింది. 1975 ఏప్రిల్‌లో "కేకలు" సాహిత్య పత్రిక ప్రారంభమై, తన ప్రత్యేక శైలితో, సైజుతో, రాష్ట్రంలోని అనేక మందిని ఆకట్టుకుంది. ఎమర్జెన్సీ కాలంలో ఆగిపోయి, 1979లో తిరిగి రాజకీయ, సామాజిక పత్రికగా పునర్జన్మించింది. జిల్లా రచయితల్లో అనగారిన సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేసింది.

1963లో ఔత్సాహిక కళాకారుల సమాఖ్య కళాదృష్టి ఆధ్వర్యంలో ప్రారంభమైన సాహిత్య పత్రిక వెన్నెల. సైబ పరంధాములు సంపాదకత్వంలో వెలువడిన ఈ పత్రిక మొదటి సంవత్సరం లిఖిత పత్రికగానూ, తర్వాత మూడేళ్లు సైక్లోస్టైల్ గానూ,వెలువడి 1967 తర్వాత ఆర్థిక కారణాల వల్ల ఆగిపోయింది. సాహిత్యంతో పాటు, చిత్రాలు, కార్టూన్లు ఈ పత్రికలో వేసేవారు. మధ్యతరగతి పాఠకుల్లో సాహిత్యాభిరుచిని పెంచడంలో ఈ పత్రిక తోడ్పాటు విస్మరించరానిది.

1971 ప్రాంతంలో అర్సపల్లికి చెందిన యువకులు అభ్యుదయ విద్యార్థి సంఘం నిర్వహణలో "వెలుగు" సాహితీ పత్రిక వెలువడింది. జిల్లాలో ఇది తొలి విప్లవ పత్రిక. విప్లవ సాహిత్యాన్ని జిల్లాలో పరిచయం చేయడానికి ఈ పత్రిక తోడ్పడింది. జిల్లాలో ప్రగతిశీల భావాల్ని రేకెత్తించిన ఈ "వెలుగు పత్రిక" తొలి సంచిక రాత పత్రికగా, తర్వాత సైక్లోస్టైల్ లో తీసి, రాష్ట్రవ్యాప్తంగా సర్క్యులేట్ చేశారు.

బోధన్ నుండి వెలువడ్డ "తెలుగురైతు" పత్రికకు రైతు సంక్షేమమే ప్రధానమైనప్పటికీ, మారుమూల ప్రాంత కవుల కవిత్వాన్ని ప్రచురించింది. "తెలుగురైతు కృషిలో పండిన రాశిఫలాలు" వంటి ప్రత్యేక సంచికలతో సాహిత్య సేవచేసింది. ఎ.ఎన్. పోశెట్టి 1952లో స్వీయ

సంపాదకత్వంలో ప్రారంభమైన "ప్రజారాజ్యం" పత్రిక 1985 వరకు కార్మిక, కర్షక ఉద్యమ భావజాల కవిత్వంను వెల్లడించింది. బైసదేవదాసు సంపాదకత్వంలో వెలువడిన "నేటి నిజం" జిల్లా కవిత వికాసానికి ఎంతో కృషి చేసిన ఈ పత్రిక నిజామాబాదు లో ప్రారంభమై,దినపత్రికగా ఎదిగి నేడు రాష్ట్రవ్యాప్తంగా పాఠకుల అభిమానం పొందు తుంది. బి.ఎల్.గంగారం "ఇందూరువాణి" పత్రికను తొలి సంపాదకుడిగా ప్రారంభించారు.ఆనంద్ సంపాదకత్వంలో కొనసాగుతున్న ఈ పత్రికలో ఔత్సాహవంతుల కవిత్వంను ప్రచురిస్తుంది.

సిహెచ్.మధు సంపాదకత్వంలో వెలువడుతున్న "జలపాతం" పత్రికలో అభ్యుదయ కవిత్వం ప్రచురించ బడుతుంది. కె.స్వయంప్రకాష్ సంపాదకత్వంలో వెలువడుతున్న "అగ్నిపూలు" పత్రిక ప్రత్యేకంగా సాహిత్య సంచికలు ప్రచురించింది. ప్రగతిశీల కవిత్వాన్ని ప్రచారం చేసింది. శ్రీమతి అమృతలత సంపాదకత్వంలో వెలువడుతున్న "అమృత్ కిరణ్" పత్రిక, బెడద రాజేశ్వర్ సంపాదకత్వంలో ప్రారంభించిన "జాతిరత్నం" పత్రిక, సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రారంభించిన "జన్మహక్కు" పత్రిక, బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎల్ నరసింహారావు ప్రారంభించిన "అగ్నివీణ" పత్రిక, శిరీష నిర్వహించిన "కదలిక", కామారెడ్డి లో చూపు అధ్యయన వేదిక వెలువ రించిన ద్వైమాసికపత్రిక ''చూపు'', చంద్రశేఖర్ నిర్వహించిన "ఇందూర్ మిర్రర్", పి.లింగం సంపాద కుడిగా వెలువడిన ''కబురు'', 2005లో తిరుమల శ్రీనివాసాచార్య సంపాదకుడిగా ప్రారంభించబడిన మాస పత్రిక "ఇందూరు వైతాళిక" మొదలగు జిల్లాపత్రికలే కాక, జిల్లేతరపత్రికలు కూడా జిల్లా కవుల రచనలకు, కవితలకు, తమ పత్రికల్లో చోటు కల్పించి, జిల్లా కవులను, సాహిత్యాన్ని, కవిత్వాన్ని ప్రోత్సహించాయి.

ఆధార గ్రంథాలు :

1. డా.వి. శంకర్, కామారెడ్డి జిల్లా సాహిత్య చరిత్ర, (పుట 118), తెలంగాణ సాహిత్య అకాడమీ 2019
2. గిరినాగభూషణం, నిజామాబాదుజిల్లాసాహిత్యం(పుట 11, 16, జన సంస్కృతి, నిజామాబాదు, 1990.
3. గిరినాగభూషణం, నిజామాబాదుజిల్లాసాహిత్యం(పుటలు, 17, 18, జన సంస్కృతి, నిజామాబాదు, 1990.
4. డా.వి.శంకర్, నిజామాబాదు జిల్లా కవిత్వం (పుట 195), తెలంగాణ రచయితల సంఘం, 2016

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నర్తన రీతులు

- డా॥ యు.సౌమ్యబిందు, సహాయ ఆచార్యులు, సంగీత లలిత కళల శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము, తిరుపతి.

ప్రకృతిని సహజంగా అభినయించుట, ప్రదర్శించటమే కళ. కళారాధకుడను అద్దముపై తన సహజ సౌందర్యాన్ని ప్రతబింబించును. ప్రకృతి సౌందర్యమును సుందరముగా ఆదర్శవంతంగా, లలితముగా, కోమలముగా, అభినయించుటయే కళ. కళారాధకులు వానిని అభ్యసించి, మరల ప్రదర్శించుటకు వీలుకలుగుటకై కళావేత్తలు శాస్త్రములు వ్రాసిరి. శాస్త్రము అనగా సామాన్య మానవుడు ఒకపనిని ఎటుల చేయవలయునో తెలుపునట్టి సూత్రముల గ్రంథము.

భారతీయ శాస్త్ర ప్రకారం మునులు తమను సృష్టించిన దేవుళ్ళను సంతృప్తులను చేసుకొని తద్వారా లోకాన్ని రక్షించాలని ప్రకృతిని కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో యజ్ఞయాదులు చేసేవారు, సృష్టిచలనం వలన కలుగుతుంది కనుక సృష్టించే సృష్టికర్తను బ్రహ్మదేవునిగా, చలించే సమయంలో సుఖప్రదమైన జీవనాన్ని అందించి రక్షించే దేవునిగా శ్రీమహావిష్ణువును, ఆచలనాన్ని తనలో లయం చేసుకునే లయకారుడుగా సాంబసదాశివుని ముమ్మూర్తులుగా ఆరాధించారు. విద్యలకు, ఆదిదేవత, సరస్వతీ దేవిగా జ్ఞానప్రదాయినిగా, అర్థబలం, సంపదకు ''లక్ష్మీ దేవి''ని శక్తినిచ్చే ఆదిదేవత పార్వతిగా ఆరాధించారు. విశాల విశ్వంలోని దశదిశలకు ఇంద్రుని, అగ్నిదేవుని, యమధర్మరాజును, నైరుతీ ప్రభువునూ, వరుణదేవుని, వాయుదేవుని, కుబేరుని, ఈశ్వరుని, భూమిని, అధిష్టాన దేవతలుగా తమను రక్షించే దేవతలకు వారికి సహకరించే అప్సర, యక్ష, గంధర్వ, కిన్నెర, కింపురుషులనూ రూపకల్పన చేసి వారిని ఆరాధించడం, అర్చించడం, పూజించడం, ప్రారంభించారు. వారి కరుణా కటాక్షం కోసం యజ్ఞం, యాగం అనే ప్రక్రియల ద్వారా ప్రకృతిని రక్షించుకునేందుకు అవసరమైన సామాగ్రాన్ని సమిధలుగా హోమంలో మండిస్తూ భక్తి భావంతో యజ్ఞయాగాలు చేస్తూ అవి నిర్వహించేందుకు వేదమంత్రాలు వల్లిస్తూ నృత్యం సంగీతం వంటి ప్రకృతి ప్రసాదిత శాస్త్ర పాండిత్యాలతో ఆరాధించి తరించడం, తరింపజేయడం ప్రకృతిలో చలిస్తూ మానవుడు జీవనం సాగిస్తున్నాడు. ఆరాధిస్తున్నాడు.

ఈ ఆరాధన తత్వం అతి ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు మానవ జాతి వెన్నంటి ప్రచారం అవుతున్న కీలక అంశం ఇదే కళల పుట్టుకకు మౌళికాంశం. కళా పరిణామ దశలను క్రమంగా పరిశీలిస్తే మౌళికంగా ఆరాధన తత్వమే కనిపిస్తుంది. దీన్ని బట్టి వేదకాలం నుండి నృత్యం ఆరాధనా క్రమంలో మిళితమైయున్నది. మన భారతీయ శాస్త్రప్రకారం 64 కళలు ఉన్నాయి. వాటినే చతుషష్ఠికళలు అంటారు. వాటిలో సంగీతం, సాహిత్యం, శిల్పం, చిత్రలేఖనం సమాహారకళయే నాట్యంగా భాసిల్లుచున్నది.

మనిషిలోని నృత్యశీలత చాలా సహజమైంది. చరిత్ర ఎంత ప్రాచీనమో అంత ప్రాచీనమైంది. కొన్ని కోట్ల సంవత్సరాల మానవ (పరిణామ) చరిత్రలో పరిణమిస్తూ వచ్చిన జీవ పదార్థవైజం 'నృత్యం'. విశ్వాంతరాళంలోని గోళాల నడుమ ఒక నిర్దిష్ట క్రమ విన్యాసంతో కూడిన గతి చలనం ఉంది. అలా ఏర్పడిన మనిషిలోని సహజమూ అనభ్యాసము అయిన 'నృత్యకళ' విశ్వాంతరాళంలో జరిగే ఈ ఖగోళ చలనమే మన కంటికి రేయింబవళ్ళను సృష్టిస్తోంది. కాలంతో ముడిపడిందే మనిషిలోని క్రియాశీలత - అంటే పుట్టిన మొదలు గిట్టేదాక మానవుడి కార్యకలాపాలన్నీ గుర్తిస్తే మానవుడి జీవితంలోని గతి భిన్న చారిత్రక దశల్లో సామాజిక రంగాల్లో పొందుతూ వచ్చిన ప్రతీకాత్మక ప్రతి ఫలనమే 'నృత్యం' గా అర్థం చేసుకోవచ్చు.

ప్రతిదేశంలోనూ సాధారణంగా నృత్యకళ 5 విధములుగా పెంపొంది ప్రచారంలో జరుగుతుంది.

1. ఆరాధ నృత్యం
2. శాస్త్రీయ నృత్యం
3. ప్రచార నృత్యం
4. జానపద నృత్యం
5. ఆటవికుల నృత్యం

ఆరాధ నృత్యం :

ఆంధ్రప్రదేశంలో వీరభద్రుని సంబరాలలో చేయు వీరనాట్యము, సింహాచల దేవుని సేవ, దేవీ నవరాత్రులప్పటి అమ్మవారి జాతరలందలి గరగల నృత్యం, వీరుల కొలువులోని నృత్యములు, కథకళి నృత్యంలోని సేవకళి, పూర్వము దేవాలయములలో దేవదాసి నృత్యం, మహారాష్ట్రలోని అగ్ని ఆరాధన, టిబెట్ దేశంలోని లాయాల నృత్యం, సింహళ దేశీయులపైశాచీ నృత్యములు, తమిళనాడులోని కావిడిచిందు, మణిపురి రాసలీల, గోండుల ఖర్మనృత్యము, ఒరియానుల సారేహాల్ పండగ నృత్యాలు మొదలైనవన్నీ ఆరాధన నృత్యములే.

ఈ ఆరాధన నృత్యకళ కొన్ని సంప్రదాయములందు శాస్త్రీయ నృత్యపద్ధతుల ఆధారంతో 1. నాట్యధర్మి, 'లోకధర్మి' లను సమముగా పోషింపబడుతూ చక్కని నృత్య సంప్రదాయముగ పెంపొందినవి. అట్టివానిలో ముఖ్యమైనవి దేవదాసి నృత్యము, సేవకళి, లయ హరోబా, ఆకియుదట్.

శాస్త్రీయ నృత్యము :

భరతుని నాట్యశాస్త్రము, అభినయదర్పణము, భరతార్ణవము, హస్తలక్షణ దీపిక యత్యాది నాట్య గ్రంథముల ఆరాధరములతో స్థానక, రేచక, మండల, ఉత్ప్లవన, కరణాంగ హార కరణాంగ వెలమ జమీందారులు, కొంజవీడు గద్వాల, వనపర్తి మొదలైన రెడ్డి రాజుల దర్బారులందు, ఉత్తరాన మొగల్ పాదుషాలు, రసపుత్రుల ఆస్థానమందూ ప్రాంతీయ అభిరుచులకు అనుగుణంగా అభివృద్ధి చెంది ప్రచారంలోనికి తేబడినది. దక్షణాపథంలోని నృత్యకళ ప్రాచీన హైందవ సంప్రదాయాన్ని ప్రతిబింబించే కళగ రూపురేఖలు దిద్దుకొనగ, ఉత్తరదేశపు కళ మహమ్మదీయ సాంప్రదాయములకు లోనై వృద్ధి చెందింది.

ప్రచార నృత్యములు :

ప్రాచీన హైందవ సంస్కృతి వికాసము, పురాణేతిహాస్యములోని విశిష్టత, మతరాజకీయ విశ్వాసములు, సామాన్య ప్రజానీకంలో సంగీత, నృత్యకళలద్వారా ప్రచారము చేయుటకుగాను ఏర్పడినట్టి సంప్రదాయమే ప్రచార కళగా పేర్కొనవచ్చును. ఇందు సాధారణంగా పురుషులే పాల్గొందురు. ఇదియే యక్షగాన, భాగవత కళ, ఈ భాగవతులు బృందాలుగా ఏర్పడి దేశంలోని పల్లెలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాల్లో కూడా పర్యటన చేసి యక్షగానములు, వీధినాటకములు, బయలాటలు, తెరుకూతుగా కళలద్వారా మన మత ధర్మాలు, పురాణగాథలు ప్రచారం చేసినారు. ఈ విద్య కూడా శాస్త్రీయమే కళాకారులు వివిధ శాస్త్రములను అధ్యయనము చేసిననూ అతి సామాన్యమైన ప్రజలకు కూడా ప్రబోధానికి ఉపకరించువిధంగా మన కళలను సులభశైలిలో, ప్రజల భాషలో ప్రజలకు అర్థం అయ్యే విధంగా భావవిన్యాసాల్లో రూపొందించి ప్రచారసాధనంగా ఉపయోగించారు.

అట్టికళయే ఆంధ్రదేశంలోని కూచిపూడి భాగవతము, తూర్పుభాగవతము, దాసీల భాగవతము, గొల్ల భాగవతము, యానాధిభాగవతము, దాసరి భాగవతం, ఇత్యాదులు మరియు తమిళనాడులోని భాగవత మేళములు, తెరుకూతు, కురవంజి నాట్యములు, కేరళలోని కథకళి, ఓట్టంతుళ్ళల్ కళాకారులు, కన్నడదేశంలోని యక్షగానంలు.

వీరందరు రామాయణ మహాభారత భాగవత కథల్లోని వివిధ ఘట్టాలను నృత్యగానముల ద్వారా ప్రదర్శించి

ప్రజల్లో ప్రచారము చేయుదురు. వీరి శాస్త్ర విజ్ఞాన పాండితీ ప్రతిభ కల్గియుందురు.

ఆంధ్రాలో కూచిపూడి భాగవతులు శ్రేష్ఠులు. వీరి బ్రహ్మణోత్తములు, వేదవిద్యపారంగతులు, భారతావనిలో మరేప్రాంతమందు అభివృద్ధి చెందనటువంటి విశిష్ఠ పద్ధతుల్లో ఆంధ్రదేశంలో శాస్త్రీయ నృత్యకళ ప్రచార నృత్యకళ అభివృద్ధి చెందినది. దానికి ప్రాచీన కళాకారుల కళాతపస్సే కారణము. శాస్త్రీయ కళను స్త్రీలు, ప్రచార కళను పురుషులు యావద్భారత దేశంలోని కళాకారులు ఆరాధించగ ఒక ఆంధ్రదేశంలో మాత్రం భాగవత కళను స్త్రీలు కూడా అభ్యసించి ప్రదర్శిస్తున్నారు. ఇట్టి కళాభ్యాసము మరేచోటనూ లేదు. ఇది ఆంధ్రదేశానికెంతో గర్వకారణం.

జానపద నృత్యం :

జానపద నృత్యం మానసిక - భౌతిక విధానాలకు సంబంధించిన కళ. ఆయాభావాలకు తగిన భంగిమలు, జానపద నృత్యకళలో ఉండడంవల్ల అవి ప్రేక్షకులను అమితంగా ఆకర్షిస్తాయి. అంతేకాదు ఈ నృత్యాలు ప్రేక్షులకంటే ప్రదర్శకులకే హెచ్చు అనుభూతిని కల్గిస్తాయి.

జానపద నృత్యాలు నాట్యశాస్త్రంలో చెప్పబడ్డ నియమాలను అనుసరించినవి కావు. ఇవి శాస్త్రీయ నృత్యాలకు బహుదూరం. శాస్త్రీయ నృత్యాలలో శిక్షకుడు ప్రాధాన్యం వహిస్తాడు. అయితే జానపద నృత్యాలకు ప్రత్యేకమైన శిక్షకుడి కంటే ప్రదర్శకులకే ప్రాధాన్యం వుంటుంది.

శాస్త్రముతో సంబంధం లేక కేవలము లోకధర్మంపై ఆధారపడి పెరిగినట్టిది జానపద నృత్యకళ అరవదేశం లోని కుమ్మి, కోలాటము, హైదరాబాదు ప్రాంతంలోని బతుకమ్మలాట, పుంగిడి, చమ్మచెక్క, కేరళలోని 'కైకొట్టకళి' గుజరాతులోని గర్భనృత్యము, తెలుగుదేశంలోని గొబ్బి, పులిఆట, గురమ్రుల ఆట, జుట్టుబొమ్మలు, దావర్ల నృత్యము, పల్నాటికథ, జంగమకథ, బొబ్బిలికథలోని నృత్యము ఇవి అన్నియూ జానపదముకు చెందును.

ఆటవిక నృత్యము :

అరణ్యంలో నివశించు కోయలు, చెంచులు, బైగాలు, కురవలు మొదలైనవారు చేయునది ఆటవిక నృత్యము ఆటవికుల నిత్యజీవితంలో నృత్యమొకభాగము. ప్రతి ఋతువు నందు చేయుటకు వీరికి వేరు వేరు నృత్యము లన్నవి. శిశువుదయించినప్పుడు నృత్యం, బారసాల సమయంలో నృత్యం, వధూవరులు ఒకరినొకరు ఎన్ను కొనుటకు నృత్యజీవయాత్ర చాలించి అంత్యక్రియలు జరుపు సమయమున నృత్యం, వరినాటు వేయుటకు ఆరంభంలోను, పొలముదున్నుచున్నపుడు నృత్యము, పంటలు బాగా పండుటకు నృత్యము, కోతల సమయంలో నృత్యము, కోతలైన తరువాత సం॥ము కృషి ఫలితం ఇంటికి చేర్చునప్పుడు నృత్యం, అతిథులెవరైనా వచ్చినప్పుడు నృత్యం, వారిని సాగనంపుడు నృత్యం, లాగున వారి జీవితమంతా వివిధ ఘట్టములలో కూడిన ఒక నృత్యనాటికవలే సాగిపోవును.

ఈ 5 విధములైన నృత్యములు అన్ని దేశములలోను పెంపొందినవి.

ఆధార గ్రంథాలు :

1. దక్షిణాత్యుల నాట్యకళ చరిత్ర - డా॥ నటరాజ రామక్రిష్ణ.
2. జానపద నత్యకళ - డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి.
3. లలితకళా విలాసం - డా॥ మూల మల్లికార్జునరెడ్డి.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

హోసూరు కథలు – జానపద కళారూపాలు

- ఎన్. కృష్ణ
పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

- ఆచార్య మూలె విజయలక్ష్మి
తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

జానపద కళారూపాలు సంస్కృతి ప్రదర్శకాలు. ప్రాచీనకాలం నుండి ప్రజల విజ్ఞాన, వినోద సాధనాలు. తోలు బొమ్మలాటలు, వీధి భాగవతాలు, ఒగ్గు కథలు, ఆసాది కథలు, పిచ్చుకుంట్ల కథలు ఇలా ఎన్నెన్నో కళా రూపాలు అలరించేవి. కొన్ని కళారూపాల ప్రదర్శకులకు మిరాశీ గ్రామములుంటాయి. ఆ గ్రామాల్లో మాత్రమే ఏడాదికో, ఆర్నెల్లకో ప్రదర్శనలిచ్చేవారు. ఆ గ్రామస్థులు ఇచ్చే సంభావనలే వారి జీవనాధారం. కాలక్రమంలో సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందడంతో రేడియో, టి.వి., సినిమాలు తదితరాలు అందుబాటులోకి వచ్చాయి. నేడు అరచేతిలో మొబైల్ ప్రపంచాన్ని చూపిస్తోంది. పనీ పాటలు కూడా వదిలేసి మొబైల్‌తో కాలక్షేపం చేస్తున్నారు. దీంతో జానపద కళారూపాలకు ఆదరణ తగ్గింది. ఆదాయం తగ్గింది. కులవృత్తిగా కళారూపాలను ప్రదర్శించే కళా కారులు దిక్కుతోచని పరిస్థితిలో ఉపాధి వెతుక్కుంటు న్నారు. కొన్ని కుటుంబాలు కళారూపాలు కనుమరుగు కాకుండా కాపాడుతూ తర్వాతి తరాలకు అందివ్వాలని తపన పడుతున్నారు.

హోసూరు ప్రాంత రచయితలు ప్రపంచీకరణ నేపథ్యంలో జానపద కళారూపాల స్థితిగతులను చిత్రిం చారు. నా. వెం. అశ్వత్థారెడ్డి రాసిన "పాటల పెట్టి" అనే కథలో గొడు సానమ్మ, ఆమె కొడుకు ఉంటారు. శిన్నమ్మ భర్త తిరుమలప్ప, కూతురు వెంకటలక్ష్మి, తిరుమలప్ప కథలు చెప్తాడు. తిరుమలప్ప కథలు విని కాసులు ఇచ్చేవారు. తక్కువైనందువల్ల బీగాలూ, బేటర్లూ, గొడుగులూ రిపేరు చేస్తుంటాడు. శిన్నమ్మ పాటలు పెట్టిని ఎత్తుకొని ఇళ్ళిళ్ళూ తిరిగేది. రెండు భుజాలకు రెండు జోలెలు వేలాడేసుకొని, ఒక జోలెలో బిడ్డను, ఒక జోలెలో తిరుపమెత్తుకోగా వచ్చిన ధాన్యాన్ని నింపుకొనేది.

శిన్నమ్మ పాటలు పెట్టి అంటే చిన్నా పెద్దా తేడా లేకుండా చుట్టూ చేరేవాళ్ళు. గొడు సానమ్మకు, ఆమె కొడుక్కు శిన్నమ్మంటే ఇష్టం. శిన్నమ్మకు గొడు సానమ్మంటే అంతే ఇష్టం, గౌరవం. శిన్నమ్మ పాటలు పెట్టి ఎత్తుకొని వచ్చినప్పుడంతా ఒకరికొకరు కష్టసుఖాలు చెప్పుకొనేవారు.

కొన్ని సంవత్సరాలకు తిరుమలప్ప వేరే పెళ్ళి చేసు కుంటాడు. శిన్నమ్మను పట్టించుకోడు. శిన్నమ్మ వెంకట లక్ష్మిని తన పెద్దన్న కొడుకు వెంకటేశుకు ఇచ్చి పెళ్ళి చేస్తుంది. అతను మైసూరులో ఉంటాడు. శిన్నమ్మ చేసే పనిచేసి జీవిస్తుంటాడు. పాటలు ఘంటసాల లాగా పాడుతాడు. శిన్నమ్మ కూడా కూతురితో పాటు మైసూరుకు వెళ్ళిపోతుంది. ఆ విషయం గొడు సానమ్మకు చెప్పి కళ్ళనీళ్ళు పెట్టుకొని వెళ్తుంది. అదే విషయాన్ని గొడు సానమ్మ కొడుకుతో చెప్పి బాధపడ్తుంది. గొడు సానమ్మ కొడుకు ఎప్పుడు రేడియోలో, టి.వి.లో ఘంటసాల పాటలు విన్నా శిన్నమ్మను, పాటలు పెట్టిని గుర్తు చేసు కొనేవాడు. అమర నారా బసవరాజు "అడవిసీమ కేళికను చూడగలనా!" అనే కథలో గమ్ములోడు, పాములోడు స్నేహితులు. వారిద్దరూ నారప్ప నట్టిలో జరిగే తొమ్మిది మంది దేవుళ్ళు ఊరేగింపుకు వెళుతారు.

అక్కడ వీధి భాగవత ప్రదర్శన జరుగుతుంది. ఆ వీధి భాగవతంలో మొదటగా గురువు వస్తాడు. దేవుని పాట పాడతాడు. తర్వాత హాస్యగాడు వస్తాడు. అతన్ని చూగడానే అందరూ ఘొల్లున నవ్వుతారు. ఎందుకంటే అతను ముఖం అంతా ఎరుపు, తెలుపు రంగులు

పూసుకొని ఉంటాడు. కడుపు బానలా ఉంటుంది. గొంతుకిందా, రెట్టల దగ్గరా విభూది పట్టీలు రాసుకొని ఉంటాడు. ఆ తర్వాత జరిగింది అంతా గమ్ములోడు, పాములోడు చూడరు. ఇద్దరూ నిద్రపోతారు.

తెల్లవారుఝామున మంగళహారతి ఇస్తారు. అప్పుడు ఇద్దరూ లేచి హారతి కళ్ళకు అద్దుకుంటారు. అప్పుడు తప్పిపోయిన వీధి భాగవతం చూసే అవకాశం మళ్ళీ రాదు. ఎందుకంటే వాటిని ఇప్పుడు ఎక్కడా ప్రదర్శించడం లేదు. ఆ సంస్కృతి కనుమరుగు అయిపోతున్నది.

నంద్యాల నారాయణరెడ్డి రాసిన "సూడవే నా పజీతలు సుందరాంగీ" అనే కథలో మల్లన్న, నారాయణ, కృష్ణుడు ఉంటారు. వారితోపాటు మోటన్న, నాగవ్వలు అనే దంపతులు, ఇంకా ఇరులోళ్ళు ఉంటారు. ఇరులదొడ్డి ప్రక్కనే సుదిగాలి దొడ్డి కూడా ఉంటుంది. నారాయణ, మల్లన్న, కృష్ణుడు కలసి ఇరులోళ్ళ చేత ఒక వీధి నాటకం ఆడించాలి అనుకుంటారు. అందరూ కలసి లంకా దహనం వేయాలి అనుకుంటారు. అది రామాయణంలోని ఒక ఘట్టం. అందులో పాత్రధారులుగా తెలుగోళ్ళలో కొందర్ని, ఇరులోళ్ళలో కొందర్ని ఎంచుకుంటారు. రావణాసురుడిగా సుడిగాలి దొడ్డి కబ్బాళ నాయకున్ని ఎంచుకుంటారు. తెలుగు రాని ఇరులోళ్ళకు తెలుగు మాటల్ని, పాటల్ని నేర్పడానికి చాలా కష్టపడతారు.

బాయోళ్ళ నాగప్ప జనక మహారాజు పాత్ర, "వచ్చెను జనకమా రాజు" అని పాడమని ఎన్ని రోజులు నేర్పించినా "వచ్చెను జానకమ్మ రాజు" అనేవాడు. కబ్బాళ నాయకుడు రావణుడు, సీమ్మ ముందు నిలబడి "చూడవె నా పది తలలు సుందరాంగీ నీవు" అని పాడమంటే "సూడవె నా జీతలు సుందరాంగీ నీవు" అనేవాడు. పజీతలు అంటే తలవంపులు అని అర్థం. ఎలాగో కష్టపడి నేర్చుకుంటారు.

తొలి ఏకాదశి రోజు వీధి నాటకం ఆడాలని నిర్ణయించుకుంటారు. మోటన్న, నాగవ్వలు పెట్రోమాక్సు లైట్లు తెచ్చి ఇస్తారు. ఆ ఊరు పుట్టినప్పటికి నుండి లేని వీధి నాటకపు సంస్కృతికి ముహూర్తం. పగలు ఏకాదశి, ఆ రాత్రి ప్రదర్శన. వేదిక మీదకు ఊరి పెద్దలు వచ్చి వినాయకునికి పూజ చేస్తారు. తెరవెనుక నిలబడి "పాహి పాహి గజాననా పార్వతి పుత్రా గజాననా" అంటూ పిల్లల చేత పాడిస్తాడు నారాయణ. సీతా రామలక్ష్మణులు వేదిక మీదకు వస్తారు. చూసేవారికి కళుకళ జిగేలుమనేటట్లుగా ఉంటుంది.

రావణాసురుడు వచ్చి సీతమ్మను ఎత్తుకొని వెళ్తాడు. అశోకవనంలో కూర్చొని ఉన్న సీతమ్మను చూసి రావణుడు "సూడవే నా పజీతలు సుందరాంగీ" అని వాడుకయిన పాటనే అందుకుంటారు. జనం పడీ పడీ నవ్వుతారు. సీతమ్మ కూడా బాగా ఏడ్చి జనాల్ని ఏడిపిస్తుంది. కృష్ణుడు కేతుగాడి వేషంలో వచ్చి అందర్ని కడుపుబ్బినవ్విస్తాడు.

కోడికూసే సమయంలో ఆంజనేయుడు చేసిన లంకా దహనంతో వీధి నాటకం ముగుస్తుంది. సంవత్సరం పాటు పడిన కష్టానికి ఆ ప్రదర్శన ఫలితం దక్కినట్టవుతుంది. చుట్టుపక్కల ఊళ్ళలోని వారంతా భలే బాగుంది అని మెచ్చుకుంటారు. ఇరులదొడ్డంతా ఆనందంలో మునిగిపోతుంది.

పాటల పెట్టి, అడవిసీమ కేళికను చూడగలనా, కథల్లో జానపద కళారూపాలు మసిబారుతున్న వైనాన్ని తెలిపారు. "సూడవే నా పజీతలు సుందరాంగీ" అనే కథలో తెలుగు భాషించని వారిని కూడా భాగం చేసి కళారూప ప్రదర్శన ఇవ్వడంతో హాస్యం పండించారు. ఏమైనా ప్రపంచీకరణ నేపథ్యంలో, సంక్షభంలో కొట్టుమిట్టాడుతున్న కళారూపాలను కాపాడుకోవడానికి పడ్తున్న తపన హర్షించదగ్గది.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జంపన నవలా సాహిత్యం – సామాజిక ప్రయోజనం

– దొమ్ములూరి స్వాతి, పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్యభాషా విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు.

జంపన నవలా సాహిత్యం ప్రామాణికతను సంత రించుకుంది. ఆయన నవలలు వెలువరించిన రెండు సంపుటాలలో సుమారు 14 నవలలున్నాయి. మొదటి భాగంలో ఆరు నవలలున్నాయి. ఇక రెండవ భాగంలో ఎనిమిది నవలలున్నాయి. మొదటి భాగంలో నవలలు ఆరు. ఈ నవలలు అన్నింటినీ పరిశీలిస్తే రచించిన ఈ నవలల్లో సామాజిక అంశాలు, వాటి ప్రయోజనం మనకు స్పష్టంగా కన్పిస్తుంది.

నవలలు కొన్నింటిని పరిశీలిద్దాం. వీటిలో నిర్దోషి అనే నవలను చూస్తే ఆ నవలలో ఉమ పాత్ర గొప్పది. పీటల మీద ఆగిన పెళ్ళికూతురు పాత్ర. పీటల మీద పెళ్లి ఆగిపోతే ఆ స్త్రీ పడే బాధ వర్ణనాతీతం. కేవలం కట్నం కోసం తన పెళ్లి ఆగిపోయింది. పీటల మీద ఉన్న పెళ్లి కూతురు కన్నీరు మున్నీరుగా ఏడుస్తుంటే పెళ్లి కొడుకు తండ్రి మాత్రం కట్నం కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తుంటాడు. అయినప్పటికీ కట్నం సకాలంలో అందలేదనే వంకతో తన పట్టు మాత్రం వదలలేదు. పెళ్లి కొడుకు మాత్రం తండ్రిని కోపగించుకుంటాడు. దానితో తండ్రితో మాట్లాడకపోవడం, అలా మాట్లాడకపోవడంతో ఆ తండ్రికూడా కొడుకు కోసం బెంగతో చావు బతుకుల మధ్య ఉంటాడు. అయినప్పటికీ అతను తండ్రితో మాట్లాడడు. అతని తండ్రి కూడా కాలం చేస్తాడు. ఇతని స్నేహితుడు కనకలింగేశ్వరరావు స్నేహితుని చేరదీస్తాడు. మళ్లీ మాటలు చెప్పి మనుషులలోకి తీసుకువస్తాడు నాటకాలు ఆడుతు, ఉంటే కాలక్షేపం అవుతుందని చెప్పి అతనితో నాటకాలు ఆడిస్తూంటాడు. ఉమ కూడా కలాభాషిణి పాత్రలో నృత్యం చేస్తుంది. ఉమ సోదరుడు గోపీనాథుడు కూడా వచ్చాడు. అయితే పెళ్లి కుమారుడు మోహనరావు కూడా నృత్యం చూసి ఉమను అపార్థం చేసుకుంటాడు. ఉమ మాత్రం అమాయకపు ఆడపిల్ల. ఉమను తను చేసుకుంటే పెళ్లి కుమార్తె అనుకుంటాడు. ఎలాగైనా ఆమెతో మాట్లాడాలనుకుంటాడు. ఒక సందర్భంలో ఆమెను కత్తితో గాయపరుస్తాడు కూడా మోహనరావు ఎందుకు అలా చేశాడో తెలీక అతనిని డ్రామా కంపనీవారంతా ఆశ్చర్యపోతారు. ఇదంతా అతనికి ఉమపైనున్న ప్రేమ మాత్రమే. గోపీనాథ్ ఎవరు అంటే అతను మా అన్నయ్య అంటుంది ఉమ. నిజమా అని ఆశ్చర్యపోతాడు మోహనరావు. ఇదంతా జరిగిన తర్వాత నిర్దోషి కథ సుఖాంతం అవుతుంది. ఈ నవలలో ఉన్న సామాజిక ప్రయోజనం ఏంటంటే కట్నం అనే పిశాచానికి చిక్కడం వల్ల పెళ్లి జరగాల్సిన ఆడపిల్ల బ్రతుకు నాశనం అవుతుంది. అందుకే కట్నం ఇవ్వడం అనే అంశాన్ని దురాచారంగా భావిస్తారు. నేటికీ అది దురాచారమే. మరొక నవల కన్నతల్లి.

కన్నతల్లి నవలలో సుశీలే కన్నతల్లి. సుశీల నిజంగానే సుశీలవతి... ఆమెకు పాపాయి తోడిదే లోకం అన్నట్లు ఉంటుంది. పాపాయి కోసం ఎంతకయినా తెగిస్తుంది. పాపాయికి తలారా స్నానం చేయించి, పాపాయి తల సాంబ్రాణి పొగతో ఆరుపుతూ, ఆనందంగా పాడుతూ ఉంటుంది.

చిట్టి తల్లిని తలారా స్నానం చేయించి, తన చేతులతో తలదువ్వి బొట్టు పెట్టడం ఆమెకు ఎంతో ఆనందాన్ని కల్గిస్తుంది. నాకు మా చిట్టితల్లి కంటే మీ అన్నయ్య (ఆమె భర్తను గురించి అడుగుతుంది) ఎక్కువనుకున్నావా? అని ప్రశ్నిస్తుంది సుశీల. చిట్టి తల్లి బుగ్గలెలా గులాబీ మొగ్గలాగ మెరిసి పోతున్నాయో? నా చిట్టితల్లి కనులు చూడు, వెన్నెట్లో కడిగిన నీలాలలాగా ఎలా అందాలు చిందుతున్నాయో! అంటుంది. సుశీల తన కుమార్తెను చేతులలో ఉయ్యాల

ఊపుతూ గుంటలు పడిన గులాబి మొగ్గల వంటి బుగ్గలపై ముద్దుల వర్షం కురిపిస్తుంది. అంతేగాక 'మాచిట్టి నవ్వులే మాకు రత్నాలు... మా చిట్టి కన్నీళ్లె మాకు నీలాలు... మా చిట్టి ముద్దులే మా మేలి ముత్యాలు సునీతితో చూస్తున్నారా వదినా.. మా చిట్టి తల్లి బంగారు పాదాలు అని పాపాయి పాదాలను ముద్దుపెట్టుకుంటుంది. కన్నీటితో తడుపుతూ పాపాయిని తీసుకు వెళ్తుంది.

సుశీల పాపాయిని ఎత్తుకుని రైల్వే స్టేషన్‌కు బయలు దేరింది. ఎందుకంటే ఆమె భర్త సుధీర్ చాలా కాలం తర్వాత ఇతర దేశాలు తిరిగి వస్తున్నాడు. రైలు సామర్లకోట స్టేషన్‌లో ఆగింది. చాలా కాలం అయిన తర్వాత భర్తను కలవబోతుంది. ఆమె హృదయం ఆనందంతో పరవశించింది. ఆమెను చూస్తూ అతను ఎంత చిక్కిపోయావ్ అని అడుగుతాడు. అప్పుడే ఆమె చేతిలో ఉన్న పాపాయిని గురించి అడుగుతాడు. ఈమె ఎవరి పాపాయి? ఎవరి పాపాయినయినా ఎత్తుకొచ్చావా? అని ప్రశ్నిస్తాడు. అంతేగాక ఎవరి పాపాయో అయినా ఏడవకుండా ఇంత సేపు ఉంది అని ఆశ్చర్యపోతాడు సుధీర్. ఎవరి పాపాయో అయితే నా దగ్గర ఎందుకుంటుంది? మన పాపాయే అని సమాధానం చెప్తుంది. మన పాపాయే అనే ఆమె సమాధానానికి సుధీర్‌కు అనుమానం వస్తుంది. అది సుశీల శీలం గురించిన అనుమానం. అలా తన భర్తకు సురేష్ వచ్చి ఫోటోలు తీశాడని చెప్తుంది. తనను కంటికి రెప్పలా అతను కాపాడేవాడని చెప్తుంది. దానితో అతనికి సుశీల మీద అనుమానం వస్తుంది. అతనికి సురేష్ మీద వచ్చిన అనుమానం సుశీల చక్కని కాపురం ముక్కలవుతుంది.

అంతేగాక తాను విషం తెచ్చి ఆ విషాన్ని పాలల్లో కలిపి ఆ పాపాయికి పట్టమని తన భర్త చెప్పడంతో ఆ తల్లికి నరకం కన్పిస్తుంది. అంతేగాక ఏ కన్నతల్లీ బిడ్డల ప్రాణాలు తీసే మృత్యుదేవత కాలేదు. అని సమాధానం చెప్తుంది. ఇంకా పైగా తన ఇంట్లోని పామ్మున్న భర్తకు ఇలా సమాధానం చెప్తుంది. 'పోతాను నా చిట్టి తల్లితోనే పోతాను పోవడానికి నాకు విచారం లేదు. సుధీర్ బ్రతికుంటే నీచే నేను పతివ్రత ననిపించగలను. అని చెప్తుంది.

"సత్యం స్వర్గంలో వెలిగే ఆరిపోని దీపం... దానినెవరూ తగ్గించలేరు. ఆర్పలేరు. దాని వెలుగులో ఏనాడో ఒకనాడన్నా నా జీవిత గ్రంథం నీవు చదవగలవు. పవిత్రతా ముద్రితమైన ప్రతి అక్షరం నీకు ఆనందం కలిగించ గలదు. కానీ అందాక శాంతి... విశ్రాంతులకు దూరమై పోతున్నాననే నా విచారం హృదయాలలో నాటని మేకైంది..." అని చెప్తుంది. ఇల్లు వదలి బిడ్డను తీసుకుని కన్నీటితో బయటకు వచ్చేస్తుంది, అది రాత్రి పూట అయినప్పటికీ..

అదే సందర్భంలో వడి వడిగా వెళ్తున్న సుశీల కాని స్టేబుల్ సుబ్రహ్మణ్యం కంట్లో పడింది. ఆమె వివరాలు తెలుసుకున్న సుబ్రహ్మణ్యం. 'అవును అన్నయ్యా! ఈ పాపిని కాలగర్భంలో కలిసిపోనీ... ప్రశాంతంగా ఉన్న జీవితాన్ని నేను భగ్నం చేయలేను' అని అంటూ చెప్తున్న ఆమెను తీసుకుని తన ఇంటికి బయలుదేరాడు కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం. ఆమె కూడా తన బిడ్డను తీసుకుని అతని వెంట నడిచింది. కష్టకాలంలో ఏదయినా అండకోసం బయలుదేరింది.

సుబ్రహ్మణ్యం వారి ఇంట్లో అతను, అతని తల్లి మాత్రమే ఉంటున్నారు. ఇద్దరూ ఇల్లు చేరారు. సుబ్రహ్మణ్యం తల్లి కూడా సుశీలను చూసి అపరిమితంగా ఆనందించింది. ఆ తర్వాత రెండు నెలల తర్వాత సుబ్రహ్మణ్యంకు రాజమండ్రి బదిలీ అయింది. ఆ తర్వాత నెల రోజులకు సుబ్రహ్మణానికి భయంకరమైన పక్షవాతం వచ్చి, ఒక చేయి పడిపోయింది. దానితో అతని ఉద్యోగం పోయింది. ఇక్కడ కాలం కూడా కొద్దిగా వంకర పోయిందంటారు రచయిత.

సుశీల ఒక డాక్టరు గారిని తీసుకు వచ్చింది. అతను బ్రాందీ ఇచ్చి, పావురాయి రక్తం పూయమన్నాడు. బ్రాందీ కొనడానికి డబ్బేదీ. ఈ సందర్భంలో సుశీల మెళ్లో

తళతళలాడుతూ ఉన్న మంగళసూత్రం కన్పించింది. ఆమెకో ఆలోచన వచ్చింది. మంగళసూత్రాన్ని అమ్మి కావలసిన సామానులను తీసుకురావాలనే దృఢ సంకల్పం లోకి వచ్చింది. బజారుకు వెళ్లింది.

పాపాయి ఎప్పుడన్నా ''నాన్నా నాన్నా అని ఏడిపించిందంటే నిలువునా నీరైపోతుంది ఆ కన్నతల్లి. వస్తాడమ్మా... నాన్న వస్తాడు నీకు అన్నీ తెస్తాడు అంటూ ఓదారుస్తుంది. కన్నతల్లి ప్రేమను కురిపిస్తుంది. అప్పుడప్పుడు ఆమె పూర్వ జీవితాన్ని తలచుకుంటూ, అంతర్భాష్పాల చేత కాలిపోయే హృదయాన్ని చల్లబరుచుకుంటూ ఉంటుంది. ఏమిటో భాగిని లోక వంచిత...

ఒక డాక్టరు గారి ఇంట్లో పనిచేస్తున్న సుశీలను అంతా రాచి రంపాన పెడుతున్నారు. కాని తన కన్నకూతురు కోసం అన్నింటినీ ఓర్చుకుంటుంది. ఒకప్పుడు ఆలోచనలు అతనిలో ఎక్కువగా వస్తున్నాయి. నిజానికి సుశీలకు భర్త అంటే ఎంతో గౌరవం. తన కన్న కూతురు అంటే భర్తకంటే, దేవునికంటే ఎక్కువగా ప్రేమిస్తుంది.

భర్త సుధీర్‌కి చూపిస్తూ ఇదిగో మన యింటి దీపం... అంటుంది. ఇంటి దీపమని ముద్దు పెట్టుకుంటామా? అంటాడు. అంతేగాక సుధీర్‌కు తన పాపాయి గురించి ఇంకా వివరిస్తుంది సుశీల. 'సూడు సుధీర్! వెన్నెల తీవకు పూచిన తొలి మల్లి పూవులుగా ఎలా మెరిసిపోతున్నాయో, తుమ్మెద రెక్కలవంటి పాపాయి ముంగురులు చూడు ఎంత ముద్దు వస్తున్నాయో! గున్న మామిడి లేత చివురులా చిరునవ్వులందే ఈ పెదాలు కనుల పండుగగా ఉన్నాయో, అని పాపాయిని గురించి వ్యాఖ్యలు చేసింది సుశీల.

ఆ కన్నతల్లి వాత్సల్యం చూస్తూ ఉంటే సుధీర్ కరిగిపోతున్నాడు. సుశీలను కన్నులలో పవిత్రత తొలుకుతూంది. ఆమో మాటల్లో నిర్మ సుధానదులు ప్రవహిస్తూ ఉన్నాయి. పాపాయి ముమ్మూర్తులా తల్లిలాగే ఉంది. పాపాయిని చూస్తూ ఉంటే అతనికి కూడా సుశీల పతివ్రతే మా చిట్టి తల్లి మా అనురాగ కల్పవల్లే అనిపిస్తుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రకాశం జిల్లా మహిళా సాహితీమూర్తుల్లో పెండ్యాల గాయత్రి స్థానం

- దొరమ్ శ్రీధర్ బాబు
తెలుగు ప్రాచ్యభాషా విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

- డా॥. కె. బలరామ్
అతిథి అధ్యాపకులు, తెలుగు ప్రాచ్య భాషా విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

తెలుగు సాహిత్యంలో స్త్రీవాద సాహిత్యం 1975 తరువాతనే ఒక నిర్దిష్ట రూపం ధరించింది. పితృస్వామ్య వ్యవస్థలోని అనాగరిక ధోరణుల్ని ధిక్కరించవలసిన అవసరాన్ని గుర్తించడంతో స్త్రీవాద ఉద్యమం మొదలైంది. 1975వ సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి మహిళా సంవత్సరం గానూ, 1976 నుండి 1985 వరకు మహిళా దశాబ్దిగానూ ప్రకటించింది. స్త్రీ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు, ప్రభుత్వాలు చేపట్టవలసిన ఆర్థిక సామాజిక రాజకీయ విధానాలను సూచిస్తూ ఎన్నోసార్లు అంతర్జాతీయంగా మహిళా సదస్సులు జరిగాయి. భారత ప్రభుత్వం 2001వ సంవత్సరాన్ని 'మహిళా సాధికారిగా' సంవత్సరంగా ప్రకటించి మహిళా దశాబ్దిల్లో స్త్రీ సంక్షేమం కోసం పథకాలను ప్రకటించి కొన్ని కొత్తచట్టాలు చేసింది. అయితే వేల సంవత్సరాలు పురుషస్వామ్య వ్యవస్థలో నుండి స్త్రీలు తమ అస్తిత్వాన్ని వెతుక్కొనే పరిస్థితుల్లో గురజాడ అప్పారావు, కందుకూరు వీరేశలింగం పంతులు, కొడవటిగంటి కుటుంబరావు, చలం లాంటి ప్రముఖులు స్త్రీ జీవితాల గురించి చింతించి పరిష్కార మార్గాల కోసం ప్రయత్నించారు. కాని 1980 నుండి ప్రారంభమైన స్త్రీవాద సాహిత్యం అంతకుముందు వచ్చిన రచయితల సాహిత్యానికి భిన్నమైంది. స్వీయ అనుభవ చైతన్యంతో జీవితాన్ని చూస్తూ స్త్రీ కోసం స్త్రీలే రాయాలన్న భావన క్రమంగా బలం చేకూరింది. నవల, కథ ప్రక్రియల్లో ప్రారంభమైన ఈ కొత్త ఒరవడి ''బందిపోట్లు'' కవిత ద్వారా కవిత్వరంగంలోనూ ఆరంభమైంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో స్త్రీవాద కవిత్వానికి స్పందించిన విధంగానే ప్రకాశం జిల్లాలో కూడా మహిళా సాహిత్యమూర్తులు తమదైన శైలిలో స్పందించారు. 1990వ దశకం నుంచి ఈ జిల్లాలో కవయిత్రులు ప్రారంభమైన దశాబ్ది కాలంనాటికి పతాక స్థాయికి చేరుకుంది. 2003వ సంవత్సరంలో నవంబరు నెల 16వ తేదీన ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి మహిళా కవి సమ్మేళనంతో మరింత మంది మహిళలు సాహిత్య రంగంలో ప్రవేశించారు. తమ సాహిత్యాన్ని కవిత, కథ, కథానిక, శతకము, నవలలకు విస్తరింపచేశారు. ఇప్పటి వరకు వచ్చిన వీరి సాహిత్యం స్త్రీల జీవితాల్లోన్ని అన్ని పార్శ్వాలను తడిపింది. ప్రస్తుతం ప్రకాశం జిల్లా మహిళా సాహితీమూర్తులను గురించి సంక్షిప్తంగా పరిచయం చేసుకొందాం.

ప్రకాశం జిల్లా మహిళా సాహితీమూర్తులు : నాకు లభిఆంచిన సమాచారం మేరకు 16 మంది రచయిత్రుల పేర్లు ప్రచురిస్తున్నాను.

1) కత్తి కృపావళి
2) తేళ్ళ అరుణ
3) పాటిబండ్ల బేబీ కౌసల్య
4) కెందేపి రాజ్యలక్ష్మీ
5) కమలపాటి వెంకట శాంతి కుమారి
6) తోకల భారతి
7) అన్ను విజయకుమారి
8) నల్లమల్లి మనోహరి
9) కనమర్లపూడి సావిత్రి
10) గంగవరపు సూనీత
11) డాక్టర్ మున్నంగి రాహేలు
12) నలగల రాధికా రత్న

13) బోగాది పద్మావతి
14) చింతపల్లి ఉదయ జానకిలక్ష్మి
15) కటకం జగదేశ్వరి
16) పెండ్యాల గాయత్రి

పెండ్యాల గాయత్రి :

ప్రకాశం జిల్లాలోని ఒంగోలు మండలం, చెరువు కొమ్ముపాళెం గ్రామంలో 1984వ సంవత్సరంలో తల్లిదండ్రులు శేషమ్మ, సుబ్బారావులకు జన్మించారు. గాయత్రి పుట్టుకతోనే అందురాలు. అందురాలు అయినప్పటికీ విద్యావంతురాలుగా, కవయిత్రిగా ఎదిగిన తీరు సమాజానికి ఆదర్శం. ఎం.ఏ., బి.ఈడి పూర్తిచేసిన గాయత్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగాన్ని సంపాదించారు.

సాహిత్యాధ్యయనం, రచనలు చేయడం విద్యార్థులలో విజ్ఞానంతోపాటు విలువలు పెంపొందించడం, రేడియో వినడం వంటి ప్రవృత్తులు కలిగిన గాయత్రికి ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో సిహెచ్. మహేష్ గారు, కడప కేంద్రంలో మంజులాదేవిల ప్రభావం తనపై ఎంతో ఉందంటారు. ఉన్నతమైన విద్య పొందడంలోనూ, సాహిత్య అధ్యయనంపై ఆసక్తి కలగడంలో వీరి తోడ్పాటు ఎంతో ఉందంటారు గాయత్రి.

సాహిత్య వస్తువు :

తను పుట్టుకతో అందురాలుగా కావడానికి తల్లి దండ్రుల మేనరిక వివాహమే కారణం అని నమ్మిన గాయత్రి, మేనరిక వివాహ సమస్యల వలన ఆమె అనుభవించిన కష్టాలు, ఎదురైన సంఘటనల ఆమె రచనల్లో ప్రధాన వస్తువులు. జీవిత అనుభవాలను అనుభూతులును, అక్షరాలుగా మార్చి రచనలు చేయడం, స్త్రీ ఔన్నత్యం, స్త్రీ చైతన్యం, పర్యావరణ పరిరక్షణ, వివక్ష నివారణ, వివాహాల సమస్యలు ప్రధాన అంశాలుగా ఈమె రచనల్లో కనిపిస్తాయి.

రచనలు :

ఈమె రచనా ప్రక్రియలు కథలు, కవితలు, నాటికలు.

కథలు :

1) పంజరం విడిచిన పక్షి
2) స్వప్నం
3) ఆశయం
4) ఆత్మ - విమర్శ
5) కలలు కనేకళ్ళు
6) ఆమెకెందుచ్చినట్లు
7) టీనేజి టీం - 1
8) టీనేజి టీం - 2
9) టీనేజి టీం - 3
10) తుఫాన్ నగర్
11) వికారి.కామ్
12) కౌగిలి
13) సవలిన్ పురస్కారం
14) బడి నుండి ఊరుదాక
15) పినాకిని
16) లోపలి అందాలు
17) జీవితమిచ్చిన కథ
18) అమృతనం

కవితలు :

1) ఎందుకు కొట్టింది అమ్మ
2) రజని
3) కాలానికో లేఖ
4) స్త్రీవాద కవి
5) పువ్వు
6) నేను ఒక మనిషిని
7) అమ్మను నేను
8) కలం అలిగింది
9) మేలు కొలుపు

నాటికలు :

1) వృత్తి
2) విరోధి

లభించిన అవార్డులు :

1) నెల్లూరువారి సత్యశ్రీ పురస్కారం (2011 సం॥)

తమలాంటి వారిపట్ల సమాజం నుండి ఆలంభన కావాలిగాని జాతి అవసరం లేదంటూ ఎంతో ఆత్మస్థైర్యం

కలిగిన గాయితి, తన మనసులోని మూటలను లీన కవిత్వంలో -

"మమ్మల్ని చూచి పెదవి విరచకండి
అయ్యోపాపం అనకండి
మేము అంధులం కాదు
అంధకారంతో పోరాడుతున్న వాళ్ళం
ఆత్మస్థైర్యం అనే ఆయుధాన్ని ధరించిన వాళ్ళం
ఆకాశమంతా ఆకార్థిక వున్నవాళ్ళం
మీకు మనస్సు వుంటే అలసిపోని
మా ప్రయత్నానికి ఆలంభనివ్వండి
మేలో వున్న వెలుగును మాకు పంచండి -
మేము సామర్థ్యం మరచిన
సమాజానికి ప్రతికూలం
బాధ్యతలకు భయపడే వారికి మార్గదర్శకులం
చిమ్మ చీకటిలో చిరు దివ్వగా మెలిగే మినుగురులం"
నేను ఒక మనిషిని కవిత - గాయత్రి'

ముగింపు :

సమాజంలోని అన్ని రకాల సమస్యలపై అవగాహన కల్పించుటకు తన సాహిత్యాన్ని ఆయుధంగా వాడుకొని సాహిత్యం యొక్క విలువ భావి తరాలకు తెలియ జేయడమే లక్ష్యంగా సాహిత్య సృజన చేస్తున్నారు. గాయత్రి, కేవలం ప్రకాశం జిల్లా సాయికే కాకుండా ప్రపంచ మహిళా సాహితీ మార్పుల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకోగల సామర్థ్యం ఉందని గాయత్రి సాహిత్యాన్ని అధ్యయనం చేసినవారికి అర్థమౌతుంది.

ఆధార గ్రంథాలు :

1) నేను ఒక మనిషిని - గాయత్రి
2) 'ఆశయం' కథ - గాయత్రి
3) తెలుగు వికీపీడియా - అంతర్జాలం

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అమెరికా తెలుగు కథానికలు – భారతీయ సంస్కృతి పట్ల అభిమానం

- యన్. మహేశ్వరి
పరిశోధక విద్యార్థి,
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

- ఆచార్య మూలె భాగ్యలక్ష్మి
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,
తిరుపతి.

భారతదేశం నుండి ఉద్యోగం, చదువు కోసం అమెరికా వెళ్ళి అనేక మంది భారతీయులు స్థిరపడుతున్నారు. తమ పిల్లలకు మాత్రం భారత సంస్కృతి - సంప్రదాయాలను అలవర్చటానికి ఇష్టపడుతున్నారు. సంక్రాంతి, ఉగాది, వినాయక చవితి వంటి పండుగలను మక్కువతో జరుపు కుంటున్నారు. పండుగలకు పబ్బాలకు పిల్లలకు పట్టు పావడాలు ధరింపజేసి, ఆచారసంప్రదాయాలు పాటిస్తు న్నారు. పూజా పురస్కారాలు నిర్వహిస్తున్నారు. పుట్టి పెరిగిన మాతృదేశ సంప్రదాయం పట్ల మక్కువ కలిగి ఉన్నారు.

పాశ్చాత్య సంస్కృతి పట్ల విముఖత కనపరుస్తున్నారు. వీరి పిల్లలు పాశ్చాత్య వేషధారణ, సంప్రదాయాల పట్ల మోజు కలిగి ఉన్నారు. అది తల్లిదండ్రులను వేదనకరు గురిచేస్తుంది. విదేశీయ అబ్బాయిలను లేదా అమ్మాయి లను వివాహం చేసుకుంటున్నారు. ఈ దేశ వివాహాలు కలకాలం నిలవని, తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉండ బోతుందో అని దిగులుతో కుంగిపోతున్నారు.

భారతదేశంలో పుట్టి పెరిగి విదేశాలలో ఉండడం వల్ల పరస్పర వైరుద్యం కల్గిన సంస్కృతి వల్ల సతమత మవుతున్నారు. ఇలాంటి కథాంశాలను పరిచయం చేయడం ఈ వ్యాసం ఉద్దేశం. వంగూరి ఫౌండేషన్ ప్రచురించిన అమెరికా కథలు సంపుటాల నుండి ఈ కథలు గ్రహించబడినాయి.

నోరి రాధిక రాసిన 'తికమక' కథలో - రామబంటు పూజా కార్యక్రమాలు చేయడానికి అమెరికా వెళతాడు. వీరికి ఒక కూతురు సీతామహాలక్ష్మీ వారానికి ఒక సారి చుట్టు పక్కలవారిని, బంధువులను పిలిచిపూజలు, హోమాలు చేసి వచ్చిన వారందరికి కానుకలు ఇస్తాడు.

రామబంటు స్నేహితులు ముకుందం, మంగళం, సునంద మొదలైన వారందరు పూజకి వస్తారు. సీతా మహాలక్ష్మీ పట్టుబట్టలు వేసుకొని బంగారు నగలు ధరించి వచ్చిన వారందరికి కాఫీలు అందిస్తూ ఉంటుంది. చూసిన వారందరు రామబంటు పూర్వజన్మలో పుణ్యం చేసుకొని ఉంటాడు అందుకే చక్కటి కూతురు కల్గింది. అందులో హిందూ సంప్రదాయానికి అనుగుణంగా పెరగడం అదృష్టం. ఇక్కడ పిల్లల్లో మనకు ఇంతకంటె కావాల్సింది ఏముంది అని మాట్లాడుకుంటారు.

మంగళ నా కొడుకు చదువుకోకుండా చెడు అల వాట్లుకు బానిస అయి సినిమాలని, క్లబ్‌లు డేటింగ్ అని రోజుకో అమ్మాయితో తిరుగుతుంటాడు.

ఇక్కడికి వచ్చినపుడు నుండి బాగ డబ్బులు సంపా దించాం కాని జీవితానికి ప్రశాంతత లేదు అని అందరికి చెప్పి మంగళ బాధపడుతుంది.

ముకుందానికి ఇద్దరు అమ్మాయిలు. వైద్య విద్య చదువుతున్నారు. రోజు ఫోన్‌లో తండ్రితో మాట్లాడుతారు. బాగానే చదువుకుంటున్నాం అని చెపుతారు. కాని ముకుందానికి భయం ఎక్కడ అమెరికా అమ్మాయిలను వివాహం చేసుకుంటారేమో అని అమెరికాలో పిల్లలు పాఠశాల విద్య అయిపోగానే స్వేచ్ఛకావాలని తల్లి దండ్రులకు దూరమై చేతులారా జీవితాన్ని నాశనం చేసు కుంటారని ముకుందం బాధపడతాడు.

రామబంటు చేసే పూజలకు ప్రతిఫలంగా కూతురు సీతామహలక్ష్మీ హిందూమతానికి చెందిన వ్యక్తిని అల్లుడుగా తెచ్చుకుంటాడు అని అందరు గొప్పగా మాట్లాడుకుంటారు. కాని కొద్ది రోజుల తరువాత

ముకుందానికి రామబంటు, తన భార్య ఆసుపత్రిలో కనిపిస్తారు. కారణం కూతురు సీతా మహాలక్ష్మీ హిందూ అబ్బాయితో పెళ్ళి కుదిరిన తరువాత ముహూర్తం సమయంలో అమెరికన్ అబ్బాయితో వెళ్ళిపోయిందని తెలిసి ఆమెను కొన్ని రోజులకి వదిలేస్తాడనే బాధతో ఆరోగ్యం పాడయిందని చెపుతారు.

'చేతులు కాలేక ఆకులు' అనే కథలో క్రిష్ణ, సంధ్య భార్య భర్తలు కృష్ణ పల్లెటూరిలో పుట్టి ఇంజనీరింగ్ చదివి అమెరికా వెళతాడు. వీరికి ఇద్దరు పిల్లలు సంధ్య అమెరికాలో పిల్లల్లాగా పెరగకూడదని మాతృభాషలో పురాణాలు, ఇతిహాసాల గొప్పతనం గూర్చి చెపుతూ ఉంటుంది. నువ్వు ఎక్కడో మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగిన దానివి. నీకు ఏమి తెలియదు. భారత దేశంలో ఉండే సోది ఇక్కడ చెప్పద్దు. నా పిల్లలుకి పూర్తిగా ఇంగ్లీషులోనే చదువు నేర్పాలని సంధ్యను తిడ్తూ ఉంటాడు.

మనం 'హం' వాళ్ళ ఇంటికి పార్టీకి వెళుతున్నాం. అక్కడ చిన్న పిల్లలు అమ్మకి బదులుగా మమ్మీ అని, సంధ్య అనికాక శాండీ అని నేను పిలుస్తానని క్రిష్ణ చెపుతాడు. సంధ్యకు నచ్చదు. తల్లిదండ్రులను చివర వరకు కాపాడడం పిల్లల బాధ్యత అని మన సంస్కృతి చెపుతుంది. కాని అమెరికాలో పిల్లలు స్వేచ్ఛకావాలని అమ్మా, నాన్నలను దూరంగా ఉంచుతారు. మన పిల్లల్ని సెలవులకు భారతదేశంలోని అవ్వా-తాతల దగ్గరికి పంపితే కుటుంబ విలువలు నేర్చుకుంటారు అని సంధ్య చెపుతుంది.

ఇండియా అనే పేరు వినాలన్న అక్కడ మనుషులను గూర్చి తలచుకుంటేనే చిరాకుగా ఉంది. అని కృష్ణ వాదిస్తాడు. ఈ అమెరికా అనే జైలు నుండి తప్పించుకొని ఇండియా వెళ్ళాలి అని సంధ్య వచ్చేస్తుంది.

క్రిష్ణ పిల్లలకి స్వేచ్ఛ ఇవ్వాలని పెంచుతాడు. కొడుకు కళాశాలకు పోకుండా మత్తుకి డ్రగ్స్ అలవాటుపడ్డాడని, కూతురు ఇంటికే రాకుండా లెస్బియన్‌గా మారి పోయిందని తెలుసుకుంటాడు.

అమెరికాలో ఇలా ఉండాలి, స్వేచ్ఛను ఇవ్వాలి అనుకొని సంస్కృతి సంప్రదాయాలకు గౌరవాన్ని ఇచ్చే సంధ్యను దూరం చేసుకొన్నాను. పిల్లల జీవితాల్ని నాశనం చేసాను అని కృష్ణ బాధపడుతాడు.

కాకలకార్యం గంధర్వులే తీర్చారు అనే కథలో నిశ్చల - వివేక్ భార్య - భర్తలు వీరికి ఇద్దరు ప్లిలలు రాకేష్, రజని. నిశ్చల పిల్లల్ని భారతీయ సంప్రదాయాలకు దగ్గర పెంచాలని తపన పడుతూ ఉంటుంది. రాకేష్ చదువు పూర్తి చేసుకొని కంపెనీలో ఉద్యోగం చేస్తూ లారా అనే అమెరికన్ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని తల్లి దండ్రులకు చూపించడానికి ఇంటికి తీసుకొని వస్తాడు.

రాకేష్ చెల్లెలు రజని పుట్టిన రోజు సందర్భంగా తెలిసిన వారందరు వస్తారు. వచ్చిన వారందరు పట్టు చీరలు నగలతో అందంగా వస్తారు. లారా వాళ్ళను చూసి ఇండియాలో పేదరికం ఎక్కువ అంటారు. వీళ్ళు చూస్తే చాలా హోందాగా ఖరీదైన బట్టలు, నగలు ధరించారు అనుకుంటుంది.

రాకేష్ ఆలోచించి అందుకే నేమో అమ్మ సంస్కృతి, అంటూ తెలియజేస్తూ ఉంటుంది అనుకుంటాడు.

పండుగ కథలో ఆదిదేవి, నునంద, వసుంధర, ఉమ స్నేహితులు. ఇది దేవికి పండుగలు అంటే చాలా ఇష్టం. కొత్త సంవత్సరం ప్రారంభానికి ముందే భారతదేశం నుంచి క్యాలండర్ తెప్పించి అమెరికాలో ఉన్న తెలుగు వారందరు ఒక చోటుకి వచ్చి పండుగ చేసుకొనే ఏర్పాట్లు చేస్తుంది.

ఆది దేవి చుట్టు పక్కల ఉన్న భారతీయులు తెలుగు వారు గుజరాతీయులు, తమిళలు అందరు కలిసి ఉగాది పండుగకు ఒకొక్కరు ఒకోరకం వంటకాలు చేస్తారు. పులిహోరా, పాయసం పూర్ణ బూరెలు, బొబెట్లు, ఉగాది పచ్చడి గుజరాతీయులు వారి సంప్రదాయానికి అను గుణంగా పండుగకు గార్బాడాన్స్‌లు, వినోద కార్య క్రమాలు, తెలుగువారు ఇతిహాసాలకు మూలంగా

నాటకాలు మరిచిపోకుండా ఉండాలంటే ఇలాంటి కార్యక్రమాలు పండుగలు చేస్తూ ఉండాలని ఆది దేవి అందరికి చెపుతుంది.

వేప పువ్వు కథలో దేవి, సత్యం, భార్యా భర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు మేరి, కళ్యాణ్ ఇద్దరు బాగా చదువుకొని ఉద్యోగం చేస్తు ఉంటారు. మేరి డాక్టర్, మేరి అమెరికన్ అబ్బాయిని పెళ్ళి చేసుకున్నందుకు తల్లిదండ్రులు దగ్గరికి రానివ్వరు. బాధపడుతూ ఉంటుంది దేవి. దేవి స్నేహితు రాలు శాంతి ఇంటికి వచ్చి ఎందుకు భార్య - భర్తలు ఇద్దరూ బాధపడుతున్నారు. మేరి మంచి వ్యక్తినే పెళ్ళి చేసుకొన్నది కదా అతను డాక్టర్ పైగా స్త్రీలంటే గౌరవాభి మానాలు కలిగిన వ్యక్తి అని చెపుతుంది.

కళ్యాణ్ అమెరికన్ అబ్బాయి యాండ్రూను తీసుకొని వచ్చి అమ్మా నా స్నేహితుడు అని పరిచయం చేస్తాడు. దేవి మాట్లాడకుండా అసహ్యించుకొని వెళ్ళిపోతుంది. మేరి మనల్ని మోసం చేసింది. కళ్యాణ్ కూడా అమెరికన్ అమ్మాయినే పెళ్ళి చేసుకునిలా ఉన్నాడు అని భర్తకి చెపుతుంది. మనం ఏం పాపం చేశామో మనకి ఇలా జరిగింది. ఇక్కడ పిల్లలు పెళ్ళి చేసుకొన్నా జీవితాంతం కలిసి ఉండరు అనిబాధపడతారు.

అవధాని మామయ్య కథలో మైథిలి, శ్రీరాం భార్య - భర్తలు ఒక రోజు శ్రీరాం మా ఊరు నుంచి అవధాని మామయ్య అత్తగారు వస్తారంటా వాళ్ళను ఏ లోటు లేకుండా బాగ చూసుకోవాలి అని చెపుతాడు.

వచ్చినారని తెలిసిన వెంటనే శ్రీరాం వెళ్ళి తొడుకొని వస్తాడు. మైథిలి పెద్ద జడ వేసుకొని, బొట్టుపెట్టుకొని సంప్రదాయంగా ఉంటూ వాళ్ళాలను గౌరవిస్తుంది. మిమ్మల్ని కనిపెంచి తరువాత కూడా మీ పిల్లలకి చాకిరీ చేయడానికి ఇక్కడికి రావాలి. అని అవధాని శ్రీరాంకి చెప్పి బాధపడతాడు.

మైథిలి ఎంతో పద్ధతిగా ఉంది. మా ఇంట్లో ఈ వాతా వరణం కనిపించడం లేదు మా కూతురు, కొడలు అమె రికాలో ఉన్నాం కదా అని జుట్టూ పూర్తిగా కత్తిరించుకొని, బొట్టుపెట్టు కోకుండా చీరలకి బదులు పొట్టిగుడ్డలు వేసుకుంటూ, ఇంటికి వచ్చి పిల్లలతో గడపకుండా సినిమాలని, షికార్లులని తిరుగుతున్నారు.

సంస్కృతిని పక్కన పెట్టి ఫ్యాషన్‌గా ఉండడానికి అలవాటుపడుతున్నారు. ఎంతో మంచి జీవితాన్ని అందిం చాల్సింది పోయి పిల్లల్ని నాశనం చేస్తున్నారని బాధపడ తారు పెద్దలు.

రాధిక నోరి రాసిన గ్రాడ్యుయేషన్ పార్టీ కథలో అనూహ్య మా ఇంట్లో గ్రాడ్యుయేషన్ పార్టీ ఉంది అని పత్రికలు ప్రచురించి బంధువులకు, స్నేహితులకు పెంచిపెడుతుంది. అందరు పార్టీకి వస్తారు. అనూహ్య పిల్లలు ఇద్దరూ జూనియర్స్, ఎవరికి తెలియకుండా ఏదైనా కోర్సు చేసిందా అని ఆలోచిస్తారు.

ఎవరైనా ఈ పార్టీ ఎవరికి చేస్తున్నావో చెపితే వాళ్ళకి బహుమతి ఇస్తాను అని చెపుతుంది. ఎవరు చెప్పరు. ఈ అమెరికాలో పిల్లల్ని పెంచడం కన్నా బుద్ధిగా చెప్పిన మాట వినే కుక్కలను పెంచడం చాలా సులభం అని చెపుతుంది.

కూతురు అమెరికన్ అబ్బాయిని పిలుచుకొని పార్టీకి వస్తుంది. పొట్టి బట్టలు ఒళ్ళంతా కనిపించేలా వేసు కుంటుంది. ఇద్దరు వెన్‌క్రీమ్ ఒకరికొకరు తినిపించు కుంటారు. ఈ పాపకి ఎవరితో తిరగవద్దని పిల్లలు వినడం లేదని దిగులు పడ్తుంది.

వ్యాసం - ముగింపు :

అమెరికాలో ఉన్న భారతీయులు పాశ్చాత్య సంస్కృతికి అలవాటునపడిన మాతృదేశ సంస్కృతి పిల్లలకి అలవర్చ డానికి ప్రయత్నిస్తున్నారు. తల్లిదండ్రులు పాశ్చాత్య సంస్కృతి పట్ల విముఖత చూపిస్తున్నారు.

తల్లిదండ్రుల రక్షణ కల్పించడంలో వివాహ విషయంలో ఆవేదన పడుతున్నారు. భారతీయ సంస్కృతి తల్లిదండ్రులు చివరవరకు సంరక్షించమని తెలుపుతుంది. స్త్రీ-పురుషులు ఇరువురు ఒకసారి వివాహం చేసుకుంటే

ఎన్ని కష్టాలు వచ్చిన కలిసి ఉండాలని మన వివాహ వ్యవస్థ చెపుతుంది. దీనిని అతిక్రమించి వివాహాలు చేసుకుంటే పిల్లలు ఎక్కడ విడిపోయి జీవితాలు నాశనం చేసుకుంటారని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. తల్లిదండ్రులు అందరు భారతీయ సంస్కృతిని తెలప డానికే ప్రయత్నిస్తున్నారు. అని వంగూరి ఫౌండేషన్ ప్రచు రించిన అమెరికథా తెలుగు కథానికల అధ్యయనం ద్వారా తెలుస్తుంది.

ఆధార గ్రంథాలు :

1. అమెరికా తెలుగు కథానిక 12 వసంకలనం, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా.
2. అమెరికా తెలుగు కథానిక 'రి' వ సంకలనం, డా॥ పెమ్మరాజు వేణుగోపాలరావు, డా॥ వంగూరి చిట్టెన్ రాజు

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Philosophical teachings of the Bhagavad Gita in daily life

- *Ashok Manda*, Research Scholar Dept. of Philosophy, Osmania University, Hyderabad, Telangana.

The Bhagavad Gita, a worldwide treatise on Hindu literature, is very useful in transforming human beings into divine human beings; it has been translated into all the languages of the world and has inspired many. The Bhagavad Gita has always been an inspiration to people like Mahatma Gandhi, Sarvepalli Radhakrishnan, Tilak, and Aurobindo in the freedom struggle of our country. The Bhagavad Gita is a text commented on by many Eastern and Western scholars, some made short comments, some wrote commentaries on the Bhagavad Gita, whiles others, such as Adi Shankaracharya and Ramanujacharya, wrote great commentaries. The four Vedas are Rig Veda, Yajurveda, Samaveda, Adharvana Veda, and each Veda is divided into four parts: Mantras, Brahmanas, Aranyakas, and Upanishads. The Upanishads are at the end of the Vedas so the ones at the end of the Vedas are called Vedanta's. During the war between the Kaurava and the Pandavas in Kurukshetra, Lord Krishna stood on the side of Dharma, was a charioteer to Arjuna, instructed Arjuna in battle, and showed the way for the victory of the Pandavas. The Bhagavad Gita describes the soul (Atman), the Ultimate Reality (Paramatma), the time (Kala), the Action (karma), and the world (Jagat) in detail. The Bhagavad Gita, which was recited some five thousand years ago, is still eternally new and inspires many. That life will be successful if the Bhagavad Gita philosophy is applied in daily life.

Keywords : Bhagavad Gita, Philosophy, Life lessons, Religion, Ethics & Moral Values.

Introduction :

The Bhagavad Gita is said to be the essence of Vedanta, It is composed by Vyasa dwaipayana the author of the Maha Bharatha, the poet of poets and the first and foremost prophet of the human race The Upanishads especially proposed the philosophy of Brahma in Vedanta; It is propagated as the same basic Philosophy, what is truth, what is eternal, what is love, what is prosperity, what is knowledge, what is ignorance, what is material, what is non-material, what is fundamental. And what is ultimate Reality; The Upanishads authoritatively discuss many of these issues, and provide a formulation of philosophical findings. The Bhagavad Gita gives us the essence of such Upanishads, if the milk in a pot is the Upanishads, then the cream that came from boiling them is the Bhagavad Gita.

The Bhagavad Gita is a Dharma Yoga, the 18 chapters of which are said to be Yogas; Dharma Yoga is the essence of yoga from Arjuna Vishadha Yoga to Moksha Sanyasa Yoga. Dharma is equivalent to natural law and conscience, The Bhagavad Gita tells us whose virtue they should perform, The Mahabharata War took place between righteousness and unrighteousness, so the Pandavas were on the side of Dharma so the Pandavas won the war, That is, the Bhagavad Gita tells us that success comes only to those who are on the side of Dharma, The essence of the Bhagavad Gita is that we should perform our dharma, Only then can we be liberated.

Do not fall into tragedy, Follow logic but not always :

The first chapter of the Bhagavad Gita begins with Arjuna's Vishadha yoga. When Arjuna saw his relatives and friends in the Kuru Kshetra and forgot his duty and uttered a sad word, Lord Krishna sang a hymn reminding Arjuna of Dharma. Do not lag in duty management, you have to do your duty that is why the Bhagavad Gita says that we should feel good about what happened and move forward Gita says do not fall into tragedy.

Some people feel bad if I do my duty, so I cannot do my duty, never say such words If we look back at logic, it is as if we are not practicing righteousness (Dharma), we need to move forward and focus on what we need to do, leaving out the unnecessary logical arguments as to whether they are bothering me by doing this work, or whether anyone thinks anything of me for doing this work.

Always do Nishkama karma :

Karma means action, the karma we receive must be done righteously that ritual should also be done without expecting the result such karma is called Nishkama Karma, The right action must be taken in the right situation at the right time, It is wrong to want the result to be his own, Do not think that everything in nature is for my pleasure, It's wrong to say that I do not hesitate to do anything if I do not get what I want, we must remember that God is present in every living thing in nature. So we should not insult anyone with our words and deeds, For Example, When we are just five or ten runs away from a century while playing cricket, we are more likely to be out if we focus on the century rather than our game. If we focus on the game rather than the century, we will be the man of the match by scoring a century instead of out. Life is like a game, the player who stays in the game till the end must focus on the work he does in life and put the result on God then the result is also in our favor. In the Bhagavad Gita, Lord Krishna told Arjuna to perform Nishkama Karma, when he did so the karma would be successful. Applying the same Nishkama karma in the present daily life would be like following the Bhagavad Gita. Nishkama karma is an important concept in the Bhagavad Gita

The body is impermanent and the soul is eternal :

The Bhagavad Gita says that the body is not eternal, but the soul is eternal, Bhagavad Gita clearly states the soul is the living entity, it can have experience of reality around it, it is a source of consciousness the soul or living entity is also referred to as the knower of the field of activities or the body, the soul is spread all over the body as consciousness spreading of consciousness limited within one's own body, one is unaware of the pains and pleasures of other, therefore everybody is the embodiment of the individual soul, the soul has no birth or death at any time, the soul has no past, present, and future. The soul is not born but it takes on a material body, the body takes its birth, the soul does not take birth, and the soul does not die, and the soul has no present, no past, or future.

The soul cannot be dismembered by any weapon, burned with fire, moistened with water, extinguished by air, it is indestructible and inseparable, so all souls are eternally separated individuals, The body is compared to the ve-

hicle, the soul to the driver, the vehicle does not move without the driver, the body does not move without the soul. The soul is beyond the temporal state we generally ascribe in terms of race, gender, caste, religion, and nationality. Birth and death are events that take place in everyone's life and life is an existential struggle from birth to death, and no one on earth is eternal, but the soul is eternal. The soul leaves the wreck bodies and wears new bodies just as we leave old clothes and put on new ones. The Bhagavad Gita says that one should perform one's duties under the Dharma with Nishkama Karma.

Bhagavad Gita for everyday life :

Bhagavad Gita contains quotes that throw light on the lost path for the confused Mind, it propagates the best words of wisdom, in Bhagavad Gita Lord Krishna clarified Arjuna's doubts by explaining the principles of the world, the same principles can solve many of our life problems even in the present day. The Bhagavad Gita says that whatever happens, it is for a better future. Current activities are also for good reason. Future events are also for a better future so concentrate on your goal do your work does not focus on the result. It is a universal truth that we are born empty-handed and dies empty-handed. In the meantime, we must act according to our virtue,

We should not overflow when happiness comes, and should not falter when sorrow comes Happiness and sorrow are like light and darkness, the value of light is known only when it is dark, and life is successful if we move forward without getting discouraged when sadness comes in life. Life is not the same for everyone do not worry about it; it was Arjuna but not Krishna who fought with the Kaurava in the battle of Kurukshetra, We must always fight for our lives like an Arjuna, Believe in God and, believe in you. Then surely success comes.

Conclusion :

The Bhagavad Gita discusses Dharma, Karma, soul, the world and, the ultimate truth; there are eighteen chapters in the Bhagavad Gita, all of which are closely related. Each chapter describes a specific stage or topic. Human life that describes nature in different ways The perspectives of various philosophical schools such as Adi Shankaracharya Advaita, Ramanuja's Vishishta Advaita, Madhvacharya's Dvaita and, Nimbarka Dvaitaadvaita flourished in India, Birth, childhood, adolescence, old age, death, birth, the same life cycle, this life cycle continues, whose early-cumulative-past karma they have to deal with. It is not possible to escape karma and live. There are karmas according to the attributes and there are karmas according to their natural nature. There are many nations in the world, they have different religions, and different castes, languages and, customs, but humanity unites all, if we look at the Bhagavad Gita as just a religious scripture, we cannot understand its essence, and our life is like the battle of Kurukshetra. No matter how many doubts Arjuna had in the war, we also had many doubts. If we apply in daily life the messages given by Lord Krishna to Arjuna in the Bhagavad Gita Surely success can be achieved.

The study of the Bhagavad Gita is very useful for personality development, Many modern leadership and management aspects such as vision, motivation, empowerment, self-aware-

ness, self-mastery, emotional maturity, anger management and, stress management, meditation and mental well-being, excellence at work, spirituality in the workplace, the importance of moral means in achieving righteous goals, gaining meaning and fulfillment at work; And consuming a cause superior to his own for great good is discussed in the Bhagavad Gita. Similarly, we find many contemporary leadership structures to be authentic Leadership, servant leadership, and value-based leadership, which have already been discussed In the Bhagavad Gita thousands of years ago. The philosophical concepts in the Bhagavad Gita are very useful for the fact that personality development is very much needed in the present society, not only to become masters in our field but also to grow as a great person.

References :

1. Bhagavad Gita and modern life by Munshi K.M, Publisher; Bharthiya Vidya Bhavan Bombay 1947.
2. Bhagavad Gita by S.Radha Krishnan publisher; Unwin brothers limited, London 1963.
3. Essays on the Gita by Sri Aurobindo; Published by Sri Aurobindo Ashram Publication Department 1997.
4. The Bhagavad Gita by Annie Besant and Bhagavan das; Published by Theosophical Publishing society London and Benares 1905.
5. The Gospel of Selfless Action or The Gita according to GANDHI by Mahadev Desai; Printed & Published by: Vivek Jitendrabhai Desai 1946.
6. Encyclopedia of Hinduism by Constance A. Jones and James D. Ryan Facts on File Inc. An Imprint of InfoBase publishing 2007.
7. Discourses on the Bagavat Gita by T.Subba Row, Printed for the Bombay theosophical publication Fund 1888.
8. Bhagavad Gita for daily living Volume 1 by Eknath Eswaran; Publisher: Jaiko Publishing House; 1st edition September 15, 2001.
9. Managing by the Bhagavad Gita by Satinder Dhiman and A. D. Amar
10. Bhagavad Gita for daily living like a thousand suns Volume 2 By Eknath Eswaran, Publisher; Nilgiri Press.
11. Sri Sankara's Gita bhashya Translated by C V. Ramachandra Iyer Bharthiya Vidya Bhavan 1988.
12. Paths to god living the Bhagavad gita by Ram Dass, Three River Press New York 2004.
13. MAHABHARATA A Modern Retelling CAROLE SATYAMURTI; W.W Nortan and Company New York.
14. Bhagavad Gita As it is by A.C Bhaktivedanta Swami Prabhu pada.
15. Enlightened Living the Self-Realized State by Ramesh S. Balsekar, Zen publications 2007.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (2) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

The need for Guidance and Counselling in effective Teaching

- ***Dr. G Sailamma***, Assistant Professor, Centre for Publications, Dravidian University, Kuppam.

In guidance and counselling, these two words generally take on different meaning. The former refers to helping student's whole person development, while the latter is frequently targeted at helping students with problems. In other words, guidance work is preventive and developmental in nature where as counselling is more of supportive, remedial work (Lai Yeung, 2014). Guidance and counselling is an important educational tool in shaping the orientation in a child from negative ideas that is planted in the child by his/her peers. Hence the need school for the counsellor to assist the child in moulding their future through counselling therapy. The school counsellor is seen as a role model and highly respected by students. The counsellors by their training are expected to be friends with the school child, listen to the child's complains, short comings and proffer guidance to the child in a quest of moulding the child in the right part to take in their life pursuit. Hence guidance and counselling is a very necessary therapy to school children.

The school children are undergoing some of the most difficult periods of life. The transition from childhood to adulthood is a difficult one, even for the most balanced child / Apart from the influence of the family, the other major influence on the young person's life is the school and the school and the school environment. So families and schools have a duty to assist young people in their self-growth towards becoming a self-fulfilled and well adjusted adult. Counselling and guidance can provide a good basis for a broader education for life. While being non-medical and non-psychiatric, it can be used as therapy for individuals with specific personal problems. Hence, the Role of Guidance and Counselling in Effective Teaching and Learning in schools for the child future success.

Guidance as a movement within the larger field of education has successful in focussing the attention of teachers, administrators and parents on the wide range of individual differences among the pupils and their respect for the individual . The early guidance workers defined guidance as assistance made available by competent persons to an individual of any age to help him direct his own life, develop his own point of view, make his own decisions and carry his own burdens. Counselling is often referred to as the heart of any guidance programme. It is a process of assistance extended by an export to a needy person in an individual sitiation.

Guidance is a dynamic and continuous process. Guidance is personal assistance. It is an expert and specialized service. Everyone cannot provide guidance. It is the task of educationally qualified, professionally trained and psychologically mature persons. Guidance is based on rigid code of ethics. The guidance worker or the counsellor should keep all the information about the client strictly confidential. Researchers have been conducted in the field of human development and effective learning. These research findings were applied to

school situations; certain basic concepts came to be expressed in catch words.

Education of the whole child. " homogeneity of grouping," "learning by doing" project method, core curriculum and so on. Presently emphasis is specially given to education for world cooperation and guidance and personal service. Each of these slogans has been accepted enthusiastically by educators as the best educational approach to the achievement of good individual and group adjustment. Education itself is complex many sided process. Looking to the complexity of human nature, these concepts must be applied in a modified form.

Putting in simple words any planned educational activity may be termed guidance. The purpose of guidance is to help one to adjust ones abilities and interests to the needs of society. Thus guidance encourages the individual to discover his talents in relation to opportunities in life. Today young people need to acquire various types of skills. Like reading, writing, speaking, listening, thinking, judging ,appreciation, understanding skill in various arts and crafts, above all, the skill of self-discipline and self-guidance are very much needed.

Guidance is one of the means employed by educationists to impart skill. The child learns from his teacher not only mastery over a particular subject but also develops proper attitudes and habits. The basic concepts of guidance which are derived from various branches of study must be applied consistently and steadily in all classrooms and in all activities.

With the advancement in the field of science and technology, education is becoming more complex and hence more is the need of guidance. In order to know what kind of education is most suited to the interests, abilities, aptitudes etc., of student guidance is needed. Right choice of subjects and educational courses will lead student towards the path of success.

Guidance helps in the matching of man with the job. Can the one hand, the individual has a particular IQ level aptitude, interest, valued pattern, abilities etc on the other hand there are the requirements of the particular job. Guidance helps in making a right choice of profession and in this way human resources are utilized to their maximum limit. Guidance is needed for selecting right type of job to have the feeling of job satisfaction in flora guidance is needed to monitor academic progress of students.

